

సమావేశంలో ముద్రగడ, ఇతర నేతలు

ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం


ముద్రగడ ఇంట కాపు జేఏసీ సమావేశం

భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘ చర్చలు

13 జిల్లాల ప్రతినిధులు హాజరు

- మెయిన్‌లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY




తూర్పుగోదావరి
శుక్రవారం 11 ఆగస్టు 2017 • 16



నామినేషన్లలో టీడీపీ కార్యకర్తల సందడి

ఇద్దరికీ తలనొప్పే



వైసీపీ ఉత్సాహం

ఒక్కో వార్డులో ఇద్దరు, ముగ్గురేసి నామినేషన్లు

టీడీపీలో చక్కబడని గ్రూపు రాజకీయం

బీ-ఫారాల అందచేత తర్వాత ముదిరే అవకాశం

ఆరు చోట్ల టీడీపీ, రెండు చోట్ల వైసీపీకి ఇబ్బంది

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ) పార్టీ తరపున కార్పొరేటర్‌గా పోటీచేసే అభ్యర్థి ఒక్కరే ఉంటారు. ఏ రాజకీయ పార్టీలో అయినా ఇది కామన్. ఇద్దరు, ముగ్గురు వేస్తే.. ఒకరిని ఉంచి మిగిలిన వారిని ఉపసంహరింపజేస్తారు. ప్రెస్టేజ్ ఫీలయ్యే పరిస్థితి వస్తే పార్టీ బి-ఫారం ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా కొనసాగే అవకాశాలు ఉంటాయి. కాకినాడ కార్పొరేషన్‌లో ఇదే పరిస్థితి కన్పిస్తోంది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీలలో కొన్ని వార్డులలో ఒక్కోచోట ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఒక అభ్యర్థికి బీ-ఫారమ్ ఇచ్చి.. మిగిలిన వారిని ఉపసంహరింప చేయవచ్చన్న ఉద్దేశ్యంతో ఆయా పార్టీల నాయకులూ నామినేషన్లకు అభ్యంతరం చెప్పలేదు. వేసిన వారిలో ఎవరు బలమైన అభ్యర్థో వాళ్లకే టికెట్ ఇస్తామంటూ టీడీపీ - మిగతా 15లో

500

రికార్డు స్థాయిలో నామినేషన్లు దాఖలు

బరిలో మేయర్ స్థానానికి టీడీపీ ఐదుగురు, వైసీపీ ముగ్గురేసి అభ్యర్థులు

పోటాపోటీగా టీడీపీ ఆశావహుల నామినేషన్లు

17 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లు

కార్పొరేషన్ : కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చివరిరోజు గురువారం రికార్డుస్థాయిలో 500 వరకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. పలు డివిజన్లలో పోటాపోటీగా టీడీపీ నుంచి మేయర్ స్థానం ఆశిస్తున్న ఆశావహులు ఐదుగురు నామినేషన్లు వేశారు. వైసీపీ నుంచి ముగ్గురు మేయర్ స్థానం - మిగతా 15లో



పాశర్లపూడి వద్ద నిర్మిస్తున్న టూరిజం భవనం

మన వినోదం.. 'స్వదేశీ దర్శనం'

గోదావరి జిల్లాల్లో పర్యాటక హంగులు

సెప్టెంబర్ నెలాఖరుకు మౌలిక సదుపాయాలు పూర్తి

రూ.68 కోట్లతో స్వదేశీ దర్శనం ప్రణాళిక

ఇప్పటికే రూ.35 కోట్లు ఖర్చు

(ఆంధ్రజ్యోతి - రాజమహేంద్రవరం) గోదావరి జిల్లాలకు 'స్వదేశీ దర్శనం' పేరుతో ఓ వినోదంగా మారనుంది. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో టూరిజానికి అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధమవుతున్నాయి. కాకినాడ, హోప్‌ఐలాండ్, కోనసీమ టూరిజం సర్క్యూట్‌గా స్వదేశీ దర్శనం పేరిట అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ.68 కోట్లు కేటాయించింది. వచ్చే సెప్టెంబరు నెలాఖరు నాటికి మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని లక్ష్యంగా పెట్టారు. ఇప్పటికే 75 శాతం పని పూర్తిచేసి రూ.35 కోట్లు బిల్లులు కూడా చెల్లించారు. జిల్లాలోని కాకినాడ, హోప్‌ఐలాండ్, కోరంగి, కోటిపల్లి, ఆదుర్రు, ఎస్ యానాం, పాశర్లపూడి, అప్పన్నపల్లి ప్రాంతాలను స్వదేశీ దర్శనం సర్క్యూట్ కింద ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కాకినాడ బీచ్‌లో మల్టీప్లెక్స్ కన్వెన్షన్ సెంటర్, త్రి స్టార్ - మిగతా 15లో



బియ్యం తప్ప..

రేషన్‌కార్డులపై నిలిచిన సరుకుల పంపిణీ

మార్కెట్‌లో పెరిగిన నిత్యావసరాల ధరలు

సరుకుల కోతతో లబ్ధిదారులకు అష్టకష్టాలు

మండిపడుతున్న పేద వర్గాలు

సామర్లకోట : రేషన్ దుకాణాలు రోజురోజుకూ కళ తప్పుతున్నాయి. సరుకుల పంపిణీ లేక వెలవెలబోతున్నాయి. ప్రభుత్వం రేషన్ డిపోల్లో అర్హులకే సరుకులు అందజేసే క్రమంలో ఎన్నో మార్పులు చేపట్టింది. దీనికి లబ్ధిదారులు, డీలర్ల సహకారమూ లభించింది. అయితే ఇప్పుడు మొత్తానికే ఎసరు పెట్టేలా రెండు మూడు నెలలుగా రేషన్ సరుకుల పంపిణీలో కోత పడుతూ వస్తోంది. చాలా రకాల సరుకుల పంపిణీ నిలిచిపోయింది. ప్రస్తుతం బియ్యం ఒక్కటే పంపిణీ చేస్తుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. గతంలో రేషన్ డిపోల్లో సుమారు తొమ్మిది రకాల సరుకుల వరకు చౌక ధరలకు పంపిణీ చేసేవారు. కొద్దికాలంగా బియ్యం తప్ప మిగిలిన సరుకులన్నింటికీ - మిగతా 15లో



పదెకరాలు హాంఫట్?

జగ్గమ్మచెరువుపై కబ్జాదారుల కన్ను


సగం విస్తీర్ణానికి పాకిన ఆక్రమణల పర్వం

ఆనక నకిలీ డాక్యుమెంట్లతో విక్రయాలు

చెరువు గట్లను కూడా వదలని వైనం - 2లో

మినీ లోకం





అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో గురువారం 1666 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.13లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.37వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.
- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	18
ఓల్డ్‌సీసీ	47	12
న్యూసీసీ	47	8
ప్రకాశ్‌సదన్	86	20
ఎస్‌జీహెచ్	59	10
హరిహరసదన్	140	45
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి గురువారం 589మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.22307 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.20803 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.43
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.43

పదెకరాలు హాంఫట్..?

కబ్జా కోరల్లో జగ్గమ్మ చెరువు... ముందు ఆక్రమణ.. తర్వాత నకిలీ డాక్యుమెంట్లతో విక్రయాలు

గండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చెరువులను అభివృద్ధి చేసేందుకు నీరు-చెట్టు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రైతులకు నీరందించడానికి చర్యలు చేపడుతోంది. సాధారణంగా వ్యవసాయ సాగుకు నీరందించడంలో చెరువులు ప్రముఖపాత్ర పోషిస్తాయి. చెరువుల్లో నీరు ఆధారంగానే దాని ఆయకట్టు కింద పొలాలు పంటలు పండిస్తారు. దీని దృష్ట్యా ప్రభుత్వం చెరువుల్లో ఉపాధి సిబ్బందితో మట్టి పనులు చేయించి పూడిక తొలగించి గట్టు పటిష్టపరచడం వంటి చర్యలు తీసుకుంటోంది.

గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలో ఉన్న జగ్గమ్మచెరువు ఎందుకూ పనికిరాకుండా ఉంది. ఈ చెరువుకు కబ్జా చెరువుగా ప్రత్యేక పేరు ఉండడం విశేషం. గతంలో ఈ చెరువు ఆయకట్టు కింద 80 నుంచి 85 ఎకరాల వరకు పంటలు సాగయ్యేవి. కాలక్రమేణ ఆ పంటలు కాస్త పోలవరం, పుష్కర కాలువల్లో పోవడంతో ఈ చెరువు నిరుపయోగంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు చెరువును ఆక్రమించుకునేందుకు ఎనిమిదేళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. దాదాపు 24.86ఎకరాల విస్తీర్ణం గల చెరువు కాస్త ఇప్పుడు 14 ఎకరాలు మాత్రమే లెక్కల్లో కనిపిస్తున్నట్లు సమాచారం. అంటే పదెకరాలకు పైగా ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది. గతంలో స్థానిక చెరువుగట్టును ఆనుకుని ఉన్నవారంతా కొంచెంకొంచెంగా గట్టును ఆక్రమిం చుకుని అక్రమ కట్టడాలు నిర్మించారు. కట్టడాలు నిర్మించి ఏళ్లు గడుస్తుండడంతో దానికి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి లక్షల్లో విక్రయాలు చేస్తున్నారు. చెరువుగట్టునే కాకుండా చెరువు గర్భంలో కూడా ఇళ్ల నిర్మాణాలు చేయడం విశేషం. గట్టుచుట్టూ హోటళ్లు, వస్త్రదుకాణాలు, ఇతర షాపులు నిర్మితమయ్యాయి. ఈ చెరువు పరిధి జగ్గంపేటను ఆనుకుని ఉండడం జగ్గంపేట-గోకవరం ప్రధానరహదారి పక్కనే చెరువు ఉండడంతో ఆక్రమించిన స్థలానికి మరింత ధర పలుకుతోంది. ముఖ్యంగా జగ్గంపేటకు చెందిన వారే చెరువును ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు నిర్మించారు. గట్టు కూడా కనిపించకుండా చెరువు చుట్టూ షాపులు, ఇళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. మొన్నటికి మొన్న జగ్గంపేటను ఆనుకుని చెరువుగట్టును కొంత భాగం రూ.8లక్షలకు విక్రయం జరిగినట్లు సమాచారం. కొన్నిరోజులనుంచి చెరువుగట్టు విక్రయాలు జోరందుకుంటున్నాయి. జగ్గంపేటను ఆనుకుని చెరువు గట్టుపైనే దుకాణాలన్నీ ఉన్నాయి. చెరువు ఆక్రమణ వెనుక బడాబాబుల హస్తమున్నట్లు కనిపిస్తోంది. బడాబాబుల వెనుక ఉండి స్థానికులతో ఆక్రమించి అధికారులతో మాట్లాడి నకిలీ డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారు. ప్రభుత్వం దీనిపై స్పందించి ఎటువంటి ప్రయోజనం లేకుండా ఈ చెరువును పూడ్చిపెట్టి ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలుగా మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే మరికొన్ని రోజుల్లో మొత్తం చెరువు ఆక్రమణకు గురై ముక్క కూడా మిగలని పరిస్థితి నెలకొంది. దాదాపు పదెకరాలకుపైగా చెరువు ఆక్రమణకు గురైన పంచాయతీ, ఆర్‌అండ్‌బీరోడ్డు, ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్లు వదిలేయడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులకు మామూళ్లు ఎరజూపి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినట్లు సమాచారం.

చెరువుగట్టుపై నిర్మాణాలకు ఎటువంటి అనుమతిలేదు



నేను కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి ఆరునెలలు కాలమైంది. గ్రామంలోని జగ్గమ్మచెరువును పరిశీలించాం. స్థానిక షాపులన్నీ చెరువు గట్టుపైనే ఉన్నట్లు గుర్తించాం. ఈ షాపుల ఏర్పాటుకు పంచాయతీనుంచి అనుమతులు లేవు. చెరువుగట్టుపై అక్రమంగా ఏర్పాటు చేసిన షాపుల యజమానుల పేర్లు సేకరించాం. తొందరలో దీనిపై విచారణ జరిపి పంచాయతీనుంచి షాపుల వారికి నోటీసులు జారీచేస్తాం.

-మధుశేఖర్, నీలాద్రిరావుపేట కార్యదర్శి

నాలుగేళ్ల క్రితమే ఇరిగేషన్‌శాఖ నుంచి నోటీసులిచ్చాం..



జగ్గమ్మచెరువులో ఆక్రమణలు తొలగించాలని అప్పటి జేఈ టి.అప్పారావు నేతృత్వంలో షాపులవారికి నోటీసులు పంపించాం. ఇటీవల కట్టడాలు పెరిగిపోయాయి. అక్రమకట్టడాలు పరిశీలించాం. చెరువుగట్లను పరిరక్షించే బాధ్యత ఇరిగేషన్‌శాఖపై ఉండడంతో సర్వే నిర్వహించి ఆక్రమణల తొలగింపుపై చర్యలు తీసుకుంటాం.

-పి.సత్యనారాయణమూర్తి, ఇరిగేషన్ జేఈ



జగ్గమ్మచెరువు గర్భంలో నిర్మించిన గృహం.. గట్టుపై ఏర్పాటు చేసిన షాపులు

కంప్యూటర్ ఆపరేటర్ల నియామకంలో జాప్యం

రాజమహేంద్రవరం రూరల్: పంచాయతీరాజ్‌శాఖలో తాత్కాలిక పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్ల నియామకానికి కొంతమంది అధికారులు అడ్డంకిగా మారుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా కంప్యూటర్ ఆపరేటర్లను భర్తీ చేసుకోవాలని పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ మూడునెలలక్రితం జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అర్హత పొందిన కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తు చేసుకుని అధికారుల పిలుపు కోసం వేచిచూస్తున్నారు. జిల్లాలో 200మంది వరకు కంప్యూటర్ ఆపరేటర్లు అవసరమని క్షేత్రస్థాయిలో నివేదికలు తయారుచేసినట్టు తెలిసింది. ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా నియామకాలు చేసుకున్న ఆపరేటర్లకు 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా జీతభత్యాలు చెల్లించాలంటూ కమిషనర్ ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్ సీఈవో సంయుక్తంగా నియామకాలు చేపట్టాలి. అధికారులు పట్టించుకోకపోవడంతో కంప్యూటర్ ఆపరేటర్ల నియామకాలు జరగడం లేదని నిరుద్యోగ యువకులు చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీలకు జిల్లా జట్టు విశాఖ పయనం

రాజమహేంద్రవరం అర్బన్: విశాఖపట్నం మురళీనగర్‌లోని స్కేటింగ్‌పార్కులో ఈనెల 13న జరిగే ఆంధ్రప్రదేశ్ సీనియర్స్ మాస్టర్స్, మేడిన్ ఫిట్‌నెస్ బాడీబిల్డింగ్ పోటీలకు 26మంది సభ్యులతో కూడిన జిల్లా జట్టు బయలుదేరి వెళ్లిందని జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి అడ్డూరి వీరభద్రరావు తెలిపారు. ఈ మేరకు జట్టు సభ్యుల వివరాలను ఆయన ప్రకటించారు. కాకినాడకు చెందిన డి.శ్రీను, ముఖుల్ మహ్మద్ జాకీర్, కె.ఆదిబాబు, దుర్గా ప్రసాద్, వి.కుమార్, ఎ.సుధాకర్, బీవీ రాజేష్, ఎస్‌వీ ఖాదిర్ మొహిద్దీన్, పెద్దాపురానికి కె.ఆదిరాజు, ఆనంద్, కె.వంశీ, సీహెచ్ వీరబాబు, ఎం.ప్రశాంత్‌కుమార్, భరత్, గోవిందరాజు, సామర్లకోటకు చెందిన టి.కృష్ణకల్యాణ్, బత్తుల చంద్రశేఖర్, రొంగల వెంకటేష్, రాజేష్, ఎం.కృష్ణతేజ, రాజమహేంద్రవరానికి చెందిన మగడ ఈశ్వరదుర్గా కుమార్, మంగం జార్జి, ముచ్చిపల్లి ఫణి కుమార్, కాకినాడకు చెందిన పి.రాజు(కెప్టెన్), నెట్టం శివరాజ్ ఉన్నారని తెలిపారు.

15న సీఎం రాక

రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి): ఈనెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు రానున్నారు. ఆ రోజు పలు కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశముంది. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి సంబంధించి మూడు పంపుల ద్వారా నీటిని పోలవరం ఎడమ ప్రధాన కాలువలోకి పంపుతారు. అదేరోజు రాజమహేంద్రవరంలో కొన్ని ముఖ్య కార్యక్రమాల్లో ఆయన పాల్గొనే అవకాశముంది. మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం, ఎస్పీ ఆఫీసు సముదాయం, సీఐడీ ఆఫీసు, జూనియర్ కళాశాల భవనం వంటి వాటిని ప్రారంభించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ కార్తకేయ మిశ్రా ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడి ఇప్పటికి 150 ఏళ్లు పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఈ 150 ఏళ్ల పండగతోపాటు కొత్త భవనాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. ఒకటి, రెండు రోజుల్లో సీఎం కార్యక్రమం అధికారికంగా ఖరారు కానుంది.

అభాగ్యులకు ఆసరా

పట్టణాల్లో నిరాశ్రయులకు భరోసా.. జిల్లాలో సర్వే చేపట్టి నివేదిక పంపాలని యంత్రాంగానికి కేంద్ర ప్రభుత్వం ఆదేశం.. నిమగ్నమైన అధికారులు.. గణాంకాల సేకరణ దిశగా చర్యలు

ఆంధ్రజ్యోతి, కాకినాడ: భర్త వదిలేశాడని భార్య..తల్లిదండ్రులు పట్టించుకోవట్లేదని పిల్లలు. బతుకు బండి నడపలేక కుటుంబం మొత్తం రోడ్డుపైకి.. ఇలా ఎన్నో కారణాలతో ఎందరో అభాగ్యులు రోజూ రోడ్లపై బిచ్చమెత్తుకుంటూ తారసపడుతుంటారు. రోజువారీ వచ్చే చిల్లరతో జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక నిర్దేశిత గూడు అంటూ ఎక్కడా శాశ్వతంగా ఉండదు. ఫుట్‌పాత్‌లపై, ఓవర్ బ్రిడ్జిల కింద, బస్సు, రైల్వేస్టేషన్లలో రాత్రికి నిద్రించి తెల్లారగానే మళ్లీ జీవన ప్రయాణం సాగిస్తుంటారు. ఇటువంటివారు జిల్లాలో80వేలమంది ఉన్నట్టు గతంలో ఓ ప్రైవేట్ సర్వే గణాంకాల్లో వెల్లడించింది. వీటిని గమనించిన యునెస్కో భారతదశంలోని ఏపీలో ఒక జిల్లాలో ఇటువంటి దారుణమైన పేదరికం ఉందంటే మిగిలిన జిల్లాలు, రాష్ట్రాల్లో పరిస్థితి ఎంత దుర్లభంగా ఉంటుందో అంటూ అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు తెలిసేలా ఓ ప్రైవేట్ మ్యాగజైన్‌లో ఆర్టికల్ ప్రచురించింది. ఇది జరిగి ఏడేళ్లు కావొస్తోంది. దీనిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం అప్పట్లో చర్యలు తీసుకుని నిరాశ్రయులకు గూడు కల్పించాలని సంకల్పించింది. కానీ అది నెరవేరలేదు. తాజాగా మోదీ సర్కారు దీనిపై సీరియస్‌గా దృష్టిసారించింది. రాష్ట్రాలవారీగా ఇటువంటి నిరాశ్రయుల జాబితాను సర్వే చేసి వాస్తవ పరిస్థితిపై తమకు నివేదిక పంపాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. దీంతో ఈనెల 5న రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి,పురపరిపాలనాశాఖ సంయుక్తంగా జిల్లా యంత్రాగానికి ఓ ఉత్తర్వు జారీ చేశారు. వాస్తవ నిరాశ్రయుల జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించారు.

నిరాశ్రయులుండరు

ఎవరూ లేని, ఉన్నా ఆదరణ లేని, ఆదరణ ఉన్నా బయట జీవిస్తున్నవారు... ఇక నుంచి నిరాశ్రయులుగా జీవించనవసరం లేకుండా యంత్రాంగం చర్యలు తీసుకోబోతోంది. ఇందుకు తొలుత పట్టణ ఆవాసాల్లో నిరాశ్రయులు, ఒంటరి వారు, నిస్సహాయులు, బిచ్చమెత్తుకునేవారు, అనారోగ్యంతో బాధపడేవారు, రోడ్డుపక్కన, వంతెనల కింద, తూరల్లో, పార్కుల్లో, బస్‌షెల్టర్, రైల్వే, బస్‌స్టేషన్, ఇతర భవన సముదాయాల్లో రాత్రి బసచేస్తున్న వారిని గుర్తించి వారికి ఆశ్రయం కల్పించడానికి పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ(మెప్మా) నడుంబిగించింది. ఈనెల 8న ప్రారంభించిన ఈ సర్వేలో భాగంగా కాకినాడ నగరంలో 65మంది నిరాశ్రయులను అధికారులు గుర్తించారు. అర్ధరాత్రి 12గంటల వరకు అన్ని పట్టణ ప్రాంతాల్లో సర్వే చేసి అభాగ్యుల జాబితాను కలెక్టర్ కార్యాలయానికి అప్పగించనుంది. తాజాగా జిల్లావ్యాప్తంగా 400మంది నిరాశ్రయులను గుర్తించారు.

వీరికి ఆసరా ఇలా

వివిధ కారణాలతో నిరాశ్రయులై వీధుల్లో తిరుగుతూ బిచ్చమెత్తుకుని బతుకుతున్న వారికి కేంద్ర ప్రభుత్వమే ఆసరా కల్పిస్తోంది. ఇటువంటి కేటగిరీలో పిల్లలు ఉంటే వారి మానసిక ప్రవర్తన మార్చి, వారి వయసును బట్టి విద్యాబుద్ధులు నేర్పిస్తారు. అనంతరం పాఠశాలల్లో చేర్పిస్తారు. వారి బాధ్యతను ఎన్జీవోలకు అప్పగిస్తారు. దీనికి అయ్యే ఖర్చు సదరు ఎన్జీవో సంస్థలు చూపే ప్రగతి బట్టి రెమ్యునరేషన్‌గా ప్రకటిస్తారు. తొలుత రెమ్యునరేషన్ ప్రకటించకుండా స్వచ్ఛందంగా వీరి బాధ్యత తీసుకునే ఎన్జీవోలకు కేంద్రం అనేక ప్రయోజనాలు కల్పించనుంది. ముందుకు వచ్చే ఎన్జీవో సంస్థల పనితీరు, గతంలో నిర్వహించిన ఫలితాలను మెప్మా పరిగణనలోకి తీసుకుని ఎవరికి బాధ్యత అప్పగించాలో అటువంటి సంస్థలకు రికమెండ్ చేస్తుంది.



నిరాశ్రయులుగా రోడ్డుపై కాలం వెళ్లదీస్తున్న వారి వివరాలు సేకరిస్తున్న మెప్మా పీడీ రత్నబాబు

స్మార్ట్ సిటీ మిషన్ డాక్యుమెంట్-2022 రూపకల్పనకు

అభిప్రాయాలు సేకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: స్మార్ట్ సిటీ మిషన్ డాక్యుమెంట్-2022 రూపకల్పనలో భాగంగా వివిధ అంశాలపై మేధావులు, నిపుణుల అభిప్రాయలను సేకరించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 నాటికి స్మార్ట్ సిటీ ఏ విధంగా ఉండాలనే అంశంపై నగరంలోని వివిధ వర్గాల ప్రజలు, ఎన్ఆర్ఐలు, చార్టర్డ్ అక్కౌంటెంట్ల నుంచి అభిప్రాయాలు సేకరించి డాక్యుమెంట్ రూపొందించాలన్నారు. పై వర్గాల ప్రజలతో మొదటిగా చిన్న గ్రూపులు, తదుపరి విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని, వచ్చే రెండు నెలల్లో ఈ డాక్యుమెంట్ రూపొందించాలన్నారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ పరిపాలనలో వివిధ విభాగాల ఏర్పాటు, వాటి పర్యవేక్షణ కోసం ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్ ఏర్పాటు, ఇప్పటికే పనిచేస్తున్న పరిపాలనా విభాగాలు, ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యం, వాటి పనితీరు విశ్లేషించి తదనుగుణంగా పరిపాలనా విభాగాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదే విధంగా ఇతర ప్రాంతాల్లో ఇప్ప టికే ఏర్పాటైన పరిపాలనా విభాగాలను కూడా పరిశీలించాలని నిర్ణయించారు. కంపెనీల చట్టం-2013 అనుసరించి పూర్తిస్థాయి కంపెనీ కార్యదర్శి నియామకంపై కూడా చర్యలు చేపట్టాలని, ఇద్దరు ఇండిపెండెంట్ డైరెక్టర్ల నియామకం కోసం ఐసీఏఐ నుంచి డేటా సేకరించి తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

స్మార్ట్ సిటీలో భాగంగా 2017-18 సంవత్సరంలో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, ఇ-రిక్షాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్‌పవర్, ప్రతాప్‌నగర్ బ్రిడ్జి, స్మార్ట్ సిటీ 1 అండ్ 2, ఏటిమొగలో ఎస్‌టీపీ ఏర్పాటు, బోటు బిల్డింగ్ యార్డు అభివృద్ధి వంటి వాటిపై సమావేశంలో చర్చించారు. అదే విధంగా గృహాలకు పైప్‌లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ, ఎల్ఈడీ ట్యూబ్ లైట్లు సేకరణ, పంపిణీ తదితర అంశాలపైనా చర్చించారు. కాకినాడలో ఏర్పాటుచేసే గోదావరి కళాక్షేత్రం, ఐపీడీఎస్ పథకం అమలుపై స్మార్ట్‌సిటీ కా ర్పొరేషన్ సీఈవో ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ అధికారులతో చర్చించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్మార్ట్‌సిటీ ఎండీ, కార్పొరేషన్ కమిషనర్ అలీంబాషా, డైరెక్టర్లు, భారత ప్రభుత్వ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి జి.రవీంద్రరెడ్డి, పురపరిపాలన శాఖ ప్రాంతీయ సంచాలకుడు టి. సకలారెడ్డి, సీఈవో జె.సుజయ్‌అరుణ్, ఎస్ఈ సి.విజయకుమార్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ టి.సుబ్బారావు, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

13న సబ్ జూనియర్స్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13న సబ్ జూనియర్స్ ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్టు సంఘ కార్యదర్శి సుంకర నాగేంద్రకిషోర్ గురువారం తెలిపారు. 14 సంవత్సరాలలోపు బాలురు ఈ ఎంపికలకు అర్హులన్నారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో ఎంపికలు ప్రారంభమవుతాయని, హాజరయ్యే క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు. ఎంపిక కమిటీ సభ్యులుగా కేలం శ్రీనివాసరావు, జీపీఆర్ఎస్ కౌర్, పి.శ్రీనివాస్ వ్యవహరిస్తారని ఫుట్‌బాల్ సంఘ ఉపాధ్యక్షుడు సీర గంగాధర్ తెలిపారు. ఎంపికైన జట్టు ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు అనంతపురంలో జరిగే అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9849852561, 9949883756 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



ఢిల్లీలో జరిగిన ఆందోళనలో మాట్లాడుతున్న సీబీసీఎన్‌సీ చైర్మన్ రత్నకుమార్

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

కాకినాడ (ఆంధ్రజ్యోతి): దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని సీబీసీఎన్‌సీ చైర్మన్ ముత్తాబత్తుల రత్నకుమార్ డిమాండ్ చేశారు. ఆగస్టు 10వ తేదీని దళిత క్రైస్తవులు బ్లాక్ డేగా పాటిస్తున్నారన్నారు. గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దళిత క్రైస్తవులు చేపట్టిన ఆందోళనకు ఆయన నాయకత్వం వహించారు. 1966లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు కొన్ని కేటగిరీలకు చెందిన వారిని ఎస్సీలుగా గుర్తించి చట్టబద్ధం చేసినట్టే తమకు కూడా చట్టంలో చోటు కల్పించి రాజ్యాంగం ప్రకారం ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. ఆందోళనలో పాల్గొన్న వారిలో సీబీసీఎన్‌సీ విద్యా సంస్థల కార్యదర్శి మాసా అగస్టీన్, కోశాధికారి బద్దా గోల్డెన్ తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీ ప్రాంగణంలో గిరినాగు సంచారం?

దేవీపట్నం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ప్రమాదకరమైన గిరినాగు సంచరిస్తోందని సిబ్బందితో పాటు పలువురు స్థానికులు అంటున్నారు. గురువారం ఉదయం పారిశుద్ధ్యపనులు చేపడుతున్న సిబ్బంది గిరినాగును చూసినట్టు చెప్పారు. ప్రాంగణ మంతా చుట్టూ గడ్డితో నిండి ఉండడంతో ఆచూకిని కనిపెట్టలేకపోయారు. దీంతో సిబ్బంది, చుట్టుప్రక్కల స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. గిరినాగు సుమారు ఎనిమిది అడుగుల పొడవు ఉన్నట్టు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. ఈ విషయాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డా.దుర్గాప్రసాద్ ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది.

ట్రైకార్ రుణాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

వరరామచంద్రాపురం: మండలంలోని గిరిజన అభ్యర్థులకు గురువారం రేఖపల్లిలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కారం శిరమయ్య ఆధ్వర్యంలో ట్రైకార్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న 126 మంది అభ్యర్థులకు గాను 90మంది ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. రుణాలతో అభ్యర్థులు చేయబోయే వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు, రేఖపల్లి ఎస్‌బీహెచ్ మేనేజర్, వెలుగు సీసీ సోమి నాయుడు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ డేగలయ్య తదితరులుపాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టీ, ఎంపీహెచ్‌డబ్ల్యు(ఎఫ్) ఒకేషనల్ కోర్సులు తాత్కాలిక పద్ధతిన బోధించుటకు అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కేవీఎస్ సాయిరాం తెలిపారు. ఎంఎల్‌టీ పోస్టుకు ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ/బి.ఫార్మశి అర్హత ఉండాలన్నారు. అలాగే ఎంపీహెచ్‌డబ్ల్యు పోస్టుకు బీఎస్సీ నర్సింగ్ చేసి వుండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 11వ తేదీన కళాశాలలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

నేడు ఉపాధ్యాయులకు శిక్షణ

అడ్డతీగల: స్థానిక విద్యావనరుల శాఖ కార్యాలయ ఆవరణలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అన్ని యాజమాన్య పాఠశాలల ఉపాధ్యా యులు తప్పకుండా హాజరవ్వాలన్నారు. మధ్యాహ్నం 2గంటలకు జరిగే సమావేశానికి ఉపాధ్యాయులు సంబంధిత రికార్డులతో రావాలని ఎంఈవో కోరారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

గంగవరం: మండలంలోని పి.నెల్లిపూడి మండల పరిషత్ పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయుడు కేశవాచార్యుల్ని తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. హెచ్‌ఎం సోమిరెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కేశవా చార్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, ప్రసాద్ దొర, విజయలక్ష్మి, మనోజ్, భాస్కర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కేశవాచార్యుల్ని సన్మానిస్తున్న దృశ్యం



రంపచోడవరంలో బంద్ పాటిస్తున్న విద్యార్థులు



గంగవరంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు



మారేడుమిల్లిలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం

రంపచోడవరం: విద్యాసంవత్సరం మొద లై రెండు నెలలు కావస్తున్నా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగాలు పూర్తిగా విఫలమయ్యాయని పీడీఎస్‌యూ డివిజన్ కమిటీ సభ్యులు పవన్, గణేష్, సురేష్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం పీడీఎస్‌యూ ఆధ్వ ర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ సెల్ఫ్ ఇండిపెండెంట్ స్కూల్ యాక్ట్ 2017ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాక్ట్ వల్ల ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, జయ చంద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో.. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు కంగల బాపన్నదొర ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గంగవరంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైజంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపన్నదొర మాట్లాడుతూ రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయుల కుదింపు, పాఠశాల మూసివేత చేపడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కాలేజీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు స్వరూప, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



అడ్డతీగలలో పాఠశాల బంద్ నిర్వహిస్తున్న విద్యార్థులు

గంగవరంలో.. రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా గురువారం వై.రామవరంలో భారత విద్యార్థి సంఘం (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక సెంటర్‌ను తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నినాదాలు చేశారు. కళాశాలలోని అధ్యాపక పోస్టులు, పాఠశాలలోని ఏఎన్‌ఎంల పోస్టులు భర్తీ చేయాలని, అలాగే విద్యాలయాల్లో నెలకొన్న పరిష్కరించాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. అనంతరం తహసీల్దార్ ఎండీ యూసఫ్‌జిలానీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రంపచోడవరం డివిజన్ కమిటీ సభ్యులు కె.రమాదేవి, విభజన సంఘం నాయకుడు కె.శాంతిరాజు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు పండుదొర, నల్లమిల్లి లోకేష్‌కుమార్, పి.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగలలో.. పీడీఎస్‌యూ రంపచోడరం డివిజన్ కార్యదర్శి ప్రకాశ్ ఆధ్వర్యంలో అడ్డతీగలలోని పాఠశాలలు, కళాశాలలు బంద్ నిర్వహించారు. ప్రభుత్వం విద్యను వ్యాపారంగా మారుస్తోందన్నారు. గతేడాది 220సంక్షేమ వసతిగృహాలు మూసివేసిందన్నారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అందలేదన్నారు. ఐక్యవిద్యార్థి సంఘం పిలుపులో పొందుపరిచిన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రధాన రహదారిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ఐ.రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు బంద్ నిర్వహించి, ర్యాలీ చేశారు. పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు కె.చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యా రంగాన్ని ప్రైవేటీ కరణ చేసేందుకు అవలంభిస్తున్న విధానాలను మానుకోవాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు స్కాలర్ షిప్పు, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ ఎండీ యార్ఖాన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకలు పి.భద్రి, కె.రమారెడ్డి, ఎస్‌ఎస్‌ఐ నాయకులు ఈ.జ్యోతిలక్ష్మి, కె.రాంప్రసాద్‌రెడ్డి, ఆర్.జగ్గిరెడ్డి, వి.వెంకన్నబాబు, పి.శ్రీనివాస్, విజయ, విమల, శైలజ తదితరులు పాల్గొన్నారు.

యువత ప్రతిభను వెలికి తీయాలి

బహుమతుల ప్రదాన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్



విజేతలకు బహుమతులు ఇస్తున్న పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: గిరిజన యువత కళా ప్రతిభను ప్రదర్శించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో ఎఎస్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో యువజన సంక్షేమశాఖ, సెట్రాజ్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి యువజనోత్సవాలలో భాగంగా యువ కళాకారులకు వివిధ సాంస్కృతిక కళలలో పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులతో పాటు, ప్రశంసా పత్రాలను పీవో చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ ముఖ్యకార్యనిర్వహణాధికారి పీవీ రమణ, ఎంపీడీవో సరస్వతి, ఎంఈవో ఎ.రామారావురెడ్డి, కేటీ సుబ్బరాంజన్, జ్యోతి, పటాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌షెడ్డు పథకంలో మొక్కల పంపిణీ

అడ్డతీగల: మండలంలోని పలువురు రైతులకు మొక్కల పంపిణీ నిర్వహించారు. మండలంలోని లోతట్టు పంచాయతీ పరిధిలోని దుశ్చర్తి ప్రాజెక్టుకు సంబంధించి దాకోడు పంచాయతీలో వాటర్‌షెడ్డు గ్రామాలైన రాజుపాలెం, కొత్తూరు, వేముల వాడ, పొత్తులూరు, డి.రామవరం పంచాయతీ గ్రామాలైన అనుకులపాలెం, జె.కొత్తూరు, డి.అమ్మపేట గ్రామాల్లోని వాటర్‌షెడ్డు ద్వారా 2017-18లో 5510 జీడిమామిడి మొక్కలు పంపిణీ చేశారు. ఈ మొక్కలు ఏపుగా పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మొక్కలను మంచిగా పెంచుకోవ డానికి రైతులకు అవగాహన కల్పించారు. ఈ మొక్కల ద్వారా గిరిజనులు ఆర్థికాభివృద్ధి పెంపొందించుకోవచ్చని సూచించారు. రోజువారీ కూలీలకు బయటకు వెళ్లకుండా తమ పొలంలోనే ఈ మొక్కలను సంరక్షించు కోవడం ద్వారా వారికి భృతి కూడా ప్రభుత్వం కల్పిస్తుంద న్నారు. తర్వాత ప్రతీ ఏడాది జీడి మామిడి ద్వారా వేలాది రూపాయిలు ఆర్జించ వచ్చన్నారు. ఈ ఏడాది జీడిమామిడి ఫలసాయం ఆశా జనకంగా ఉండడంతో గిరిజనులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్‌దొర, ఎంపీపీ అన్నం సత్తిబాబు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్డు ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్‌దొర, బి.పులిరాజు పాల్గొన్నారు.



గిరిజన లబ్ధిదారులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో



ప్రభుత్వ పథకాలతో గిరిజనుల అభివృద్ధి

● జడ్పీటీసీ బుజ్జి చిన్నాలమ్మ పిలుపు

రాజవొమ్మంగి: గిరిజనులంతా అభివృద్ధి బాటలో పయనించాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ బుజ్జి చిన్నాలమ్మ సూచించారు. ఆదివాసీ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రానికి 40 కిలో మీటర్ల దూరంలోని మారుమూల ప్రాంతమైన నాగులకొండ పరివాహక ప్రాంతంలోని గిరిజన గ్రామాలను గురువారం ఆమె సందర్శించి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా లోదొడ్డి పంచాయతీ పాకవెల్తి గ్రామంలోని గిరిజనులందరికీ కంచాలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం ఓ గిరిజన మహిళగా నిరంతరం కృషి చేస్తానన్నారు. టీడీపీ ప్రభుత్వ హయంలోనే లోదొడ్డి వరకు తారు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అలాగే త్వరలోనే పాకవెల్తి వరకు పూర్తి స్థాయిలో రహదారి సౌకర్యం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన చిన్నారులు విద్యావంతులుగా చేయాలని



గిరిజనుల సమస్యలను తెలుసుకుంటున్న జడ్పీటీసీ బుజ్జి చిన్నాలమ్మ

అప్పుడే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని దీనితో సామాజికంగా ఆర్థికంగా అందరూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతారని టీడీపీ మండల అధ్యక్షుడు, సొసైటీ ప్రెసిడెంట్ గణజాల తాతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుచూరి పొట్టబ్బాయి, ముర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

వరరామచంద్రాపురం: నేడు మం డలంలోని పెదమట్టపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రేఖపల్లి వైద్యాధికారి డాక్టర్ మాధవ్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి రాజమహేంద్రవరానికి చెందిన గౌతమీ నేత్రాలయం, కాకినాడకు చెందిన డీఆర్‌ఏ పెరవల్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు నేత్ర సంబంధిత వ్యాధులకు కూడా వైద్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ అవకావాన్ని వరరామ చంద్రాపురం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చట్టాలు ఉన్నా అమలులో విఫలం

- ఏజెన్సీ మానవ హక్కుల కేంద్రం



జెండాను ఆవిష్కరిస్తున్న ఏజెన్సీ మానవ హక్కుల కేంద్రం ప్రతినిధులు

రంపచోడవరం: గిరిజన సంక్షేమ చట్టాలు అనేకం ఉన్నా, ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఏజెన్సీ మానవ హక్కుల కేంద్ర ప్రతినిధులు పుట్టా రాంబాబు, చుక్కా సంతోష్‌కుమార్ ఆరోపించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మానవ హక్కుల కేంద్రం కార్యాలయంలో ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూమి, నీరు, అడవిపై పూర్తి యాజమాన్యపు హక్కు గిరిజనులకే చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ కె.పుష్పరాజ్, ఆదివాసీ ప్రతినిధులు భూముల నాగారత్నం, సాగిన దొంగబాబు తదితరులు పాల్గొన్నారు.

పాలకుల విధానాల వల్లే సమస్యలు

● అఖిల భారత రైతుకూలీ సంఘం

రంపచోడవరం: పాలకుల విధ్వంసకర విధానాల వల్లే ఆదివాసీలకు సమస్యలు ఉత్పన్నయ్యాయని అఖిల భారత రైతుకూలీ సంఘం డివిజన్ కార్యదర్శి పండెల సోమన్న అన్నారు. మండలంలోని భీమవరం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదవాసీల హక్కులు రక్షణకోసం చేసిన చట్టాలు, రాజ్యంగ నిబంధనలు నీటిమీద రాతల్లా మిగిలిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీవీఎల్ నాయకుడు పి.పాపన్న, బిల్లా జగ్గారావు, సూంట్రు కాసులమ్మ, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ నాయకుడు సోమన్న.. హాజరైన ఆదివాసీలు

స్వాతంత్ర్య వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

సెక్టోరియల్ అధికారులతో పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: స్థానిక జూనియర్ కళాశాలలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఈనెల 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబధించి మందస్తు ఏర్పాట్లపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాలు పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ప్రతి శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేసి ప్రశంసాపత్రాలు జారీకై చర్యలు తీసుకోవాలని, నివేదికలు రూపకల్పన చేసి ప్రశంసా పత్రాలు తయారు చేయాలని ఐటీడీఏ అధికారులను ఆదేశించారు. ఈఈ గిరిజన సంక్షేమ శాఖ ఓవరాల్ పర్యవేక్షణ చేయాలని, పోలీస్ శాఖ గాడ్ ఆఫ్ ఆనరు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గిరిజన ఉపసంచాలకుడు బాలబాలికలతో విభిన్నరీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు గౌవర వందన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పబ్లిసిటీ విభాగం 71వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని తయారు చేయాలని, మండల అభివృద్ధి, తహసీల్దారు, ఐటీడీఏ అధికారుల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ పి.కె.నాగేశ్వరరావు, ఏవో డీవీ రమణ, వెలుగు ఏపీడీ సత్యంనాయుడు, సీడీపీవో భాగ్యరేణుక, పీహెచ్‌వో బి.శ్రీనివాసులు, ఏడీఎం&హెచ్‌వో పవన్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలను నాటడంపై అవగాహన



డ్రమ్ సీడర్ పరికరంతో వరి విత్తనాలు నాటుతున్న రైతు

రాజవొమ్మంగి: ఆత్మ పీఎంకేఎస్‌వై పథకం ద్వారా డ్రమ్ సీడర్ పరికరంతో వరి విత్తనాలు వేయడంపై రైతులకు అవగాహన కల్పించమని ఆత్మా బీటీఎం నీలి బాబురావు తెలిపారు. ఈ మేరకు మండలంలోని అమినాబాద్ పంచాయతీ వణకరాయిలోని రైతు కె.నాగిరెడ్డి, కె.భాస్కరరావుకు చెందిన వరి పొలాల్లో డ్రమ్ సీడర్ ద్వాదా విత్తనాలను వేసిన్నట్లు తెలిపారు.

60 మందికి దంతవైద్య పరీక్షలు

అడ్డతీగల: స్థానిక కమ్యూనిటీహాల్ ఆవరణలో రిటైర్డు ఎంప్లాయిస్, పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రమా డెంటల్ సుపర్‌స్పెషాల్టీ నిర్వహించిన ఉచిత దంతవైద్య శిబిరంలో 60మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 20మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేశారు. ఈ వైద్యశిబిరం ఎస్ఐ గణేష్‌కుమార్ ప్రారంభించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రమా డెంటల్ సూపర్‌స్పెషాల్టీ వైద్యాధికారులు సేవలందించారు.

కట్న వేధింపులకు వివాహిత ఆత్మహత్య

కూనవరం: కట్నవేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామానికి చెందిన శిరీష(20)కు మండలం పోలిపాక గ్రామానికి చెందిన వ్యక్తితో రెండేళ్ల క్రితం వివాహమైంది. ఐతే వారి కాపురం సజావుగానే సాగుతోంది. ఇటీవల కాలం నుంచి ఆమెపై భర్త అత్తింటివారు అదనపు కట్నం కోసం వేదిస్తుండడంతో ఆమె మనస్తాపానికి గురై గురువారం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి మోరంపల్లి చుక్కయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా గణపతి

రాజవొమ్మంగి: ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలను బి.గణపతి గురువారం విధులను చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ మేనేజర్‌గా పని చేసిన జనార్ధన్ విజయవాడ జోన్‌కు బదిలీ అయ్యారు. కాగా ఇక్కడ సబ్ మేనేజర్‌గా పని చేస్తున్న గణపతికి మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టేందుకు డీజీఎం కార్యాలయం నుండి ఉత్తర్వులు అందడంతో విధుల్లో చేరారు. కాగా ఈ బ్యాంక్‌లో జనరల్ స్టాఫ్‌గా పని చేస్తున్న ఎం.సాయి కిరణ్ సబ్ మేనేజర్‌గా బాధ్యతలను చేపట్టారు. వారిని బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు అభినందించారు.

12నుంచి 15వరకు వరుస శెలవులు

ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన బి.గణపతి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 12నుంచి 15వరకు వరుసగా శెలవులు రావడంతో ఖాతాదారులు ఇబ్బందులు గురి కాకుండా శనివారం జరిగే పని దినాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా బ్యాంక్ అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమన్నారు.


కడబాల రత్నం మృతి పార్టీకి తీరనిలోటు

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంశెట్టి



వై.రామవరం: పార్టీ సీనియర్ కార్యకర్త కడబాల రత్నం మృతి పార్టీకి తీరనిలోటని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. అనారోగ్యానికి గురైన కడబాల రత్నం ఈనెల 8న కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. గురువారం సీతంశెట్టి వెంకటేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు రత్నం కుటుంబీకులను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీను విడవకుండా తనవంతు సేవలను అందించిన రత్నం మృతి తీరని లోటని సీతంశెట్టి అన్నారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గొర్లె శ్రీకాంత్, గంగవరం టీడీపీ నాయకుడు కనిగిరి రాంబాబు, స్థానిక ఎంపీటీసీ గుడ్ల హేమమణి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి విద్యుత్ శాఖ ఏఈగా సుధాకర్



రాజవొమ్మంగి: రాజవొమ్మంగి విద్యుత్ శాఖ ఏఈగా కె.సుధాకర్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు ఏఈగా పని చేస్తూ బదిలీపై వచ్చి ఇక్కడ విధుల్లో చేరారు. కాగా ఇప్పటి వరకు రాజవొమ్మంగి ఏఈగా పని చేసిన ఎం.దొరబాబు బదిలీపై మొగల్తూరు వెళ్ళారు. సుధాకర్‌ను సిబ్బంది మర్యాద పూర్యకంగా తమ అభినందనలను తెలిపారు.

'పునరావాసంలో ఆ స్థలాలు మాకొద్దు'

అధికారులకు నిర్వాసితుల విజ్ఞప్తి

దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులుగా మారుతున్న గిరిజనేతరులకు ప్రభుత్వం కృష్ణునిపాలెం పంచాయతీ శివార్లోని ఫోక్సుపేట కొండ ప్రాంతంలో సేకరించిన భూమి తమకు వద్దని నిర్వాసిత గిరిజనేతరులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో పలుమార్లు కోరుకున్న చోట పునరావాసం, మెరుగైన పునరావాసం, నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని ప్రకటనలు చేసిన ప్రభుత్వం, అధికారులు తమను బ్రతుకుతెరవు లేని చోట బలవంతంగా అందరినీ ఒకేచోట కట్టి పడేసే విధానాలకు శ్రీకారం చుడుతున్నారని తమకు ఎంతమాత్రం ఆ భూములను పునరావాసం కోసం తీసుకునేదిలేదని నిర్వాసితులు తెగేసి చెబుతున్నారు. వ్యవసాయ కూలీలుగా బ్రతుకుతున్న తమకు జీవనోపాధి కల్గనిచోట మెగాసిటీని నిర్మిస్తామని నమ్మబలకడం మోసానికి గురిచేయటంలాంటిదేనని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అందరినీ ఒకే చోట కాకుండా ఆయా గ్రామాల ప్రజలు కోరుకున్నచోట పునరావాసం కల్పించాలని నిర్వాసితులు వేణుగోపాల మురళీకృష్ణ, తిరుమల శెట్టి శ్రీనివాస్, పల్లి పోసిబాబు, కె.రాంబాబు, వానపల్లి వీరబాబు, బుర్రె ఆనందరావు, లంక హరిశ్చంద్రుడు, రాజమండ్రి మణెమ్మ, మిరియాల వెంకన్న దొర, గేదల పెద సత్యనారాయణ, శ్రీనివాస్ వ్యతిరేకిస్తున్నారు. దీనిపై ఆర్‌అండ్‌ఆర్ అధికారులను, ఐటీడీఏ అధికారులను కలసి తమ మొరను విన్పించనున్నట్టు నిర్వాసిత బాధితులు చెబుతున్నారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కాకినాడ నుంచి ప్రత్యేక రైళ్లు

సామర్లకోట: ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కాకినాడ-కాచిగూడ, కాకినాడ-సికింద్రాబాద్ మధ్య పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు చెప్పారు. ఈ నెల 10,12,14,24 తేదీల్లో నెం.07452 కాచిగూడ-కాకినాడ మధ్య ప్రత్యేక రైలు బయలుదేరుతుందని కాచిగూడలో సాయంత్రం 6.45కు బయలుదేరి నడికుడి మీదుగా గుంటూరు చేరుకుని, మరుసటి రోజు తెల్లవారు జామున 5.40కి కాకినాడ టౌన్‌కి చేరుకుంటుంది. 07453 నెంబరు గల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు కాకినాడ-కాచిగూడ మధ్య ఈ నెల 11,13,27 తేదీల్లో బయలుదేరుతుంది. కాకినాడ టౌన్ నుంచి సాయంత్రం 6.15 నిమిషాలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున ఐదు గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. 07075 నెంబరు గల రైలు సికింద్రాబాద్-కాకినాడ మధ్య ఈ నెల 11న సాయంత్రం 5.55 నిమిషాలకు బయలుదేరి నడికుడి మీదుగా మరుసటి రోజు తెల్లవారుజామున 5.50 నిమిషాలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. 07076 నెంబరు గల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు కాకినాడ టౌన్ - సికింద్రాబాద్‌ల మధ్య ఈ నెల 12న రాత్రి 7.40 నిమిషాలకు బయలుదేరి నడికుడి మీదుగా గుంటూరు చేరుకుని మరుసటి రోజు ఉదయం 7.40 నిమిషాలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లలో ఏసీ 2 టైర్ 2, త్రీ టైర్ 9, స్లీపర్ క్లాస్ కోచ్‌లు 5, జనరల్ బోగీలు ఉంటాయని, వీటికి రిజర్వేషన్ ప్రక్రియ ఆయా స్టేషన్‌లలో జారీ చేస్తున్నట్లు రైల్వే అధికారులు చెప్పారు.

పుండుగా మారిన ఉరి ఉచ్చు

నాగాయమ్మ పరిస్థితిపై మహిళా కమిషన్ ఆరా



నాగాయమ్మ మెడకైన గాయం

తొండంగి అర్బన్: కన్న కొడుకే ఆస్తి కోసం తల్లినే కడతేర్చాలని చూడగా కొన ఊపిరితో బతికి బయటపడ్డ ఆమెకు గాయాలు మళ్లీ తిరగ బెట్టాయి. కాలు కిందపెట్టలేని దుస్థితిలో మంచానికే పరిమితం కాగా కుమార్తె తాటిపర్తి వరలక్ష్మి ఆ తల్లికి సేవలు చేస్తోంది. కుడి కాలు, కుడి చేతిపై కత్తితో గాయపరచడంతో వైద్యులు శస్త్ర చికిత్సలు చేసి కుట్లు వేశారు. ఉరివేసే యత్నంలో మెడకు తాడు బిగించడంతో అది ఇప్పుడు పుండుగా మారింది. తొండంగి మండలం వేమవరానికి చెందిన నేమాల నాగాయమ్మ (70)ను తన కొడుకు రాంబాబు భార్యతో కలిసి హత్య చేసే యత్నంలో మెడకు ఉరివేయబోయిన విషయం విదితమే. చుట్టు పక్కల వారి రాకతో నిందితులు పరారయ్యారు. ఆ తల్లి చావుకు దగ్గరగా వెళ్లి ప్రాణాలతో బయట పడింది. సంఘ టన జరిగిన నాటి నుంచి ఆమె తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతోంది. మెడచుట్టూ తాడు చేసిన గాయం ఇపుడు పుండుగా మారింది. తీవ్ర బాధతో ఆమె మంచానికే పరిమితమైంది. అదే గ్రామంలో ఉంటున్న తాటిపర్తి వరలక్ష్మి తల్లి దగ్గరే ఉండి సేవలు చేస్తోంది.

మహిళా కమిషన్‌కు నివేదిక

నాగాయమ్మపై కొడుకు హత్యాయత్నానికి పాల్పడ్డ దుర్ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించింది. ఆమెను పరామర్శించి నివేదిక పంపాలని ఆదేశించినట్లు తుని పట్టణ ఐసీడీఎస్ సీడీపీవో అమ్మాజీ తెలిపారు. కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మరోసారి బాధితురాలిని పరామర్శించామన్నారు. ఆమె పరిస్థితి ఇంకా మెరుగుపడాల్సి ఉందని వైద్యులు చెప్పారన్నారు. గాయాలు తిరగబెట్టడంతో కొంత ఇబ్బందికర పరిస్థితిలో ఉందన్నారు. ఆమె పరిస్థితిపై మహిళా కమిషన్‌కు పూర్తి వివరాలు అందజేశామన్నారు. నిందితులైన కొడుకు, కోడలు పరారీలోనే ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నట్లు హెచ్‌సీ మాణిక్యం తెలిపారు.



ఎమ్మార్ వ్యాక్సిన్‌ను పర్యవేక్షిస్తున్న డాక్టర్ అభిషేక్ జైన్

జిల్లా వ్యాప్తంగా 6లక్షల మందికి ఎమ్మార్ వ్యాక్సిన్

● జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్ జైన్

తొండంగి అర్బన్: ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షల మందికి ఎమ్మార్ వ్యాక్సిన్ వేసినట్టు వ్యాక్సినేషన్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్ జైన్ తెలిపారు. గురువారం ఆయన తొండంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాక్సిన్ అమలును మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ యడ్ల బేతాళుడితో కలిసి పర్యవేక్షించారు. ఇప్పటి వరకు 6లక్షల మందికి వ్యాక్సినేషన్ చేశామన్నారు. తట్టు, రుబెల్లా నుంచి చిన్నారులకు పూర్తిగా ఉపశమనం కలుగజేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గడువులోగా నూరుశాతం లక్ష్యాన్ని అధిగమించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయవచ్చన్నారు. యడ్ల బేతాళుడు మాట్లాడుతూ మండలంలోని నిరక్షరాస్యులకు సిబ్బంది అవగాహన కల్పించి వ్యాక్సిన్ వేయించాలని కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మల్లిక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్ వ్యాక్సినేషను ప్రక్రియ వేగంగా సాగుతోందన్నారు. డాక్టర్ పావని మండలంలో వ్యాక్సినేషన్ గురించి వివరించారు. మురాలశెట్టి సత్యనారాయణ, చీకట్ల చక్రరావు, దూలం బుజ్జి, కామిరెడ్డి సింహాద్రి, ద్రాక్షారపు సత్తిబాబు, యడ్ల సూరిబాబు, నరహరిశెట్టి సూర్యప్రకాశరావు, పేకేటి యజమాని తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం

అమలాపురంటౌన్: కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తిబాబు అన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో సామాన్యులతోపాటు కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికుల్లో చైతన్యం తీసుకు వచ్చే లక్ష్యంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జోన్లగా ఏఐటీయూసీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 11 నుంచి మూడు రోజులపాటు అమలాపురంలో దుడ్డివారి అగ్రహారంలోని విశ్వబ్రాహ్మణ సామాజిక భవనంలో తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన ఏఐటీయూసీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. అమలాపురం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో శిక్షణ తరగతుల వివరాలను సత్తిబాబు వెల్లడించారు. సమస్యల పరిష్కారం కో

నేటి నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల ఏఐటీయూసీ కార్యకర్తల శిక్షణా తరగతులు

సం ప్రజలతో కలిసి కార్మికులు ధీటుగా పనిచేసేందుకు శిక్షణలు దోహదపడతాయన్నారు. కార్మిక చట్టాలపై పూర్తి అవగాహన కల్పిస్తారు. శిక్షణా తరగతులను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఆహ్వాన కమిటీకి గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ కలిదిండి రవికిరణ్ వర్మ వ్యవహరిస్తారు. సంఘ అధ్యక్షుడిగా మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయకరావు, ప్రధాన కార్యదర్శిగా కె.సత్తిబాబు, కోశాధికారిగా గుత్తుల విజయభాస్కరరావులను నియమించారు. 11వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రావుల రవీంద్రనాథ్ ముఖ్యఅతిథులుగా హాజరై కార్మికులకు దిశానిర్దేశం చేస్తారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి కిర్ల కృష్ణారావు కార్మిక పతాకాన్ని ఆవిష్కరించి శిక్షణాతరగతులను ప్రారంభిస్తారని వెల్లడించారు. సమావేశంలో సంఘ



సమావేశంలో మాట్లాడుతున్న కె.సత్తిబాబు

కార్యదర్శి దొమ్మేటి రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వాసంశెట్టి సత్తిరాజు, కొప్పుల కృష్ణ, కొండా దుర్గారావు, కురవ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి



మృతుడు సత్యనారాయణ

అనపర్తి(పెదపూడి): పెదపూడి మండలం ఏపీ త్రయంలో గురువారం జరిగిన ప్రమాదంలో విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందినట్టు పెదపూడి ఎస్‌ఐ కిషోర్‌బాబు తెలిపారు. మండలంలోని కరకుదురుకు చెందిన బత్తుల సత్యనారాయణ(45) ఏపీ త్రయంలోని చేపల చెరువుల వద్ద పనిచేసుకుని జీవిస్తున్నాడు. గురువారం పనికి వెళ్లిన సత్యనారాయణ స్నేహితుడితో మాట్లాడుతూ పక్కనే ఉన్న విద్యుత్ వైరును కర్రగా భావించి చేతిని ఆన్చాడు. విద్యుత్ షాక్‌కు గురై తీవ్రగాయాల పాలయ్యాడు. వెంటనే సత్యనారాయణను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సత్యనారాయణ కుమారుడు శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

ఆ దాడి కేసు ఏమైంది?

ఎటపాక: కూనవరం మండలానికి చెందిన ప్రైవేట్ బస్సు ట్రావెల్స్ యాజమాని యాల్ల మహేష్‌పై గత నెల జరిగిన దాడి కేసుపై ఆరోపణలు వస్తున్నాయి. నిందితులకు పోలీసుల కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాడి జరిగి 25 రోజులు కావస్తున్నప్పటికీ నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. నిందితుల తరపు నుంచి భద్రాచలంలోని తెలంగాణ వాసులు కలుగ జేసుకుని పోలీసులపై తీవ్ర ఒత్తిళ్లు తీసుకువస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పాపికొండల పర్యాటక యాత్రికుల రాకపోకల కోసం మహేష్ ప్రైవేట్ ట్రావెల్స్ నడుపుతున్నాడు. ఈ క్రమంలోనే జూలై 15న పర్యాటకులు యాత్ర ముగించుకుని బస్సుపై భద్రాచలం వెళుతున్నారు. కూనవరం మండలంలోని వెంకటరెడ్డిపేట, నెల్లిపాక నుంచి మూడు ద్విచక్ర వాహనాలపై అడ్డదిడ్డంగా వెళ్తున్న ఆరుగురు యువకులను మహేష్ హెచ్చరించాడు. మద్యం మత్తులో ఉన్న వారు బస్సుని ఆపి మహేష్‌పై దాడి చేశారు. మహేష్ భయంతో అటుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఎక్కి నెల్లిపాకలోని బంధువులకు విషయం చెప్పాడు. దాడిలో మహేష్‌కు ఎడమ కన్నుకు గాయమైంది. ఘటన రోజు రాత్రే మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితులు భద్రాచలానికి చెందిన వారని తెలియడంతో పోలీసులు పట్టుకునేందుకు యత్నించారు. ఈ నేపథ్యంలో ఆ యువకుల తరపు నుంచి భద్రాచలానికి చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకుల నుంచి పోలీసులపై ఒత్తిళ్లు రావడం మొదలయ్యాయి. బాధితుడితో రాజీకి ప్రయత్నాలు జరపాలంటూ వారు ప్రయత్నించారు. బాధితుడు మహేష్ నిరాకరించినట్టు సమాచారం. వైద్యం కోసం రూ.50 వేలు ఖర్చయ్యాయని బాధితుడు వాపోతున్నాడు. ఈ క్రమంలో పది రోజుల క్రితం వారు మహేష్ ఇంటికెళ్లి రాజీ కోసం మాట్లాడినట్టు తెలిసింది. రూ. 2 లక్షల వరకు నష్ట పరిహారం ఇస్తామని, కేసు వెనక్కు తీసుకోవాలని మంతనాలు జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. మహేష్ నుంచి రాజీ ప్రయత్నం కుదరకపోవడంతో పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసును నీరు గార్చే ప్రయత్నాలు చేస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. తనకు న్యాయం చేయాలని, నిందితులపై చర్యలు తీసుకోవాలని మహేష్ కోరుతున్నాడు.



నిందితులను అరెస్టు చేశాం: ఎస్‌ఐ నాగరాజు

మహేష్‌పై దాడికి పాల్పడిన భద్రాచలానికి చెందిన నిందితులపై కేసు నమోదు చేశాం. వారిని ఐదు రోజుల క్రితమే అరెస్టు చేశాం. ఈ కేసు విషయంలో చట్టపరంగానే ముందుకెళ్తున్నాం. బాధితుడికి ఎటువంటి అన్యాయం జరగదు.

మూఢనమ్మకాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: పీవో

ఎటపాక: మూఢనమ్మకాలతో ఆదివాసీలు తమ జీవితాలను పాడుచేసుకోవద్దని, ప్రచారంలో ఉన్న మంత్రాలు, చేతబడులను విడనాడాలని చింతూరు ఐటీడీఏ పీవో జి.చినబాబు అన్నారు. చేతబడుల నెపంతో గొల్లగుప్పలో వలస ఆదివాసీ ఎడయ్య హత్యకు గురైన ఘటనపై గురువారం పీవో విచారణ చేపట్టారు. మూఢనమ్మకాల వల్ల కలిగే అనర్థాలు, నష్టాలను గ్రామంలోని ఆదివాసీలకు వివరించారు. అపోహలతో కుటుంబాల్లో కల్లోలం రేగుతుందని చెప్పారు. గ్రామంలో ఆదివాసీలెవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎంఎస్ జే. చింతామణి, ఎస్‌ఐ నాగరాజు, ఆర్‌ఐ సత్యనారాయణ మూర్తి తదితరులు ఉన్నారు.



ఆదివాసీలతో మాట్లాడుతున్న పీవో చినబాబు →

దళితుల పూరిళ్లకు పట్టాలివ్వాలి

కలెక్టర్‌కు వినతి

కలెక్టరేట్: పెద్దాపురం మండలం ఆనూరులో దళితు పూరిళ్లను యథాతథ స్థితిలో ఉంచాలని, నివాసితులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ పలువురు కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన సర్వే నెంబరు 77/3లో 3.27 ఎకరాల భూమిలో సుమారు 110 కుటుంబాలకు చెందిన దళితులు 18 ఏళ్లుగా నివసిస్తున్నారని ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రామలింగేశ్వరరావు అన్నారు. ఈ పూరిళ్లకు విద్యుత్ సరఫరా, తాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని అనేకసార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి సమస్య వివరించామన్నారు. అయినా పట్టించుకోలేదన్నారు. తక్షణం తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. తొలుత కలెక్టరేట్ ఎదుట కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. రైతు కూలీ సంఘం కార్యదర్శి డి.రమేష్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఎప్పుడు అనుమతిస్తారో చెప్పండి

● పోలీసులను ప్రశ్నించిన ముద్రగడ పద్మనాభం
● మళ్లీ పాదయాత్రకు బ్రేక్


నినాదాలు చేస్తున్న కాపు నాయకులు

కిర్లంపూడి/ప్రత్తిపాడు: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను గురువారం పోలీసులు మళ్లీ అడ్డుకున్నారు. ప్రతిరోజులాగానే ముద్రగడ, కాపు జేఏసీ నాయకులు పాదయాత్రగా ముద్రగడ స్వగృహం నుంచి ఉదయం బయలుదేరారు. అయితే వారు ముద్రగడ ఇంటి గేటు వద్దకు చేరుకోగానే ఓఎస్డీ రవిశంకర్ పోలీసు అధికారులు అడ్డుకున్నారు. పాదయాత్రకు ఎప్పుడు అనుమతిస్తారని ముద్రగడ ప్రశ్నించారు. ఈ క్రమంలో కాపు జేఏసీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కాపు జేఏసీ నాయకులు, కాపులు ధర్నా నిర్వహించారు. పాదయాత్ర చేయకుండా 15 రోజులుగా అడ్డుకోవడం తగదని మండిపడ్డారు. తక్షణం పాదయాత్రకు అనుమతివ్వాలని ఆందోళనకారులు నినాదాలు చేశారు. జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ప్రకాశ్, తుమ్మలపల్లి రమేష్, నల్లా విష్ణుమూర్తి, తోట రాజీవ్, కొప్పన మోహన్‌రావు, గణేశుల రాంబాబు, చక్కపల్లి సత్తిబాబు, సానా సూకరాజునాయుడు, చల్లా సత్యనారాయణ, సర్పంచ్ పెంటకోట నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కార్యాచరణకు నిర్ణయాలు

శుక్రవారం నుంచి కాపు ఉద్యమ ఉధృతికి పలు కార్యక్రమాలు చేపట్టాలని కాపు జేఏసీ నాయకులు నిర్ణయించారు. ప్రతి రోజూ మధ్యాహ్నం కంచాల మోత, సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శనలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ముఖ్యకూడళ్లలో రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించి ఆందోళనను ఉధృతం చేయాలన్నారు. సోషల్ మీడియాలో ఉద్యమ వార్తల ప్రచారాన్ని విస్తృతం చేయాలన్నారు.

అక్టోబరు చివరికి 'చింతలమోరి' పథకం పూర్తి

● నవంబర్ 1 నుంచి అందుబాటులోకి..
● కలెక్టర్ కార్తికేయమిశ్రా


చింతలమోరి పథకం మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా

మలికిపురం: సుమారు మూడు వేల మంది రైతులకు ఉపయోగపడే చింతలమోరి ఎత్తిపోతల పథకం పనులు అక్టోబరు నెలాఖరుకు పూర్తికానున్నాయని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. చింతలమోరిలో రూ.30కోట్లతో జరుగుతున్న ఎత్తిపోతల పథకం పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పంప్‌హౌస్, చెరువును పరిశీలించారు. నవంబరు 1 నాటికి పథకం అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులు రూ.30 కోట్లతో పనులు చేపట్టామని శంకరగుప్తం, చింతలమోరిలకు చెందిన ఎస్సీ సొసైటీకి చెందిన 2960 ఎకరాల భూములకు ఉపయోగం ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రధానమైన పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా వెంటనే పూర్తిచేసి ప్రజలకు ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు. పంట కాల్వలోకి లెట్రిన్ పైపులను పెడుతున్నారని, తొలగించే ప్రయత్నం చేస్తే తిరుగుబాటు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట ఏపీఎస్ఐడీసీ ఈఈ టీఎల్ నరసింహారావు, డీఈ కేవీ భాస్కరరెడ్డి, తహసీల్దార్ జి.శేషగిరిరావు, సర్పంచ్ వీబీఎస్ గోపాలరావు, మండల టీడీపీ అధ్యక్షుడు అడబాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.


ఎత్తిపోతల పథకాలతో ఆయకట్టు స్థిరీకరణ

ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్


మాట్లాడుతున్న దినేష్‌కుమార్

రంపచోడవరం: ఐటీడీఏ పరిధిలో 26 ఎత్తిపోతల పథకాల ద్వారా సుమారు 3,475 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. ఐటీడీఏ సమావేశపు హాలులో కంపెనీల ప్రతినిధులు, సర్వేలో పాల్గొన్న వీఆర్వోలు, ఉద్యాన వ్యవసాయశాఖ సిబ్బందితో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. 19 ఎత్తిపోతల పథకాల పరిధిలోని 2,463 ఎకరాలకు బిందు తుంపర్ల సేద్య పరికరాలను అమర్చేందుకు నివేదికలు రూపొందించనున్నట్టు చెప్పారు. కమ్యూనిటీ ఎత్తిపోతల పథకాల కింద గిరిజన రైతులను ప్రోత్సహించడానికి చర్యలు చేపట్టామన్నారు. 23 నాటికి బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అమర్చేందుకు అనువైన సాగు భూముల వివరాలను కంపెనీల ప్రతినిధులు అందజేయలన్నారు. ఒకటో తేదీ నుంచి పనులు ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు రైతులను గ్రూపులుగా విభజించి వారికి సబ్సిడీలతో చేయూతనందించాలన్నారు. రాష్ట్ర స్థాయి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఓఎస్‌డీలు వెంకటేశ్వరరావు, రమేష్, ఏపీఎం, ఏపీఎంఐపీ పథక సంచాలకుడు టీవీ సుబ్బారావు, పీహెచ్‌వో బి.శ్రీనివాసులు, వ్యవసాయశాఖ ఏడీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రపతికి అభినందనలు తెలిపిన ఎంపీ పండుల రవీంద్రబాబు


రాష్ట్రపతి కోవింద్‌ను కలిసిన ఎంపీ రవీంద్రబాబు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతి భవన్‌లో అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. లోక్‌సభ దివంగత స్పీకర్ జీఎంసీ బాలయోగితో సాన్నిహిత్యాన్ని కోవింద్ గుర్తు చేసుకున్నారని పండుల రవీంద్రబాబు చెప్పారు. నియోజకవర్గంలో చమురు సంస్థల కార్యకలాపాల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు, ఇతర సమస్యలను రాష్ట్రపతికి వివరించానని, సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారాన్ని అందిస్తానని ఆయన హామీ నిచ్చినట్టు ఎంపీ తెలిపారు.

ముద్రగడ సొంత పనులు చేసుకోవచ్చు: ఎస్పీ

కాకినాడ క్రైం: ముద్రగడ పద్మనాభం పాదయాత్ర అనుమతికి దరఖాస్తు చేసుకోనందు వల్లనే పోలీసులు అడ్డుకుంటున్నారని ఎస్పీ విశాల్ గున్ని స్పష్టం చేశారు. ముద్రగడ పద్మనాభం నిరభ్యంతరంగా ఆయన వ్యక్తిగత పనులు చేసుకోవచ్చునన్నారు. 144 సెక్షన్‌ను ఈ నెల 2వ తేదీన ఎత్తివేశామన్నారు. ప్రస్తుతం సెక్షన్ 30 ఇండియన్ పోలీస్ యాక్ట్ కొనసాగుతుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను సరించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసు శాఖకు సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

పురుషోత్తపట్నం, పట్టిసీమ ప్రాజెక్టులు శుద్ధ దండగ

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్

సీతానగరం: పురుషోత్తపట్నం, పట్టిసీమ నీటి పారుదల ప్రాజెక్టులు శుద్ధ దండగని మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్‌కుమార్, దగ్గుపాటి వెంకటేశ్వరరావులు విమర్శించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.16,000 కోట్ల రూపాయల అంచనాతో ప్రారంభమైన పోలవరం ప్రాజెక్టు ఇప్పటికి రూ.56 వేల కోట్లకు చేరిందని ఇంత ఖర్చుపెట్టి పోలవరం ప్రాజెక్టు కడుతూ మరోపక్క పట్టిసీమ, పురుషోత్తపట్నం ప్రాజెక్టులు ఎందుకని ప్రశ్నించారు. పోలవరం పూర్తయితే ఈ రెండు ప్రాజెక్టులు పడుకుంటాయని కేవలం డబ్బులు దండుకోవడానికే ప్రాజెక్టులని అన్నారు.

విజయం మాదే: టీడీపీ ఎ-ఫారం అందజేత

కాకినాడ సిటీ:కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయం తమ పార్టీదేనని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్సీ లక్ష్మీశివకుమారి, టీడీపీ తుని నియోజకవర్గ ఇన్‌చార్జి యనమల కృష్ణుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజాలతో కలిసి టీడీపీ ఎ-ఫారంను కాకినాడ నగరపాలక సంస్థ మేనేజరు కర్రి సత్యనారాయణకు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు టీడీపీ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే..తమ పార్టీ విజయానికి దోహదపడతాయన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పార్టీ అభ్యర్థుల తరపున ఎ-ఫారం అందజేశామన్నారు.



కార్పొరేషన్ మేనేజర్‌కు టీడీపీ అభ్యర్థులకు సంబంధించి ఎ-ఫారం అందజేస్తున్న నేతలు





49వ డివిజన్ టీడీపీ అభ్యర్థిని పల్లిక ఉషారాణి



40వ డివిజన్ వైసీపీ అభ్యర్థిని బసవా సత్యకుమారి



41వ డివిజన్ బీజేపీ అభ్యర్థి గోడి వెంకట సత్యవతి



40వ డివిజన్.. టీడీపీ అభ్యర్థి జ్యోతుల ఇందిర

సిత్రాలు సూడరో..





40వ డివిజన్‌లో నామినేషన్ వేస్తున్న టీడీపీ అభ్యర్థి సుంకర శివప్రసన్న

టీడీపీ జెండాలతో సినిమా రోడ్డులో ర్యాలీ



28వ డివిజన్.. తీన్‌మార్ డప్పులతో టీడీపీ హంగామా



రామారావుపేటలో వడదెబ్బ.. సేదతీరుతున్న మహిళలు

48 డివిజన్లు చివరిరోజు నామినేషన్లు 451



రికార్డు స్థాయిలో దాఖలు
ముగిసిన నామినేషన్ల ఘట్టం
చివరిరోజు కోలాహలం..హోరెత్తిన ప్రచారం



కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపట్టిన నామినేషన్ల స్వీకరణ ఘట్టం గురువారం సాయంత్రం ముగిసింది. చివరిరోజు నామినేషన్ల దాఖలు కోలాహలంగా హోరెత్తింది. చివరిరోజు రికార్డుస్థాయిలో 451 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం నాలుగు రోజులకు 590 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నామినేషన్లలో పార్టీల తరపున స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు వేశారు. రెండు సెట్ల నుంచి నాలుగు సెట్ల వరకు నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఉన్నారు. వీరిలో టీడీపీ అభ్యర్థులుగా 198 మంది, వైసీపీ అభ్యర్థులుగా 206 మంది, స్వతంత్ర్యులుగా 114 మంది, బీజేపీ 44 మంది, కాంగ్రెస్ అభ్యర్థులుగా 20 మంది, బీఎస్పీ అభ్యర్థులుగా ముగ్గురు, ఇతరులు ఒకరు నామినేషన్లు వేశారు. టీడీపీ నుంచి 28వ డివిజన్ అభ్యర్థిగా టీడీపీ అభ్యర్థి సుంకర పావని, 40వ డివిజన్ అభ్యర్థులుగా జ్యోతుల ఇందిర, సుంకర శివప్రసన్న, కలగా శివరాణి, 8వ డివిజన్ నుంచి అడ్డూరి లక్ష్మి శ్రీనివాస్, 29వ డివిజన్ అభ్యర్థులుగా యాళ్ల పట్టాభి, జ్యోతుల రాము, వాసిరెడ్డి రాంబాబు. 49వ డివిజన్ అభ్యర్థిగా ఎం. సుబ్రమణ్యం, 8వ డివిజన్ అభ్యర్తిగా మహ్మద్ ఆశ నామినేషన్లు వేశారు. వైసీపీ నుంచి 30వ డివిజన్ అభ్యర్థిగా రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, 40వ డివిజన్ అభ్యర్థిగా బసవా సత్యకుమారి, 43వ డివిజన్ నుంచి బాలార్క తెర్లి, 8వ డివిజన్ అభ్యర్థిగా సీకోటి నిర్మల నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ నుంచి 41వ డివిజన్ అభ్యర్థిగా గోడి వెంకట సత్యవతి నామినేషన్ వేశారు.

పలు డివిజన్లలో పోటాపోటీగా టీడీపీ నుంచి మేయర్ స్థానం ఆశిస్తున్న ఆశావహులు ఐదుగురు నామినేషన్లు వేశారు. వైసీపీ నుంచి ముగ్గురు అభ్యర్థులు మేయర్ స్థానం ఆశిస్తూ నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ నుంచి 17 డివిజన్లలో నామినేషన్లు దాఖలు చేయగా, బీజేపీ 14 డివిజన్లలో, బీఎస్పీ 6 డివిజన్లలో, సీపీఐ 1,సీపీఐ 1, వంద మందిపైగా స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారు.టీడీపీ మేయర్ స్థానాన్ని ఆశిస్తూ టీడీపీ నుంచి ఐదుగురు మహిళా జనరల్ అభ్యర్థులు, ముగ్గురు వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తీన్‌మార్ డాన్స్‌లు, బాణా సంచా కాల్పులతో అభ్యర్థులు ఊరేగింపుగా తరలివచ్చి అట్టహాసంగా నామినేషన్లు వేశారు. టీడీపీ నుంచి మేయర్ స్థానం ఆశిస్తూ 8వ డివిజన్ నుంచి అడ్డూరి లక్ష్మీశ్రీనివాస్, 28వ డివిజన్ నుంచి సుంకర పావని, 38వ డివిజన్ నుంచి మాకినీడి శేషుకుమారి, 40వ డివిజన్ నుంచి జ్యోతుల ఇందిర, సుంకర శివప్రసన్న నామినేషన్లు దాఖలు చేశారు. వైసీపీ నుంచి మేయం పీఠం ఆశిస్తూ 30వ డివిజన్ నుంచి రాగిరెడ్డి చంద్ర కళాదీప్తి, 2వ డివిజన్ నుంచి సంగిశెట్టి జాహ్నవి, 4వ డివిజన్ నుంచి పలకా కుమారి ఉన్నారు. కొన్ని కేంద్రాల వద్ద అభ్యర్థులతో పాటు నలుగురిని అనుమతించారు. నామినేషన్ల దాఖలుకు చివరిరోజు కావడంతో 17నామినేషన్ స్వీకరణ కేంద్రాలు జనాలతో పోటెత్తాయి. అభ్యర్థుల తరపున పెద్ద సంఖ్యలో మద్దతుదారులు తరలిరావడంతో నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కట్టుదిట్టం చేశారు.

టీడీపీ విజయం ఖాయం.. అభ్యర్థుల ధీమా

కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని... నామినేషన్లు వేసిన అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. అధికారంలో తెలుగుదేశం ఉండటం, అమాత్యులు అందరూ కాకినాడలోనే ఉండి పర్యవేక్షించడం కొండంత అండగా ఉందని వారు భావిస్తున్నారు. సమయం లేకపోవడంతో ప్రతిరోజు.. వార్డుల వారీగా రివ్యూలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సామాజిక వర్గ నేతలు అందరూ మోహరించారు.40వ డివిజన్ టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జ్యోతుల ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల ఇందిర మీడియాతో మాట్లాడుతూ టీడీపీ హయంలో జరిగిన అభివృద్ధి పనులే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయని పేర్కొన్నారు.

నిన్న టీడీపీ...నేడు వైసీపీ
రంగులు మారుతున్న 'నగర' రాజకీయం

జగన్నాథపురం (పోర్టుసిటీ): రాజకీయాల్లో శాశ్వత శతృత్వం...మిత్రత్వం ఉండదనే విషయం కార్పొరేషన్ ఎన్నికల్లో మరోమారు రుజువైంది. ఈ పరిణామం సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు ఇబ్బందికరంగా పరిణమించింది. నగర పరిధిలోని పూర్తి మత్స్యకార ప్రాంతమైన ఏటిమొగలో 15వ డివిజన్ ఉంది. ఎమ్మెల్యే కొండబాబుకు ప్రధాన అనుచరులుగా ఆ ప్రాంతానికి చెందిన మాజీ కార్పొరేటర్ పినపోతుశాస్త్రి సోదరుడైన పినపోతు సత్తిబాబు(భీమరాజు) కుటుంబం ఉండేది. నిన్న బుధవారం(09-08-17) వరకూ కూడా టీడీపీ వెంటనే వారున్నారు. అయితే ఎన్నికల కాక పెరిగిన నేపథ్యంలో టీడీపీ అభ్యర్థిత్వం కోసం వేచి చూసిన భీమరాజుకు అర్ధరాత్రి ఆశలపై నీళ్ల చల్లుతూ టీడీపీ అభ్యర్థిగా 'అరదాడి శివ' పేరు ప్రకటించారు. దీంతో రాత్రికి రాత్రే భీమరాజును వైసీపీ ఎగరేసుకుపోయింది. గురువారం నామినేషన్లకు చివరిరోజు కావడంతో వైసీపీ అభ్యర్థిగా భీమరాజు నామినేషన్ వేయడం జరిగింది. ఏటిమొగలో కుటుంబ నేపథ్యంతో పాటు రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తిగా భీమరాజును టీడీపీ వదులుకోవడంపై స్థానిక క్యాడర్‌లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పైగా టీడీపీని వీడిన భీమరాజుకు వైసీపీ దన్నుగా నిలిచింది. అయితే అక్కడ కూడా ఇన్నాళ్ళు అభ్యర్థిత్వాలు ఆశించిన వారి పరిస్థితి భీమరాజులాగే ఉండటంతో...15డివిజన్ నగర ఎన్నికలు రసవత్తరంగా మారాయి.

14వ డివిజన్‌కు ఎమ్మెల్యే వనమాడి సోదరుడి కుమారుడు

ఏటిమొగ పరిధిలోని 14డివిజన్‌కు టీడీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సోదరుడైన సత్యనారాయణ కుమారుడు ఉమాశంకర్‌ను టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నగర పాలక సంస్థ ఎన్నికలలో కేంద్ర బిందువుగా ఉన్న నగర ఎమ్మెల్యే కొండబాబు నేరుగా ఆయన కుటుంబ సభ్యులనే అభ్యర్థిగా రంగంలోకి దింపడంతో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. అయితే ఇక్కడ ఇన్నాళ్లు కొండబాబు వారసుడిగా తెరపై నలుగుతున్న ఉమాశంకర్ ఒక్కసారిగా కార్పొరేటర్‌గా పోటీకి దిగడంతో ఎన్నికల చర్చల్లో ప్రధానాంశంగా మారింది. ఇక్కడ ప్రధానంగా ఇద్దరు వ్యక్తులు సీటు ఆశించగా హఠాత్తుగా ఉమాశంకర్ రంగంలోకి దిగడంతో రసవత్తర పోరు తప్పదనిపిస్తుంది. ఆయనపై హెచ్‌ఎంఎస్ అధ్యక్షుడైన అంకాడి సత్తిబాబు వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. మొత్తం ఎన్నికలు జరిగే 48 డివిజన్లలో పోల్చి చూస్తే.. 14, 15 డివిజన్లలోనే రసవత్తర పోరు నెలకొనే అవకాశాలున్నాయి. మిగిలిన చోట్ల హోరాహోరీ పోరు ఉన్నా.. చివరి నిమిషంలో సమీకరణాలు మారిన డివిజన్లు ఇవే కనిపిస్తున్నాయి. 16వ తేదీ వరకు ఉపసంహరణ గడువు ఉంది. ఆ రోజున ఎవరు బరిలో ఉంటారు..ఎవరు తొలగిపోతారనేది తేలిపోతుంది. అప్పుడు అసలైన పోరు తెరపై కనిపిస్తుంది.



తాతా.. బాగున్నావా!

ఎన్నికలనగానే ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది..బీరువాలో కండువా తీయాలి..కళ్లజోడు పెట్టాలి.. ఆ లు(కి)క్కే వేరబ్బా!



కొత్త కన్ను!

నామినేషన్ కేంద్రాల వద్ద బాడీ కెమెరాలతో పోలీసుల నిఘా



ట్రెండ్ మారింది గురూ!

అమ్మయినా,నాన్నయినా, బాబాయ్ అయినా బరిలో ఉంటే అదిరిపోయే స్టెప్పు వేయాల్సిందే!



మిద్దెపై మీరున్నారు.. గద్దెపై నన్నెక్కించండి!

తిలక్ స్ట్రీట్‌లో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి యాళ్ల పట్టాభి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవాదాయ శాఖా మంత్రి పైడికొండ మాణిక్యాలరావు, బీజేపీ నాయకులు

నేడు ఫైనల్..
టీడీపీతో చర్చలు జరుగుతున్నాయి..
బీజేపీకి రెండంకెల సీట్లు ఇవ్వడానికి సూత్రప్రాయ అంగీకారం
దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

భానుగుడి (కాకినాడ):కాకినాడ నగరపాలక సంస్థఎన్నికల్లో బీజేపీకి కేటాయించే సీట్ల సంఖ్య శుక్రవారం తేలిపోనున్నదని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. కాకినాడ శాంతినగర్.. బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీట్ల సంఖ్యపై మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావు, ఆ పార్టీ నేతలతో బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్‌లీడర్ పెనుమత్స విష్ణుకుమార్‌రాజు, రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణలతో కలసి బుధవారం నుంచి సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. ఇందులో రెండెంకెల సంఖ్యకు తక్కువ కాకుండా బీజేపీకి సీట్లు ఇవ్వడానికి సూత్రప్రాయ అంగీకారం కుదిరిందన్నారు. ఏది ఏమైనా గెలుపే ప్రధాన లక్ష్యంగా ఎన్నికల్లో టీడీపీతో కలిసి ప్రచారం చేస్తామన్నారు. చర్చల్లో కుదిరిన హామీల మేరకు తమ అభ్యర్థులు ఆయా స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులు ఎవరైనా బలాబలాలు దృష్టిలో ఉంచుకుని పోటీల్లో ఉంచుతామన్నారు. టీడీపీతో కలిసి పనిచేస్తాం... కలిపి గెలిపిస్తాం... ఈ విషయంలో సందేహం లేదన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేటుకూరి సూర్యనారాయణరాజు, జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య, నగర శాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్, నాయకులు పైడా వెంకటనారాయణ, చోడవరపు పవన్, యార్లగడ్డ రామ్‌కుమార్, ఎన్‌వీ సాయిబాబా, బండారు భాస్కర్ పాల్గొన్నారు.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b	5) b	9) a	15) e	21) d	27) b
2) a	6) a	10) e	16) e	22) b	28) e
3) a	7) a	11) d	17) e	23) b	29) d
4) b	8) e	12) a	18) d	24) b	30) a
		13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డీజిల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోపాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఎను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పిరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డెకనాల్ డి) ఎఎల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రాఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బోరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ అమ్మాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాప్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్ఫరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయొడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు					
		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డీ(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

ఇంటికి చేరిన బాలిక



ప్రత్తిపాడు: మండలంలోని రాచపల్లి గ్రామంలో అదృశ్యమైన దాసరి వీరలక్ష్మి అనే బాలిక గురువారం ఇంటికి చేరింది. ఐదురోజుల క్రితం బాలిక రాచపల్లిలో కనిపించకుండా పోవడంతో బాధిత బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఈబాలిక గురువారం ధర్మవరం కోల్డ్ స్టోరేజీ వద్ద ఉండడంతో రాచపల్లివాసులు గమనించి ఆబాలికను ఇంటికి చేర్చారు. దీంతో బాలిక వీరలక్ష్మి అదృశ్యం వ్యవహారం కొలిక్కి వచ్చింది.

రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు: ఎస్సీ,బీసీ,కాపు కార్పోరేషన్ రుణాల మంజూరుకు ఈనెల 16వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.రామకృష్ణ తెలిపారు.16న ప్రత్తిపాడు ఎస్‌బీఐ, 17న ప్రత్తిపాడు డీసీసీబీ, 18న ఆంధ్రాబ్యాంకు ధర్మవరం, 19న యూబీఐ ప్రత్తిపాడు, 23న ఎస్‌బీఐ ఉత్తరకంచిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తార న్నారు.

'మంచి భోజనం అందించాలి'

ప్రత్తిపాడు: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఎంపీడీవో వి.రామకృష్ణ కోరారు. మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథక అమలుతీరును ఆయన పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మధ్యాహ్నభోజన పథకంలో ఆహారపదార్ధాలు పూర్తి నాణ్యతతో ఉండాలన్నారు. అలాగే విద్యార్థుల హాజరు, భోజన పథకం అమలులో వ్యత్యాసాలు ఉండరాదన్నారు. ధర్మవరం హైస్కూల్‌లో నూతనంగా నిర్మిస్తున్న వంటషెడ్డు ప్రదేశాన్ని ఎంపీడీవో పరిశీలించి హెచ్‌ఎంతో మాట్లాడారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందంజ



ప్రత్తిపాడు మెయిన్ పాఠశాలలో యూటీఎఫ్ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కోడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు

ప్రత్తిపాడు: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందంజలో ఉందని ప్రత్తిపాడు యూటీఎఫ్ మండల శాఖ నాయకులు కోడి శ్రీనివాస్, రాపర్తి రామలింగేశ్వరరావు అన్నారు. యూటీఎఫ్ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మండల పరిషత్ మెయిన్ పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ జెండాను కోడి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంతో పాటు వారి అభివృద్ధికి యూటీఎఫ్ అండగా ఉంటుందని వివరించారు. యూటీఎఫ్ మండల నాయకులు ఎంవీ రమణ, ఎస్.శ్రీనివాస్, మహేశ్వరావు, మహిళా కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూటీఎఫ్ శాఖ ప్రతినిధులు మండలంలోని హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీచేశారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:
వెంకటసూర్య — లై
జయశ్రీ — నేనేరాజు నేనేమంత్రి
కత్తిపూడి:
సత్యనారాయణ — లై
రౌతులపూడి:
శ్రీమహాలక్ష్మి — గురు



ప్రత్తిపాడు మండలం కిట్టమూరు పేటలో పొలాలకు నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల



శంఖవరంలో మాట్లాడుతున్న వరుపుల సుబ్బారావు



జ్యోతుల నవీన్‌ను సత్కరిస్తున్న నాయకులు

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేద్దాం: ఎమ్మెల్యే

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో మెట్ట వ్యవసాయ భూములకు సాగునీరందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారురు. మండలంలోని కిట్టమూరిపేట గ్రామం వద్ద ఉన్న చంద్రబాబుసాగర్ ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పొలాలకు గురువారం ఎమ్మెల్యే వరుపుల సాగునీరు విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం, పోలవరం, పుష్కర సాగునీటి పథకాలకు అనుబంధకాలువలు విస్తృత పరిచి నియోజకవర్గాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో చంద్రబాబుసాగర్ ప్రాజెక్టు కాలువలను అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే వరుపుల తెలిపారు. అదేవిధంగా మండలంలోని గోకవరం గ్రామం వద్ద గల సుబ్బారెడ్డిసాగర్ ప్రాజెక్టు నుంచి శుక్రవారం ఆయకట్టుకు పొలాలకు నీరు విడుదల చేస్తామని ఎమ్మెల్యే వరుపుల వివరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, మండల టీడీపీ నాయకులు జల్లిగంపల ప్రభాకరరావు, చీకట్ల నాని, కాకినాడ గుర్రాజు, బర్ల కృష్ణార్జున, బర్ల శ్రీను, రీసు సత్తిబాబు, శ్రీను, బాబ్జి పాల్గొన్నారు.

పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

శంఖవరం: పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. గురువారం స్థానిక ఆదర్శ పాఠశాల ఆవరణలో రూ.కోటి 45లక్షల ఆర్‌ఎంఎస్‌ఏ నిధులతో నిర్మించిన బాలికా వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని, విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు ఉన్నత విద్యకు ఉపకార వేతనాలు అందజేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థినిలకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త పర్వత రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్, రౌతులపూడి ఎంపీపీ ఇటంశెట్టి సూర్యబాస్కరరావు, జడ్పీటీసీలు బచ్చల గంగ, చెన్నాడ సత్తిబాబు, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, వెన్నా శివ, బద్ది రామారావు, గుద్ధటి నాగేశ్వరరావు, దువ్వాడ సాల్మన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ నవీన్‌కు సత్కారం

నూతనంగా జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన జ్యోతుల నవీన్‌ను అన్నవరం పాలకమండలి సభ్యులు పర్వత రాజబాబు తదితరులు ఘనంగా సన్మానించారు. గురువారం పలు అభివృద్ధి పనులు ప్రారంభ నిమిత్తం తొలిసారి మండలానికి వచ్చిన నవీన్‌ను అభినందన పూర్వకంగా శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. మెట్టప్రాంతానికి చెందిన నవీన్ జడ్పీ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్, వెన్నా ఈశ్వరుడు, జడ్‌పీచైర్మన్ బచ్చల గంగ, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, బద్ది రామారావు, తదితరులు పాల్గొన్నారు.

'కాపులను అవమానించడం సరికాదు'



ఎన్.ఎన్.పట్నంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

రౌతులపూడి; శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న కాపులను అరెస్టులు, బెదిరింపులతో అవమానించడం సరికాదని కాపు నాయకులు అన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా గురువారం రాత్రి ఎన్.ఎన్.పట్నంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాపులను బలహీన వర్గాల జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నేడు హామీలు మరచి తమకు రిజర్వేషన్లు కల్పించమన్నందుకు అవమానాలకు గురిచేస్తున్నాడన్నారు. ప్రతీ కాపు యువకుడు ప్రభుత్వం వేస్తున్న ప్రతీ అడుగును గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతామన్నారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలని పలువురు కోరారు. ఈకార్యక్రమంలో రాచపర్తి సూరిబాబు, పోతుల సత్తిబాబు, పోతుల అప్పలయ్య, పోతుల బీమన్న, పోతుల నాగబాబు, రమేష్, రమణ, రాచపర్తి బుజ్జి, వీరగంగ, సత్తిబాబు,పోతుల మణేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ రైతు సంఘాల ధర్నా



ఏలేశ్వరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక, కిసాన్ మహాసభ సంఘాల నాయకులు

ఏలేశ్వరం: రైతులు పండిస్తున్న పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతుల ఆత్మహత్యల నివారణ, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు నిరసిస్తూ గురువారం ఏలేశ్వరంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ, దాని అనుబంధ అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, కిసాన్ మహాసభ, ఐప్వా మహిళా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రాధ్యక్షుడు ఏగుపాటి అర్జునరావు, లిబరేషన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు మసకపల్లి ధనబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల కార్యకర్తలు, మహిళలు పాల్గొని పట్టణ వీధుల్లో నిరసన తెలిపారు అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి బలవంతపు రైతు భూసేకరణ రద్దుచేయాలని, రైతాంగ ఆత్మహత్యలు నివారించాలని, వలసలు పోతున్న కూలీలకు ఉపాధిహామీ పనులు కల్పించాలని, తదితర డిమాండ్ల సాధన కోరుతూ రెండు గంటలు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందించిన తరువాత బాలాజీచౌక్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో గుమ్మడి పాదాలమ్మ, అంకంరెడ్డి చంటి, పిల్లా కాంతం, కె.నాగలక్ష్మి, కందుల వరలక్ష్మి పాల్గొన్నారు

'భగవంతుని ఆరాధనతోనే అన్నీ సాధ్యం'



లింగంపర్తిలో యోగానంద భారతీస్వామికి స్వాగతం పలుకుతున్న భక్తులు

ఏలేశ్వరం: విశ్వవ్యాప్తుడైన భగవంతుడిని నిత్యం ఆరాధిస్తూ కృతజ్ఞత పూర్వక అర్చనలు, పూజలు చేసి మనవిధిని నిర్వర్తించుకున్నప్పుడే అన్నీ సాధించగలమని విజయనగరం జిల్లా గండిచోళ్లపెంట దశాశ్రమ పీఠాధిపతి హఠయోగశ్రేష్ట శ్రీయోగానంద భారతీస్వామి అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని లింగంపర్తి గ్రామంలో పర్యటించారు. విశ్వహిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రముఖ్ అడపా వీరభద్రరావు నేతృత్వంలో భక్తులు, మహిళలు పూలమాలలు, హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. హిందూధర్మ పతాకాన్ని ఆవిష్కరించిన తరువాత శ్రీరామనామ జప భజనల మధ్య భక్తులతో కలిసి భారతీస్వామి గ్రామంలో శాంతిప్రదర్శన నిర్వహించారు. శ్రీఅల్లూరి సీతారామరాజు సత్రం పంపు కాలనీలో గల శ్రీకృష్ణుని ఆలయం వద్ద నిర్వహించిన ఆధ్యాత్మిక సదస్సులో భారతీస్వామి భక్తులనుద్దేశించి ప్రసంగించారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికతత్వాన్ని అలవరుచుకోవడం ద్వారా మానవ జన్మకు సార్ధకతకు అవసరమైన ప్రయోజన కార్యక్రమాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ ఎస్‌జివి సుబ్బరాజు, లక్ష్మీనర్సాపురం ఆశ్రమస్వామీజీ స్వామి సూర్యానందగిరి, అడపా వీరభద్రరావు, ఆకుల నూకాపతిరావు, వడ్డి పెదపాపరాజు, ఒబిలిశెట్టి త్రిమూర్తులు పాల్గొన్నారు.

బాలరాజుపేట కాలనీలో కల్వర్టు నిర్మించాలి

కిర్లంపూడి: మండలంలోని జగపతినగరంలో ఏర్పాటైన బాలరాజుపేట కాలనీలోకి వెళ్లేందుకు కాలువ వద్ద కల్వర్టు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కొత్తచెరువు నిండిపోయి నీరు కాలువ గుండా ప్రవహించడంతో కాలనీలోకి వెళ్లేందుకు రాకపోకలు స్తంభించిపోతున్నాయి. కాలనీవాసులు రాకపోకలు నానాఅవస్థలు పడుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి కల్వర్టు పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి'

గోకవరం: ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఎంఆర్ టీకాలు తప్పని సరిగా వేయించాలి ఎంపీపీ ఈడి రత్నజ్యోతి అశోక్ అన్నారు. మండలంలోని గుమ్మళ్ళదొడ్డి, గాదెలపాలెం, ఇటికాయలపల్లి, గోపాలపురం, వెంకటనగరం, కృష్ణునిపాలెం, కొత్తూరు, ఠాగూరుపాలెం, భూపతిపాలెం గ్రామాల్లో గల పాఠశాల విద్యా రులకు గురువారం ఎంఆర్ టీకా వేశారు. ఈ సందర్భంగా గుమ్మళ్ళదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొన్నారు. మీజిల్స్, రూబిల్లా వ్యాక్సిన్‌లను ప్రభుత్వం 9నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలకు వేస్తోందన్నారు. చిన్నారులకు ఈ టీకా వేయించే బాధ్యత వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులకు కూడా ఉందన్నారు.

రూ. 3కోట్ల 55లక్షలతో సీసీ రోడ్లు
ఎంపీడీవో రత్నకుమారి



గోకవరం: మండలంలోని వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3కోట్ల 55 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ఎంపీడీవో కె.రత్నకుమారి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ గుమ్మళ్ళదొడ్డి గ్రామానికి రూ.10లక్షలు, కామరాజుపేటలో రూ.40లక్షలు, కొత్తపల్లిలో రూ.30లక్షలు, కృష్ణునిపాలెంలో రూ.30లక్షలు, మల్లవరంలో రూ.25లక్షలు, రంప ఎర్రంపాలెంలో రూ.30 లక్షలు, తిరుమలాయపాలెంలో రూ.40లక్షలు, ఎదురుపాకలో రూ.10లక్షలు, గోకవరంలో రూ.80లక్షలు, గాజులపాలెంలో రూ.20లక్షలు, ఇటికాయలపల్లిలో రూ.40లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. గంగంపాలెం గ్రామంలో రూ.70లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాధనలు పంపామన్నారు. ఆయా గ్రామాలకు మంజూరైన నిధులతో త్వరితగతిన రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని సర్పంచ్‌లకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించినట్టు ఎంపీడీవో తెలిపారు. 14వ ఆర్థిక సంఘం, ఉపాధిహామీ పథకం నిధులతో పనులను చేపడుతున్నట్టు ఆమె చెప్పారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

గోకవరం: యూటీఎఫ్ 44వ ఆవిర్భవ దినోత్సవం గోకవరంలో గురువారం ఘనంగా జరిగింది. స్థానిక మెయిన్ పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో ఆ శాఖకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఆర్.హరినాధ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసేది యూటీఎఫ్ మాత్రమేనని వివరించారు. కార్యక్రమంలో పలువురు యూటీఎఫ్ శాఖకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పీఠంలో శ్రావణ శుక్రవారం పూజలు

రాయవరం: మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠంలో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించనున్నట్టు గురువారం పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబి) తెలిపారు. మూడో శుక్రవారం పురస్కరించుకుని విజయదుర్గమ్మకు పంచద్రవ్యాలతో అభిషేకాలు, విజయవేంకటేశ్వరస్వామి సుప్రభాత సేవ, తులసీదళ అర్చనలతోపాటు అమ్మవారి లక్ష్మీఅష్టోత్తరాలతో కుంకుమపూజలు, నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన చేస్తామని తెలిపారు.

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్-1	లై
స్క్రీన్-2	జయ జానకి నాయక
రాజవేణి	మాయామాల్
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

15న సీఎం జగ్గంపేటకు రాక



బహిరంగ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ, అధికారులు, ప్రజాప్రతినిధులు

జగ్గంపేట: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 15న జగ్గంపేట రానున్నారు. జగ్గంపేట మండలం రామవరంలో పురుషోత్తపట్నం ఫేజ్-2 పంపింగ్ స్కీమ్ పనులు పూర్తికావడంతో సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. అనంతరం గోకవరం రోడ్డులోని గ్రామశివారున నిర్మాణంలో ఉన్న మోడల్‌డిగ్రీ కాలేజీ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు. గురువారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వర రావు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు సభా ప్రాంగణ స్థలాన్ని, పరిసరాలు పరిశీలించారు. హెలీప్యాడ్ ప్రాంతాన్ని సందర్శించారు. సభా ప్రాంగణంలో తీసుకోవాల్సిన విషయాలను ఎమ్మెల్యే నెహ్రూ అధికారులకు వివరించారు. కార్య క్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, తహసీల్దార్ ఎల్.శివమ్మ, సీఐ కాశీవిశ్వనాధం, ఎస్ఐ ఆలీఖాన్, అత్తులూరి సాయిబాబా, మంతెన నీలాద్రిరాజు, కరుటూరి శ్రీను, పీలా మహేష్, మండపాక అప్పన్నదొర తదితరులున్నారు.

ముద్రగడకు కాపుల సంఘీభావం





ముద్రగడ ఇంటి ముందు పహారా కాస్తున్న పోలీసులు, సమావేశం నిర్వహిస్తున్న కాపు నాయకులు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తన నివాసంలో గురువారం రాష్ట్ర కాపు జేఏసీ నాయకుల సమావేశం నిర్వహించారు. వేలంక, సింహాద్రిపురం, రాజు పాలెం, తామరాడ, గోనేడ, సోమవరం పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కాపులు చేరుకుని ముద్రగడకు సం ఘీభావం తెలిపారు. ముద్రగడ నిరవధిక పాదయాత్రకు ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసన వ్యక్తం చేశారు. మహిళలు ముద్రగడ ఇంటికి చేరుకుని మద్దతు పలికారు. ప్రభుత్వానికి సెగ తగిలేలా ఎప్పటికప్పుడు కాపులు ఆందోళనలు చేపట్టాలన్నారు. ఏదేమైనా ఎన్ని రోజులు పోలీసులు పాదయాత్రను అడ్డుకున్నా నిరవధిక పాదయాత్ర ఆగదన్నారు. రోజూ పాదయాత్ర చేపడతా నన్నారు. ఈనెల 26 లోపు మళ్లీ రాష్ట్ర కాపు జేఏసీ సమావేశం జరిగే అవకాశముందని ముద్రగడ ప్రకటిం చారు. మరోపక్క పోలీసు పహారా మామూలుగానే కొనసాగుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో మధ్యా హ్నం కంచాలను గరిటెలతో మోగిస్తూ కాపులు ఆకలి కేక లు వినిపించారు. రాత్రి సమయంలో కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించారు.

చంటిబాబుకు పలువురి పరామర్శ

జగ్గంపేట రూరల్: ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జ్యోతుల చంటిబాబును గురువారం వైసీపీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ పరామర్శిం చారు. చంటిబాబు తల్లి, టీడీపీ సీనియర్ నాయకుడు జ్యోతుల రామస్వామి భార్య అన్నపూర్ణ మృతిచెందారన్న విషయం తెలుసుకున్న సునీల్ జగ్గంపేట మండలం ఇర్రిపాకలోని చంటిబాబు స్వగృహానికి విచ్చేసి చంటి బాబు, రామస్వామిని పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట వైసీపీ జగ్గంపేట, పిఠాపురం కోఆర్డినేటర్లు ముత్యాల శ్రీనివాస్, పెండెం దొరబాబు ఉన్నారు. బుర్రి చక్రబాబు, బేకరీ బాబు, కంచి లక్ష్మణదొర, ఇళ్ల అప్పారావు కాపు, బొదిరెడ్డి చక్రరావు, సాంబారు రాజు తదితరులు చంటిబాబును పరామర్శించారు.



చంటిబాబును పరామర్శిస్తున్న వైసీపీ నాయకులు



పీవీవీను సత్కరిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

జగ్గంపేట రూరల్: మండలంలోని మామిడాడ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి కాండ్రేగుల గ్రామానికి బదిలీపై వచ్చిన యూటీఎఫ్ అధ్యక్షుడు పీవీవీ సత్యనారాయణను గురువారం గ్రామపెద్దలు, యువత ఘనంగా సత్కరించారు. మామిడాడ పాఠశాలను అభివృద్ధి పరిచినట్టు కాండ్రేగుల పాఠశాలను కూడా అభివృద్ధి చేసి మంచి పేరుతీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వరుపుల రంగనాయకులు, రామిశెట్టి చంద్రరావు, భీముడు, లింగం అంజిబాబు, యువత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వాసుదేవరావు

వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి చేయాలి

జగ్గంపేట: మండల గ్రామాల్లో ఐఎస్ఎల్ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో జి.వాసుదేవరావు అన్నారు. గురువారం మండ ల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో వాసుదేవరావు మాట్లాడుతూ గ్రామాల్లో బహిరంగ మల విసర్జన వల్ల ఎదురయ్యే నష్టాలను ప్రజలకు వివరించి గ్రామాలన్నింటిని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామా లుగా తీర్చిదిద్దాలన్నారు. పలు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం మందకొడిగా సాగుతోందన్నారు. కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీవో రాజబాబు, ఈసీ కమల, కార్య దర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



'గ్రావెల్ రోడ్డును తారురోడ్డుగా మార్చాలి'

కిర్లంపూడి: మండలంలోని వేలంక నుంచి ప్రత్తిపాడు వైపు వెళ్లే గ్రావెల్‌రోడ్డును తారురోడ్డుగా మార్పుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న గ్రావెల్ రోడ్డుపై నిత్యం రాకపోకలు పెరిగాయని ప్రజలు తెలుపుతున్నారు. గ్రావెల్ రోడ్డు వల్ల కొంత ఇబ్బంది ఉందని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. తారురోడ్డుగా మార్పు చేస్తే వ్యవసాయ దిగుబడి పంటలు, కూరగాయలను ప్రత్తిపాడు మార్కెట్‌కు తరలించే అవకాశముంటుందని రైతు లు తెలిపారు. మరో ప్రక్క వాహనరాకపోకలకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చోపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్ రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి




పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L Y N Y L G H R T V Z
J U U K Q N Q T I P Z
C W V O W I H D N J R
K A O F A Y H J K H Z
X W P D Q L N U E Y O
W A W T A F J Y R V L
C U D K A H R T B N M
J D M O J I S Q E R D
S T E M A G N V L M D
H V W F V X E H L I W
M A G I C R T U O X M
A Q N K L D D U M O Q
O U N A P R E T E P K
V N N E O B K C M P G
L D A M H O X F E T E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ :
1. BLOW 2. HERO 3. WEST

ఇద్దరికీ తలనొప్పే

(ఒకటవ పేజీ తరువాయి)

పెద్దలే ఈ వ్యవహారాన్ని ప్రోత్సహించారు. అయితే పట్టుదల వస్తే సదరు నాయకులు మాట వినకుండా ఎన్నికలలో కొనసాగితే పార్టీకి ఇబ్బంది ఎదురవుతుంది. టీడీపీలో ఆరేడు చోట్ల ఈ పరిస్థితి ఎదురైతే, వైసీపీలో రెండు మూడు చోట్ల ఒకరి కంటే ఎక్కువ మంది అభ్యర్థుల నామినేషన్ల ఇబ్బంది ఉంది.

టీడీపీలో..

8వ డివిజన్ నుంచి అడ్డూరి లక్ష్మీ శ్రీనివాస్, సీకోటి నిర్మల, మహ్మద్ అశి టీడీపీ టికెట్ ఆశించి నామినేషన్లు దాఖలు చేశారు. 28వ డివిజన్ నుంచి నగర టీడీపీ అధ్యక్షుడు సుంకర తిరుమల కుమార్ సతీమణి సుంకర పావని, పినిశెట్టి మోహన కుమారి నామినేషన్లు దాఖలు చేశారు. 29వ డివిజన్ నుంచి పినిశెట్టి శ్రీనివాస్, వాసిరెడ్డి రాంబాబు, యాళ్ల పట్టాభి నామినేషన్లు దాఖలు చేశారు. 40వ డివిజన్ నుంచి జ్యోతుల వెంకటేశ్వరరావు సతీమణి జ్యోతుల ఇందిర, సుంకర విద్యాసాగర్ సతీమణి సుంకర శివ ప్రసన్న, కలగ శివ రాణి టీడీపీ నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో జ్యోతుల ఇందిరకు సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు కొండబాబు, అనంతలక్ష్మి మద్దతు ఉన్నట్లు చెప్తున్నారు. సుంకర శివ ప్రసన్న అభ్యర్థిత్వాన్ని మంత్రులిద్దరూ మద్దతిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

వైసీపీలో..

40వ డివిజన్‌లో బసవ సూర్యకుమారి, కలగ సూర్యకళ వైసీపీ టికెట్లు ఆశించి నామినేషన్లు దాఖలు చేశారు. ఇలా మరో రెండు వార్డులలోనూ వైసీపీ ఆశావహులు ఇద్దరు, ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా టీడీపీ నుంచి ఎక్కువమంది మేయర్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. సుంకర శివ ప్రసన్న, సుంకర పావని, జ్యోతుల ఇందిర, మాకినీడి శేషుకుమారి, అడ్డూరి లక్ష్మీ శ్రీనివాస్ తదితరులు మేయర్ అభ్యర్థిత్వం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులు యనమల, రాజప్ప సిఫారసు చేసే వాళ్లకే ఎక్కువ ఛాన్స్ ఉంటుందని పార్టీలో ప్రచారం సాగుతోంది. అయితే ఎమ్మెల్యేలు కొండబాబు, అనంతలక్ష్మి కూడా తమ పట్టు నిలుపుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

బీ-ఫారాల తర్వాత..

పార్టీ అభ్యర్థి ఎవరనేది నిర్ణయించిన తర్వాత బీ-ఫారాలు ఇస్తారు. ఈ ప్రక్రియ ఈనెల 16వరకు ఉంటుంది. బి-ఫారం అందచేత తర్వాత మిగిలిన అభ్యర్థులు విత్‌డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే టీడీపీకి సంబంధించి రెండు వార్డులలో నామినేషన్ వేసిన అభ్యర్థులు వెనక్కి తగ్గే ప్రసక్తిలేదంటూ తెగేసి చెప్తున్నారు. మిగిలిన చోట్ల మంత్రులు యనమల, రాజప్ప రంగంలోకి దిగితే పరిస్థితి చక్కబడే అవకాశం ఉంటుందని పార్టీ నేతలు భావిస్తున్నారు.

వైసీపీలో ద్వారంపూడి, ముత్తా శశిధర్ వర్గాల మధ్య సమన్వయం చేయడంలో ఆ పార్టీ ముఖ్యనేత విజయ సాయిరెడ్డి ఇప్పటికే చాలావరకు సఫలమయ్యారంటున్నారు.

టీడీపీకి బీజేపీ, వైసీపీకి కాంగ్రెస్ ఇబ్బందులు..

కార్పొరేషన్ పరిధిలో కనీసం పది డివిజన్లలో తమ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు టీడీపీతో బేరాలు పెడుతున్నారు. గెలిచే పరిస్థితి కన్పించకపోయినా ఎక్కువ సీట్లు అడగడం ద్వారా టీడీపీని ఇరుకున పెట్టాలన్నది బీజేపీ నేతల యోచనగా కన్పిస్తోంది. అయితే బుధవారం జరిగిన చర్చలలో మాత్రం బీజేపీకి రెండు స్థానాలు మాత్రమే ఇస్తామని టీడీపీకి చెందిన ఓ ముఖ్యనేత మంత్రి మాణిక్యాలరావుకి చెప్పినట్లు తెలిసింది.

కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే... 17 డివిజన్‌లలో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ 17 స్థానాలలో 10 చోట్ల కాంగ్రెస్ పార్టీ వైసీపీకి పడే ఓట్లను చీలుస్తుందన్న ఆందోళన వైసీపీ నేతల్లో వ్యక్తమవుతోంది. అలాగే బీఎస్పీ అభ్యర్థులు దాఖలు చేసిన ఐదు వార్డులలోనూ వాళ్లు చీల్చే ఓట్లు కీలకం కానున్నాయి. గత ఎన్నికలలో రాజమహేంద్రవరంలో బీఎస్పీకి ఒక కార్పొరేటర్ సీటు గెలుపొందింది. కాకినాడలోనూ బోణీ కొడతామని ఆ పార్టీ నాయకులు ధీమాగా ఉన్నారు. సీపీఐ, సీపీఎంల తరపున ఒక్కో నామినేషన్ దాఖలయ్యాయి.

బియ్యం తప్ప..

(ఒకటవ పేజీ తరువాయి)

తిలోదకాలు ఇవ్వడంతో రేషన్‌దుకాణాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. మరోవైపు బహిరంగ మార్కెట్లో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి. బియ్యం, పప్పులు, ఆయిల్ తదితర సరుకుల ధరలు పెరిగిపోవడంతో పేద వర్గాలు అష్టకష్టాలు పడు తున్నారు. ఇదే పద్ధతి కొనసాగితే తమ బతుకులు దుర్భరంకావడం తథ్యమని రేషన్ లబ్ధిదారు లు వాపోతున్నారు. గతంలో రేషన్‌కార్డు ఉన్నవారికి చౌకగా చాలా సరుకులు లభించేవి. దీంతో రేషన్‌కార్డులకు ఎక్కడ లేని డిమాండు ఉండేది. కొందరైతే రేషన్‌కార్డులను తాకట్టు మీద అప్పులిచ్చి ఆ సరుకుల్ని తీసుకునేవారు. లేదంటే రేషన్ డీలర్లకే కుదవపెట్టి సొమ్ములు తీసుకెళ్లే వారు. అలాంటి రేషన్‌కార్డులకు ఇప్పుడు గిరాకీ లేకుండా పోయింది. సరుకుల పంపిణీ తగ్గుతూ వచ్చింది. కొద్దినెలలుగా బియ్యంతో సరిపెడుతుండడంతో లబ్ధిదారులు మండిపడు తున్నారు. గత రెండు నెలలుగా చక్కెర, కిరోసిన్ సరఫరా నిలిపివేశారు. కందిపప్పు, గోధుమపిండి, పామాయిల్ వంటి సరుకులు ఎప్పటినుంచో ఆగిపోయాయి. ప్రస్తుతం కిలో రూపాయి బియ్యం మాత్రమే అందిస్తున్నారు. ప్రస్తుత బహిరంగ మార్కెట్లో కిలో చక్కెర రూ.42 నుంచి రూ.48కి విక్రయిస్తున్నారు. రేషన్ దుకాణాలలో గత ప్రభుత్వం కిలో పంచదార రూ.15కే ఇచ్చేది. అందరికీ దీపం పథకంలో వంట గ్యాస్ ఇచ్చిన కారణంగా రేషన్ దుకాణాలలో కిరోసిన్ కోటాను పూర్తిగా రద్దు చేశారు. గ్యాస్ లేని వారు కిరోసిన్ అందక ఇబ్బందులు పడుతున్నారు. రైతులు కూడా రేషన్ డిపోల ద్వారా కిరోసిన్ అందకపోవడంతో ఆయిల్ ఇంజన్లకు కిరోసిన్ దొరకక పలు ఇబ్బందులకు గురవుతున్నారు. రానున్న రోజుల్లో బియ్యం పంపిణీ నిలిపివేసి కార్డుదారులకు నగదు బదిలీ ద్వారా రాయితీ సొమ్ము బ్యాంకులో జమ చేస్తారనే ప్రచారం ఉండడంతో కార్డుదారులు మరింత ఆందోళన చెందుతున్నారు. సామర్లకోట మండలం పట్టణ పరిధిలో 75 రేషన్ దుకాణాలు ఉండగా, ఆగస్టు నెల కోటాగా కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. జూలై నెల వరకు అంత్యోదయ కార్డులకు మాత్రమే పంచదార పంపిణీ చేయగా, ఆగస్టు నెల నుంచి రేషన్ దుకాణాల్లో పంచదార పంపిణీ పూర్తిగా నిలిపివేశామని చెప్పారు.

500 నామినేషన్లు

(ఒకటవ పేజీ తరువాయి) ఆశిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి 17 డివిజన్లలో నామినేషన్లు దాఖలు చేయగా, బీజేపీ 14 డివిజన్లలో బీఎస్పీ 6 డివిజన్లలో, సీపీఐ 1,సీపీఐ 1, వంద మందిపైగా స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్లు వేసిన వారిలో ఉన్నారు. కాగా టీడీపీ మేయర్ స్థానాన్ని ఆశిస్తూ టీడీపీ నుంచి ఐదుగురు మహిళా జనరల్ అభ్యర్థులు, ముగ్గురు వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తీన్‌మార్ డాన్స్‌లు, బాణా సంచా కాల్పులతో అభ్యర్థులు ఊరేగింపుగా తరలివచ్చి అట్టహాసంగా నామినేషన్లు వేశారు. నామినేషన్ల దాఖలుకు చివరిరోజు కావడంతో 17 నామినేషన్ స్వీకరణ కేంద్రాల జనాలతో పోటెత్తాయి. అభ్యర్థుల తరపున పెద్ద సంఖ్యలో మద్దతుదారులు తరలిరావడంతో నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కట్టుదిట్టం చేశారు. అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతించారు. టీడీపీ నుంచి మేయర్ స్థానం ఆశిస్తూ 8వ డివిజన్ నుంచి అడ్డూరి లక్ష్మీశ్రీనివాస్, 28వ డివిజన్ నుంచి సుంకర పావని, 38వ డివిజన్ నుంచి మాకినీడి శేషుకుమారి, 40వ డివిజన్ నుంచి జ్యోతుల ఇందిర, సుంకర శివప్రసన్న నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే వైసీపీ నుంచి మేయర్ పీఠం ఆశిస్తూ 30వ డివిజన్ నుంచి రాగిరెడ్డి చంద్ర కళాదీప్తి, 2వ డివిజన్ నుంచి సంగిశెట్టి జాహ్నవి, 4వ డివిజన్ నుంచి పలకా కుమారి ఉన్నారు.

మన వినోదం 'స్వదేశీ దర్శనం'

(ఒకటవ పేజీ తరువాయి)

హోటల్, ఎమ్యూజ్‌మెంట్ పార్కు నిర్మించడానికి ప్లాన్ చేశారు. ఇక హోప్ ఐలాండ్, బోటింగ్, కోరంగి మడ అడవులు, అక్కడ నదీపాయల్లో బోటింగ్, కోటిపల్లి వద్ద బోటింగ్, టూరిస్టులు కూర్చోడానికి వీలుగా వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. పాశర్లపూడిరేవు వద్ద జెట్టీ, టూరిస్టులకు నివాసానికి గెస్ట్‌హౌస్ నిర్మిస్తున్నారు. ఇక్కడ గోదావరి నుంచి బోట్ల ద్వారా టూరిస్టులు ఆదుర్రు వెళ్లి అక్కడ బౌద్ధస్తూపాన్ని సందర్శించి తిరిగి జలమార్గం ద్వారానే పాశర్లపూడి చేరుకుంటారు. అక్కడి నుంచి వైనతేయి నదిలో అప్పనపల్లి వరకూ బోటింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. ముందు ఇటువంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో ఇక్కడ వివిధ ప్రాజెక్టులు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

ఐదు బీచ్‌లు గుర్తింపు

తొండంగిలోని దానవాయిపేట, కాకినాడ, ఎస్‌యానం, అంతర్వేది, పశ్చిమగోదావరి జిల్లాలోని పేరుపాలెం బీచ్‌లను ఒక కేటగిరీగా ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ ముందుగా టూరిస్టులు రెస్ట్ తీసుకోడానికి రూమ్‌లు, బీచ్‌లో కూర్చోడానికి వీలుగా బెంచ్‌లు, పిల్లలు ఆడుకోడానికి సౌకర్యాలు కల్పిస్తారు. తర్వాత గోవా బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నారు.

రాజమహేంద్రవరంలో రివర్ ఫ్రంట్

రాజమహేంద్రవరం వద్ద గోదావరి రివర్‌ఫ్రంట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. వాటితోపాటు హేవలాక్ బ్రిడ్జిని కూడా అభివృద్ధి చేయనున్నారు. రూ.100 కోట్లతో ఐదు దశల్లో దీన్ని అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశలో రూ.25 కోట్లతో అభివృద్ధి చేస్తారు. త్వరలోనే ఈ పనులు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది.

సెప్టెంబర్ చివరికి సదుపాయాలు

జిల్లాలో రూ.68 కోట్లతో స్వదేశీ దర్శనం మౌలిక సదుపాయాల పనులు వేగంగా జరుగుతున్నాయని, సెప్టెంబర్ నాటికి వీటిని పూర్తి చేయనున్నట్టు అఖండ గోదావరి ప్రాజెక్టు ప్రత్యేకాధికారి భీమశంకరం తెలిపారు. కాకినాడ బీచ్ అభివృద్ధిని త్వరగా పూర్తిచేయాలనే లక్ష్యంతో కలెక్టర్ ప్రతి సోమవారం సమీక్షిస్తున్నారని, ఇక్కడ మరో 50 ఎకరాలు కూడా సేకరించనున్నట్టు ఆయన చెప్పారు. ఈ మౌలిక సదుపాయాలు పూర్తయిన తర్వాత అనేక ప్రాజెక్టులు రావడానికి సిద్ధంగా ఉన్నాయని, గోదావరి జిల్లాలు ఒక టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

● అఖండ గోదావరి ప్రత్యేకాధికారి భీమశంకర్

తలనీలాల ద్వారా రూ.27.45లక్షల ఆదాయం

అన్నవరం: సత్యదేవునికి భక్తులు సమర్పించిన తలనీలాల ఉన్న నిల్వలను గురువారం ఈ-వేలం నిర్వహించగా రూ.27.45లక్షలు ఆదా యం లభించినట్లు దేవస్థానం అధికారులు తెలి పారు. మొత్తం 795కేజీల తలనీలాల ద్వారా ఈఆదాయం సమకూరిందన్నారు. దీనికి సంబ ంధించి గతంలో టెండర్‌దారుడు 1.28కోట్లు చెల్లిస్తానని ముందుకొచ్చారు. మధ్యలోనే కేవలం సుమారు రూ.30లక్షలు చెల్లించి వాటికి తగ్గ తలనీలాలు తీసుకుని వెళ్లిపోయారు. దేవస్థానం అధికారులు నిబంధనల మేరకు టెండర్‌దారుని నుంచి ఎటువంటి హామీపత్రాలు తీసుకోకపో వడంతో ఈఏడాది తలనీలాల ద్వారా సుమారు రూ.70లక్షలు ఆదాయం కోల్పోయినట్లే.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పెన్షన్, మ్యూచ్యువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు అటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తెలంగాణ వినాయకుడికి

సురుచి లడ్డూ

తాపేశ్వరం సురుచి స్వీట్స్ యజమాని మల్లికార్జునరావు


మాట్లాడుతున్న మల్లికార్జునరావు

మండపేట: తాపేశ్వరం సురుచి స్వీట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ యేడాది తెలంగాణ రాష్ట్రంలోని ఖైరతాబాద్ సన్నిధిలో ఉన్న వినాయకుడికి 500 కిలోల లడ్డూ ప్రసాదాన్ని తయారు చేసి ఇస్తున్నామని సంస్థ యాజమాని పోలిశెట్టి మల్లికార్జునరావు (మల్లిబాబు) తెలిపారు. మండపేట మండలం తాపేశ్వరంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మల్లికార్జునరావు మాట్లాడుతూ 2010నుంచి క్రమం తప్పకుండా లడ్డూప్రసాదం తయారుచేస్తున్నానని చెప్పారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు సంబంధించి మట్టిప్రతిమల వినాయకులు ఏర్పాటుచేసేలా ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. అలాగే తెలంగాణ భవన్‌లోవున్న పూరీజగన్నాథ్ స్వామివారి ఆలయానికి కూడా 100కిలోల లడ్డూ ప్రసాదం వితరణగా ఇవ్వనున్నామన్నారు. లడ్డూ తయారీ ప్రక్రియ ఈనెల 22న ప్రారంభించి 24న తాపేశ్వరం నుంచి బయలుదేరి హైదరాబాద్ ఖైరతాబాద్ వినాయకుడికి చేరవేయనున్నామన్నారు. అలాగే అమెరికాలో వర్జీనియాలో తెలుగుప్రజలు జరుపుకునే వినాయకపూజలకు సంబంధించి అక్కడ తయారుచేసే లడ్డూకు తమ సిబ్బంది సహకారం అందిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన వినాయక ఆలయాలకు కూడా తమ సంస్థ ఉచితంగా లడ్డూప్రసాదాలను ఇవ్వటం జరుగుతుందన్నారు. తమసంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా తొమ్మిది చోట్ల ఏర్పాటుచేసే మట్టి వినాయకుడి విగ్రహాలకు 25 కిలోల నుంచి 100కిలోల వరకు లడ్డూలను ప్రసాదంగా అందిస్తామన్నారు. తన తల్లితండ్రుల ఆశయం మేరకు దేవుడిసేవలో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కోసమే లడ్డూ ప్రసాదాలను తయారుచేసి ఇవ్వటం జరుగుతుందన్నారు. లడ్డూ తయారీకి తనతోపాటు 11మంది సిబ్బంది గణపతి మాల ధరించి ప్రత్యేక ఏర్పాట్ల నడుమ లడ్డూ తయారీని నిష్టతో తయారు చేస్తామన్నారు. సమావేశంలో సురుచి సిబ్బంది రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

వివిధ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

యానాం: యానాం పరిధిలోని మెట్టకూరులో గల జవహర్ నవోదయ విద్యాలయంలో రీజనల్‌స్థాయి టేబుల్ టెన్నిస్ మీట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు పోటీలు జరుగనున్నాయి. నవోదయ ప్రిన్సిపాల్ ఎం.అనురాధ అధ్యక్షతన పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కర్ణాటకకు చెందిన షిమోగా క్లస్టర్, తెలంగాణకు చెందిన కరీంనగర్ క్లస్టర్ మధ్య పోటీని ప్రారంభించారు. అనంతరం దశలవారీగా టీటీ పోటీలు జరుగుతున్నాయి. 8క్లస్టర్ల నుంచి సుమారు 172మంది విద్యార్థులు పాల్గొన్నారు.







టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సుబ్రహ్మణ్యేశ్వరరావు

డబుల్ హ్యాపీస్

జెర్సీ ఆవుకు కవల దూడల జననం


కె.పెదపూడిలో జన్మించిన కవలదూడలు

అంబాజీపేట: మండలంలోని కె.పెదపూడిలో జెర్సీ ఆవుకు కవల కోడె దూడలు జన్మించాయి. గ్రామంలోని తిరుమనాథపాలెంకు చెందిన తిరుమనాథం సుబ్బారావుకు చెందిన జెర్సీ ఆవుకు రెండు కోడె దూడలు పుట్టాయని నీటి సంఘం అధ్యక్షుడు గుంటూరి మురళీకృష్ణంరాజు తెలిపారు. స్థానికులు కవల దూడలను సందర్శిస్తున్నారు.

సహజ ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు

దేవాదాయ కమిషనర్ అనురాధ


ఆరెంపూడి సత్రంవద్ద పరిశీలిస్తున్న కమిషనర్ అనురాధ

అన్నవరం: అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో రత్నగిరిపై నిర్వహిస్తున్న సహజ ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు దేవాదాయ కమిషనర్ వైవీ అనురాధ తెలిపారు. గురువారం సింహాచలంలో రూ.8కోట్లతో నిర్మిస్తున్న మెట్ల మార్గం పరిశీలనకు వచ్చిన ఆమె మార్గమధ్యంలో సత్యదేవుని తొలిపావంచా వద్ద స్వామిని దర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తీరప్రాం తానికి దగ్గరగా ఉన్న ఈ ఆస్పత్రిలో సేవలు ఇంటర్నేషనల్ స్థాయిలో అందించాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. అంతకుముందు చందుర్తి వ్యవసాయ క్షేత్రంలో జీవకారుణ్య సంస్థ గోవుల సంరక్షణార్థం అన్న వరం దేవస్థానం చేపట్టిన మౌలిక వసతులను ఆమె పరిశీలించారు. కేవలం వారం రోజుల్లోనే అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంపై దేవస్థానం ఈవో జగన్నాథరావును ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాజా ఐవీ రోహిత్, ఈవో జగన్నాథరావు తదితరులున్నారు.


ఫోన్లో వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

సమస్యల సత్వర పరిష్కారానికే

'డయల్ యువర్ ఎస్పీ'

ప్రారంభించిన ఎస్పీ విశాల్

ప్రప్రథమంగా 18 వినతుల స్వీకరణ

కాకినాడ క్రైం: స్థానికంగా సమస్య పరిష్కారం కానపుడు, గ్రీవెన్స్‌కు వచ్చే వీలులేనప్పుడు బాధితులకు డయల్ యువర్ ఎస్పీ ఎంతగానో దోహదపడుతుందని ఎస్పీ విశాల్ గున్ని వెల్లడించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ నిర్వహిస్తున్నామన్నారు. అయితే గ్రీవెన్స్‌కు రాలేని బాధితులు ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను ఫోన్లో తనకు విన్నవించవచ్చన్నారు. తద్వారా ఆయా స్టేషన్ల ఎస్ఐలకు సమస్య సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. తొలిరోజు జిల్లాలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను నేరుగా విన్నవించారన్నారు. ఫోన్ ద్వారా 18 ఫిర్యాదులు స్వీకరించినట్టు ఎస్పీ తెలిపారు. ప్రతీ గురువారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వాట్సాప్, ఫేస్ బుక్ ద్వారా కూడా వినతులు వస్తున్నాయని, అయితే విదేశాల్లో ఉండే వారు కూడా సివిల్ కేసులకు సంబంధించి ఫిర్యాదులు పోస్టు చేయడంతో కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. దీనిపై కూడా దృష్టి సారించి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ దామోదర్, డీఎస్పీలు రామిరెడ్డి విజయభాస్కరరెడ్డి, సుంకర మురళీమోహన్ ఉన్నారు.

13న కె.విశ్వనాథ్‌కు సన్మానం

నవరస నట సమాఖ్య అధ్యక్షుడు జిత్‌మోహన్ మిత్ర



సమావేశంలో మాట్లాడుతున్న జిత్ మోహన్‌మిత్ర

రాజమహేంద్రవరం సిటీ: దేశం గర్వించదగ్గ దర్శకులు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్‌ను ఈనెల 13న రాజమహేంద్రవరం శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఘనంగా సన్మానిస్తున్నామని నవరస నట సమాఖ్య అధ్యక్షుడు జిత్‌మోహన్ మిత్ర తెలిపారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1998లో నవరస నట సమాఖ్యను రాజమహేంద్రవరంలో స్థాపించామని గౌరవ అధ్యక్షుడిగా పట్టపగలు వెంకట్రావు, అధ్యక్షుడిగా తాను, సెక్రటరీగా శ్రీనివాససమూర్తి వ్యవహరిస్తున్నామని చెప్పారు. నవరస నట సమాఖ్య 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వనాథ్‌ను సత్కరించాలని నిర్ణయించామన్నారు. 13న సాయంత్రం 5.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, 6.45 గంటల వరకు విశ్వనాథ్ చిత్రాల నుంచి కొన్ని మధుర గీతాలను స్క్రీన్‌పై ప్రదర్శిస్తామని చెప్పారు. దీనికి వ్యాఖ్యాతగా సినీవిజ్ఞాన విశారద డాక్టర్ ఎస్వీ రామారావు వ్యవహరిస్తారన్నారు. 6.45గంటల నుంచి పైలీకాప్రోతో నృత్య ప్రదర్శన, అనంతరం విశ్వనాథ్ చిత్రంలో ఒక హిందీ పాటను తాను ఆలపిస్తానని చెప్పారు. ఆయనపై కవిత్వాన్ని నూజెళ్ళ శ్రీనివాస్ వినిపిస్తారన్నారు. ఈసత్కారంలో విశ్వనాథ్‌కు స్వర్ణ కంకణాన్ని బహూకరిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పట్టపగలు వెంకట్రావు, పీవీఎస్ కృష్ణారావు మాట్లాడుతూ విశ్వనాథ్‌ను సత్కరించాలని నిర్ణయించడం ఆనందంగా ఉందని చెప్పారు. సమావేశంలో ఆనంద్, శ్రీనివాసమూర్తి, జగపతిరావు, గుమ్మడి రాజా, రామకృష్ణ పాల్గొన్నారు.

14న స్వర్ణకంకణ బహుకరణ..!

కాకినాడ: ప్రముఖ సినీదర్శకుడు, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ కె.విశ్వనాథ్‌కు సరస్వతీ సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 14న స్వర్ణకంకణం బహుకరిస్తామని సమితి అధ్యక్షుడు దంటు సూర్యారావు తెలిపారు. కాకినాడ సూర్యకళామందిరంలో ఏర్పాటుచేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆర్ఎస్ఆర్ ఆంజనేయులు అయ్యగారి వెంకటేష్, బాబి కమిటీగా ఏర్పాటుచేశామన్నారు. ఆరోజు సాయంత్రం 5గంటలకు నిర్వహించేసభను చాగంటి కోటేశ్వరరావు ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా వందేళ్ల తెలుగు సినిమా వైభవంపై లఘుచిత్రం ఆవిష్కరిస్తారన్నారు

వసతి గృహాన్ని మార్చొద్దు

అమలాపురంటౌన్: ఎర్ర వంతెన దిగువన నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమశాఖ కళాశాల బాలుర వసతి గృహం నెం.3ను మార్పుచేయవద్దంటూ విద్యార్థులు ఆర్డీవో కార్యాలయం వద్ద బైఠాయించారు. వసతిగృహాన్ని మార్పుచేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. తహసీల్దార్ బండి బేబీ జ్ఞానాంబ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో జి.నవీన్‌కుమార్, ఎల్.కృష్ణ, జి.వెంకటరమణ, ఎం.గోపి, పి.అయ్యప్ప, వి.సాయి, బి.సాయికుమార్, ఎ.నాగరాజు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

ముందు రోజే సెలవు ప్రకటించిన యాజమాన్యాలు

అమలాపురంటౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. అమలాపురం పట్టణ, మండల పరిధిలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందుగానే గురువారం సెలవును ప్రకటించాయి. ప్రభుత్వ, మున్సిపల్ ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు తరగతులు బహిష్కరించి బంద్‌లో పాల్గొన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను నీరుగార్చి కార్పొరేట్ సంస్థలకు విద్యను ధారాదత్తం చేసేవిధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. సంక్షేమవసతిగృహాలు, ప్రభుత్వ పాఠశాలలను రద్దుచేసే ప్రక్రియను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వి.దొరబాబు, పీడీఎస్‌యూ డివిజన్ కమిటీ అధ్యక్షుడు జి.చిరంజీవి మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను తక్షణం విడుదల చేయాలన్నారు. బంద్‌లో పీడీఎస్‌యూ నాయకులు కె.భానుప్రకాష్, పి.రేవంత్‌కుమార్, పి.అర్జున్, వి.వసంత్, టి.స్టాన్లీ, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.రామప్రసాద్, వి.స్వామి పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తాగునీటి సమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు

అల్లవరం: ఎస్.పల్లిపాలెం ఆది ఆంధ్ర పేటలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రస్తుతం సక్రమంగా తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో 60 వేల లీటర్ల ఓవర్‌హెడ్ స్టోరేజీ ట్యాంకు నిర్మించినా దాని ద్వారా ఇతర ప్రాంతాలకు నీరు సరఫరా కావడంతో తమపేటకు తాగునీరు అందడం లేదని ఆదిఆంధ్రపేట ప్రజలు ఆవేదన చెందారు. తమ గ్రామం చుట్టూ ఉప్పునీటి చెరువులు ఉండడం వల్ల తాగునీటి కోసం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్రిచెరువుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్‌కు తాగునీటి సమస్యపై వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోలేదన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తిచేశారు.

జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ

అమలాపురంటౌన్: పితృవియోగంతో బాధపడుతున్న జర్నలిస్టు తూము సుధాకర్‌ను గురువారం మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించి ఓదార్చారు. సుధాకర్ తండ్రి నరసింహమూర్తి ఇటీవల మృతి చెందారు. విశ్వరూప్ సుధాకర్‌ను పరామర్శించి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైసీపీ నాయకుడు దొంగ శ్రీను ఉన్నారు.

కార్యదర్శి మృతికి సంతాపం

అమలాపురం రూరల్: నల్లచెరువు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న వై.సుందరేశ్వరరావు అనారోగ్యంతో మృతిచెందడంతో పంచాయతీ కార్యదర్శుల సంఘం సంతాపం తెలిపింది. సంతాపం తెలిపినవారిలో సంఘం ప్రతినిధులు రుద్రరాజు ఎస్ఎస్ సూరపరాజు, ఏఎస్‌వీఎస్ రాజేశ్వరరావు(రాజా), చేగొండి సత్యనారాయణమూర్తి, జీవీస్ నారాయణరావు, ఎండీ అబ్బాస్‌అలీ, దారా రామకృష్ణ ఉన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

అమలాపురంరూరల్: 15 ఏళ్లలోపు వారంతా మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలని బండారులంక పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్‌కే ముంతాజ్ సూచించారు. విద్యార్థుల ఆధార్‌కార్డులు ఆధారంగా ప్రతి విద్యార్థికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. బండారులంక ఊటుకూరివారివీధిలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పీవీ నారాయణరావు మాస్టారుతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి

స్క్రీన్-1 గౌతమ్‌నంద

స్క్రీన్-2 బాహుబలి

గణపతి వైశాఖం

రమా నిన్నుకోరి

శేఖర్ స్క్రీన్-1 నక్షత్రం

స్క్రీన్-2 దర్శకుడు

శ్రీలలిత ఇదేం దెయ్యం

వెంకటరామా జాబ్‌హరిమేట్‌సజిల్

వెంకటరమణ ఫిదా

మహిళలకు ఉపాధి కల్పించడం అభినందనీయం

బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు 'యిళ్ల'


కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమలాపురం రూరల్: సత్యకిరణ్ ట్రస్టు ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలకు శిక్షణ ఇవ్వడంతో పాటు కుట్టుమిషన్లు పంపిణీ చేయడం హర్షణీయమని బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు యిళ్ల సత్యనారాయణ కొనియాడారు. ఇందుపల్లి బీసీ కమ్యూనిటీ హాలులో గురువారం మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. బీసీ సంఘం నాయకుడు చొల్లంగి అప్పాజీ అధ్యక్షతన జరిగిన సభకు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐదు విడతలుగా సుమారు 200 మంది మహిళలకు కుట్టులో శిక్షణ ఇచ్చారన్నారు. వారిలో 50 మంది ట్రస్టు ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు సమకూర్చగా పంపిణీ చేశారు. త్వరలో ట్రస్టు ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. మరో అతిథి గండికోట సత్యనారాయణశాస్త్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ట్రస్టు తరపున హాజరైన ఎం.గీతను బీసీ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. చప్పిడి గంగాభవాని, దొమ్మేటి మహేష్, పద్మ, ఉమామహేశ్వరి, సునీత, అనంతలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

చేనేతను జీఎస్టీ నుంచి మినహాయించాలని చంద్రబాబు లేఖ రాయడంపై హర్షం

అమలాపురం రూరల్: గతంలో ఎన్నడూలేని విధంగా చేనేత వస్త్రాలు, చిలపనూలుపై జీఎస్టీ విధించడం పట్ల చేనేత వర్గాల్లో తీవ్రస్థాయి అసంతృప్తి నెలకొంది. ఈనేపథ్యంలో జీఎస్టీని రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడం పట్ల ఆప్కో మాజీ సభ్యుడు చింతా శంకరమూర్తి, సొసైటీ అధ్యక్షుడు పుత్సల వరదరాజులు హర్షం వ్యక్తంచేశారు. ట్యాక్స్‌ఫ్రీలో ఉన్న చేనేత రంగాన్ని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం వల్ల కార్మికులకు ఉపాధి కల్పించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఉత్పత్తి అయిన వస్త్రాలను సరఫరా చేయలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి జీఎస్టీని రద్దుచేసేవరకు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రం తక్షణం కల్పించుకుని చేనేతపై విధించిన జీఎస్టీని రద్దుచేయాలని విజ్ఞప్తిచేశారు.

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

అల్లవరం: అగ్నికుల క్షత్రియ యువకులు చేయి చేయి కలిపి స్వచ్ఛంద శ్రమదానంతో రోడ్డు నిర్మించారు. చేపలు వేటాడుకునే ఆ యువకులు నడుంబిగించి రోడ్డు నిర్మాణంలో సేవలందించారు. తట్టాబుట్టలతో కంకరమోసి రహదారి ఏర్పాటుచేసి ఆదర్శంగా నిలిచారు. గోడితిప్ప పంచాయతీ పరిధిలోని పాత ఊరు కొల్లు సూర్యనారాయణ వీధిలో అగ్నికుల క్షత్రియయువకులు స్వచ్ఛంద శ్రమదానంతో సుమారు 260 మీటర్ల పొడవున గ్రావెల్ రోడ్డు వేసి రహదారి సమస్యకు మోక్షం కల్పించారు. ఏళ్ల తరబడి రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో బురదదారిలో వెళ్లేవారమని, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోలేదన్నారు. గత కాంగ్రెస్, ప్రస్తుత టీడీపీ పాలనలో రోడ్డు సదుపాయం కలగకపోవడంతో యూత్ నాయకుడు కర్రి వెంకట్రామరాజు(వెంకన్న) రూ.50 వేలు సొంత సొమ్ముతో గ్రావెల్ ఏర్పాటు చేశారు. మరో రూ.30 వేలతో రెండో లేయర్‌గా చిప్స్‌తో మార్గం అభివృద్ధి చేస్తామన్నారు. యువకులంతా గ్రావెల్‌ను మోసి శ్రమదానంతో రోడ్డు నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారు. యువకుల చొరవతో ఏళ్లనాటి రహదారి సమస్యకు మోక్షం కలిగింది.


రోడ్డు నిర్మాణ పనుల్లో యువకులు

కుంగిన ఏటిగట్టు రోడ్డుతో ప్రమాదాలు

అల్లవరం: వైనతేయ ఏటిగట్టు రోడ్డుకు అనుసంధానంగా ఉన్న గ్రామాల్లో రహదారి దిగజారింది. ఏటిగట్టుకు చేరిన రహదారుల వద్ద రోడ్డు దిగిపోయి ప్రమాదభరితంగా తయారైంది. అల్లవరం మండలం గోపాయిలంక, గోడితిప్ప, గోడిపాలెం, రెబ్బనపల్లి, బెండమూర్లంక తదితర ప్రాంతాల్లో ఏటిగట్టుకు అనుసంధానంగా ఉన్న రోడ్ల వద్ద రహదారి కుంగిపోయి ఎగుడుదిగుడుగా మారడంతో తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఏటిగట్టు రోడ్డ వద్ద గ్రావెల్ కొట్టుకుపోయి కొండ ఎక్కి కొండ దిగేవిధంగా రహదారి ప్రమాదభరితంగా ఉన్నందున అధికారులు పరిశీలించి అభివృద్ధి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


గోపాయిలంక వద్ద ఏటిగట్టు రోడ్డు

వితంతు పింఛన్ల నిబంధనలతో ఇబ్బందులు

ఉప్పలగుప్తం: వితంతు పెన్షన్ల మంజూరులో రెండు రకాల నిబంధనలు పాటించడంతో కొందరు లబ్ధిదారులు సకాలంలో పెన్షన్ అందక ఇక్కట్లు పడుతున్నారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారుడు చనిపోతే మరుసటి నెలలోనే అతని భార్యకు వితంతు పెన్షన్ అందుతోంది. అయితే వికలాంగులు, చేనేత కార్మికుల విషయంలో ఈ నిబంధన వర్తించడం లేదు. వికలాంగులు మృతిచెందితే అతని భార్యకు వితంతు పెన్షన్ మంజూరు కావాలంటే ఎక్కువ వ్యవధి పడుతోంది. సాధారణంగా కొత్త పెన్షన్లు ఏడాదికి ఒకసారే మంజూరు చేస్తున్నారు.

ఈ కారణంగా మృతుని భార్యకు వితంతు పెన్షన్ అందాలంటే ఎక్కువ సమయమే పడుతోంది. చేనేత కార్మికుల విషయంలోను భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ మంజూరుకు ఇదే విధానం అమలు చేస్తున్నారు. వితంతు పెన్షన్ల మంజూరులో రెండు విధానాలు అమలుచేయడంతో లబ్ధిదారులు అధికారులపై అపోహలు పెంచుకుంటున్నారు. అయితే వృద్ధాప్య పెన్షన్ విషయంలో లబ్ధిదారులు మృతిచెందిన వెంటనే ఆ పెన్షన్‌ను మరుసటి నెల వితంతు పెన్షన్‌గా భార్యకు మంజూరు చేసేలా సాఫ్ట్‌వేర్ రూపొందించారు. ఇక వికలాంగులు, చేనేత కార్మికుల విషయంలో సాఫ్ట్‌వేర్ వేరేవిధంగా ఉండటంతో ఎవరూ ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో ఈ అంశంపై కిందిస్థాయి నుంచి ఉన్నత స్థాయివరకు చర్చ జరిగినప్పటికీ ఏవిధమైన ఫలితం కనిపించలేదు. అయితే ఈ అంశంపై ఉన్నతాధికారులు దృష్టిసారించి సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదేశాలు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద మంజూరైన గృహ నిర్మాణ పనులు లక్ష్య సాధనకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదేశించారు. 2017 సంవత్సరాంతానికి గృహప్రవేశాలు చేసేవిధంగా గృహనిర్మాణాలు జరిపించాలని సూచించారు. జిల్లాకు 14,189 గృహాలు పీఎంఏవై(ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం) కింద కాగా, అమలాపురం డివిజన్‌క్ అత్యధికంగా 10,314 గృహాలు మంజూరు చేయడం రాష్ట్రంలోనే రికార్డుగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 2869 గృహాల నిర్మాణాలకు సంబంధించి గ్రౌండింగ్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7,445 గృహాలు గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అమలాపురం కిమ్స్ వైద్యకళాశాల సమావేశ మందిరంలో గురువారం డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, గృహనిర్మాణశాఖ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు డివిజన్‌లో 27.82 శాతం మాత్రమే గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని, నెలాఖరు నాటికి 60 శాతం గ్రౌండింగ్ పూర్తి చేసే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. 2016-17 సంవత్సరానికి సంబంధించి 14,189 గృహాలు జిల్లాలో మంజూరు చేయగా, 4920 గృహాల నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. సామాజిక, ఆర్థిక గణాంక సర్వేలో 10,686 కొత్తగా గృహాలు కేటాయించగా, లబ్ధిదారులను గుర్తించాల్సి ఉందన్నారు. ఈనెల 20వ తేదీలోపు ప్రతిపాదనలు పంపించాలని మండల టీమ్‌లకు సూచించారు. అదే విధంగా 2017-18, 2018-19 సంవత్సరానికి గాను జిల్లాకు 24 వేల గృహాలు మంజూరైనట్టు కలెక్టర్ వివరించారు. తొలుత వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన లక్ష్యాలు ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై సమీక్షించారు. ఓ అధికారి తనకు కేవలం ఒకే గృహాన్ని కేటాయించినట్టు చెప్పగా, కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం ఎన్ని ఇళ్లు గ్రౌండింగ్ చేయాలో తెలియకుండా సమావేశానికి ఎలా వచ్చారని మండిపడ్డారు. మండలాలవారీగా ఇప్పటివరకు గ్రౌండింగ్ అయిన గృహనిర్మాణ వివరాలను మండలస్థాయి ప్రత్యేకాధికారులు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో ఆర్డీవో జి.గణేష్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.శ్రీరామచంద్రమూర్తి, ఎన్.సీతామహాలక్ష్మి, డేవిడ్‌రాజు, డీఎస్ సునీత, సుగుణకుమారి, గృహనిర్మాణశాఖ పీడీ జీవీ ప్రసాద్, ఈఈ సుధాకర్‌పట్నాయక్, డీఎల్‌పీవో దశిక యజ్ఞ నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా


హాజరైన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

అమలాపురంరూరల్: కామనగరువు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి గురువారం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం, పంచాయతీ నిధులతో కలిపి రూ.15 లక్షలతో నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నారు. సర్పంచ్ రాజులపూడి వెంకటేశ్వరరావు(భీముడు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు మల్లుల పోలయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దొమ్మేటి తాతాజీ, ఎంపీడీవో ఎ.శారారాణి, పంచాయతీరాజ్ డీఈ మురళీకృష్ణ, జేఈ పీఎస్ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి చేగొండి సత్యనారాయణమూర్తి, పి.ఆదినారాయణ పాల్గొన్నారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

రోడ్డుపై సంతతో ట్రాఫిక్ ఇబ్బందులు



అల్లవరం: ప్రధాన రహదారులపైనే వారపుసంతలు పెట్టడంతో వాహనాల రాకపోకలు ఇబ్బందికరంగా మారి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. నిత్యం రద్దీగా ఉండి వందలాది వాహనాలు నడిచే రహదారులపై దుకాణాలు పెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అల్లవరం మండల పరిధిలోని బోడసకుర్రు 216 జాతీయరహదారి మీద అల్లవరం, కొమరగిరిపట్నం, మొగళ్లమూరి, ఓడలరేవు గ్రామాల్లో రోడ్లమీద వారపుసంతలు పెడుతున్నారు. కాయగూరల దుకాణాలు, మిఠాయి వ్యాపారాలు రోడ్డుమీద పెట్టడంతో రహదారి ఇరుకుగా తయారై బస్సులు, ఇతర వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. మొగళ్లమూరిలో గురువారం వారపుసంత కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారపుసంతలను రోడ్లపైనుంచి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

కాపుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

అమలాపురంటౌన్: కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని గాంధీ మార్గంలోనే ఉద్యమం చేస్తున్నామని కాపు యువకులు అన్నారు. ముద్రగడకు సంఘీభావంగా గురువారం మోబర్లీపేటలో కాపుయువత ఆధ్వర్యంలో కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ స్వగృహం వద్ద నిరసన తెలిపారు. చెడు వినకు..చెడు మాట్లాడకు..చెడు చూడకు..అంటూ నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణం అమలుచేయాలని, లేనిపక్షంలో బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు శాంతియుతమార్గంలోఉద్యమం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీరంశెట్టి సతీష్, కల్వకొలను ఉమ, సలాది చక్రి, వర్రేశేషు, మెండ రవి, అరిగెల శ్రీరామమూర్తి, అన్యం సాయి, వీరంశెట్టిపవన్, నల్లా ప్రవీణ్, గోకరకొండ సంజయ్,యర్రంశెట్టి అబ్బు, అరళ్లపల్లి దుర్గ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి'

అమలాపురంటౌన్: వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు విజయం అందించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు సబ్బతి ఫణీశ్వరరావు పిలుపునిచ్చారు. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశానికి ఫణీశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్మిక, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు పూర్తిగా కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయని ఫణీశ్వరరావు ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులను దశలవారీగా విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. క్షేత్ర సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు ఐఎన్‌టీయూసీ పోరుబాట పడుతోందని హెచ్చరించారు. అనంతరం ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఫణీశ్వరరావును ఘనంగా సత్కరించారు. పీసీసీ కార్యదర్శి వంటెద్దు బాబి, జిల్లా ఉపాధ్యక్షుడు ములపర్తి సత్యనారాయణ, పులుసుగంటి ప్రకాశరావు, కడలి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఫణీశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అమలాపురం రూరల్: భట్లపాలెంలో రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న సీసీ, బీటీ రోడ్డు పనులను పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ ఆర్.వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారి అన్యం రాంబాబును అడిగి తెలుసుకున్నారు. పూర్తి నాణ్యతాప్రమాణాలతో రోడ్డు నిర్మాణపనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ఎం.ఆంజనేయరెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ బీవీ చిరంజీవి, ఈఈ బి.సత్యనారాయణరాజు పాల్గొన్నారు. అదనంగా బీటీ లేయర్ ఒక అంగుళం వేయాలని పీఆర్ ఏఈ రాంబాబుకు చీఫ్ ఇంజనీర్ సూచించారు.


పనులు పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదేశాలు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద మంజూరైన గృహ నిర్మాణ పనులు లక్ష్య సాధనకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదేశించారు. 2017 సంవత్సరాంతానికి గృహప్రవేశాలు చేసేవిధంగా గృహనిర్మాణాలు జరిపించాలని సూచించారు. జిల్లాకు 14,189 గృహాలు పీఎంఏవై(ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం) కింద కాగా, అమలాపురం డివిజన్‌కి అత్యధికంగా 10,314 గృహాలు మంజూరు చేయడం రాష్ట్రంలోనే రికార్డుగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 2869 గృహాల నిర్మాణాలకు సంబంధించి గ్రౌండింగ్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7,445 గృహాలు గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అమలాపురం కిమ్స్ వైద్యకళాశాల సమావేశ మందిరంలో గురువారం డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, గృహనిర్మాణశాఖ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు డివిజన్‌లో 27.82 శాతం మాత్రమే గృహాలు గ్రౌండింగ్ అయ్యాయని, నెలాఖరు నాటికి 60 శాతం గ్రౌండింగ్ పూర్తి చేసే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. 2016-17 సంవత్సరానికి సంబంధించి 14,189 గృహాలు జిల్లాలో మంజూరు చేయగా, 4920 గృహాల నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. సామాజిక, ఆర్థిక గణాంక సర్వేలో 10,686 కొత్తగా గృహాలు కేటాయించగా, లబ్ధిదారులను గుర్తించాల్సి ఉందన్నారు. ఈనెల 20వ తేదీలోపు ప్రతిపాదనలు పంపించాలని మండల టీమ్‌లకు సూచించారు. అదే విధంగా 2017-18, 2018-19 సంవత్సరానికి గాను జిల్లాకు 24 వేల గృహాలు మంజూరైనట్టు కలెక్టర్ వివరించారు. తొలుత వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన లక్ష్యాలు ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై సమీక్షించారు. ఓ అధికారి తనకు కేవలం ఒకే గృహాన్ని కేటాయించినట్టు చెప్పగా, కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం ఎన్ని ఇళ్లు గ్రౌండింగ్ చేయాలో తెలియకుండా సమావేశానికి ఎలా వచ్చారని మండిపడ్డారు. మండలాలవారీగా ఇప్పటివరకు గ్రౌండింగ్ అయిన గృహనిర్మాణ వివరాలను మండలస్థాయి ప్రత్యేకాధికారులు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో ఆర్డీవో జి.గణేష్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.శ్రీరామచంద్రమూర్తి, ఎన్.సీతామహాలక్ష్మి, డేవిడ్‌రాజు, డీఎస్ సునీత, సుగుణకుమారి, గృహనిర్మాణశాఖ పీడీ జీవీ ప్రసాద్, ఈఈ సుధాకర్‌పట్నాయక్, డీఎల్‌పీవో దశిక యజ్ఞ నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా


హాజరైన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

అమలాపురంరూరల్: కామనగరువు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి గురువారం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం, పంచాయతీ నిధులతో కలిపి రూ.15 లక్షలతో నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించనున్నారు. సర్పంచ్ రాజులపూడి వెంకటేశ్వరరావు(భీముడు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు మల్లుల పోలయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దొమ్మేటి తాతాజీ, ఎంపీడీవో ఎ.శారారాణి, పంచాయతీరాజ్ డీఈ మురళీకృష్ణ, జేఈ పీఎస్ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి చేగొండి సత్యనారాయణమూర్తి, పి.ఆదినారాయణ పాల్గొన్నారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

రోడ్డుపై సంతతో ట్రాఫిక్ ఇబ్బందులు



అల్లవరం: ప్రధాన రహదారులపైనే వారపుసంతలు పెట్టడంతో వాహనాల రాకపోకలు ఇబ్బందికరంగా మారి ట్రాఫిక్ స్తంభించిపోతోంది. నిత్యం రద్దీగా ఉండి వందలాది వాహనాలు నడిచే రహదారులపై దుకాణాలు పెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అల్లవరం మండల పరిధిలోని బోడసకుర్రు 216 జాతీయరహదారి మీద అల్లవరం, కొమరగిరిపట్నం, మొగళ్లమూరి, ఓడలరేవు గ్రామాల్లో రోడ్డుమీద వారపుసంతలు పెడుతున్నారు. కాయగూరల దుకాణాలు, మిఠాయి వ్యాపారాలు రోడ్డుమీద పెట్టడంతో రహదారి ఇరుకుగా తయారై బస్సులు, ఇతర వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. మొగళ్లమూరిలో గురువారం వారపుసంత కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారపుసంతలను రోడ్లపైనుంచి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

కాపుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

అమలాపురంటౌన్: కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని గాంధీ మార్గంలోనే ఉద్యమం చేస్తున్నామని కాపు యువకులు అన్నారు. ముద్రగడకు సంఘీభావంగా గురువారం మోబర్లీపేటలో కాపుయువత ఆధ్వర్యంలో కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ స్వగృహం వద్ద నిరసన తెలిపారు. చెడు వినకు..చెడు మాట్లాడకు..చెడు చూడకు..అంటూ నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణం అమలుచేయాలని, లేనిపక్షంలో బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు శాంతియుతమార్గంలోఉద్యమం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీరంశెట్టి సతీష్, కల్వకొలను ఉమ, సలాది చక్రి, వద్రేశమ, మెండ రవి, అరిగెల శ్రీరామమూర్తి, అన్యం సాయి, వీరంశెట్టిపవన్, నల్లా ప్రవీణ్, గోకరకొండ సంజయ్,యర్రంశెట్టి అబ్బు, అరళ్లపల్లి దుర్గ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి'

అమలాపురంటౌన్: వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు విజయం అందించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు సబ్బతి ఫణీశ్వరరావు పిలుపునిచ్చారు. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశానికి ఫణీశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్మిక, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు పూర్తిగా కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయని ఫణీశ్వరరావు ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులను దశలవారీగా విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. క్షేత్ర సహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు ఐఎన్‌టీయూసీ పోరుబాట పడుతోందని హెచ్చరించారు. అనంతరం ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఫణీశ్వరరావును ఘనంగా సత్కరించారు. పీసీసీ కార్యదర్శి వంటెద్దు బాబి, జిల్లా ఉపాధ్యక్షుడు ములపర్తి సత్యనారాయణ, పులుసుగంటి ప్రకాశరావు, కదలి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఫణీశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అమలాపురం రూరల్: భట్లపాలెంలో రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న సీసీ, బీటీ రోడ్డు పనులను పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ ఆర్.వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారి అన్యం రాంబాబును అడిగి తెలుసుకున్నారు. పూర్తి నాణ్యతాప్రమాణాలతో రోడ్డు నిర్మాణపనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ఎం.ఆంజనేయరెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ బీవీ చిరంజీవి, ఈఈ బి.సత్యనారాయణరాజు పాల్గొన్నారు. అదనంగా బీటీ లేయర్ ఒక అంగుళం వేయాలని పీఆర్ ఏఈ రాంబాబుకు చీఫ్ ఇంజనీర్ సూచించారు.


పనులు పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

వారానికి మూడు గుడ్లు తప్పనిసరి: ఎంఈవో

బిక్కవోలు: విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు గుడ్లు తప్పనిసరిగా వేయాలని ఎంఈవో వై. శివరామకృష్ణయ్య ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం ఆయన బిక్కవోలులోని ఇంగ్లిషు మీడియం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను వంటల గురించి అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో రికార్డులు, రిజిష్టర్లు పరిశీలించారు. ఈయన వెంట హెచ్ఎం సుబ్బారావు, ఉపాధ్యాయులు భామిరెడ్డి ఉన్నారు.





వేడుకలలో పాల్గొన్న యూటీఎఫ్ నేతలు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

బిక్కవోలు: యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం బిక్కవోలు ఇంగ్లిషు మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.యూటీఎఫ్ పతాకాన్ని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు యు. అంజనీకుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు డీవీవీ సత్యనారాయణ, ఈవీవీ ప్రసాదరావు, టి.రామచంద్రారెడ్డి, కె.సత్యనారాయణ, ఎల్‌వీ. రమణ, ఎస్‌వీ. రమణ, కె. శ్రీనివాస్, బి.చిట్టిబాబు, జె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో ఉద్యోగులకు జరిమానా

రంగంపేట: మండలంలోని ఉపాధి పనుల కోసం జరిగిన సామాజిక తనిఖీలో ఉద్యోగులకు జరిమానా , రికవరీలు విధించారు. ఇటీవల జరిగిన సామాజిక తనిఖీలలో రూ 27,500 జరిమానాలు విధించి, ఈ సొమ్మును మేట్లు, టీఏలు, ఫీల్డు అసిస్టెంట్ల నుంచి సేకరించాలని ఆదేశించినట్టు ఏపీవో రమణకుమార్ తెలిపారు. రూ 11,340 రికవరీ చేయాలని, ఇది పూర్తిగా టీఏల నుంచి సేకరించాలని ఆదేశించినట్టు తెలిపారు. పారంపాండ్లు, రోడ్లు నిర్మాణంలో జరిగిన అవకతవకలలను ఇతర క్లస్టర్ ఏపీ డీలతో విచారణ జరిపించాలని ఆదేశించినట్టు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

బిక్కవోలు:

ఆరికరేవుల గ్రామానికి చెందిన మేడసాని భూలక్ష్మి (48) అనే వివాహిత కాలిన గాయాలతో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్టు బిక్కవోలు ఎస్ఐ వి .సురేష్‌బాబు తెలిపారు. భూలక్ష్మి వంట చేయడానికి కిరోసిన్ స్టవ్‌ను గ్యాస్ కొడుతుండగా ప్రమాదవశాత్తు పేలిపోయి కిరోసిన్ వంటి మీద పడి గాయాలయ్యాయి. దీంతో బంధువులు ఆమెను రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ **లై**
సత్యగౌరి **గౌతమ్‌నందా**

ఉప ఎన్నికలో టీడీపీ విజయం ఖాయం: ఎమ్మెల్యే

రంగంపేట: నంద్యాల ఉప ఎన్నికలో భూమా విజయం ఖాయమని అనపర్తి ఎమ్మెల్యే ఎన్. రామకృష్ణారెడ్డి తెలిపారు. నంద్యాల ఎన్నికల ఇన్‌చార్జీగా వెళ్లిన ఆయన రంగంపేటలో ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో నంద్యాల టౌన్‌తోపాటు రెండు మండలాలు ఉన్నట్టు తెలి పారు. ముస్లింలు అధికంగా ఉండే ఈ నియోజకవర్గంలో టీడీపీకి పట్టుఉందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా ఎటువంటి అభివృద్ధి లేదని, అధికార పార్టీలో ఉన్న భూమానాగిరెడ్డి పిల్లలకు అండగా ఉంటా మంటూ అక్కడి డ్వాక్రా గ్రూపు మహిళలు తెలియజేయటం విశేషమన్నారు.నంద్యాల పట్టణంలో మెయిన్ రోడ్డు విస్తరణ ఎన్నో సంవత్సరాలుగా ఊరిస్తూ వచ్చారని, ప్రస్తుతం రోడ్డు విస్తరణ జరుగుతోందని తెలిపారు. ప్రతి పక్షం ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. ఎమ్మెల్యే వెంట ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎన్.త్రిమూర్తులు టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వి.గిరిబాబు తదితరులు ఉన్నారు.



బలభద్రపురంలో
ఎమ్మార్ టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం

బిక్కవోలు: ఎమ్మార్ టీకాతో తట్టు, రూబెల్లా వ్యాధులు దరిచేరవని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి వై. అనంతకుమార్ అన్నారు. బలభద్రపురంలో గురువారం పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలు నిండిన పిల్లల నుంచి పదిహేను యేళ్ల లోపు వారికి ఈ టీకాలు వేస్తామన్నారు. గ్రామంలో స్పెషల్ ప్రాథమిక పాఠశాల, రాజా కాన్వెంట్, రవీంద్రభారతి, విన్నర్ కాన్వెంట్ల పిల్లలు 875 మందికి టీకాలు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శాస్త్రి, వి.శ్రీనివాస్, హెచ్ఎస్ జి.కమలశేషు, పీహెచ్ఎన్ శారాదాభాయి, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణాల లబ్ధిదారుల ఎంపికకు షెడ్యూల్ ఖరారు

ఎంపీడీవో సుబ్రహ్మణ్యం

అనపర్తి : అనపర్తి మండలంలో 2017-18 వార్షిక సంవత్సరంలో కాపు, ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీ , రజక ఫెడరేషన్, విశ్వ బ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, కుమ్మరి, శాలివాహనులకు అందజేయనున్న రుణాలకు ఈనెల 17 నుంచి 24 వరకు వివిధ బ్యాంకుల వద్ద లబ్ధిదారుల ఎంపిక జరుగనున్నట్టు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ నెల 17న అనపర్తిలోని కార్పొరేషన్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకులోను, 18న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుతుకులూరు, మహేంద్రవాడ శాఖల్లో, 19న చైతన్య గ్రామీణ బ్యాంక్ పొలమూరు, ఆంధ్రాబ్యాంక్ పొలమూరులోను, 21,22,23 తేదీలలో ఎస్‌బీహెచ్ అనపర్తి, కెనరా బ్యాంక్, డీసీసీబి బ్యాంక్ అనపర్తి, బ్యాంక్ ఆఫ్ ఇండియా అనపర్తి, సిండికేట్ బ్యాంక్ అనపర్తి శాఖలకు సంబంధించిన లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనునట్టు తెలిపారు.

23న ఆంధ్రాబ్యాంక్ రామవరంలో, 24న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మండపేట బ్రాంచికి సంబంధించి అనపర్తి మండలపరిషత్ కార్యాలయంలో ఇం టర్వ్యూలు నిర్వహించనునట్టు తెలిపారు.



అనపర్తి జీబీఆర్ పాఠశాలలో
విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

వేగవంతంగా వ్యాధి నిరోధక టీకాలు

అనపర్తి : అంటువ్యాదులు ప్రబల కుండా విద్యార్థులు వేస్తున్న వ్యాధి నిరోధక టీకాల ప్రక్రియ అనపర్తి మండలంలో వేగవంతంగా సాగుతోంది. గురువారం మండలంలోని అనపర్తి గ్రామంలో జీబీఆర్ ఇంగ్లిషు మీడియం పాఠశాల, సత్యభామ ఇం గ్లిషు మీడియం పాఠశాల, లక్ష్మీనరసాపుంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు టీకాలు వేశారు. మండలంలోని రామవరం, కుతుకులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గురువారం 2270 మందికి టీకాలు వేసినట్టు వైద్య సిబ్బంది తెలిపారు.



వడిశలేరులో విద్యార్థులకు
ఎమ్మార్ వాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులకు ఎమ్మార్ వాక్సిన్

రంగంపేట: వడిశలేరులో అరుం దతీపేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పీహెచ్‌సీ సిబ్బంది ఎమ్మార్ వాక్సిన్‌ను గురువారం అంద జేశారు. వడిశలేరులోని ఇతర పాఠశాలలో కూడా ఈ వాక్సిన్‌ను అందజేస్తున్నట్టు సిబ్బంది తెలిపారు.

లైన్‌మెన్ లేక ఇబ్బందులు

అనపర్తి : అనపర్తి మండలంలోని కొప్పవరం గ్రామంలో విద్యుత్ లైన్‌మెన్ లేకపోవడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో పనిచేస్తున్న లైన్‌మెన్ ఇటీవల బదిలీపై వెళ్లగా, ఇక్కడ ఎవరినీ నియమించలేదు. విద్యుత్ సరఫరాలో అం త రాయం ఏర్పడితే సరిచేసే నాథుడే కరువయ్యాడని గ్రామస్థులు వాపోతున్నారు. కొప్పవరం గ్రామం నుంచి లక్ష్మీనరసాపుం వెళ్లే రహదారిలో వైరు తెగిపడి వారం రోజులు కావస్తున్నా , పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే లైన్‌మెన్‌ను నియమించి కరెంటు కష్టాల నుంచి తమ గ్రామాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



బ్రహ్మ కమలాలతో సత్యనారాయణరెడ్డి వరలక్ష్మి దంపతులు

వికసించిన బ్రహ్మ కమలాలు

అనపర్తి : ఏడాదిలో ఒక్కసారి మాత్రమే వికసించే బ్రహ్మ కమలాలు అనపర్తిలోని జీబీఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు మేడపాటి సత్యనారాయణరెడ్డి ఇంట బుధవారం రాత్రి వికసించాయి. ఒకే రాత్రిలో ఆరు పుష్పాలు వికసించడంతో సత్యనారాయణరెడ్డి వరలక్ష్మి దంపతుల ఆనందానికి అవధులు లేవు.

వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తి చేయాలి

జగ్గంపేట: మండల గ్రామాల్లో ఐఎస్ఎల్ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ డీవో జి.వాసుదేవరావు అన్నారు. గురువారం మండ ల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో వాసు దేవరావు మాట్లాడుతూ గ్రామాల్లో బహిరంగ మల విస ర్జన వల్ల ఎదురయ్యే నష్టాలను ప్రజలకు వివరించి గ్రామా లన్నింటిని బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దా లన్నారు. పలు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం మందక ొడిగా సాగుతోందన్నారు. కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం లో ఏపీవో రాజబాబు, ఈసీ కమల, కార్య దర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



శిథిలావస్థలో రంగంపేట మండల రెవెన్యూ కేంద్రం

రంగంపేటకు నూతన తహసీల్దార్ కార్యాలయం

రంగంపేట: మండల రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం నూతనంగా రూ 90లక్షలతో రంగంపేటకు రెవెన్యూ కార్యాలయ నూతన భవనం మంజూరు చేసింది. దీంతో పక్కా భవనం నిర్మాణం కోసం పాత భవనం పడగొట్టి అక్కడే నిర్మించాలని, అయితే ఏడీబీ రోడ్డు విస్తరణలో కొంత స్థలం పోతుందని అం దుజేత కార్యాలయం లోపలి భాగంగా నిర్మించాలని కోరుతున్నట్టు తహసీల్దార్ ఎం కృష్ణమూర్తితెలిపారు. నూతన భవనం మంజూరు చేయటం పై రెవెన్యూ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.



యూటీఎఫ్ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం


రంగంపేట: రంగంపేటలోని రాజగోపాలపురం పాఠశాలలో గురువారం యూటీఎఫ్ 44 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు వాషింగ్‌టన్, విజయగౌరీల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు ఎం వి.బి. సుబ్రహ్మణ్యం యూటీఎఫ్ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకట్రావు, రామకృష్ణ, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
6
గోదావరి సిటీ
శుక్రవారం 11/8/2017
ఆంధ్రజ్యోతి సిటీ ప్లస్



పవిత్ర గోదావరి గట్టున..

శ్రీగురు రాఘవేంద్రస్వామి


శ్రీగురు రాఘవేంనద్రస్వామి బృందావనం

1850లో సంజీవ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం.. ఆ సన్నిధే ఇప్పటి శ్రీరాఘవేంద్రస్వామి బృందావనం

గోదావరి సిటీ: హిందూమత ద్వైత సిద్ధాంతానికి సంబంధించిన గురు సార్వభౌములు శ్రీగురు రాఘవేంద్ర స్వామి 16వ శతాబ్ధంలో స్వామి వైష్ణవాన్ని అనుసరిస్తూ మధ్వాచార్యులు బోధించిన ద్వైతాన్ని అవలంబించారు. శ్రీమూలా రాముడ్ని, పంచముఖ ఆంజనేయస్వామిని పరమభక్తితో సేవించిన స్వామిని ప్రహ్లాదుడి అవతారంగా భావిస్తారు. పంచముఖిలో రాఘవేంద్రస్వామి తపస్సు చేసి హనుమంతుణ్ణి దర్శించి మంత్రాలయంలో తన మఠాన్ని స్థాపించి చివరిగా అక్కడే సమాధి అయ్యారు. ఎంతో మహిమాన్వితులుగా పిలిచినంతనే పలికే దైవంగా దీనజనుల్ని వ్యాధుల బాధల నుంచి కాపాడే దయామయ గురువర్యులు శ్రీగురు రాఘవేంద్రులు అని వారి దివ్య చరిత్ర చదివినా, విన్నా ఎంతో పుణ్యఫలం అని భక్తుల విశ్వాసం.

● ఆంజనేయస్వామి సన్నిధే-రాఘవేంద్రస్వామి బృందావనం



గర్భాలయంలో ఆంజనేయస్వామి, రాఘవేంద్రస్వామి

ఆధ్యాత్మికతకు నిలయమైన రాజమహేంద్రవరం నగరంలో పవిత్ర గోదావరి నది తీరాన శతాబ్ధంన్నర కిందటే 1850లో సత్య బహుదారాయాచార్యులు గోదావరి గట్టున సంజీవ ఆంజనేయస్వామి ఆలయాన్ని స్థాపించారు. ఆ ఆంజనేయస్వామి సన్నిధే కాలక్రమేణా శ్రీరాఘవేంద్రస్వామి బృందావనంగా రూపుదిద్దుకుంది. అప్పటివరకు పూజలందుకున్న శ్రీఆంజనేయుడి సన్నిధిలో జూన్ 15, 1978న భక్తుల సహాయ సహకారాలతో తేజ వర్మ మఠాధీశులతో శ్రీగురు రాఘవేంద్రస్వామి వారిని ప్రతిష్ట చేసి యథావిధిగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఆంజనేయుడితోపాటు రాఘవేంద్రస్వామి దర్శనమిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో రెండువైపుల రామాలయం, ఉడిపి కృష్ణాలయం ఉపాలయాలుగా ఉన్నాయి.

● 346వ మంత్రాలయ రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

ఈనెల 8 నుంచి 3 రోజులపాటు స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 8న పూర్వారాధనలో ఉదయం పంచామృత అభిషేకం, తులసీపూజ, రాత్రి పల్లకిసేవ, మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. 9న ఆరాధనలో ఉదయం 8 గంటలకు విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణతో స్వామి దర్శనం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరుగగా సాయంత్రం 6గంటలకు భక్తి గీతాలతో స్వామి భజన కార్యక్రమం, లక్ష దీపోత్సవం, రథ, గజ, అశ్వ వాహన ఉత్సవాలు అనంతరం స్వస్తి వాచకం. మంగళహారతి, భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. 10వ తేదీ చివరిరోజు ఉత్తరారధనలో ఉదయం 6.30 నిమిషాలకు శ్రీఆంజనేయస్వామికి శ్రీగురు రాఘవేంద్ర స్వామికి పంచామృతాభిషేకం తులసిపూజ, వసంతపూజ పవిత్ర గోదావరిలో అవబృద స్నానం, రాత్రి పల్లకి సేవ, మంగళహారతి, ఉయ్యాలసేవ, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగిశాయి.


● ఆరాధన మహోత్సవాలు ఘనంగా చేశాం



మా పెద్దలు వంశ పారంపర్యంగా సత్య బహుదారాయాచార్యులు, పురుషోత్తమాచార్యులు ఆలయానికి సేవలందించగా మా తండ్రి కృష్ణమూర్తి ఆచార్యులు స్వామి కరుణాకటాక్షాలతో అర్చకత్వం చేశారు. మూడురోజులుగా శ్రీరాఘవేంద్ర స్వాము ల వారి 346వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించాం. గురు అనుగ్రహంతో భక్తుల సహకారం తోడై ఈ ఆలయం అభివృద్ధి చెందింది. ఈనెల 14న శ్రీకృష్ణ జన్మాష్టమి సాయంత్రం పూజ, 15న మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీకృష్ణ అభిషేకం, తులసిపూజ, సాయంత్రం పూజ, ఊయల ఉత్సవం, మహా మంగళహారతి, శ్రీకృష్ణ భజన, అనంతరం తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. భక్తులందరూ ఆ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాల్సిందిగా కోరుతున్నాను. ఎంతోమంది భక్తులకు రాఘవేంద్రస్వామి, అనుగ్రహం లభించడంవల్ల ఆ భక్తులు స్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి కరుణా కటాక్షాలకు పాత్రులు అవుతున్నారు.

- మఠంవల్లి సుబ్రహ్మణ్యాచార్యులు, వంశపారంపర్య ధర్మకర్త అర్చకులు

● నమ్మిన వారికి స్వామి అనుగ్రహం



కొన్నేళ్లుగా నేను స్వామి సేవలో జీవిస్తున్నాను. ఆ గురు రాఘవేంద్రస్వామి కరుణతో నాకు బాబు జన్మించాడు. నాకు మొదట పాప పుట్టింది. ఆ పాపకి స్వప్నంలో స్వామి అనుగ్రహం కలిగింది. నీకు తమ్ముడు పుడతాడని చెప్పారు. హంపి నవ బృందావనం వ్యాసారాయమఠంలో స్వామి దర్శన అనంతరం నాకు బాబు పుట్టాడు. పాప నర్ధన, బాబు సంతాన గోపాలకృష్ణ ఆ స్వామి కరుణ కటాక్షాలే.

-నిత్య కళ్యాణి, భక్తురాలు

● స్వామి ఆశీస్సులతో బాబు పుట్టాడు



మా నాన్నగారికి మేము ముగ్గురు ఆడపిల్లలం. మా అక్కలు ఇద్దరికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. నాకు ముందుగా ఒక పాప పుట్టింది. మాకు అందరికీ ఆడపిల్లలే. నేను మంత్రాలయం వెళ్లినప్పుడు స్వామి సన్నిధిలో మా త్రండికి మంత్రం ఉపదేశించారు. 9నెలలపాటు నేను స్వామి ప్రార్థనలో ఆ మంత్రం జపించాను. ఆ స్వామి ఆశీస్సులతో నాకు బాబు పుట్టాడు. పాప హరిప్రియ, బాబు జయప్రాణేష్. మా కుటుంబమంతా నిత్యం స్వామి ఆరాధనలో ఉంటున్నాం.

-కృష్ణవేణి, భక్తురాలు

తీరు మారదా?

సిబ్బంది లేకుండా లక్షలాది రూపాయల పనులు
ప్రమాణాల ప్రకారం కంకర లేకున్నా ఉదాశీనత
రికవరీ ఎలాగూ ఉంటుందిగా.. కాంట్రాక్టర్ల ధీమా
ఫైన్ వేస్తే పని సరైపోతుందా?

దేవీచౌక్(రాజమహేంద్రవరం): నగరంలో లక్షలాది రూపాయలు ప్రజాధనంతో చేస్తున్న అభివృద్ధి పనుల తీరు మారడంలేదు. అధికారులు చూసీ చూడనట్టు వదిలేయడం, ఉన్నతాధికారులు సరైన దృష్టి సారించకపోవడంతో 'ఎలాగోలా' పనులు కానిచ్చేస్తున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బంది కొరతో లేక పని వద్దే ఉండడం వారికి ఇబ్బందో కారణం తెలియరాకపోయినా పనుల్లో నాణ్యత మాత్రం ప్రమాణాల ప్రకారం ఉండడం లేదని ఆరోపిస్తున్నారు.

సెంట్రల్‌జైల్ నుంచి సీటీఆర్ఐ జంక్షన్ వరకూ రహదారికి ఇరువైపులా ఉద్యానవనం, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే. సివిల్ పనులకు రూ.32 లక్షలు, గ్రీనరీకి రూ.14 లక్షలు మంజూరు చేశారు. సివిల్ పనుల్లో భాగంగా కెర్బ్‌వాల్స్, చెట్ల చుట్టూ సపటాలు, రోడ్‌కు పార్క్‌కు నడుమ కాంక్రీట్ వేయడం వంటివి చేస్తున్నారు. కాంక్రీట్ వేసేటప్పుడు సిబ్బంది పర్యవేక్షణ కనబడడం లేదు. అధికారులు వచ్చినప్పుడు మినహా పెద్దగా పట్టించుకోవడం లేనట్టు తెలుస్తోంది. సాధారణంగా ఇలాంటి పనులు జరిగేటప్పుడు మిల్లర్‌లో వేసే ప్రతి లోడ్ నిర్ధారిత ప్రమాణాల ప్రకారం కంకర, ఇసుక, సిమెంట్ ఉండేలా చూడడం సిబ్బంది విధి. వారి పర్యవేక్షణ సవ్యంగా లేకపోవడంతో ఇష్టానుసారం చేస్తున్నారని పలువురు అంటున్నారు. సిబ్బంది లేకపోగా కాంట్రాక్టర్ తరపు సూపర్‌వైజర్లే దగ్గరుండి కానిచ్చేస్తున్నారు. కింద లేయర్‌గా 1:4:8 వేసి దానిపై ఎం 30 డిజైన్ మిక్స్ వేయవలసి ఉంది. దీనికి 30 ఎంఎం, 20 ఎంఎం కంకర ప్రమాణాల ప్రకారం వినియోగించాలి. కాని వీటి సైజులు ఎలా తనిఖీ చేసి అనుమతి ఇస్తున్నారో ప్రశ్నార్థకం. దీనిలో ఉదాశీనత స్పష్టంగా కనబడుతోంది.



సిబ్బంది లేకుండానే కాంక్రీట్ వేస్తున్న కూలీలు

● అనుమతి ఎలా ఇస్తున్నారు?

కాంక్రీట్ లేయర్లకు వాడాల్సిన కంకర సైజుల ఎస్టిమేట్‌లో స్పష్టం చేస్తారు. దాని ప్రకారమే ధర కూడా నిర్ణయిస్తారు. అందువల్ల కంకర సైజు తనిఖీ చేసి ధృవీకరించాల్సిన బాధ్యత క్వాలిటీ కంట్రోల్‌పై ఉంటుంది. కంకర సైజు నిర్ధారణకు సీవ్ ఎనాలసీస్ కూడా చేయాల్సి ఉంటుంది. అలా క్వాలిటీ కంట్రోల్ నిర్ధారించిన తర్వాతే వినియోగించాల్సి ఉంది. కాని వాస్తవంలో అది ఎంతవరకూ జరుగుతుందనేది తెలియరావడం లేదు.


ప్రమాణాల ప్రకారం లేని కంకర

● ఫైన్ వేస్తారు కదా..!

పని పూర్తయిన తర్వాత ఎలాగూ ఎంతో కొంత అపరాధ రుసుం పేరుతో బిల్లుల నుంచి మినహాయిస్తారనే ధోరణితో పనులు జరుగుతున్నట్టు తెలియవస్తుంది. అపరాధ రుసుం విధించడంలో ఉన్న ఉత్సాహం, పనుల నాణ్యతగా చేయించడంలో ఉండడం లేదు. ఇంజనీరింగ్ సిబ్బంది వారికి అదనంగా నాణ్యత చూడడానికి క్వాలిటీ కంట్రోల్ ఉండగా పనుల్లో నాణ్యతా లోపం ఉండడానికి గల కారణాలేమిటో నగర వాసులకు సమాధానం దొరకని ప్రశ్నయితే, ఫైన్ విధించినంత మాత్రాన పని నాణ్యతగా రూపాంతరం చెందిపోతుందా అనేది మీమాంశగానే మిగిలిపోతోంది. పని జరుగుతున్నప్పుడే నిర్ధారిత ప్రమాణాలు పాటించే విధంగా ఉన్నతాధికారులు దృష్టి సారించి లోపాలు ఉంటే నాణ్యత చూడాల్సిన వారిపై కఠిన చర్యలు చేపడితే అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉంటాయనేది సామాన్యుడి అభ్యర్ధన.

తాటిపర్తిలో విరిసిన బ్రహ్మకమలం



గొల్లప్రోలు రూరల్: మండలంలోని తాటిపర్తి గ్రామంలో బ్రహ్మకమలం విరిసింది. గ్రామానికి చెందిన పడాల వీరభద్రం ఇంటిలో బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇది విరిసింది. బ్రహ్మకమలానికి వీరభద్రం దంపతులు పూజలు నిర్వహించారు.



రెవరెండ్ ఏసురత్నం ఆశీస్సులు పొందుతున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి దంపతులు

చీడిగలో ఘనంగా తైలాభిషేకం

చీడిగ (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం చీడిగలోని బైబిల్ మిషన్ స్వస్థతశాలలో రెవరెండ్ డాక్టర్ ఎన్.ఏసురత్నం ఆధ్వర్యంలో తైలాభిషేకపు పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి,సత్తిబాబు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై పాస్టర్ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవుడు భక్తులందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఇతర రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి సుమారు పది వేల మంది భక్తులు తరలివచ్చి తైలాభిషేకంలో పాల్గొని ప్రభువు అనుగ్రహం పొందారు. కార్యక్రమంలో రెవరెండ్ ఎన్‌జే శామ్యూల్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, స్వస్థతశాలకు చెందిన పలువురు ప్రబోధకులు, భక్తులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేని చోట పోస్టింగ్ వెయ్యాలంటే

చెయ్యి తడపాల్సిందే!

జీజీహెచ్ (కాకినాడ): కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్)లో పని చేస్తున్న స్టాఫ్‌నర్సులు, హెడ్ నర్సులకు ఒత్తిడి లేని విభాగంలో పోస్టింగ్ వెయ్యాలంటే సంబంధిత అధికారి చెయ్యి తడపాల్సిన దుస్థితి నెలకొంది. జీజీహెచ్‌లో రెగ్యులర్ హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు 166 మంది పనిచేస్తుండగా ప్రభుత్వ కాంట్రాక్టు పద్ధతిలో 66 మంది, వికాస కాంట్రాక్టు పద్ధతిలో సుమారు 60 మంది స్టాఫ్ నర్సులు విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో వీరిలో ఎవరైనా అనారోగ్యం పాలైనా, లేక శస్త్రచికిత్స చేయించుకున్నా వారికి పని ఒత్తిడి తక్కువగా ఉన్న విభాగంలో సంబంధిత అధికారి మానవతా దృక్పథంతో నిస్వార్థంగా పోస్టింగ్ వేసేవారు. అయితే ఇప్పటి పరిస్థితి గతానికి భిన్నంగా ఉందని నర్సింగ్ సిబ్బంది వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న నర్సింగ్ అధికారి-2 ఆమెకు అణకువుగా ఉన్న వారికి ఒత్తిడి లేని చోట, తప్పును తప్పు అని చూపేవారికి ఆరోగ్య పరిస్థితి ఏమాత్రం బాగా లేకపోయినా సరే, క్షణం తీరిక లేని పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న విభాగంలో పోస్టింగ్ వేసి ఇబ్బందులకు గురిచేయడం ఆమెకు పరిపాటిగా మారిందని బాధిత నర్సింగ్ సిబ్బంది వాపోతున్నారు. ఇక పని ఒత్తిడి లేనిచోట పోస్టింగ్ వేయించుకోవాలని ఆరాటపడే కొంత మంది ఆ అధికారిణికి

ఇదీ జీజీహెచ్‌లో నర్సుల పరిస్థితి



జీజీహెచ్‌లోని నర్సింగ్ అధికారి కార్యాలయం

రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు సమర్పించుకుంటున్నామని నర్సింగ్ సిబ్బంది బాహాటంగానే చెప్తున్నారు. ఆమె నిబంధనలను తుంగలో తొక్కి ముందు పదోన్నతి పొందిన హెడ్‌నర్సులను వెనక్కి నెట్టి ఆమెకు కావాల్సిన వారు, ఆ తర్వాత పదోన్నతి పొందిన జూనియర్లు అయినా సరే ముందు వరుసలో ఉంచడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని నర్సులు కోరుతున్నారు.

గోవుల పరిరక్షణను బాధ్యతగా నిర్వహిస్తాం

దేవాదాయ శాఖ కమిషనరు అనురాధ



గోశాలలో సౌకర్యాలను పరిశీలిస్తున్న అనురాధ

గొల్లప్రోలు: గోవుల పరిరక్షణను బాధ్యతగా నిర్వహిస్తామని దేవాదాయ శాఖ కమిషనరు అనురాధ తెలిపారు. కాకినాడ జంతు హింసా నివారణ సంఘం నిర్వహణలో ఉన్న గోవుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడం, పలు పశువులు మృత్యువాత పడిన నేపథ్యంలో వీటిలో 200కి పైగా ఆవులు, పశువులను గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామ శివారులోని అన్నవరం దేవస్థానం భూమిలో ఏర్పాటు చేసిన గోశాలకు తరలించిన సంగతి తెలిసిందే. ఇక్కడ గోవులను సంరక్షిస్తున్న తీరును ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం నడవలేని స్థితిలో ఇక్కడకు ఆవులు, పశువులు వచ్చాయని, ఇక్కడ సిబ్బంది అందించిన సేవలతో ఇవి ఆరోగ్యకరంగా ఉన్నాయని తెలిపారు. మరిన్ని గోవుల సంరక్షణ బాధ్యతను తీసుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గోసంరక్షణ ధర్మపరిరక్షణ సమానమని, అది తమ శాఖ బాధ్యత అని తెలిపారు. అధనంగా షెడ్లు నిర్మాణంతో పాటు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా నీరు నిలువ లేకుండా చూడాలని సూచించారు. గోవులకు సరఫరా అవుతున్న గడ్డి, దాణా ఇతర సరుకులను ఆమె పరిశీలించారు. కమిషనరు వెంట అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐవీ రోహిత్, ఈవో ఈరంకి వెంకట జగన్నాథం, దేవాదాయ శాఖ డీసీ రమేష్ బాబు, ఏఈవో ప్రసాద్, డీఈ రామకృష్ణ, ఏఈ నూకరత్నం తదితరులు ఉన్నారు.



నూతనంగా ఎన్నికైన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ సమన్వయకర్తలు

15న ఆర్‌బీఎస్ సమన్వయకర్తల సమావేశం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పురుషోత్తంరాజు ఈ నెల 15వ తేదీన కాకినాడ రానున్నారని సమన్వయకర్త పొనుగుపాటి సోమసుందరం తెలిపారు. కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట కూడలిలోని తన నివాసంలో ఆ రోజు జరిగే ఆర్‌బీఎస్ సమన్వయకర్తల జిల్లా సమావేశంలో పురుషోత్తంరాజు పాల్గొంటారన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనంద్‌సూర్య ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు నూతన సమన్వయకర్తలను ఎన్నుకున్నామన్నారు. సమావేశానికి అందరూ హాజరుకావాలని కోరారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ధర్నా

కలెక్టరేట్: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐసీఎఫ్ రాష్ట్ర నేత సీఎం శాంతికుమార్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 ఆగస్టు 10న రాష్ట్రపతి ఉత్తర్వులు (షెడ్యూల్ కులాలు) మూడవ పేరా ద్వారా దేశంలో దళిత క్రైస్తవులు అణచివేతకు గురవుతున్నారన్నారు. ఇది దళితుల మత స్వేచ్ఛను హరించేదిగా ఉందన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తామని 2016 నవంబరు 19 రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ నేతలు హామీ ఇచ్చారన్నారు. ధర్నాలో పీఎం రామ్, పి.నవీన్‌కుమార్, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

భానుగుడి: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంఘాల జేఏసీ నగరంలో గురువారం నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. ముందుగానే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు , పాఠశాలలకు, కళాశాలలకు సెలవు ప్రకటించి బంద్‌కు సహకరించాయి. విద్యార్థులు పెద్ద ఎత్తున రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.రాజా, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిద్దూ ఇతర సంఘాల నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలో ఉంటే అభివృద్ధి చెందుతున్న మన రాష్ట్రంలో విద్యారంగాన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు దోపిడీ చేయడానికి ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్ 2017 దోహదం చేస్తుందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడానికి పూనుకోవడం శోచనీయం అన్నారు. ఈ మూడేళ్ళ పాలనలో విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కార్యక్రమం కూడా చేపట్టకపోవడం దారుణం అన్నారు. బంద్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.దుర్గాప్రసాద్, మనోజ, సూర్య, ధర్మేంద్ర, రేవతి, శ్రీను, శేకర్, ధర్మ, మణికంఠ, యూనివర్శిటీ నాయకులు సురక్షిత్, వినయ్‌కుమార్ , పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.



పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ టీకా వేయించాలి

సర్పవరం (ప్రతాప్‌నగర్): తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరికీ ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని కాకినాడ రూరల్ ఎంపీపీ పుల్ల సుధాచందు కోరారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఆర్ టీకాల కార్యకమాన్ని ఆమె ప్రారంభించారు. పండూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కన్యాకుమారి మాట్లాడుతూ గురువారం 2633 మందికి ఎంఆర్ టీకాలు వేయాల్సి ఉండగా 2564 మందికి వేశామన్నారు. మొత్తం 96శాతం పూర్తి చేశామని తెలిపారు. శుక్రవారం కూడా ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతుందని ఆమె తెలిపారు.

ముగ్గురి సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోదం

జేఎన్టీయూకే: పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు సీహెచ్ రాజేంద్రబాబు, జె.హరికిరణ్, పి.హరితల సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్టు పీఆర్వో ప్రొఫెసర్ సాయిబాబు తెలిపారు. రాజేంద్రబాబు, హరికిరణ్‌లకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలోను, హరితకు రసాయన శాస్త్రంలోను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ లభించిందన్నారు. రాజేంద్రబాబు విజయవాడ ఎస్ఆర్‌కే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీఎస్ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, హరికిరణ్ విశాఖపట్నం గీతం విశ్వవిద్యాలయం ఐటీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, హరిత గుడ్లవల్లేరులోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల రసాయనశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.

దళితుల గుడిసెలకు పట్టాలు మంజూరు చేయాలి

కలెక్టరేట్: పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో దళితుల గుడిసెలను యథాతథ స్థితిలో ఉంచాలని, నివాసితులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ పలువురు కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన సర్వే నెంబరు 77/3లో 3.27 ఎకరాల భూమిలో సుమారు 110 కుటుంబాలకు చెందిన దళితులు 18 ఏళ్లుగా నివసిస్తున్నారని ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రామలింగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ గుడిసెలకు విద్యుత్ సరఫరా, తాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని అనేకసార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి సమస్య వివరించామన్నారు. అయినా పట్టించుకోలేదన్నారు. తక్షణం తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. తొలుత కలెక్టరేట్ ఎదుట కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. రైతు కూలీ సంఘం కార్యదర్శి డి.రమేష్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కరప: కరప మండలం పెనుగుదురులో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పెనుగదురు గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సాయిబాబు కూరగాయలు కొనుగోలు చేయడానికి మోటారు సైకిలుపై వెళుతుండగా కరప నుంచి వస్తున్న మోటారు సైక్లిస్టు ఢీకొట్టాడు. సాయిబాబు కాలు విరిగి తీవ్రంగా గాయపడగా మరో వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులకు ఆర్ఎంపీ గునిపే శోభన్‌బాబు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం నిమిత్తం 108 అంబులెన్సులో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కరప పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాయిబాబు

● సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నక్షత్రం
గీత్	టాయ్‌లెట్ (హిందీ)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్1	ఫిదా
దేవీస్క్రీన్2	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్3	జబ్ మేరీ మీట్ సీజల్ (హిందీ)
శ్రీప్రియ	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	నేనే రాజు నేనే మంత్రి
వీర్‌కమల్	లై
లక్ష్మి	లై





మూసి వున్న షాపుల ఎదుట కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం (పక్కన) ఇరుకు రోడ్డులో ట్రాఫిక్ ఇక్కట్లు

రోడ్డెక్కిన మార్కెట్

● జగన్నాథపురం చినమార్కెట్ స్థలంలోనే వాహనాల పార్కింగ్ ● రోడ్డు మీద నడిచేందుకు ప్రజల ఇక్కట్లు



చిన మార్కెట్‌లో మూతపడిన షాపులు

నాగమల్లితోట జంక్షన్: జగన్నాథపురం చిన మార్కెట్ రోడ్డెక్కింది... అయినా ఎవరికీ పట్టని వైనం... అవును ఇది నిజం... చిన మార్కెట్‌లో వ్యాపారుల కోసం షాపులు ఉన్నా రోడ్డెక్కారు. ఎందుకంటే షాపులకు ముందు చేపల మార్కెట్ కోసం ఒక పక్కా భవనం నిర్మించారు. కూరగాయల వ్యాపారులకు అది గుదిబండలా మారింది. దీంతో లోపల కనిపించకుండా ఉన్న షాపుల్లో ఎలా వ్యాపారం చేసేదంటూ ఇలా రోడ్డెక్కేశారు. దీంతో మార్కెట్ చుట్టుపక్కల వారికి ఆ ప్రాంతంలో ప్రయాణం అంటే నరకంగా మారిందని చెప్పొచ్చు. ఎందుకంటే కూరగాయల వ్యాపారులు మొత్తం రోడ్లన్నీ ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనికితోడు మార్కెట్ పక్కనే ఉన్న చిరు వ్యాపారులు సైతం మార్కెట్ స్థలాన్ని ఆక్రమించి పాత వాహనాలను ఉంచుతున్నారు. వ్యాపారులు పెద్ద పెద్ద వాహనాలను సైతం ఇక్కడే పార్కింగ్ చేయడం వల్ల మార్కెట్‌లో ట్రాఫిక్ నిలిచిపోతోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో మార్కెట్ బయట రోడ్ల మీద నడిచి వెళ్లడానికి నరకయాతన పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. రోడ్లపై వ్యాపారం చేసుకుంటున్న వారందరికీ మార్కెట్ లోపల షాపులున్నాయి. వాటిల్లో వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, లేకుంటే షాపులను రద్దు చేసి అవసరమైన వారికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. మార్కెట్‌లోపల దళారీ వ్యవస్థను అరికడితే తప్ప చిన మార్కెట్‌లో పరిస్థితులను ఎవరూ మార్చలేరని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మరి అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాలి.

షాపు లేక బయటే వ్యాపారం చేస్తున్నాను

జాన్, దివ్యాంగుడు, వ్యాపారి



షాపులు ఉన్న వారు రోడ్డుమీద వ్యాపారం చేసుకుంటున్నారు. నాలాంటి దివ్యాంగులకు మాత్రం చోటుండదు. దివ్యాంగుల కోటాలో రుణం మంజూరు చేసి షాపు కట్టిస్తామని నాయకులు, అధికారులు చెప్తున్నా ఆచరణ సాధ్యం కాలేదు. కనీసం లోపల ఖాళీగా ఉన్న షాపులను అయినా నాలాంటి వారికి ఇప్పించాలని కోరుకుంటున్నాను.

రోడ్డుమీద నడిచేందుకు దారి ఉండదు

అంజరపు రమణ



మామూలు రోడ్లలో అయితే పర్వాలేదు. అదే ఆదివారం అయితే అందరూ మార్కెట్‌కు వస్తారు. ఆ సమయంలో రోడ్డుమీద ప్రయాణం చేయాలంటే నానా యాతన పడుతున్నాము. షాపులుండగా ఇలా రోడ్డెక్కడమేమిటి.

సంకుర్రాతి ఫౌండేషన్ సేవలు

అభినందనీయం

సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బుద్దరాజు

భానుగుడి: సంకుర్రాత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బుద్దరాజు సత్యనారాయణరాజు కొనియాడారు. బుధవారం రాత్రి ఆయన సంకుర్రాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద, గొప్ప తేడా లేకుండా ఉచిత కంటి పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. భానుగుడి సెంటరు సమీపంలో గల పోలీసు రిజర్వులైన్ ప్రాంగణంలో గల తమ సంఘం కార్యాలయంలో ఈ నెల 14న ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలని కోరగా ఆయన అంగీకరించారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ హెల్త్‌కార్డులు తీసుకుని ఈ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అవసరమనుకున్న వారికి శస్త్ర చికిత్సకు కూడా ప్రిపేర్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వడ్లమూడి అంకరాజు, సీహెచ్ వీరవెంకటరాజు, ప్రోగ్రాం మేనేజరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న సత్యనారాయణరాజు

‘పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి’

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, తమ ఆవేదనను కేంద్రానికి, రాష్ట్రానికి యంత్రాంగం ద్వారా తెలియజేయాలని కోరుతూ గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. అనంతరం కలెక్టరేట్ ముఖద్వారం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిసి వినతిపత్రం అందించారు. ఆందోళనలో నాయకులు ఆకుమర్తి చిన్న, వల్లూరి సత్తిబాబు, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

ప్రజావాణి అర్జీలు నూరు శాతం పరిష్కారం

కలెక్టరేట్: కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో భాగంగా 2014 డిసెంబరు 31 నుంచి ఇప్పటివరకు 6,95, 061 అర్జీలు రాగా, 6,92,773 అర్జీలను పరిష్కరించారు. 1467 గడువు లోపల, 821 గడువు దాటినవి కాగా 99.67 శాతం పరిష్కరించారు. స్పెషల్ గ్రీవెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ సంబంధించి 1655 దరఖాస్తులు రాగా నూరు శాతం పరిష్కరించారు. కార్తికేయ మిశ్రా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమస్యల పరిష్కారం వేగవంతం అయింది. ఇప్పటికే ఆయన ప్రజావాణి సమస్యలపై పలుమార్లు సమీక్షించి పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. దీంతో అధికారులు సమస్యల పరిష్కారానికి గతం కంటే భిన్నంగా చిత్తశుద్ధి కనబరిచారు. సాధారణ రోజుల్లో 16,592 అర్జీలు రాగా నూరుశాతం పరిష్కారమయ్యాయి. డయల్ యువర్ కలెక్టర్‌కు నాలుగు అర్జీలు రాగా అన్నీ పరిష్కరించారు. రైతు సేవలో ఏడు అర్జీలు రాగా అన్నిటినీ పరిష్కరించారు. జన్మభూమిలో 6,33,175, సోమవారం ప్రజావాణిలో 32,482 అర్జీలు రాగా 31,769 పరిష్కరించగా, 419 గడువు ఉన్నవని, 294 అర్జీలు గడువు దాటాయని... 97.80 శాతం పరిష్కరించారు. ఆన్‌లైన్ దరఖాస్తులు 4158 రాగా 3987 పరిష్కరించారు. 115 గడువున్నాయని, 56 అర్జీలు గడువు దాటాయని 95.89 శాతం పరిష్కరించారు. ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) 2857 అర్జీలు రాగా 2688 పరిష్కరించగా, 56 గడువు ఉన్నవి, 113 గడువుదాటాయని 94.08 శాతం పరిష్కరించారు. పరిష్కార వేదిక ద్వారా 4131 అర్జీలు రాగా 2896 పరిష్కరించారు. 877 గడువు ఉండగా 358 అర్జీలు గడువుదాటినవి వున్నాయి. 70.10 శాతం పరిష్కరించారు.

భవన నిర్మాణరంగ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు మంజూరు

యానాం: పుదుచ్చేరి భవన నిర్మాణ పనివార్ల సంక్షేమ బోర్డు ద్వారా యానాం ప్రాంతానికి చెందిన 56 మంది విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరైనట్టు అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ మహేంద్రవర్మన్ తెలిపారు. బొమ్మిడి లోవసుధ (ఎంబీబీఎస్) రూ.50 వేలు, కడలి శ్రీకాంత్ (బీటెక్) రూ.25 వేలు, దంగుడుబియ్యం మహాలక్ష్మి రూ.30 వేలు, ఆకుల దుర్గాప్రసాద్ రూ.20 వేలు, గెద్దాడ విష్ణుప్రియ రూ.10 వేలు, నలుగురు డిప్లొమా విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున, డిగ్రీ విద్యార్థులు 34 మందికి రూ.వెయ్యి చొప్పున, ఎనిమిది మంది పీజీ విద్యార్థులకు రూ.2 వేలు చొప్పున మంజూరయ్యాయి.

అనువైన గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి



పాతర్లగడ్డలో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కరప: కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని అనువైన గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటుచేసి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. కరప మండలం పాతర్లగడ్డలో గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రూ.50 లక్షలతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. మండలంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని తొలిసారిగా పాతర్లగడ్డలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనువుగా ఉన్న మిగిలిన గ్రామాల్లో సైతం ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టి సకాలంలో వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. నియోజకవర్గంలో దాదాపుగా సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కావస్తోందని, రానున్న రోజుల్లో డ్రైనేజీల నిర్మాణంపై దృష్టిసారించి సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం నడకుదురు-గురజనాపల్లి రహదారి నిర్మాణాన్ని పరిశీలించి కాంట్రాక్టరుకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, సర్పంచ్‌లు బండారు కామేశ్వరి, యాసలపు దుర్గాప్రసాద్, పంపన కన్నారావు, జల్దాని సుబ్బలక్ష్మీప సుగంగాధర్, బండారు లక్ష్మణరావు, నీటి సంఘాల అధ్యక్షులు బండారు పెదరాంబాబు, నాగం బాబులు, ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడేలా లింకు రోడ్ల నిర్మాణం



మార్కెట్ కమిటీ పాలకమండలి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సూర్యనారాయణ

కరప: రైతులకు ఉపయోగపడేలా లింక్, పుంత రోడ్ల నిర్మాణం చేపడతామని తాళ్లరేవు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మందాల గంగ సూర్యనారాయణ పేర్కొన్నారు. పెనుగుదురులోని తాళ్లరేవు మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం జరిగిన పాలక మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. 19 మంది సభ్యులతో కూడిన పాలకమండలిని రెండో పర్యాయం నియమించిన ప్రభుత్వానికి సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని కోరారు. జూన్, జూలై మాసాల్లో మార్కెట్ కమిటీ ఆదాయ వ్యయాలను సభ్యులు ఆమోదించారు. పశు వైద్య శిబిరాలు, లింక్ రోడ్ల నిర్మాణంపై చర్చించారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి కేవీ రత్నం, సూపర్‌వైజరు ఎం.అనంతలక్ష్మి, యూడీసీ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాకలపూడిలో గ్రామసభ జరిగేనా?

వాకలపూడి (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించనున్నట్టు బుధవారం ప్రకటించారు. అయితే దీనిని నిర్వహిస్తారా లేదా అనేది అనుమానమే. గ్రామసభ నిర్వహించకుండా ఉండేందుకు గతంలో వాకలపూడి పంచాయతీలో పనిచేసిన సిబ్బంది, కార్యదర్శి తెర వెనుక స్థానిక ప్రజాప్రతినిధులతో మంతనాలు జరుపుతున్నారని సమాచారం. అయితే గతంలో పనిచేసిన సిబ్బందికి సంబంధించిన సమాచారం గ్రామసభ ద్వారా అందరికీ తెలుస్తుందనే భయంతో గ్రామసభ జరపకుండా అడ్డుపడుతున్నారని సమాచారం. దీంతో గ్రామస్తులంతా సభ శుక్రవారం జరుగుతుందా లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం

కరప: ఒకే ఒక్క టీకాతో రెండు ప్రాణాంతక వ్యాధులు దూరమవుతాయని మండల వైద్యాధికారి కె.శివలీల పేర్కొన్నారు. ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో భాగంగా గురువారం ఆమె వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి అరట్లకట్ట, గొడ్డటిపాలెం గ్రామాల్లోని విద్యార్థులకు టీకాలు వేశారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ రెండు గ్రామాల్లో 717 మంది విద్యార్థులుండగా 673 మందికి టీకాలు వేసినట్టు చెప్పారు. అనంతరం అరట్లకట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్రోచర్లు అందజేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది ఎస్.మల్లికార్జునరావు, బి.నెహ్రూరాణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎంఆర్ టీకాపై అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారి శివలీల

యానాం సమాచారం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు

విజయవంతంగా ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్

గిరియాంపేట పాఠశాలను సందర్శించిన నారాయణ టెక్నో స్కూలు విద్యార్థులు

యానాం: ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్‌లో భాగంగా గురువారం ఉదయం నారాయణ టెక్నో స్కూలు విద్యార్థులు, పలువురు ఉపాధ్యాయులు గిరియాంపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. వారికి పాఠశాల విద్యార్థులు ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం రెండు పాఠశాలల విద్యార్థులు వినూత్నంగా, వినోదంగా ఎద్దుల బండిపై ఊరేగారు. గిరియాంపేట పుర వీధుల్లో పడే భారత్, బడే భారత్ అంటూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో ఉన్న ఐసీటీ ల్యాబ్‌ను సందర్శించి జాతీయ నాయకుల విగ్రహాలను తిలకించారు. పాఠశాల సమీపంలో ఉన్న పంట పొలాలు, రొయ్యల చెరువులు, మడ అడవులు, ఓబిలిస్క్ టవర్‌లను సందర్శించారు. కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు, నారాయణ ఇ-టెక్నో స్కూలు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, గిరియాంపేట పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శశికాంత్‌వర్మ, పెసల జయరామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆల్‌బెండాజోల్ మాత్ర వేస్తున్న పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

యానాం: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ కాశి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలను అందజేశారు. ప్రతి పాఠశాలలోనూ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాయ్ ఆధ్వర్యంలో బాస్కెట్‌బాల్ శిక్షణ

యానాం: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (తిరువనంతపురం) పర్యవేక్షణలో పనిచేస్తున్న యానాం బ్రాంచిలో బాస్కెట్‌బాల్‌లో శిక్షణ కల్పించేందుకు శాయ్ అనుమతి ఇచ్చిందని ఇన్‌చార్జి రాయుడు తెలిపారు. 12 మంది క్రీడాకారులకు వసతితో ప్రమేయం లేకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో బాస్కెట్‌బాల్ శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. మందపాటి వెంకటేశ్, పుగాకు సాయిదుర్గారావు, ఎం.జోషి, టేకిమూడి సాగర్, అంకం సాయికుమార్, ఎం.సత్యానందం, కొంకిపూడి రవికిరణ్, ముదే ప్రభాకరరావు, మరుకుర్తి రామకృష్ణ, గుత్తుల ప్రసాద్, కొర్లపాటి నాగసంజయ్, సంగాడి సూర్యప్రకాష్ శిక్షణకు ఎంపికయ్యారు.

వ్యక్తి అదృశ్యం



యానాం: యానాం జీఎంసీ బాలయోగి కాలనీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఓలేటి పోసియ్య అదృశ్యమయ్యాడు. ఈయన ఐదు రోజులుగా కనిపించట్లేదు. తెల్ల చొక్కా, నీలం రంగు జీన్ ప్యాంటు ధరించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలిసిన వారు 84640 40350, 90302 76668 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

విద్యాభివృద్ధికి కృషి: ఎంఈవో

ఆత్రేయపురం: ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధనతోపాటు పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తున్నట్టు ఎంఈవో పి.వరప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం ఆత్రేయపురం మండలం రాజవరం ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం డీవీవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి: ఎస్ఎఫ్ఐ

రావులపాలెం రూరల్: పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని డిమాండు చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక డిగ్రీ జూనియర్ కళాశాలవద్ద నుంచి విద్యార్థులు ర్యాలీగా జాతీయ రహదారిపై చేరుకుని మానవహారం నిర్వహించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండు చేశారు. విద్యార్థులకు నీడనిచ్చే వసతిగృహాల మూసివేతను నిలుపుదల చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, పవన్‌కుమార్, సతీష్ రెడ్డి, రాహుల్, చైతన్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


రావులపాలెంలో ఎస్ఎఫ్ఐ ర్యాలీ

రెడీమేడ్ మరుగుదొడ్లకు నిర్మాణ వ్యయం తగ్గింపు

రావులపాలెం రూరల్: అత్యాధునిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న రెడీమేడ్ వ్యక్తిగత మరుగుదొడ్ల ఏర్పాటుతో లబ్ధిదారులకు నిర్మాణవ్యయం పూర్తిగా వారికనుకూలంగా ఉంటుందని ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు అన్నారు. రావులపాలెం కొత్తకాలనీలో మైమార్ట్ కంపెనీ తయారుచేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల డెమోను ప్రదర్శించారు. వీటి వల్ల నిర్మాణ వ్యయం తగ్గి, త్వరగా పూర్తి అవుతాయన్నారు. ప్రతిఒక్కరూ పూర్తిస్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్, సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, ఉపసర్పంచ్‌లు కొవ్వూరి జగన్నాథరెడ్డి, గుర్రాల నాగభూషణం, వైఎంపీపీ దండు వెంకటసుబ్రహ్మణ్యవర్మ, తహసిల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్, ఏపీవో రాజమణి పాల్గొన్నారు.


రావులపాలెంలో రెడీమేడ్ వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు

• మినీ ఇంటర్వ్యూ



ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

డి.విజయకుమార్, కొత్తపేట ఎస్ఐ

● ఈవ్‌టీజింగ్‌పై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. యువకులు చదువుపై లక్ష్యం ఉంచాలి, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే భవిష్యత్ నాశనం అవుతుంది.

● డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఏంచర్యలు తీసుకుంటున్నారు?

మద్యం తాగి వాహనం నడిపితే జరిగే పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నాం.

● లైసెన్సు లేకుండా రోడ్లపై వాహనాలు నడిపే యువకులపట్ల చర్యలేమిటి?

లైసెన్సులేకుండా మీ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సదస్సుల ద్వారా తెలియజేస్తున్నాం. బైక్‌రైడర్స్, లైసెన్స్ లేనివారిపై నిఘాఉంచాం.

● కొత్తపేట

ఆర్టీసీ డ్రైవర్‌పై దౌర్జన్యం

ముగ్గురిపై కేసు నమోదు

ఆత్రేయపురం: ఆర్టీసీ డ్రైవర్‌పై దౌర్జన్యానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన ముత్తాబత్తుల మహేష్, సూర్యక్రాంతికుమార్, యడ్ల వెంకటేష్‌లు బుధవారం రాత్రి ర్యాలి జగన్మోహినీ ఆలయానికి వెళ్లే రహదారి వద్ద రావులపాలెం నుంచి నార్కెడుమిల్లి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును నిలుపుదల చేసి స్పీడుగా వస్తున్నావేమిటంటూ ఘర్షణకు పాల్పడ్డారు. డ్రైవర్ కె.రాజుపై దుర్భాషలాడి దౌర్జన్యం చేశారు. అడ్డువచ్చిన కండక్టర్ ఎన్.రామయ్యను తోసివేశారు. హోంగార్డు సత్యనారాయణ వారించే ప్రయత్నం చేయగా కాలర్ పట్టుకుని గెంటి వేశారు. ఈ విషయం ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ దృష్టికి వెళ్లడంతో సంఘటనా స్థలానికి చేరుకుని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. గురువారం కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టులో హాజరుపరుస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

నేటి నుంచి పవిత్రోత్సవాలు

ఆత్రేయపురం: పురాణ ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో ఈనెల 12 నుంచి 14వరకు స్వామి వారికి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో వై.వెంకటేశ్వరరావు తెలిపారు.

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	లై
అక్షర-2	నక్షత్రం
పద్మశ్రీ	జయజానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి


ముమ్మిడివరప్పాడులో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందించాలి

రావులపాలెం రూరల్: ప్రతి చిన్నారికి ఎమ్మార్ వ్యాక్సిన్‌ను వేసే విధంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు నిచ్చెనకోళ్ల వెంకటేశ్వరరావు, మాసాబత్తుల సుమతి అన్నారు. గోపాలపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ముమ్మిడివరప్పాడు, ఈతకోట గ్రామాల్లోని పాఠశాలల్లో మిజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు ఇరగవరపు రాజామోహనరావు, కాళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు కేవీవీ సత్యనారాయణ, హెల్త్‌ఎడ్యుకేటర్ ప్రభాకరరెడ్డి, ఏఎన్ఎం ఇందిర తదితరులు పాల్గొన్నారు.


గోపాలపురంలో నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

హామీలు నెరవేర్చండి: కాపునాయకులు

రావులపాలెం రూరల్: ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చమని, హక్కులు అడిగితే ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రభుత్వం చేస్తోందని కాపు నాయకులు అన్నారు. కాపు పోరాట ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకున్న నేపథ్యంలో గోపాలపురంలోని కాపు నాయకులు వినూత్నంగా నిరసన ప్రదర్శన చేశారు.

కాపుల నిరసన

కొత్తపేట: ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి కోరుతూ పాతబస్టాండ్ సెంటర్‌లో కంచాలు వాయిస్తూ కాపునాయకులు తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపుల ఆకలికేకలకు ప్రభుత్వం స్పందించాలన్నారు. త్వరితగతిన రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రయత్నం చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పెదపూడి బాపిరాజు, పాయసం సతీష్, పేపకాయల బ్రహ్మానందం, సలాది బ్రహ్మాజీరావు పాల్గొన్నారు.

జిల్లా జడ్జి పదోన్నతిపై పలువురి హర్షం

కొత్తపేట: కొత్తపేట బార్ అసోసియేషన్‌లో సభ్యుడుగా ఉండి జడ్జిగా ఎంపికై పదోన్నతిపై జిల్లాజడ్జిగా ఎంపికైన కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామానికి చెందిన ఎంపీ సన్నిధిరావు నియామకంపై కొత్తపేట బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. సన్నిధిరావు న్యాయవాదిగా కొత్తపేట బార్ అసోసియేషన్ సభ్యుడిగా ఉండి జడ్జి పరీక్షల్లో ఉత్తీర్ణుడై జడ్జిగా పనిచేశారు. ప్రస్తుతం విజయవాడ కోర్టులో సబ్‌జడ్జిగా పనిచేస్తున్నారు. ఇటీవల పదోన్నతుల్లో సన్నిధిరావుకు జిల్లాజడ్జిగా పదోన్నతి లభించినట్టు కొత్తపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఆర్ దొర తెలిపారు. ఈ ప్రాంతవాసుడైన సన్నిధిరావు మరిన్ని ఉన్నత హోదాలు పొందాలని ఆకాంక్షించారు. అభినందనలు తెలిపిన వారిలో బార్ అసోసియేషన్ కార్యదర్శి పెట్టా అంబేద్కర్, ఏజీపీలు ముద్దింశెట్టి సత్యప్రసాద్, గాలిదేవర పుల్లయ్యనాయుడు, సీనియర్ న్యాయవాదులు బండారు భాస్కరరావు, బండారు రామకృష్ణ, సలాది బాబ్జీ, అడబాల ప్రభాకరరావు, వెలిశెట్టి వెంకటేశ్వరరావు ఉన్నారు.


ఎంపీ సన్నిధిరావు

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

కొత్తపేట: డిగ్రీ సెకండియర్ చదువుతున్న తన కుమార్తె కనిపించడం లేదని పలివెల శివారు శేరేపాలెంకు చెందిన ఎలుబోలు నరసింహమూర్తి కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నరసింహ మూర్తికి ఇద్దరు కుమార్తెలని, పెద్దకుమార్తె కనకజ్యోతి స్థానిక శతాబ్ది డిగ్రీ కళాశాలలో సెకండియర్ చదువుతున్నట్టు, చిన్న కుమార్తె అశ్వినీ స్వప్న 8వ తరగతి వరకు చదివి మానివేసినట్టు తెలిపారు. వీరిరువురు సోమవారం మధ్యాహ్నం స్నేహితుల ఇంటికి వెళ్లివస్తామని చెప్పి పలివెల లాకుల సమీపంలోకి వెళ్లి అక్క కనక జ్యోతి చెల్లెల్ని ఇంటికి వెళ్లిపోమ్మని చెప్పగా, తన చిన్న కుమార్తె విషయాన్ని ఇంట్లో వాళ్లకు చెప్పిందన్నారు. అయితే స్థానికులతో కలిసి ఆచూకీ కోసం గాలించినప్పటికీ ఆచూకీ లభ్యమవలేదని, తన కుమార్తె అదృశ్యంపై విచారణ చేసి ఆచూకీ తెలపాలని నరసింహమూర్తి ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ డి.విజయకుమార్ తెలిపారు.


కనకజ్యోతి

పోలీసులకు గులాబీలు అందజేత

ఆలమూరు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా కాపులు పలు విధాలుగా నిరసనలు తెలియజేస్తున్నారు. గురువారం ఆలమూరులో కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఆలమూరు ఎస్ఐ పి.దొరరాజుకు గులాబీలు అందించి నిరసన తెలిపారు. కాపులను బీసీలలో చేర్చడానికి శాంతియుతంగా పాదయాత్ర చేయడానికి ముద్రగడ చేస్తున్న ప్రయత్నానికి అడ్డుకోవద్దంటూ గులాబీలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: షిరిడీ సాయినాధుని మందిరాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, వెలిచేరు, ర్యాలి గ్రామాల్లోని బాబా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయినాధుని పారాయణం నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలను భక్తులు అధిక సంఖ్యలో దర్శించారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



ఆత్రేయపురం: ఆత్రేయపురం, ర్యాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని 17 గ్రామాల్లో మిజిల్స్ రూబెల్లా టీకాలు నిర్వహిస్తున్నారు. వైద్యాధికారులు శ్రీనివాస్‌వర్మ, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు టీకాలు వేస్తున్నారు. కార్యక్రమంలో హెచ్ఈ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



ఆత్రేయపురం: యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆత్రేయపురం బస్టాండ్ సెంటర్‌లో యూటీఎఫ్ పతాకాన్ని విశ్రాంత ఉపాధ్యాయుడు ఆత్మాల వీరరాఘవులు ఆవిష్కరించారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో యూటీఎఫ్ పాత్రను వివరించారు. ఉపాధ్యాయుల సమస్యలను యూటీఎఫ్ పరిష్కరించిందని పేర్కొన్నారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎంటీవీ రమణ, సహాధ్యక్షుడు కేడీవీ ప్రసాదరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్‌వీఎస్‌వీఎస్ ప్రసాద్, కోశాధికారి ఎం.సురేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫర్నీచర్ బహూకరణ

ఆత్రేయపురం: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు చేయూత ఇస్తున్నారు. గురువారం వద్దిపర్రు ప్రాథమిక పాఠశాలలో పూర్వపు విద్యార్థి, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు చిగురుపాటి నాగేశ్వరరావు, పాఠశాలకు ఐదు కుర్చీలు, 25 భోజనం ప్లేట్లను విద్యార్థులకు అందించారు. హెచ్ఎం ఎం.సురేష్‌బాబు, వీరవల్లి ప్రసాద్, వెంకాయమ్మ, బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.



బాబా ఆలయాలకు భక్తుల తాకిడి

కపిలేశ్వరపురం: శ్రావణమాసం సందర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని నల్లూరు, కాలేరు, కపిలేశ్వరపురం, అంగర, కోరుమిల్లి తదితర గ్రామాల్లోని షిరిడీ సాయినాథుని ఆలయాలు గురువారం భక్తులతో పోటెత్తాయి. ఈ సందర్భంగా భక్తులు బాబాను దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల వద్ద అన్నసమారాధనలు జరిగాయి.





భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

వి.సావరం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

రాయవరం: మండలంలోని వి.సావరంలో పలు అభివృద్ధి పనులకు గురువారం భూమిపూజ చేశారు. సర్పంచ్ కేతా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీ సర్కారు పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో మౌలికవసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. అనంతరం రూ. ఐదు లక్షలతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం రూ. ఆరు లక్షలతో నిర్మించే శ్మశాన వాటిక పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాకనమీనాక్షి, ఎంపీటీసీ డేగల వరలక్ష్మి, ఎంపీడీవో ఎన్.వీవీఎస్ఎన్ మూర్తి, భీమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పల్లి గణేష్, పంచాయతీ కార్యదర్శి గోవిందరాజు, టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు రాయుడుప్రసాద్ పాల్గొన్నారు.



మూత్రవిసర్జనపై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రతీ ఇంట వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

కపిలేశ్వరపురం: ప్రతీ ఇంట వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మించుకోవాలని మాచర, వాకతిప్ప సర్పంచ్‌లు నేల వెంకట్రావు, గుత్తుల ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని మాచర, వాకతిప్ప గ్రామాల్లో గురువారం విద్యార్థులతో నిర్వహించిన బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత ర్యాలీలో వారు మాట్లాడారు. బహిరంగ మలవిసర్జన అలవాటును విడనాడాలని కోరారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలు, పరిసరాల పరిశుభ్రతపై వివరిస్తూ బహిరంగ మలవిసర్జన విడనాడాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి శివచక్రవర్తి, ఉపాధ్యాయ, పంచాయతీ, వైద్య, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలని విద్యార్థుల ఆందోళన



మద్యం దుకాణం తొలగించాలంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులు

మండపేట: మండపేట మారేడుబాక రోడ్డులోని మహిళానగర్‌వద్ద డిగ్రీ కాలేజీ, ప్రైవేటు పాఠశాల సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఎంపీఎస్ పాఠశాల విద్యార్థులు ఆందోళన చేశారు. విద్యార్థులు, స్థానిక మహిళానగర్ కాలనీ మహిళలు వారం రోజుల నుంచి మద్యం దుకాణాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నారు. వాటిని ఖాతరు చేయకుండా మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయడంతో గురువారం ఎంపీఎస్, పాఠశాలకు చెందిన విద్యార్థులంతా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని మద్యం దుకాణానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాఠశాల సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం సరికాదని, నిత్యం కాలేజీ, పాఠశాలలకు వెళ్లేదారిలో రోడ్డు చెంతనే మద్యం దుకాణం వల్ల తాము మందుబాబులు ఆగడాలతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలయాలు, పాఠశాలలు, ఇళ్ల సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తక్షణమే తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి



వాకతిప్పలో వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

కపిలేశ్వరపురం: చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా అందేలా చూడాలని వాకతిప్ప, నాగులచెరువు గ్రామాల సర్పంచ్‌లు గుత్తుల ఆదిలక్ష్మి, మేడిశెట్టి నాగమణి అన్నారు. గురువారం మండలంలోని వాకతిప్ప, నాగులచెరువు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వాకతిప్ప పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిన్నారులకు మీజిల్స్, తట్టు, తదితర వ్యాధులు దరిచేరకుండా ఉండేందుకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా 230 మంది చిన్నారుల్లో 220 మందికి వ్యాక్సిన్ వేసినట్టు ఎంపీహెచ్ఎస్ జె. మల్లికార్జునుడు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్. పరదేశి, వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆయా పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. అచ్యుతాపురం పీహెచ్‌సీ పరిధిలోని నల్లూరు, వెదురుమూడి పాఠశాలల్లోని విద్యార్థులు, అంగర పీహెచ్‌సీ పరిధిలో కపిలేశ్వరపురం, తాతపూడి పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్టు వైద్య సిబ్బంది తెలిపారు.

షిర్డీ నాథుడికి ప్రత్యేక పూజలు



మండపేట: పట్టణంలో ఉన్న షిర్డీ సాయిబాబాఆలయాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. తర్వాణీపేట, బూరుగుంట చెరువు, బ్రాహ్మణ అగ్రహారం, పాటిమీద ఉన్న బాబా ఆలయాలను భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

నేడు పీఠంలో శ్రావణ శుక్రవారం పూజలు

రాయవరం: మండలంలోని వెదురుపాక విజయదుర్గాపీఠంలో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించనున్నట్టు గురువారం పీఠం పీఠాధిపతి వాడ్రేవు వేణుగోపాల్(బాబి) తెలిపారు. మూడో శుక్రవారం పురస్కరించుకుని విజయదుర్గమ్మకు పంచద్రవ్యాలతో అభిషేకాలు, విజయవేంకటేశ్వరస్వామి సుప్రభాతసేవ, తులసీదళ అర్చనలతోపాటు అమ్మవారి లక్ష్మీఅష్టోత్తరాలతో కుంకుమపూజలు, నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన చేస్తామని తెలిపారు.



మొక్కలు నాటుతున్న ఎంపీపీ మాకనమీనాక్షి

పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా చేపట్టాలి

రాయవరం: మానవ మనుగడ చెట్లతోనే ముడిపడి ఉందని, చెట్లను సంరక్షించుకోవడంతోపాటు ప్రతిఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని ఎంపీపీ మాకనమీనాక్షి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పసలపూడి, వి.సావరం గ్రామాల్లో ఏపీ న్యూ ప్లాంటేషన్‌లో భాగంగా మొక్కలునాటారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రకృతితోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణ పరిక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలన్నారు. అనంతరం ఎంపీపీ పసలపూడి, వి.సావరం గ్రామాల్లో మొక్కలు నాటారు. వి.సావరంలో సర్పంచ్ కేతానాగేశ్వరరావు, ఎంపీటీసీ డేగల వరలక్ష్మి, పసలపూడిలో టీడీపీ మండలాధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి, వెలుగు ఏపీఎం త్రిమూర్తులు, సీసీ రవిరాజా, పంచాయతీ కార్యదర్శులు ఎ.గోవిందరాజులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



15ఏళ్లలోపు చిన్నారులకు టీకా తప్పనిసరి

రాయవరం: 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లందరికి మీజిల్స్ రూబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించాలని సోమేశ్వరం సర్పంచ్ వైరాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సోమేశ్వరం ప్రాథమిక పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. తట్టు -మీజిల్స్ నుంచి చిన్నారులను రక్షించేందుకు ప్రతిఒక్కరు తమపిల్లలకు టీకా తప్పనిసరిగా వేయించాలన్నారు. టీకాలపై వైద్యఆరోగ్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైఆర్వేపరమహంస, సీహెచ్‌వో ఏఎస్‌లక్ష్మి, డి.కృష్ణశేఖర్, ఆశా, అంగన్‌వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	వాసుకీ
రాజారత్న	దండుపాళ్యం 2
రాజారత్న మినీ	మాయ బజార్
అంబికా	శమంతకమణి
సప్తగిరి	గౌతమ్‌నందా
సప్తగిరి మినీ	నిన్ను కోరి
కృష్ణ	బాహుబలి
విజయమహల్	మాయ బజార్

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా ముత్తా సూర్యతేజ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో జూనియర్స్ విభాగంలో 6,7 తరగతుల విద్యార్థులు, సీనియర్స్ విభాగంలో 8,9,10 విద్యార్థులకు పోటీలు జరిపినట్టు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవాల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.ఆనందరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



అంగరలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పేకాట శిబిరంపై దాడి

రూ.5,300 స్వాధీనం

ముమ్మిడివరం: పేకాడుతున్న వ్యక్తులపై పోలీసులు ఆకస్మికంగా దాడిచేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని రూ.5300 స్వాధీనం చేసుకున్నారు. ముమ్మిడివరం మండలం రాణేలంకలో కొబ్బరితోటలో పేకాడుతున్నట్టు సమాచారం అందడంతో సీఐ కేటీటీవీ రమణారావు, ఎస్ఐ బి.ప్రభాకరరావు గురువారం ఆకస్మికంగా దాడి చేశారు. పేకాడుతున్న గోదశి నాగకృష్ణమూర్తి, దంగేటి శ్రీనివాసరావు, కొండేపూడి రాంబాబులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.5300 స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ప్రభాకరరావు తెలిపారు.



జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేస్తున్న చిత్రం

విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

ముమ్మిడివరం: జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఉన్న శ్రద్ధ, పరిశుభ్రంగా ఉంచడంలో కూడా తీసుకోవాలని ఎవిఎస్ మూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు నాత్ర వీర్రాజు సూచించారు. స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా చైతన్యయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ నాయకుల విగ్రహాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చైతన్యయూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాత్ర వీర్రాజు మాట్లాడారు. ప్రతి విద్యార్థి వారానికి ఒక రోజు స్వచ్ఛందంగా వారి గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమం చేపట్టాలన్నారు. విద్యార్థులు సామాజిక సేవాభావాలు అలవర్చుకుని గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న పలు జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శారదాదేవి, యూత్ సభ్యులు మోహన్, సత్తిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కాట్రేనికోనలో రోగులకు పండ్లు పంచుతున్న దృశ్యం

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

కాట్రేనికోన/ఐ.పోలవరం: ఉపాధ్యాయులు, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతోపాటు జీవిత పాఠాలు బోధించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పి.రాజశేఖరం అన్నారు. సమాజసేవలో ఉపాధ్యాయులు ఉండాలన్నారు. యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్సీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బీసీ బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీచేశారు. విద్యారంగ అభివృద్ధితోపాటు ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ అనేక పోరాటాలు చేపట్టిందని ఐ.పోలవరం మండల అధ్యక్షుడు రేవు అప్పలస్వామి అన్నారు. ఐ.పోలవరంలో యూటీఎఫ్, ఎస్టీ ఎఫ్ఐ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంటా సూర్యచంద్రరావు, జె.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, పి.ఏడుకొండలు, కె.ఉదయభాస్కర్, సీహెచ్ శ్రీనివాసరావు, కాట్రేనికోన మండల ప్రధాన కార్యదర్శి పిచ్చిక శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయుడు వై.సాయిబాబు, జి.పెద్దిరాజు, జె.దుర్గారావు, నాగా రాజారావు, ఏడుకొండలు, సంతోష్ పాల్గొన్నారు.

'తాళ్లరేవు'లో అసిస్టెంట్ కలెక్టర్ పర్యటన

తాళ్లరేవు: అసిస్టెంట్ కలెక్టర్ ఓ. ఆనంద్ గురువారం తాళ్లరేవు మండలంలో పర్యటించారు. జార్జీపేట ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు చేస్తున్న ఇమ్యునైజేషన్ వివరాలను ఆరోగ్యశాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లంక జిల్లాప్రజాపరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్‌సెంటరులో మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్‌పై ఆసుపత్రి వైద్యులతో చర్చించారు. వ్యాక్సిన్ కార్యక్రమ వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ పెన్మెత్స లక్ష్మీనారాయణరాజు, డాక్టర్ గోపాలరావు, శశికిరణ్, సూపర్‌వైజర్ కాటా డి రమేష్, ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.



సబ్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న ఆనంద్

ఎంఆర్ వ్యాక్సిన్లతో పిల్లలకు ఆరోగ్య భద్రత



ముమ్మిడివరం, తాళ్లరేవులో వ్యాక్సిన్‌ను అందిస్తున్న చిత్రం

ముమ్మిడివరం/తాళ్లరేవు: పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేయించడం ద్వారా ఆరోగ్యభరోసాను కల్పించవచ్చునని కొత్తలంక పీహెచ్‌సీ వైద్యాధికారి బి.వినీల్ అన్నారు. యాపిల్ పాఠశాలలో చిన్నారులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. వైద్యాధికారి వినీల్ మాట్లాడుతూ ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధులనుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఈ టీకాలు వేయిస్తోందన్నారు. తొమ్మిదినెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు పి.సుశీల, ఎం.వెంకటలక్ష్మి, పాఠశాల చైర్మన్ గోదశి పుండరీష్, అకడమిక్ ఇన్‌చార్జి సూరంపూడి రామకృష్ణ, హెచ్ఎం ఎస్.జయకృష్ణ, శ్రీనివాసరావు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తాళ్లరేవులో శ్రీసత్యసాయి హైస్కూల్, దీరూబాయి అంబానీ వెర్టీవెంటర్ సెంటర్ దివ్యాంగులకు వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది మీజిల్స్-రుబెల్లా వాక్సిన్‌ను అందించారు. సత్యసాయి పాఠశాలలో 350మంది, దీరూబాయి అంబానీ ఎర్లీవెంటర్ సెంటరులో 50మంది దివ్యాంగ పిల్లలకు వాక్సిన్ వేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పట్టా ఆదినారాయణవర్మ, కోఆర్డినేటర్ ఎంజె. గోపాలరావు, ఎఎన్ఎం వెంటరత్నం, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఐ.పోలవరం: పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పలువురు వక్తలు అన్నారు. ఐ.పోలవరం జిల్లాపరిషత్ పాఠశాల నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన 9మంది ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం వీవీ రెడ్డితోపాటు 8మంది ఉపాధ్యాయులు ఇటీవల వేరే పాఠశాలలకు బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో సోమవారం సన్మాన సభ ఏర్పాటుచేశారు. పాఠశాల అభివృద్ధికి హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, వైఎస్ఎంపీపీ నల్లా మోహనరావు, వాసంశెట్టి వెంకట్రావు, ఎస్‌టీయూ జిల్లా ప్రతినిధి యు.వెంకట్రావు, దండుగుబియ్యం నారాయణరావు పాల్గొన్నారు.

16 నుంచి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ముమ్మిడివరం: కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 16 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో బి.రాంబాబు తెలిపారు. ముమ్మిడివరం మండల పరిధిలో 16 గ్రామాలకు సంబంధించి ఎస్సీ, బీసీ, కాపు, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల రుణాలకు సంబంధించి మండల పరిధిలో 1835 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో ఎస్సీ 366, ఎస్టీ 14, బీసీ 132, కాపు 1133, మైనార్టీ 5, ముస్లిం 6 దరఖాస్తులు రాగా, వీటికి సంబంధించి 16న ముమ్మిడివరం ఎస్‌బీఐ, 17న ముమ్మిడివరం ఆంధ్రాబ్యాంకు, 18న చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు, 19న అనాతవరం ఐవోబీ, 21న ఎస్‌బీఐ ముమ్మిడివరం, 22న అయినాపురం ఆంధ్రాబ్యాంకు, 23న డీసీసీబీ ముమ్మిడివరం బ్యాంకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఇంటర్వ్యూల అనంతరం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తామని ఎంపీడీవో తెలిపారు.

పర్సంటేజీలు ఇస్తేనే ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు

ముమ్మిడివరం: ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలను పర్సంటేజీలు ఇచ్చినవారికే మంజూరు చేస్తున్నారని ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 16వ వార్డు టీడీపీ సమావేశం ఆరోపించింది. రెడ్డి గోపాలకృష్ణ అధ్యక్షతన 16వ వార్డు టీడీపీ సమావేశం గురువారం జరిగింది. తమ వార్డులో ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాల కేటాయింపులో వివక్ష చూపుతున్నారని, కేవలం పర్సంటేజీలు ఇచ్చినవారికే వాటిని కేటాయిస్తున్నారని ఆరోపించారు. వార్డులోని సమస్యలు కేవలం పార్టీ సమావేశంలో చర్చించడానికే పరిమితమవుతున్నాయని, అవి మాత్రం పరిష్కారం కావడంలేదన్నారు. కార్పొరేషన్ రుణాల మంజూరులో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, చైర్‌పర్సన్ శాంతకుమారి కలుగజేసుకుని మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహనిర్మాణ రుణాల మంజూరుకు కూడా ఆ శాఖ అధికారులు లంచాలు అడుగుతున్నారని ఆరోపించారు. సమావేశంలో దంగేటి వెంకటనారాయణమూర్తి, బొక్కా రామకృష్ణ, ఇళ్ల శివసంతోష్, ఆర్.భరత్‌కుమార్ పాల్గొన్నారు.

దేశ ఆర్థికవ్యవస్థను చైనా దెబ్బతీస్తోంది



ఐ.పోలవరం: భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న చైనా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎస్ఎస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.లక్ష్మణ్ అన్నారు. ఐ.పోలవరం మండలంలో గురువారం పర్యటించిన ఆయన మాట్లాడుతూ దేశంలో రోజుకు రూ.100 కోట్ల మేర చైనా వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఇందుకు సం బంధించి ఏడాదికి ఆ దేశానికి రూ.42వేల కోట్ల ఆదాయం వస్తున్నట్టు తెలిపారు. చైనాలో తయారవుతున్న వస్తువులు భారత్‌కు దిగుమతి కావడంతో మనదేశంలో 3 లక్షల చిన్నతరహా పరిశ్రమలు మూతపడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు. భారతదేశ ఆర్థికవ్యవస్థను చైనా దెబ్బతీయడంతోపాటు సరిహద్దుల్లో భయానకవాతావరణం సృష్టిస్తోందన్నారు. భారతీయులందరూ ఒకే మాటపై నిలబడి దేశానికి హాని చేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

వైసీపీ కో ఆర్డినేటర్ బాలకృష్ణ పరామర్శలు



కాట్రేనికోన: గెద్దనపల్లి పంచాయతీ పరిధిలోని గండిగానిచెరువుకు చెందిన సంసాని వీరవెంకటసత్యనారాయణ, కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని రేవువారిపేటకు చెందిన జగడం సుబ్బారావు ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను ముమ్మిడివరం నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుం బాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ కొప్పిశెట్టి వామనమూర్తి, పాలెపు ధర్మారావు, నందిక శ్రీనివాస్, పి.గోపి, బలసా డి కాసులయ్య, రేవు వెర్రియ్యరేవు ఆదినారాయణ, దంగేటి మంగారావు, కర్రి మొగ్గారావు, ఓలేటి రంగనాయకులు, పల్లిప్రోలు శ్రీను, నీలం బాలయోగి, అంగాని నరసింహమూర్తి,గెద్దాడ వెంకటేశ్వరరావు, తేటకాయల శివ, పెమ్మాడి ప్రసాద్, బొక్కా బ్రహ్మయ్య పాల్గొన్నారు.



ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి

ముమ్మిడివరం: దేవస్థాన ఆదాయ వనరులను పెంచేందుకు ధర్మకర్తల మండలి, అధికారులు కృషిచేయాలని ముమ్మిడివరం మండల కేశవస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశం తీర్మానించింది. స్థానిక దేవాలయంలో చైర్మన్ నడింపల్లి శ్రీనివాసరాజు అధ్యక్షతన గురువారం ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. దేవస్థానం ఆదాయం పెంచేందుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని సమావేశం నిర్ణయించింది. ఈ నెల 15న కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమావేశం తీర్మానించింది. సమావేశంలో కె.నాగమల్లేశ్వరరావు, దేవరపల్లి బాలనాగేశ్వరరావు, జాగు రాంబాబు, కొయ్యల వీరవేణి , చింతపల్లి రాజు, జనుపల్లి సత్యనారాయణమ్మ, సుదర్శనం కేశవాచార్యులు, ఈవో సలాది శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.



సమావేశమైన ధర్మకర్తల మండలి సభ్యులు

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఫిదా
శ్రీకృష్ణ	దండుపాళ్యం-2

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దాపురం: ఈ నెల 12వ తేదీ శనివారం పెద్దాపురం పట్టణం, గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఏడీఈ రఘురాజు గురువారం విలేకరులకు తెలిపారు. పెద్దాపురం పట్టణంలోని సబ్ స్టేషన్ మరమ్మతులు చేయడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. శనివారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనునట్టు తెలిపారు. పెద్దాపురం పట్టణ పరిధిలో అన్ని ప్రాంతాలు, మండలంలోని కట్టమూరు, జే.తిమ్మాపురం, ఆనూరు, కొండపల్లి, వాలుతిమ్మాపురం, జి.రాగంపేట గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనునట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ రాజబ్బాయి దంపతులు

ఘనంగా గణపతి ఆలయ పునఃప్రతిష్ఠ

పెద్దాపురం రూరల్ : పెద్దాపురం మండలం ఆర్‌బీ పట్నంలోని రాఘవమ్మ చెరువు గట్టుపై ఉన్న పురాతన గణపతి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైయ్యింది. పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) దంపతులు పీటలపై కూర్చుని పూజలను నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు గణపతి పూజ, శాలప్రదక్షిణ, భూతబలి, శాలా ప్రవేశం, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, ఆరాధన, ప్రోక్షణలు,, అఖండ జ్యోతి ప్రజ్వలన వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక యాగశాలను నిర్మించారు. పెనికేరు గ్రామానికి చెందిన ప్రముఖ వేద పండితులు కాళ్ళకూరి దుర్గాప్రసాద్‌శర్మ, విలపర్తి వీరభద్రశర్మ పర్యవేక్షణలో అర్చకులు కొత్తలంక శ్రీనివాసశర్మ నేతృత్వంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



సామర్లకోట: సామర్లకోట కుమారారామ భీమేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్‌మోహన్, ఈవో పులినారాయణమూర్తి తెలిపారు. వ్రత పూజలకు హాజరయ్యే మహిళలకు దాతల సౌజన్యంతో వెండి రూపులు, తోరములు, గాజులు పూజా సామగ్రిని ఆలయం తరుపున అందజేస్తామన్నారు. అనంతరం అన్నదానం నిర్వహిస్తామని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించాలన్నారు.

• సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	లై
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	నక్షత్రం
శ్రీలలిత	దర్శకుడు
అరుణ	రాధ
వీరభద్ర	నిన్ను కోరి
శోభ	లై

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

పెద్దాపురం: ప్రభుత్వ విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ముందుగా ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్.ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. విద్యారంగాన్ని ఆదాయ వనరుగా మార్చడం తగదన్నారు. సంక్షేమ వసతి గృహాలు మూసివేసే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను, స్కాలర్‌షిప్‌లను పెంచాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో మాతృభాషలల్లో విద్యా బోధన కొనసాగించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజ్ రీయంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు వై. స్నేహలత, డి.సత్తిబాబు, కే.శ్రీను, ఎస్.నాగేంద్ర, డి.గోవిందు, బి.సాయి కుమార్, ఎం.సురేష్, ఎం .సాయిసురేష్. ఎం.ప్రకాష్, పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ఎం.ప్రశాంత్, వి.మయూరి తదితరులు పాల్గొన్నారు.



పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

పాఠశాలల బంద్ విజయవంతం

సామర్లకోట ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థి సంఘం గురువారం ఇచ్చిన బంద్ విజయవంతం అయ్యింది. పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారు. పాఠశాలలు తెరచి సుమారు రెండు నెలలు అయినప్పటికీ పాఠశాలల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె.తులసీదాస్ ఆరోపించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎస్‌టిజికె పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను సత్వరం భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమలో విద్యార్థి సంఘం నాయకులు లక్ష్మణ్, సాయి నవీన్, శివ, జాని ప్రదీప్, బాలాజీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



పరుగు పందెంలో పాల్గొన్న చిన్నారులు

ఆకట్టుకున్న చిన్నారుల ఆటల పోటీలు

పెద్దాపురం రూరల్ : మండలంలోని రాయభూపాలపట్నంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వాత్రంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిబాబు, సుందర సీతామాహాలక్ష్మి, గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

పెద్దాపురం: మున్సిపల్ పారిశుధ్య విభాగంలో పనిచేస్తోన్న కాంట్రాక్ట్ సిబ్బందికి జి.ఒ. 151 అమలు చేసి వేతనాలు పెంచాలని ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వర్రే గిరిబాబు, శివకోటి అప్పారావు మాట్లాడుతూ జి.ఒ. నెం 151 ప్రకారం ఆగస్టు 2016 నుంచి వేతనాలు పెంచమని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని , అయితే ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. పారిశుధ్య విభాగంలో కాంట్రాక్ట కార్మికులకు సబ్బులు, నూనె, చెప్పులు వెంటనే అందజేయాలన్నారు. వారాంతంలో రెండు పూటల ఇస్తున్న సెలవుని వారంలో ఒకరోజు ఫుల్ సెలవుగా అమలు చేయాలని కోరారు. సీఐటీయూ నాయ కులు ఎస్.శ్రీనివాస్, ఎస్.సింహాచలం, ఈ.దుర్గాప్రసాద్ వై.సత్యన్నారాయణ, డి.సత్తిబాబు, ఎస్.మరిడయ్య, పి.గంగాభవాని, వి.వెంకటలక్ష్మి, ఎన్.వెంకట్రావు, ఎం.సత్యన్నారాయణ, డి.గణేశ్, ఎం.మోహనరావు, వి.రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో నాయకులు

సామర్లకోట: యూటీ ఎఫ్ ఉపా ధ్యాయ సంఘం 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం సామర్లకోటలో ఘనంగా నిర్వహించారు. మెహర్ కాంప్లెక్స్ సెంటర్ వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో యూటీఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పి.గిరిధర గోపాలరావు మాట్లాడుతూ ఉద్యమ మార్గమే ఉపాధ్యాయుల సమస్యలకు సరియైన పరిష్కారమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎ.శైలజ యూటీఎఫ్ పతాకా విష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.ప్రభాకరరావు, ఎం.నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్, డి.వీరన్న, టి.మనోజ్, కె.వి.వి.సత్యనారాయణ, ఎం. చంద్రమోహన్, కల్మాబేగం, వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

సామర్లకోట: సామర్లకోట పట్టణ పరిధిలో ఎస్.సీ. బీ.సీ. కాపు, మైనార్టీ కార్పొరేషన్లకు చెందిన రుణ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సామర్లకోట ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకుల ఆవరణలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తుదారుల సర్టిఫికెట్లను బ్యాంకు అధికారులు పరిశీలించారు. అధిక సంఖ్యలో దరఖాస్తుదారులు బ్యాంకులకు చేరుకోవడంతో బ్యాంకుల వద్ద కిక్కిరిసిన వాతావరణం నెలకొంది. బ్యాంకు అధికారులు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఇంటర్వ్యూలను ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వివి.శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ చిక్కాల శ్రీనివాసరావు సమీక్షించారు.



ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

అవినీతికి తావులేకుండా వినూత్న ప్రచారం

సామర్లకోట: సామర్లకోట పట్టణ పరిధిలో వివిధ కార్పొరేషన్లకు చెందిన ఇంటర్వ్యూలను ఆయా బ్యాంకుల వద్ద నిర్వహిస్తున్నారు. దళారీలను నమ్మి మోసపోవద్దని, ఎవరైనా దళారీలు వస్తే 1100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని సామర్లకోట మున్సిపాలిటీ వినూత్న రీతిలో పట్టణంలో పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టింది. అవినీతి రహిత మున్సిపాలిటీగా రాష్ట్రంలోనే పేరుపొందిన సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో రుణ పథకాలకు పించన్లకు సైతం ఎవరిని నమ్మిమోసపోవద్దని స్పీకర్లతో మూడు రోజులుగా ప్రచారంనిర్వహిస్తున్నారు.



ప్రత్యేక వాహనంతో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

వినాయక చవితి పందిళ్లకు
అనుమతి తప్పనిసరి: సీఐ



సామర్లకోట: ఈ నెల 25న జరగనున్న వినాయక చవితి ఉత్సవాల పం దిళ్లకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పెద్దాపురం సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు. దరఖాస్తులను సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లలో సమర్పించాలన్నారు. దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే నిర్వాహకులకు అనుమతి ఇస్తామన్నారు. వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ ఊరేగింపులో కమిటీలు అనుసరించ వలసిన నియమ నిబంధనలను సీఐ వివరించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠ, ఊరేగింపులకు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి అన్నారు. మున్సిపాల్టీ, అగ్నిమాపక శాఖ, పంచాయతీ శాఖల సమన్వయంతో అనుమతులు జారీ చేస్తామన్నారు. ఉత్సవాల నిర్వహణ కమిటీతో సమన్వయ కర్తగా వ్యవహరించడానికి ప్రతీ ప్రాంతానికి ఒక పోలీసు నియమిస్తామన్నారు. ఉత్సవ మండపాల వద్ద స్పీకర్‌ల సౌండ్ ఉదయం 55, రాత్రి 45 డెసిబుల్స్‌కు మించరాదన్నారు. మండపాల వద్ద లౌడ్ స్పీకర్‌లను ఉపయోగించరాదన్నారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్‌లను ఉపయోగించాలన్నారు. ప్రతిష్టించే విగ్రహాల ఎత్తు, బరువు,ఉత్సవాలు నిర్వహించే రోజులు నిమజ్జనం చేసే రోజు తదితర వివరాలను దరఖాస్తులో స్పష్టం చేయాలన్నారు. రాత్రి సమయాలలో మండపాల వద్ద సొంత భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పందిళ్ల వలన ట్రాఫిక్ కు ఇబ్బంది ఉండకూడదన్నారు. రహదారులపై విగ్రహాలను ప్రతిష్టించడం, బ్యానర్‌లను కట్టడం చేయకూడదన్నారు. అనుమానితులపై తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.పందిళ్లలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లౌడ్ స్పీకరులు, బాణ సంచా కాల్చడం నిషేధమన్నారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా వేషదారణలు, తీన్‌మార్‌లను ఏర్పాటు చేయరాదన్నారు. విగ్రహాలను నిమజ్జనోత్సవానికి అధికారులు ముందుగా నిర్దేశించిన గోదావరి పుష్కరిణీల వద్ద మాత్రమే నిర్వహించాలన్నారు.

'గృహ నిర్మాణ లబ్ధిదారులను చైతన్య పరచాలి'

అంబాజీపేట: ప్రభుత్వం అర్హులైన వారందరికీ గూడు కల్పించే లక్ష్యంతో ఎన్‌టీఆర్ గృహపథకాన్ని ప్రవేశపెట్టిందని, లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ల నిర్మించుకునే విధంగా చైతన్య పరచాలని ఎంపీపీ దాసరి వీర వెంకటసత్యనారాయణ సూచించారు. అంబాజీపేట, పుల్లేటికుర్రు గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మేటి బాబుప్రసాద్, కోటమురళీల అధ్యక్షతన గ్రామకమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఇళ్లు నిర్మించుకునే వినియోగదారులకు ఉచిత ఇసుక అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జగన్ మతిభ్రమించి సీఎం చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కత్తుల బాబులు, కొత్తపల్లి శివరామకృష్ణ, దొమ్మేటి పరమేశ్వరరావు, గుత్తుల పండు, రాము పాల్గొన్నారు.

పాదయాత్రకు అనుమతివ్వకుంటే ఉద్యమం ఉధృతం


అంబాజీపేటలో నిరసన తెలుపుతున్న కాపులు



ముంజవరపుకొట్టు, మగటపల్లిలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు నాయకులు

అంబాజీపేట: కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని పలువురు కాపు నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేటలో మహిళలు, కాపు నాయకులు ర్యాలీ నిర్వహించారు. వాకలగరువు నుంచి అంబాజీపేట సెంటర్ వరకూ కాపులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాదయాత్రకు అనేక ఆంక్షలను పెట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. పాదయాత్రకు వెళ్ళే వారిపై బైండోవర్ కేసులు నమోదుచేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ముద్రగడ కాపు మంత్రులు అనేక విధంగా ప్రకటనలను చేస్తున్నారన్నారు. ముద్రగడ వెంట తామంతా ఉంటామన్నారు. ముద్రగడ పాదయాత్రకు అను మతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, వంగా రామకృష్ణ, యర్రా వెంకటేశ్వరరావు, బండారు శ్రీను, అప్పన శ్రీను, వాకపల్లి శ్రీను, కామిశెట్టి శ్రీను, నిమ్మకాయల రాము, పేరాబత్తుల దుర్గారావు, నిమ్మకాయల నాగేశ్వరరావు, వాకపల్లి వీరబాబు, తిక్కా ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

పి.గన్నవరంరూరల్: కాపు ఉద్యమనాయకుడు ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా ముంజవరపుకొట్టులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముంజవరపుకొట్టులో కాపుయువత, నాయకులు మండల కాపు జేఏసీ పిలుపుమేరకు గ్రామ పురవీధుల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముద్రగడకు మద్దతుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పి.గన్నవరం శివారు బోడపాటివారిపాలెంలో అధికసంఖ్యలో కాపునాయకులు, యువత పెద్దఎత్తున ప్రధాన రహదారివద్దకు చే రుకుని భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని వారన్నారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో లక్ష్మీనారాయణ, తిక్కిరెడ్డి తాతాజీ, పేరాబత్తుల లక్ష్మీనారాయణ, కుంపట్ల సోమయ్య, ఆకుల రంగారావు, బోడపాటివారిపాలెం కాపుయువత, నాయకులు పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలి

మామిడికుదురు: కాపు రిజర్వేషన్ల సాధనకోసం ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు అనుమతినివ్వాలంటూ మండల టీబీకే జేఏసీ నాయకులు గురువారం రాత్రి మగటపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కంచాలపై గరిటెలతో కొడుతూ తమ నాయకుడికి మద్దతునిచ్చారు. వెంటనే కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని సాయిబాబా ఆలయంనుంచి కనకదుర్గమ్మ ఆలయం వరకు ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే కాపులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల టీబీకే జేఏసీ కన్వీనర్ జక్కంపూడి వాసు, నాయకులు తోరం భాస్కర్, పోతు కాశీ, వర్ధినేని రాము, బండారు కాశీ, తాటికాయల బాబులు, నయినాల కన్నా, యెరుబండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించాలి'


కె.ఏనుగుపల్లిలో హౌసింగ్ గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో గణేష్‌కుమార్

పి.గన్నవరంరూరల్: ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటుచేసి సమగ్ర సర్వేల ఆధారంగా గృహనిర్మాణ పథకానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఆర్డీవో గణేష్‌కుమార్ పేర్కొన్నారు. కె.ఏనుగుపల్లిలో గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో పలు సర్వేలు నిర్వహించారని, వాటిలో నిరుపేదల జాబితా ఉందని, ఆ జాబితా ఆధారంగా గ్రామాల్లోని గ్రామసభలద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు.గ్రామస్థాయిలో వీఆర్వో, కార్యదర్శి, ఫీల్డు అసిస్టెంట్లు విధిగా లబ్ధిదారులచే నిర్మాణాలు పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. ఎన్టీఆర్ గ్రామీణ్ ద్వారా మండలంలో 749ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో 109ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.సునీల్‌బాబు, డీఈ, జేఈ శ్రీనివాస్, ఎంపీటీసీ శేరు శ్రీనుబాబు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్పిటల్ చానెల్ అభివృద్ధికి నిధులు మంజూరు


పి.గన్నవరంలో హాస్పటల్ చానెల్ పరిధిలో పంటకాల్వ

పి.గన్నవరంరూరల్: పి.గన్నవరం తాటిపాక ఇరిగేషన్ సెక్షన్ పరిధిలో హాస్పటల్ చానెల్ అభివృద్ధికి రూ.3కోట్లు మంజూరైనట్లు పి.గన్నవరం సబ్‌డివిజన్ ఇరిగేషన్ డీఈ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. గన్నవరం ప్రధాన పంటకాల్వనుంచి హాస్పటల్ చానెల్ పరిధిలోని సుమారు 1500మీటర్ల మేర పంటకాల్వకు కాంక్రీటుతో తొట్టె ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. టెండర్లు అనంతరం రాబోయే వేసవిలో పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. దీంతో ఈ చానెల్ పరిధిలోగల సుమారు 4500ఎకరాల ఆయకట్టుకు ఉపయోగమని ఆయన తెలిపారు. శివారు ప్రాంతంవరకు ఇబ్బందులు లేకుండా సాగునీరందుతుందన్నారు. డీఈతోపాటు ఏఈ వై.కిషోర్‌బాబు ఉన్నారు.

దాత సూర్యనారాయణమూర్తి మృతి



మామిడికుదురు: పెదపట్నంలంక గ్రామానికి చెందిన దాత కొమ్ముల సూర్యనారాయణమూర్తి(94) గురువారం మృతి చెందారు. ఈయనకు నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. మృతి చెందిన సూర్యనారాయణమూర్తి తన సోదరుడితో కలిపి ఆరెకరాలు, తాను సొంతంగా మూడున్నర ఎకరాలు స్థలాలను పేదలకు ఇళ్లస్థలాలుగా పంచిపెట్టారు. గ్రామంలోని భూపతివారిపేట ఎలిమెంటరీ స్కూలుకు పదిసెంట్ల స్థలాన్ని ఉచితంగా అందించారు. మృతిచెందిన సూర్యనారాయణ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, కొండేటి చిట్టిబాబు, ఎంపీటీసీ సభ్యుడు జోగి రామకృష్ణ, పలువురు పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.

బాల్య దశ నుంచే కంటి వ్యాధులపై అవగాహన ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బద్దే రామకృష్ణ

మామిడికుదురు: విద్యార్థులు బాల్యదశనుంచే కంటి వ్యాధులపై అవగాహన కలిగి యుండాలని పి.గన్నవరం విజన్‌సెంటర్ ఆప్తాల్మిక్ అధికారి బద్దే రామకృష్ణ పేర్కొన్నారు. మామిడికుదురు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు షెలవరపు రవీంద్రనాథ్ అధ్యక్షతన పిల్లల్లో కంటివ్యాధుల నివారణపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి పాల్గొని పిల్లల్లో వచ్చే కంటివ్యాధులపై అవగాహన కల్పించారు. కంటిచూపు సరిగా లేకపోవడంవల్ల ప్రతిభ ఉన్న విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారని, పాఠశాలలో చదువుకునే విద్యార్థుల్లో 4శాతంమంది కంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. కంట్లో సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్యసేవలందిస్తున్న సెంటర్లకు ఉపాధ్యాయులు ప్రోత్సహించి తీసుకువచ్చి వారి సమస్య పరిష్కారానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నస్సేషాహ స్వేన్, బత్తుల రమేష్‌బాబు, సీహెచ్ కొండరత్నం, బసవా లక్ష్మీకుమారి, అన్నంనీడి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

పి.గన్నవరం రూరల్: యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పి.గన్నవరం మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల రీసోర్స్‌సెంటర్‌నందు మండల అధ్యక్షుడు కత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జి.సాంబశివరావు పతాకావిష్కరణ గావించారు. అనంతరం ఉపాధ్యాయులకు యూటీఎఫ్ చేస్తున్న సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీహెచ్ పేర్రాజు, చింతా వెర్రియ్య, గెడ్డం ఆనందరావు, ఎస్.సత్యం, వి.రత్నం, డీవీవీ రాజు, డి.బాలయ్య, జి.చిట్టితల్లి తదితరులు పాల్గొన్నారు.


యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేస్తున్న యూటీఎఫ్ సభ్యులు

పి.గన్నవరం ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం ఎన్నిక

పి.గన్నవరంరూరల్: పి.గన్నవరం నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిల్లి శేఖర్, కార్యదర్శిగా గూటం శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా మట్టపర్తి భాస్కరవెంకట రామచంద్రరావు, గౌరవ అధ్యక్షుడిగా ఎం.వెంకటదుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీగా వీఎస్‌కే చైతన్య, ఉపాధ్యక్షులుగా కడలి విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళీకృష్ణ, ప్రచార కార్యదర్శి సిఖిలే వెంకటేశ్వరరావు, కొంతమంది సభ్యులను ఎన్ను కున్నారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

అధ్వానంగా మారిన రజకచెరువు

మామిడికుదురు: మామిడికుదురులోని బాలబాలాజీ రజకచెరువు అధ్వానంగా తయారై మురుగుగుంటను తలపిస్తోందని రజక సంఘాలవారు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ చెరువులో తాము బట్టలను ఉతుక్కుని ఉపాధి పొందేవాళ్లమని, చెరువుచుట్టూ ఉన్న గృహాలవారు మురుగు గొట్టాలను ఈ చెరువులోకి ఏర్పాటుచేయడం వల్ల ఈ చెరువు పాడైపోయి మురుగుకాల్వను తలపిస్తోందని వాపోతున్నారు. అంతేకాకుండా ఈ చెరువు ఆక్రమణలకు గురైందని అంటున్నారు. ఈ చెరువును ఆధునీకరించి కులవృత్తిని నిర్వహించుకునేవారికి ఉపయోగపడేలా చెరువును తయారుచేసి రజకసంఘానికి అప్పగించాలని కోరుతున్నారు. అంతేకాకుండా చెరువుచుట్టూ ఉన్న ఆక్రమణలను కూడా తొలగించాలని కోరుతున్నారు.


మురుగుగుంటగా మారిన మామిడికుదురులోని రజక చెరువు

సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకీ నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	లై
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

అంబాజీపేట:

వీరభద్ర	జయ జానకి నాయక


30వ డివిజన్‌లో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న వైసీపీ మేయర్ అభ్యర్థి రాగిరెడ్డి చంద్రకళ దీప్తి


టీడీపీ జెండాలతో సినిమా రోడ్డులో ర్యాలీ

తొలి ఘట్టం ముగిసింది..

పోటాపోటీగా నామినేషన్ల దాఖలు ..హోరాహోరీగా ప్రచారం


28వ డివిజన్‌లో నామినేషన్ వేసేందుకు ప్రచారం చేసుకుంటూ వెళ్తున్న టీడీపీ అభ్యర్థి సుంకర పావని


గాంధీనగర్ పాఠశాలలోని నామినేషన్ కేంద్రం వద్ద సందడి


8వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి లక్ష్మీశ్రీనివాస్ ర్యాలీగా వెళుతున్న దృశ్యం


కాకినాడ వెంకట్‌నగర్‌లో తీన్‌మార్‌డప్పులతో టీడీపీ నాయకులు ర్యాలీ


12వ డివిజన్ టీడీపీ అభ్యర్థిని తుమ్మల సునీత


ఇవిగో పందులు

ఎటు చూసినా..పందులు

1వ డివిజన్ ఇదీ సంగతి

అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ ☆ అర్ధరాత్రిళ్లు భయం..భయం ☆ అరకొరగా విద్యుత్ సరఫరా..

గొడారిగుంట (ప్రతాప్‌నగర్): ఏడేళ్ల తర్వాత ఎన్నికలు వస్తున్నాయి. ప్రజల దగ్గరికి అభ్యర్థులు పరుగులు పెడుతున్నారు. సమయం లేదు. కళ్లకు కనిపించే సమస్యలన్నింటినీ చెబుతూ.. తమకు ఓటేస్తే.. చిటికెలో వాటిని పరిష్కరిస్తామని చెబుతున్నారు. కొందరు మీరు ఎదుర్కొనే సమస్యలు ఏమిటో చెప్పండి..అని మరీ మరీ అడుగుతున్నారు. వాటిని ఒక కాగితంపై రాసుకుంటున్నారు. ఇంకొందరు అడుగు ముందుకేసి..సెల్‌పోన్‌లో వీడియో రికార్డింగ్ చేస్తున్నారు. ఇవన్నీ ఎందుకంటే ఈరోజున ప్రజలు తెలివిమీరిపోయారు. వారిని నమ్మించక తప్పని పరిస్థితులున్నాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొనే నిత్య సమస్యలు.. 1వ డివిజన్‌లో ఇలా ఉన్నాయి. ప్రధానంగా పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అంతేకాకుండా డ్రైనేజీలలో పూడికలు సరిగా తీయకపోవడంతో అస్తవ్యస్థంగా తయారైంది. పలు ప్రాంతాల్లో ప్రధాన కూడళ్ళ వద్ద చెత్తను గుట్టలుగావేస్తున్నారు. వీధిలైట్లు ఎప్పుడు వెలుగుతాయో తెలియడం లేదు. నివాసాల మధ్య ఉన్నటువంటి ఖాళీస్థలాల్లో మురుగునీరు, వర్షపునీరు నిలిచిపోవడంతో దోమలు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలు అనారోగ్యాల పాలవుతున్నారు. ఈ డివిజన్ 2,3 డివిజన్లతో కలసిపోయి ఉండటంతో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతులు పూర్తి స్థాయిలో అందడంలేదు. 1వ డివిజన్‌లో మొత్తం 4,608 మంది ఓటర్లు ఉండగా వారిలో 2,328 మంది పురుషులు, 2,277 మంది మహిళా ఓటర్లు, ఇతర ఓటర్లు ముగ్గురు ఉన్నారు.2005 నుంచి 2010 వరకు జి. విష్ణుచక్రం 1వ డివిజన్‌కు కార్పొరేటర్‌గా పనిచేశారు.


పందులను అరికట్టాలి: కొప్పిశెట్టి వెంకటరమణ



1వ డివిజన్‌లో పందులు ఎక్కువగా ఉన్నాయి. వాటిని అరికట్టేందుకు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యే అభ్యర్థి కృషి చేయాలి. కుక్కలుకూడా చాలా ఎక్కువగా ఉన్నాయి వాటినికూడా అరికట్టాలి.

వీధి దీపాలు వారాల తరబడి వెలగవు

గీసాల కృష్ణ (కెవీఆర్), 1వ డివిజన్



కాకినాడ కార్పొరేషన్‌కు సంబంధించిన మొదటి డివిజన్‌లో వీధి దీపాలు ఒకొక్కసారి వారాల తరబడి వెలగవు. అదే విధంగా పలుప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండ టంతో దుర్వాసనవల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

జి. విష్ణుచక్రం,1వ డివిజన్ మాజీ కార్పొరేటర్

ఇక్కడ పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చేతికి అందేలా తక్కువ ఎత్తులో ఉండటంతో పాటు కరెంటువైర్లు బయటకు వేలాడుతున్నాయి. దీంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి ఉంది. వర్షం వచ్చినప్పుడు, భారీ ఈదురుగాలులు వీచినప్పుడు..ప్రజలు ఆందోళనతో గడుపుతు న్నారు. ఈ పరిస్థితుల్లో ఒక్కోసారి విద్యుత్ సరఫరా తీసేస్తారు. మళ్లీ ఎప్పుడిస్తారో ఎవరికీ తెలీదు. ఇక్కడ పరిస్థితులు చూస్తే ప్రజలతో అన్ని శాఖల వారు ఆడుకుంటున్నట్లుగా ఉంటుంది


చేతికి అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్

ఇంటికి చేరిన బాలిక

ప్రత్తిపాడు: మండలంలోని రాచపల్లి గ్రామంలో అదృశ్యమైన దాసరి వీరలక్ష్మి అనే బాలిక గురువారం ఇంటికి చేరింది. ఐదురోజుల క్రితం బాలిక రాచపల్లిలో కనిపించకుండా పోవడంతో బాధిత బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఈబాలిక గురువారం ధర్మవరం కోల్డ్ స్టోరేజీ వద్ద ఉండడంతో రాచపల్లివాసులు గమనించి ఆబాలికను ఇంటికి చేర్చారు. దీంతో బాలిక వీరలక్ష్మి అదృశ్యం వ్యవహారం కొలిక్కి వచ్చింది.



రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు: ఎస్సీ,బీసీ,కాపు కార్పోరేషన్ రుణాల మంజూరుకు ఈనెల 16వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.రామకృష్ణ తెలిపారు.16న ప్రత్తిపాడు ఎస్‌బీఐ, 17న ప్రత్తిపాడు డీసీసీబీ, 18న ఆంధ్రాబ్యాంకు ధర్మవరం, 19న యూబీఐ ప్రత్తిపాడు, 23న ఎస్‌బీఐ ఉత్తరకంచిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తార న్నారు.

'మంచి భోజనం అందించాలి'

ప్రత్తిపాడు: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఎంపీడీవో వి.రామకృష్ణ కోరారు. మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన పథక అమలుతీరును ఆయన పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మధ్యాహ్నభోజన పథకంలో ఆహారపదార్థాలు పూర్తి నాణ్యతతో ఉండాలన్నారు. అలాగే విద్యార్థుల హాజరు, భోజన పథకం అమలులో వ్యత్యాసాలు ఉండరాదన్నారు. ధర్మవరం హైస్కూల్‌లో నూతనంగా నిర్మిస్తున్న వంటషెడ్డు ప్రదేశాన్ని ఎంపీడీవో పరిశీలించి హెచ్‌ఎంతో మాట్లాడారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందంజ



ప్రత్తిపాడు మెయిన్ పాఠశాలలో యూటీఎఫ్ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కోడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు

ప్రత్తిపాడు: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందంజలో ఉందని ప్రత్తిపాడు యూటీఎఫ్ మండల శాఖ నాయకులు కోడి శ్రీనివాస్, రాపర్తి రామలింగేశ్వరరావు అన్నారు. యూటీఎఫ్ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మండల పరిషత్ మెయిన్ పాఠశాల ఆవరణలో యూటీఎఫ్ జెండాను కోడి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంతో పాటు వారి అభివృద్ధికి యూటీఎఫ్ అండగా ఉంటుందని వివరించారు. యూటీఎఫ్ మండల నాయకులు ఎంవీ రమణ, ఎస్.శ్రీనివాస్, మహేశ్వరావు, మహిళా కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూటీఎఫ్ శాఖ ప్రతినిధులు మండలంలోని హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్వీట్లు పంపిణీచేశారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనేరాజు నేనేమంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	లై

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



ప్రత్తిపాడు మండలం కిట్టమూరు పేటలో పొలాలకు నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల



శంఖవరంలో మాట్లాడుతున్న వరుపుల సుబ్బారావు



జ్యోతుల నవీన్‌ను సత్కరిస్తున్న నాయకులు

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేద్దాం: ఎమ్మెల్యే

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో మెట్ట వ్యవసాయ భూములకు సాగునీరందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారురు. మండలంలోని కిట్టమూరిపేట గ్రామం వద్ద ఉన్న చంద్రబాబుసాగర్ ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పొలాలకు గురువారం ఎమ్మెల్యే వరుపుల సాగునీరు విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం, పోలవరం, పుష్కర సాగునీటి పథకాలకు అనుబంధకాలువలు విస్తృత పరిచి నియోజకవర్గాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో చంద్రబాబుసాగర్ ప్రాజెక్టు కాలువలను అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే వరుపుల తెలిపారు. అదేవిధంగా మండలంలోని గోకవరం గ్రామం వద్ద గల సుబ్బారెడ్డిసాగర్ ప్రాజెక్టు నుంచి శుక్రవారం ఆయకట్టుకు పొలాలకు నీరు విడుదల చేస్తామని ఎమ్మెల్యే వరుపుల వివరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఏఎంసీ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, మండల టీడీపీ నాయకులు జల్లిగంపల ప్రభాకరరావు, చీకట్ల నాని, కాకినాడ గుర్రాజు, బర్ల కృష్ణార్జున, బర్ల శ్రీను, రీసు సత్తిబాబు, శ్రీను, బాబ్జి పాల్గొన్నారు.

పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

శంఖవరం: పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. గురువారం స్థానిక ఆదర్శ పాఠశాల ఆవరణలో రూ.కోటి 45లక్షల ఆర్ఎంఎస్ఏ నిధులతో నిర్మించిన బాలికా వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని, విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు ఉన్నత విద్యకు ఉపకార వేతనాలు అందజేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థినిలకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్, నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త పర్వత రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్, రౌతులపూడి ఎంపీపీ ఇటంశెట్టి సూర్యబాస్కర రావు, జడ్పీటీసీలు బచ్చల గంగ, చెన్నాడ సత్తిబాబు, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, వెన్నా శివ, బద్ది రామారావు, గుద్దటి నాగేశ్వరరావు, దువ్వాడ సాల్మన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ ఛైర్మన్ నవీన్‌కు సత్కారం

నూతనంగా జడ్పీ ఛైర్మన్‌గా ఎన్నికైన జ్యోతుల నవీన్‌ను అన్నవరం పాలకమండలి సభ్యులు పర్వత రాజబాబు తదితరులు ఘనంగా సన్మానించారు. గురువారం పలు అభివృద్ధి పనులు ప్రారంభ నిమిత్తం తొలిసారి మండలానికి వచ్చిన నవీన్‌ను అభినందన పూర్వకంగా శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. మెట్టప్రాంతానికి చెందిన నవీన్ జడ్పీ ఛైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్, వెన్నా ఈశ్వరుడు, జడ్‌పీచైర్మన్ బచ్చల గంగ, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, బద్ది రామారావు, తదితరులు పాల్గొన్నారు.

'కాపులను అవమానించడం సరికాదు'



ఎన్.ఎన్.పట్నంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపు నాయకులు

రౌతులపూడి; శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న కాపులను అరెస్టులు, బెదిరింపులతో అవమానించడం సరికాదని కాపు నాయకులు అన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా గురువారం రాత్రి ఎన్.ఎన్.పట్నంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాపులను బలహీన వర్గాల జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నేడు హామీలు మరచి తమకు రిజర్వేషన్లు కల్పించమన్నందుకు అవమానాలకు గురిచేస్తున్నాడన్నారు. ప్రతీ కాపు యువకుడు ప్రభుత్వం వేస్తున్న ప్రతీ అడుగును గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతామన్నారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలని పలువురు కోరారు. ఈకార్యక్రమంలో రాచపర్తి సూరిబాబు, పోతుల సత్తిబాబు, పోతుల అప్పలయ్య, పోతుల బీమన్న, పోతుల నాగబాబు, రమేష్, రమణ, రాచపర్తి బుజ్జి, వీరగంగ, సత్తిబాబు,పోతుల మణేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ రైతు సంఘాల ధర్నా



ఏలేశ్వరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక, కిసాన్ మహాసభ సంఘాల నాయకులు

ఏలేశ్వరం: రైతులు పండిస్తున్న పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతుల ఆత్మహత్యల నివారణ, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడ డంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అనుసరిస్తున్న విధానాలు నిరసిస్తూ గురువారం ఏలేశ్వరంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ, దాని అనుబంధ అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, కిసాన్ మహాసభ, ఐప్వా మహిళా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రాధ్యక్షుడు ఏగుపాటి అర్జునరావు, లిబరేషన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు మసకపల్లి ధనబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల కార్యకర్తలు, మహిళలు పాల్గొని పట్టణ వీధుల్లో నిరసన తెలిపారు అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి బలవంతపు రైతు భూసేకరణ రద్దుచేయాలని, రైతాంగ ఆత్మహత్యలు నివారించాలని, వలసలు పోతున్న కూలీలకు ఉపాధిహామీ పనులు కల్పించాలని, తదితర డిమాండ్ల సాధన కోరుతూ రెండు గంటలు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందించిన తరువాత బాలాజీచౌక్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో గుమ్మడి పాదాలమ్మ, అంకంరెడ్డి చంటి, పిల్లా కాంతం, కె.నాగలక్ష్మి, కందుల వరలక్ష్మి పాల్గొన్నారు



లింగంపర్తిలో యోగానంద భారతీస్వామికి స్వాగతం పలుకుతున్న భక్తులు

'భగవంతుని ఆరాధనతోనే అన్నీ సాధ్యం'

ఏలేశ్వరం: విశ్వవ్యాప్తుడైన భగవంతుడిని నిత్యం ఆరాధిస్తూ కృతజ్ఞత పూర్వక అర్చనలు, పూజలు చేసి మనవిధిని నిర్వర్తించుకున్నప్పుడే అన్నీ సాధించగలమని విజయనగరం జిల్లా గండిచోళ్లపెంట దశాశ్రమ పీఠాధిపతి హఠయోగశ్రేష్ట శ్రీయోగానంద భారతీస్వామి అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని లింగంపర్తి గ్రామంలో పర్యటించారు. విశ్వహిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రముఖ్ అడపా వీరభద్రరావు నేతృత్వంలో భక్తులు, మహిళలు పూలమాలలు, హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. హిందూధర్మ పతాకాన్ని ఆవిష్కరించిన తరువాత శ్రీరామనామ జప భజనల మధ్య భక్తులతో కలిసి భారతీస్వామి గ్రామంలో శాంతిప్రదర్శన నిర్వహించారు. శ్రీఅల్లూరి సీతారామరాజు సత్రం పంపు కాలనీలో గల శ్రీకృష్ణుని ఆలయం వద్ద నిర్వహించిన ఆధ్యాత్మిక సదస్సులో భారతీస్వామి భక్తులనుద్దేశించి ప్రసంగిం చారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికతత్వాన్ని అలవరుచుకోవడం ద్వారా మానవ జన్మకు సార్థకతకు అవసరమైన ప్రయోజన కార్యక్రమాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. గ్రామ ఉపసర్పంచ్ ఎస్‌జివి సుబ్బరాజు, లక్ష్మీనర్సాపురం ఆశ్రమస్వామీజీ స్వామి సూర్యానందగిరి, అడపా వీరభద్రరావు, ఆకుల నూకాపతిరావు, వడ్డి పెదపాపరాజు, ఒబిలిశెట్టి త్రిమూర్తులు పాల్గొన్నారు.

తాటిపర్తిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

గొల్లప్రోలు రూరల్: మండలంలోని తాటిపర్తి గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై గురువారం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి డ్రైన్లలో పేరుకుపోయిన పూడికను తొలగించారు. పనులను ఈవోపీఆర్డీ ప్రసాద్ పరిశీలించారు. గ్రామంలోని అన్నిడ్రైన్లలోను పూడిక తొలగించే చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.



పాక్షికంగా ఎస్ఎఫ్ఐ బంద్

కొత్తపల్లి: మండలంలో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) నిర్వహించిన విద్యాసంస్థల బంద్ పాక్షికంగా జరిగింది. మండలంలో గురువారం పలు ప్రభుత్వ పాఠశాలు ఉదయం యథావిధిగా పనిచేశాయి. మధ్యాహ్నం సెలవు ప్రకటించారు.

ఘనంగా తైలాభిషేక పండుగ

పిఠాపురం: మంగాయామ్మరావుపేటలో గల బైబిల్‌మిషన్ దేవుని స్వస్థిశాలలో గురువారం తైలాభిషేకం పండుగ ఘనంగా జరిగింది. 40రోజుల ఉపవాస ప్రార్థనల అనంతరం దేవాలయ ఉపకరణాలు, ప్రవక్తలకు అభిషేకం చేశారు. అనంతరం అభిషేక తైలాన్ని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఫాస్టర్ కట్టు ప్రశాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో కాపుల కొవ్వొత్తుల ర్యాలీ

గొల్లప్రోలు: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రను పోలీసులు అడుకోవడాన్ని నిరసిస్తూ గొల్లప్రోలు పట్టణంలోని కరణంగారితోటలో కాపు నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపులను బీసీల్లో చేర్చాలని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన కాపు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక కుటుంబాన్ని పరామర్శించిన సునీల్



సన్యాసిరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైసీపీ కాకినాడ ఇన్‌చార్జి సునీల్

కొత్తపల్లి: కరెంటు షాక్‌తో మృతిచెందిన వడిగే సన్యాసిరావు కుటుంబాన్ని కాకినాడ పార్లమెంట్ ఇన్‌ఛార్జి చలమలశెట్టి సునీల్ గురువారం పరామర్శించారు. ప్రమాదం సంభవించిన కారణాలను సన్యాసిరావు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం కారణంగా ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం మంజూరుకు కృషి చేస్తానని సునీల్ తెలిపారు. వైసీపీ పిఠాపురం ఇన్‌చార్జి పెండెం దొరబాబు, రాష్ట్ర యువజన సంఘ అధ్యక్షుడు, కొత్తపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు మాదిరెడ్డి దొరబాబు, కొత్తపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు రావు చిన్నారావు, ఉప్పాడ ఎంపీటీసీ సభ్యురాలు తోటకూర మారెమ్మ, పలువురు కార్యకర్తలు సన్యాసిరావు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

పాదగయలో నేడు సామూహిక వరలక్ష్మి పూజలు

2,100మందికి పైగా భక్తులకు అవకాశం ● ఏర్పాట్లులో అధికారులు



పూజా టిక్కెట్లును మహిళలకు అందచేస్తున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో వెలసిన రాజరాజేశ్వరిదేవి, పుర్హుతికాఅమ్మవార్ల సన్నిధిలో శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతపూజలు నిర్వహించనున్నారు. ఈ వ్రతపూజలను మూడు విడతలుగా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. 2,100 మంది భక్తులు పూజల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. దీనికి సంబంధించిన టిక్కెట్లు గురువారం పాదగయ ఆవరణలో మహిళలుకు జారీ చేశారు. టిక్కెట్లు తీసుకునేందుకు మహిళలు ఉదయం పదిగంటలు నుంచే బారులు తీరారు. టిక్కెట్లు అందని మహిళల కోరికపై ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పూజా టిక్కెట్లను అందజేశారు. పాదగయ చైర్మన్ కొండేపూడి ప్రకాష్, కార్యనిర్వహణాధికారి చందక దారబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు ఓగేటి మురళీధర్, సూరవరపు సుబ్బారావు, దంగేటి దొరయ్య తదితరులు ఈ పంపిణీలో పాల్గొన్నారు. భక్తులు తమకు ఇచ్చిన కూపన్‌లోని సమయాని కంటే అర గంట ముందే రావాలని చైర్మన్ ప్రకాష్, ఈవో దారబాబు సూచించారు. .

పూజా సామగ్రి సిద్ధం

పాదగయలో జరగబోయే సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొనే భక్తులకు అవసరమయిన పూజా సామాగ్రి ప్యాకెట్లు నిర్వాహకులు సిద్దం చేశారు. పూజలో పాల్గొనే భక్తులకు చీరలు అందజేయనున్నారు. వాటి పంపిణీ సమయంలో ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొనే భక్తులు ఏ విధమయిన అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. ఇంటి వద్ద పూజ చేసుకుంటే ఏ విధంగా ఉంటుందో అదే రీతిలో స్వామి, అమ్మవార్ల సన్నిధిలో నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. పూజల్లో పాల్గొనే భక్తులకు పూజా సామగ్రి, చీరతో అందిస్తామని తెలిపారు. అనంతరం అన్నప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. .

ఆశాజనకంగా పత్తి సాగు

డాట్ శాస్త్రవేత్త ప్రవీణ



పత్తి పొలాలు పరిశీలిస్తున్న డాట్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ, ఆత్మ డీడీ పద్మజ తదితరులు

గొల్లప్రోలు: మెట్ట ప్రాంతంలో ప్రస్తుతం పత్తిసాగు ఆశాజనకంగా ఉందని, ఎటువంటి చీడపీడలు లేవని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఆత్మ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ, వ్యవసాయశాఖ సహాయసంచాలకురాలు జీవీ పద్మశ్రీలతో కలిసి గొల్లప్రోలు పట్టణంతో పాటు మండలంలోని తాటిపర్తి, ఏపీమల్లవరం తదితర గ్రామాల్లో గురువారం పర్యటించారు. తాటిపర్తిలో పత్తిసాగును పరిశీలించి రైతులతో మాట్లాడారు. నెల వయస్సులో పత్తి పంటపై ఎటువంటి తెగుళ్ల లేనందున పురుగుమందులు పిచికారీ చేయవద్దని సూచించారు. లేతవయస్సులో ఉన్న పత్తి పంటలో కాండంపై బొట్టు వేసే పద్ధతి, మందు తయారీ విధానాన్ని వివరించారు. అక్కడే ఉన్న బెండతోటను పరిశీలించారు. ఏపీ మల్లవరం గ్రామంలో వ్యవసాయ యాంత్రీకరణ విధానంలో వేసిన వరినాట్లు పరిశీలించి రైతులతో మాట్లాడారు. గొల్లప్రోలులో ఆదర్శ రైతు కొశిరెడ్డి రాజా పొలంలో సాగు చేసిన ఆర్ఎన్ఆర్ 150438 రకం వరిపంటను పరిశీలించారు. వారి వెంట మండల వ్యవసాయాధికారి ఎన్.సుధామాధురి, ఏంపీఈవోలు రేణుక, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించకుండా పనులా..?



రోడ్డు పనులు పరిశీలిస్తున్న అధికారులు

గొల్లప్రోలు రూరల్: ఏ విధమయిన పరిహారం చెల్లించకుండా రోడ్డు నిర్మాణపనులు చేపట్టడంపై సంబంధిత భూమి యాజమానులు అడ్డుకున్నారు. జాతీయరహదారి విస్తరణ, చేబ్రోలు బైపాస్‌రోడ్డు నిర్మాణంలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు ఆదర్ష్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద గురువారం పనులు ప్రారంభించారు. పరిహారం చెల్లించకుండా తమకు చెందిన భూముల్లో ఎలా పనులు చేపడతారంటూ కళాశాల ప్రతినిధులు అభ్యంతరం తెలిపారు. తమకు ఇంత వరకూ ఒక్క పైసా పరిహారం కూడా అందలేదని చెప్పారు. దీనితో పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఆర్అండ్‌బీ జాతీయరహదారి విభాగం అధికారులతో పాటు డిప్యూటీ తహసీల్దారు రామరాజు, గొల్లప్రోలు ఎస్ఐ బి.శివకృష్ణ తదితరులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇప్పటికే తాము తీసుకుంటున్న భూములకు సంబంధించి నోటీసులు ఇచ్చామని, అయితే బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వని కారణంగా పరిహారం జమ చేయలేకపోయామని అధికారులు వివరించారు. తమకు సదరు వివరాలు ఇస్తే 24గంటల్లోగా పరిహారం చెల్లిస్తామని చెప్పారు. అనంతరం పనులు ప్రారంభించారు.

బాధ్యతగా గోవుల రక్షణ



గోశాలను పరిశీలిస్తున్న దేవాదాయశాఖ కమిషనర్

గొల్లప్రోలు: గోవుల పరిరక్షణను బాధ్యతగా నిర్వహిస్తామని దేవాదాయశాఖ కమిషనరు అనూరాధ తెలిపారు. కాకినాడ జంతుహింసా నివారణ సంఘం నిర్వహణలో ఉన్న గోవుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడం, పలు పశువులు మృత్యువాత పడిన నేపథ్యంలో వీటిలో 200కి పైగా ఆవులు, పశువులను గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామ శివారులోని అన్నవరం దేవస్థానంలో ఏర్పాటు చేసిన గోశాలకు తరలించిన సంగతి తెలిసిందే. ఇక్కడ గోవులను సంరక్షిస్తున్న తీరును ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం నడవలేని స్థితిలో ఇక్కడకు ఆవులు, పశువులు వచ్చాయని, ఇక్కడ సిబ్బంది అందించిన సేవలతో ఇవి ఆరోగ్యకరంగా ఉన్నాయన్నారు. మరిన్ని గోవుల సంరక్షణ బాధ్యత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అధనంగా షెడ్లు నిర్మాణంతో పాటు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా నీరు నిలువ లేకుండా చూడాలని సూచించారు. గోవులకు సరఫరా అవుతున్న గడ్డి, దాణా ఇతర సరుకులను ఆమె పరిశీలించారు. కమిషనరు వెంట అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈవో ఈరంకి వెంకట జగన్నాథం, దేవాదాయశాఖ డీసీ రమేష్‌బాబు, ఏఈవో ప్రసాద్, డీఈ రామకృష్ణ, ఏఈ నూకరత్నం తదితరులు ఉన్నారు.

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి



గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో ఎమ్ఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు

గొల్లప్రోలు రూరల్: తల్లిదండ్రులు తమ పిల్లలుకు తప్పనిసరిగా మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ చేయించాలని ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మి సూచించారు. గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్ఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభించారు. గొల్లప్రోలు పట్టణంతో పాటు వన్నెపూడి, కొడవలి గ్రామాల్లోని 15 పాఠశాలల్లో 1544మంది పిల్లలుకు వ్యాక్సిన్ చేశారు. చేబ్రోలు పీహెచ్‌సీ పరిధిలో దుర్గాడ, ఏ.విజయనగరం గ్రామాల్లోని పాఠశాలల్లో 967మంది పిల్లలుకు వ్యాక్సిన్ చేశారు. కార్యక్రమంలో చెందుర్తి సొసైటీ అధ్యక్షుడు బవిరిశెట్టి గోపాలకృష్ణ, సర్పంచ్ గుడాల వీరాస్వామి, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం మండలంలో..

పిఠాపురం రూరల్: మండలంలోని గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో ఎమ్ఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. విరవ, మల్లాం పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బంది బృందాలు ఏర్పడి గ్రామాల్లో పర్యటిస్తూ 9నెలలు నుంచి 15 సంవత్సరాలు వయస్సు గల పిల్లలుకు వ్యాక్సిన్ చేశారు.



పిఠాపురం మండలం నరసింగపురం పాఠశాలలో

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం రూరల్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యాన్నిస్తోందని ఎమ్మెల్యే వర్మ తెలిపారు. బి.ప్రత్తిపాడు గ్రామంలో గురువారం సాయంత్రం రైతురథం పథకంలో భాగంగా రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 41ట్రాక్టర్లు మంజూరయినట్లు తెలిపారు. ఒక్కొక్క ట్రాక్టరుకు ప్రభుత్వం రూ2లక్షల వరకూ సబ్సిడీ అందిస్తున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బర్ల అప్పారావు, వ్యవసాయశాఖ ఏడీ జీవీ పద్మశ్రీ పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





'పర్యావరణాన్ని కాపాడుకోవాలి'

ద్రాక్షారామ: గ్రామాల్లో మొక్కలు సామాజిక బాధ్యతగా పెంచాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని యనమదల ఎంపీటీసీ సభ్యుడు విత్తనాల వెంకట రమణ అన్నారు. గురువారం రామచంద్రపురం మండలం అంబికపల్లి అగ్రహారంలో ఎన్ఆర్ఈజీఎస్ తరపున మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరెళ్ల చిరంజీవి, టీడీపీ నాయకుడు కోటి ఏడుకొండలు, క్షేత్రసహాయకుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



ఈ పాస్‌బుక్ విధానం 90శాతం ఆన్‌లైన్ పూర్తి

పి. శ్రీరామచంద్రుడు, వీర్వో
కోలంక, కాజులూరు మండలం

● ఈ పాస్‌బుక్ విధానంపై మీరు తీసుకుంటున్న చర్యలేంటి?

ఇప్పటికే ఈ పాస్‌బుక్ సౌకర్యాన్ని పలువురు రైతులు వినియోగించుకుంటున్నారు. ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదైన వారికి ఈ పాస్‌బుక్ అందుబాటులోకి వస్తుంది.

● గ్రామంలో రెవెన్యూ రికార్డుల ఆన్‌లైన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయింది?

కోలంక బ్లాక్ 1 పరిధిలో సుమారు 90శాతం వరకూ ఆన్‌లైన ప్రక్రియ పూర్తయింది. మరో 10 శాతం సర్వే, ఇతర సంబంధిత సమస్యలతో మిగిలిఉంది.

● రైతు సేవలో రెవెన్యూశాఖ, జన్మభూమి కార్యక్రమాల్లో దరఖాస్తుల పరిస్థితేంటి?

గ్రామ సభల ద్వారా వచ్చిన దరకాస్తులు, ఫిర్యాదులూ వాటి ప్రాధాన్యతా క్రమంలో ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం.

● గ్రామంలో పేరుకుపోయిన సర్వే సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

రైతులు ఎదుర్కొంటున్న సర్వే సంబంధిత సమస్యలపై వారితోనే దరఖాస్తు చేయించి పరిష్కార చర్యలు చేపట్టాం.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

రామచంద్రపురం: రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా పట్టణంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యాసంస్థలన్నీ బంద్ ను నిర్వహించాయి. గురువారం పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు డీ బాలరాజు, కార్యదర్శి సాక నాగార్జునల ఆధ్వర్యంలో జరిగిన బంద్‌ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని, దళిత, ఆదివాసీలు చదువుకుంటున్న వసతిగృహాలను, పాఠశాలలను ఎత్తివేయడం, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడం, మున్సిపల్ పాఠశాలలలో తెలుగు మీడియంను తీసివేయడం, ఎస్సీ, ఎస్సీ, బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచకపోవడం, విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుచేయకపోవడం వంటి సమస్యలపై బంద్‌ను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు మెయిన్‌రోడ్డుపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ కన్వీనర్ పత్తిపాటి బుల్లిరాజు, బోడ విజయ్‌కుమార్, మారెళ్ల సిద్దూ, మోకన సందీప్, గోపి రాజేశ్వరి, కాలకురచ హేమలత, రాజాన శ్రీవల్లి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యజిల్లా కార్యదర్శి వెంటపల్లి భీమశంకర్, పీడీఎస్‌యూ నాయకులు బి రామానుజన్, ఎల్ అనిల్, దొరబాబు, వీరబాబు, రవికుమార్ పాల్గొన్నారు.



ద్రాక్షారామలో బంద్‌నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ



రామచంద్రపురంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ద్రాక్షారామలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

ద్రాక్షారామ: విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటి ఇచ్చిన పిలుపు మేరకు ద్రాక్షారామలో పీడీఎస్‌యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు పూర్తిగా బంద్ చేయించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యు నాయకుడు సాకా నాగార్జున మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు విద్యార్థులకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని అధికారంలోనికి రాగానే ఇచ్చిన మాట మరిచారని ఆరోపించారు. ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని మూడేళ్లలో ఆ ఊసు ఎత్తడం లేదన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేసే జీవో 14 తేవడంతో దీంతో వేల మంది విద్యకు దూరం అయ్యారని విమర్శించారు. సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటూ సంక్షేమ వసతి గృహాలను నిర్వీర్యం చేసి 220 వసతి గృహాలు మూసివేశారని ఆరోపించారు. వసతి గృహ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టే సమగ్ర చట్టం చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ పత్తిపాటి బులిరాజు, మోకన సిద్ధు, మద్దా సురేష్‌కుమార్, శివాం నందేశ్వరావు, దండంగి చంద్రతేజ, బండి మీనాక్షి, పితాని దుర్గాదేవి, శ్రీదేవి, హారిక, అరుణోదయ జిల్లా కార్యదర్శి వెంటపల్లి బీమశంకరం అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

'చంద్రన్న రైతు క్షేత్రాలు సమర్థవంతంగా నిర్వహించాలి'



ద్రాక్షారామ: ప్రస్తుతం చంద్రన్న రైతు క్షేత్రాలు నిర్వహణ సంతృప్తికరంగానే ఉందని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని వ్యవసాయశాఖ కమిషనరేట్ కార్యాలయం జేడీ వి. శ్రీధర్ కోరారు. గురువారం రామచంద్రపురం ఏడీఏ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ చంద్రన్న రైతు క్షేత్రాలలో చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, నేరుగా రైతులను క్షేత్ర సందర్శన ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా మండలంలో రైతులంతా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారులు, బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు కృషి చేయాలని కోరారు. రామచంద్రపురం సబ్ డివిజన్‌లో 6 చంద్రన్న రైతు క్షేత్రాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రపురం ఏడీఏ పీడీవీ రత్నకుమార్, అనపర్తి ఏడీవో కె.నాగేశ్వరావు, రామచంద్రపురం , కె.గంగవరం వ్యవసాయాధికారులు టీవీఆర్ మణిదీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు, బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

'ర్యాగింగ్‌కు పాల్పడటం శిక్షార్హం'

రామచంద్రపురం: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడటం శిక్షార్హమని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సత్తిరాజు అన్నారు. గురువారం ఆ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే విధించే శిక్ష, జరిమానాలను ఇతర చట్ట నిబంధనలను ఆయన తెలిపారు. ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టడానికి కళాశాల ఆవరణలో ర్యాగింగ్ చట్ట విరుద్ధమన్న సమాచారాన్ని తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి, విద్యార్థులచే ఒక కమిటీని ఏర్పాటుచేశారు. అనంతరం స్వచ్ఛ పక్షాడ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, అనాథ, వృద్ధ ఆశ్రమాలలో సేవాకార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈసమావేశంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాలలో ఫ్లెక్సీని ఏర్పాటుచేసిన ప్రిన్సిపాల్ సత్తిరాజు

● కాజులూరు

వేస్ట్‌మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌కు స్థల పరిశీలన

కె.గంగవరం: పామర్రు గ్రామంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించడానికి అనువైన స్థలం కోసం ఇన్‌చార్జ్ ఎంపీడీవో గిడ్ల భీమారావు స్థల పరిశీలన చేశారు. ఆయన ఉప సర్పంచ్ పెన్నాడ త్రిమూర్తులు, కార్యదర్శి వారణాశి సత్యనారాయణలతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. వేస్ట్‌మేనేజ్‌మెంట్ ప్లాంటు ఏర్పాటు చేస్తే గ్రామంలో చెత్త సేకరణ చేయించి సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చునని ఇన్ చార్జ్ ఎంపీడీవో గిడ్ల భీమారావు అన్నారు. అధికారులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ 44వ ఆవిర్భావదినోత్సవం

కె.గంగవరం: ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రం కె.గంగవరంలో ఘనంగా నిర్వహించారు. సంఘ మాజీ గౌరవాధ్యక్షుడు పినిపే రాము జెండా ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వర రావు, మండల గౌరవాధ్యక్షుడు దాసరి శ్రీను, అధ్యక్షుడు పి. గుణవంతుడు మాట్లాడుతూ సంఘం ఉపాధ్యాయుల కృషికి చేసిన కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ నాయకులు ప్రదీప్ కుమార్, ఆర్.ఎస్. చక్రవర్తి, శంకరరామం, పి. శ్రీనివాసు, సీహెచ్. రాజేష్, కె.శ్రీనివాస్, బి.కళ్యాణ్, ఎల్.కె.ప్రసాద్, పి.మాధవి చంద్ర, పి.లక్ష్మీనిర్మల పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యార్థులందరికీ ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలి

కె.గంగవరం: విద్యార్థులకు ప్రాణాంతక వ్యాధులు సోకకుండా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఎంఈవో ఏ. నాగరాజు, ఆత్మ చైర్మన్ అల్లూరి దొరబాబు అన్నారు. గురువారం శివల, కె.గంగవరం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపులు నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వై. వెంకట్రావు, శివల సంతూకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంధ కళాకారులకు ఆర్థిక సాయం

కె.గంగవరం: ధవళేశ్వరం గ్రామానికి చెందిన అంధ కళాకారులు గురువారం పామర్రు ఉన్నత పాఠశాలలో తమ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన తిలకించిన విద్యార్థులు అంధ కళాకారులకు రూ. 9892 విరాళాలుగా సేకరించి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాయి దయామణి, ఉపాధ్యాయులు వాకలపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దొమ్మేటికి హర్షకుమార్ పరామర్శ

కాజులూరు: మాజీ ఎమ్మెల్యే దొమ్మేటి వెంకటేశ్వర్లును గురువారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఇటీవల దొమ్మేటి తండ్రి సత్యం మృతిచెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా మాజీ ఎంపీ హర్షకుమార్, రాష్ట్ర బీసీసెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు దొమ్మేటిని పరామర్శించి అతని తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరప మాజీ జడ్పీటీసీ మామిడాల సూరిబాబు, కాంగ్రెస్ నాయకుడు ఎం.షాజహాన్, తాళ్లరేవు మాజీ అధ్యక్షుడు లక్ష్మీలక్ష్మణరావు, రామచంద్రపురం మున్సిపల్ వైస్‌చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, మేడిశెట్టి శేషారావు, సర్పంచ్ కట్టా అప్పారావు, గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు దొమ్మేటిని పరామర్శించినవారిలో ఉన్నారు.



● సినిమా గైడ్

రామచంద్రపురం	
అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్క్రీన్-1	నేనేరాజు నేనేమంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా
ద్రాక్షారామ	
శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
సూర్య	లై

వెంకటరమణను పరామర్శించిన నాయకులు

కె.గంగవరం: పితృ వియోగంతో బాధపడుతున్న ప్రముఖ వైద్యులు కాదా వెంకట రమణను బీసీ సంఘ నాయకుడు పి.వి. రమణ గురువారం పరామర్శించారు. రమణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. వెంకట రమణను పామర్రు గ్రామ ఉప సర్పంచ్ పెన్నాడ త్రిమూర్తులు, గ్రామ కార్యదర్శి వారణాశి సత్యనారాయణ పరామర్శించారు. తమ సానుభూతిని తెలియజేశారు.

టీడీపీ బలోపేతానికి కృషి

కోరుకొండ: కోరుకొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ గ్రామ కమిటీ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపర్చి సంక్షేమ ఫలాలు వారికి అందేలా గ్రామ కమిటీ కృషి చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు, పింఛన్లు, రుణాలు అందేలా చూడాలన్నారు. సమావేశం పలుతీర్మానాలను ఆమోదించింది. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతా ప్రభు, పెందుర్తి అప్పారావు, పరస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార నైపుణ్యంతోనే ఉన్నత స్థానం

అక్కు ఉపకులపతి ముత్యాలనాయుడు

దివాన్‌చెరువు: సమాచార నైపుణ్యాలతోనే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఉపయోగపడ తారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంగ్లీషు శాఖ ఆధ్వర్యంలో లాంగ్వేజ్ లిటరేచర్ లెర్నింగ్ పేరుతో క్లబ్ ఎల్‌ను గురువారం వీసీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆంగ్ల భాషా ల్యాబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపకులపతి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సమాచార నైపుణ్యాలు ఆధారంగానే సమాజంలో విద్యార్థులకు స్థానం ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రపంచ భాష అయిన ఆంగ్ల భాషపై పట్టు సాధించాలన్నారు. మాతృభాషతోపాటు ఇంగ్లీషుపై పట్టు సాధించడం ద్వారా మంచి అవకాశాలు ఉంటాయని సూచించారు. విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్నంతకాలం విశ్వవిద్యాలయం కల్పిస్తున్న అన్ని వసతులను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. నన్నయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 'క్లబ్ ఎల్' ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు సమన్వయ కృషితో ఈ క్లబ్‌ను విశ్వవిద్యాలయ విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థుల ప్రయోజనం కోసం చక్కటి ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చిన ఆంగ్ల శాఖాధిపతి ఎస్.సూర్య రాఘవేంద్రను, అధ్యాపక బృందాన్ని ఉపకులపతి ముత్యాలనాయుడు అభినందించారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో గల ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సూర్య రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలోని మానసిక వికాసాన్ని మెరుగు పరచడంతోపాటు వారి అభివృద్ధికి క్లబ్ ఎల్ దోహదపడుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్, ఆంగ్ల శాఖాధిపతి ఎస్.సూర్య రాఘవేంద్ర, అధ్యాపకులు డాక్టర్ డి.జ్యోతిర్మయి, ఎస్.సజ్జారాజ్, కె.సద్రవ్రత, డాక్టర్ టి.సత్యనారాయణ, డాక్టర్ పి.వెంకటేశ్వర్లు వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపకులపతి ముత్యాలనాయుడు

బదిలీ ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు

దివాన్‌చెరువు: అంకితభావం, సమయపాలన ఉద్యోగులు పనితీరుకు కొలమానంగా నిలుస్తాయని మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు, భూపాలపట్నం సర్పంచ్ మద్దిరెడ్డి చినవెంకటేశ్వరరావు అన్నారు. పుణ్యక్షేత్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా విద్యాభివృద్ధికి కృషిచేసి బదిలీ అయిన ఏడుగురు ఉపాధ్యాయులు ఘన వీడ్కోలు సత్కారసభ సర్పంచ్ మద్దిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఉపాధ్యాయులు సేవలను కొనియాడారు. అనంతరం దుశ్శాలువాలు, పూలమాలలతో బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జీజేవీవీఎస్ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులు వైద్యుల సలహాలు పాటించాలి

కోరుకొండ: గర్భిణులు విధిగా వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డి.రవిచంద్ర పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ప్రత్యేక వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీవారు గర్భిణులకు పండ్లు, పులిహోర ప్యాకెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ చైర్మన్ మాసా సీతారాముడు, ఇతర డైరెక్టర్లు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల వేతన వేదన

అయిదు నెలలుగా జీతాలందక కార్మికుల అవస్థలు

కోరుకొండ: మధురపూడి విమానాశ్రయంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు తక్షణ జీతాలు అందజేయాలని వారు కోరుతున్నారు. ఇక్కడ 12మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో పురుషులు ఆరుగురు, స్త్రీలు ఆరుగురు ఉన్నారు. వీరికి ప్రతినెల 6వేల నుంచి 10వేల వరకు ఇవ్వాల్సి ఉంది. అయితే 5నెలలుగా వీరికి జీతాలు అందడం లేదని వారు వాపోయారు. గుమ్ములూరు, మధురపూడి, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల నుంచి వస్తున్న వీరికి 5నెలలుగా జీతాలు రావాల్సిఉంది. ఈసంవత్సరం జనవరి నుంచి ఆగస్టు వరకు జీతాలు ఇవ్వలేదు. ఇటీవల 2నెలల జీతాలను మాత్రమే ఇచ్చారు. రోజు కూలీపై ఆధారపడి జీవించే తమకు నెల తరబడి జీతాలు ఇవ్వకపోతే తాము ఎలా బతకాలని వారు ప్రశ్నిస్తున్నారు. కావున తక్షణం ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్య కార్మికుల 5నెలల వేతన బకాయిలను విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

ఆగిపోయిన పుష్కర నీరు

సీతానగరం: పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి విడుదలచేసిన సాగునీరు విద్యుత్ అంతరాయంతో గురువారం నిలిచిపోయింది. 1,50,000 ఎకరాలకు నీరందించవలసిన పుష్కర ఎత్తిపోతల పథకానికి రంపచోడవరం నుంచి రావలసిన విద్యుత్ ఆగిపోవడంతో పంపులు నిలిచిపోయాయి. ఇప్పటికే సుమారు నెలరోజులు ఆలస్యంగా పంపులు వదిలినా వారం రోజులకే అంతరాయం రావడంతో సాగునీరు నిలిచిపోయింది. దీంతో మెట్టభూములకు నీరందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుష్కర పంపుల వద్ద ప్రైవేటు సిబ్బందిని ఏర్పాటుచేయడంతో రైతులకు సమాధానం చెప్పేనాథుడు కూడా లేక మళ్లీ నీరెప్పుడు వస్తుందో తెలియక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాఘవపురంలో కొండచిలువ హతం

కోరుకొండ: కోరుకొండ మండలం రాఘవపురం గ్రామంలో ప్రజల చేతుల్లో ఒక కొండచిలువ హతమైంది. గ్రామంలోని నారాయణకన్న చెరువు సమీపంలో కొందరు వ్యవసాయ కూలీలు పనిచేస్తుండగా కొండచిలువ వారి కంటపడింది. దాంతో ప్రజలు బయటపడి కర్రలతో కొట్టి కొండచిలువను చంపేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి బురద కాలువ ద్వారా ఈ కొండచిలువ రాఘవాపురం గ్రామానికి వచ్చి ఉండవచ్చునని భావిస్తున్నారు.

మహిళ అదృశ్యం

రాజానగరం: బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టేందుకు వెళ్లిన తన భార్య ఇంటికి తిరిగి రాలేదంటూ ఆమె భర్త గురువారం రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొలమూరు గ్రామానికి చెందిన జాగు కాత్యాయిని(52)అనే మహిళ తమ ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో తన మెడలో ఉన్న ఐదు కాసుల బంగారు ఆభరణాన్ని రాజమహేంద్రవరంలోని ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టేందుకు ఈనెల 9న బయలుదేరి వెళ్లింది. రాత్రి పొద్దుపోయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భర్త సత్యనారాయణ గురువారం రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు స్టేషన్ హెచ్‌సీ మల్లేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



కాత్యాయిని

పండ్ల తోటల రైతులకు పంట రుణమాఫీ వర్తింపచేయండి

దివాన్‌చెరువు: మండలంలోని దివాన్‌చెరువు, భూపాలపట్నం, తోకాడ గ్రామాలకు చెందిన పండ్ల తోటల రైతులకు పంట రుణమాఫీని వర్తింపజేయాలని దివాన్‌చెరువు గ్రామ సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు కోరారు. గురువారం స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. దివాన్‌చెరువు గ్రామంలోని ఎస్‌బీఐ బ్యాంక్ పరిధిలో గల 1700మంది రైతులకు గాను కేవలం 17 మందికి, తోకాడలోని ఆంధ్రాబ్యాంకు పరిధిలో 780 మంది రైతులలో 50మందికి మాత్రమే రుణమాఫీ అందిందన్నారు. భూపాలపట్నంలో 365మంది ఈ సౌకర్యం పొందలేకపోయారని చెప్పారు. ఈ విషయాన్ని గతంలో ప్రభుత్వం దృష్టికి తాను తీసుకువెళ్లానన్నారు. ఇటీవల దివాన్‌చెరువు, తోకాడలోని బ్యాంకులను సందర్శించిన ప్రత్యేక అధికారుల బృందానికి తాను కలిసి ఈ విషయమై మరోసారి విన్నవించానని చెప్పారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఈ రైతులకు రుణమాఫీ అందించి సహకరించాలని కోరారు.

వ్యాధి నిరోధక శక్తి పెంచేందుకు ఎమ్మార్ వ్యాక్సిన్ దోహదం

పాలచర్ల పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తుల

దివాన్‌చెరువు: చిన్నారులలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు మీజిల్స్-రుబెల్లా(ఎమ్మార్ వ్యాక్సిన్) ఎంతగానో దోహదపడుతుందని పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తుల త్రిమూర్తులు అన్నారు. పాలచర్ల పీహెచ్‌సీ పరిధిలోని శ్రీకృష్ణపట్నం, శ్రీరామపురం, దివాన్‌చెరువు, లాలాచెరువు గ్రామాల్లో గురువారం జరిగిన ఎమ్మార్ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. తట్టు, పొంగు వంటి వ్యాధుల నుంచి పిల్లలను, కాపాడేందుకు ప్రభుత్వం ఈ టీకాను ఉచితంగా అందిస్తోందన్నారు. 9నెలలు నుంచి 15 ఏళ్ల పిల్లలందరికీ ఈ టీకాను వేయించాలన్నారు. దివాన్‌చెరువు గ్రామంలో జరిగిన ఎమ్మార్ టీకాల కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వీఆర్ తిక్కన, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పాలచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రవికుమార్ పర్యటించి కార్యక్రమాన్ని పరిశీలించారు. జన్మభూమి కమిటీ మండల సభ్యుడు మల్లారపు సత్యానందంతోపాటు ఆయా గ్రామాలలోని పాఠశాల ఉపాధ్యాయులు, వీఆర్వోలు, వైద్య ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కొండ గుంటూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో జరిగిన ఎమ్మార్ వాక్సిన్ కార్యక్రమంలో సర్పంచ్ పల్లేటి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ పెమ్మనబోయిన వెంకటేష్, ఎస్ఎంసీ చైర్మన్ పెమ్మనబోయిన సూరిబాబు, బీజేపీకి చెందిన పెమ్మనబోయిన కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్ వ్యాక్సిన్ తీరు పరిశీలిస్తున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తుల

కోరుకొండ మండలానికి 21మంది కొత్త ఉపాధ్యాయులు

కోరుకొండ: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల సందర్భంగా మండలంలో ఖాళీగా ఉన్న 21 ఉపాధ్యాయ పోస్టులకు కౌన్సెలింగ్ ద్వారా కొత్తగా ఉపాధ్యాయులు వచ్చి జాయినయ్యారని మండల విద్యాశాఖాధికారి టి.కుసలవదర తెలిపారు. ఇప్పటి వరకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 179మంది ఉపాధ్యాయులు పనిచేసేవారని ఇప్పుడు కొత్తగా వచ్చిన 21మంది ఉపాధ్యాయులతో కలిపి మండలంలో 200మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. అంకిత భావం, సేవాభావంతో పనిచేసి ఉపాధ్యాయులు ప్రజల మన్ననలు పొందాలని మండల విద్యాశాఖాధికారి కుసలవదర కోరారు. ఈసందర్భంగా మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్, పీఆర్‌టీయూ సంఘాల నాయకులు మండపాక భాస్కర్, సింగారావు వెంకటేశ్వరరావు, మింగి శ్రీనివాస్, కేవీఎస్ ప్రకాశరావు, కె.మోహనరావు, ఎ.షరీఫ్, పెంకి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

కోరుకొండ: కోరుకొండ మండలం గుమ్ములూరు హైస్కూల్ నుంచి బదిలీపై వేరే హైస్కూల్‌కు వెళ్తున్న ఏడుగురు ఉపాధ్యాయులకు స్థానిక హైస్కూల్ హెచ్ఎం ఎస్.నాగత్రినాథరావు ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. ఈసందర్భంగా హెచ్ఎం నాగత్రినాథరావు మాట్లాడుతూ మంచి బోధనతోపాటు పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ కనబర్చారని కొనియాడారు. అదేవిధంగా గుమ్ములూరు హైస్కూల్‌లో మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేశారన్నారు. ఏడుగురు ఉపాధ్యాయులకు విడివిడిగా పూలమాలలు వేసి సాలువాలతో సత్కరించారు. అదేవిధంగా గుమ్ములూరు హైస్కూల్‌కు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులను ఆహ్వానం పలికారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాకమిటీవారు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

కోరుకొండ: కోరుకొండ మండలం బూరుగుపూడి ద్వారకా షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కంటే నాగకేశవరావు ఆధ్వర్యంలో ఆలయ గురువు మామిడిపల్లి రామారావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బాబావారికి 108 లీటర్ల పాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయిబాబాకు తులసీదళ అర్చన జరిగింది. తదుపరి సాయి చాలీసా పారాయణ, సాయిసచ్చరిత్ర పారాయణ జరిగింది. అనంతరం పెద్ద ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. గాదరాడ ఓం శివశక్తిపీఠం సందుగల సాయిబాబా ఆలయంలో కోరుకొండ పెట్రోల్‌బంక్ వద్ద గల సాయిబాబా ఆలయం నందు, శివాలయం రోడ్డులో గల సాయిబాబా ఆలయం నందు గురువారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అన్నసమారాధనలు జరిగాయి.

విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

అనపర్తి(పెదపూడి): పెదపూడి మండలం ఏపీ త్రయంలో గురువా రం జరిగిన ప్రమాదంలో విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందినట్టు పెదపూడి ఎస్‌ఐ కిషోర్‌బాబు తెలిపారు. మండలంలోని కరకుదురుకు చెందిన బత్తుల సత్యనారాయణ(45) ఏపీ త్రయంలోని చేపల చెరువుల వద్ద పనిచేసుకుని జీవిస్తున్నాడు. గురువారం పనికి వెళ్లిన సత్యనారాయణ స్నేహితుడితో మాట్లాడుతూ పక్కనే ఉన్న విద్యుత్ వైరును కర్రగా భావించి చేతిని ఆన్నాడు. విద్యుత్ షాక్‌కు గురై తీవ్రగాయాల పాలయ్యాడు. వెంటనే సత్యనారాయణను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సత్యనారాయణ కుమారుడు శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

దళితుల పూరిళ్లకు పట్టాలివ్వాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టరేట్: పెద్దాపురం మండలం ఆనూరులో దళితు పూరిళ్లను యథాతధ స్థితిలో ఉంచాలని, నివాసితులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ పలువురు కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన సర్వే నెంబరు 77/3లో 3.27 ఎకరాల భూమిలో సుమారు 110 కుటుంబాలకు చెందిన దళితులు 18 ఏళ్లుగా నివసిస్తున్నారని ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రామలింగేశ్వరరావు అన్నారు. ఈ పూరిళ్లకు విద్యుత్ సరఫరా, తాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని అనేకసార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి సమస్య వివరించామన్నారు.

జిల్లా వ్యాప్తంగా 6లక్షల మందికి ఎమ్మార్ వ్యాక్సిన్

● జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్ జైన్



ఎమ్మార్ వ్యాక్సిన్‌ను పర్యవేక్షిస్తున్న డాక్టర్ అభిషేక్ జైన్

తొండంగి అర్బన్: ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షల మందికి ఎమ్మార్ వ్యాక్సిన్ వేసినట్టు వ్యాక్సినేషన్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్ జైన్ తెలిపారు. గురవారం ఆయన తొండంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాక్సిన్ అమలును మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ యడ్ల బేతాళుడితో కలిసి పర్యవేక్షించారు. ఇప్పటి వరకు 6లక్షల మందికి వ్యాక్సినేషన్ చేశామన్నారు. తట్టు, రుబెల్లా నుంచి చిన్నారులకు పూర్తిగా ఉపశమనం కలుగజేసేందుకు ప్రభత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. గడువులోగా నూరు శాతం లక్ష్యాన్ని అధిగమించేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయవచ్చన్నారు. యడ్ల బేతాళుడు మాట్లాడుతూ మండలంలోని నిరక్ష్యరాసులకు సిబ్బంది అవగాహన కల్పించి వ్యాక్సిన్ వేయించాలని కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మల్లిక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్ వ్యాక్సినేషను ప్రక్రి య వేగంగా సాగుతోందన్నారు. డాక్టర్ పావని మండలంలో వ్యాక్సినేషన్ గురించి వివరించారు. మురాలశెట్టి సత్యనారాయణ, చీకట్ల చక్రరావు, దూలం బుజ్జి, కామిరెడ్డి సింహాద్రి, ద్రాక్షారపు సత్తిబాబు, యడ్ల సూరిబాబు, నరహరిశెట్టి సూర్యప్రకాశరావు, పేకేటి యజమాని తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

పీవో చినబాబు

ఎటపాక: మూఢనమ్మకాలతో ఆదివాసీలు తమ జీవితాలను పాడు చేసుకోవద్దని, ప్రచారంలో ఉన్న మంత్రాలు, చేత బడులను విడనాడాలని చింతూరు ఐటీడీఏ పీవో జి. చినబాబు అన్నారు. చేతబడుల నెపంతో గొల్లగుప్పలోవలస ఆదివాసీ ఎడయ్య హత్యకు గురైన ఘటనపై గురువారం పీవో విచారణ చేపట్టారు. మూఢనమ్మకాల వల్ల కలిగే అనర్థాలు, నష్టాలను గ్రామంలోని ఆదివాసీలకు వివరించారు. అపోహలతో కుటుంబాల్లో కల్లోలం రేగుతుందని చె ప్పారు. గ్రామంలో ఆదివాసీలెవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎంఎస్ జె.చింతామణి, ఎస్ఐ తదితరులు ఉన్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : శమంతకమణి

నేటి నుంచి గైట్‌లో హెచ్ఆర్ సమ్మిట్

రాజానగరం: గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) కళాశాలలో ఈనెల 11నుంచి 17వరకు హెచ్ఆర్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.శశికిరణ్‌వర్మ, గైట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.లక్ష్మీశశి వర్మ తెలిపారు. గైట్ కళాశాలలో గురువారం విలేఖర్లతో ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమానికి ప్రఖ్యాత బహుళజాతి సంస్థల్లో సివిల్, హెచ్ఆర్ వంటి వివిధ రంగాల్లో విశేష అనుభవం కలిగిన ప్రముఖులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ హెచ్ఆర్ సమ్మిట్‌కు టీసీఎస్ నుంచి కార్తీక్ అభిరామకృష్ణ నాగార్జున కనస్ట్రక్షన్స్ నుంచి నాగేశ్వరరావు జీటీ కనెక్ట్ నుంచి కోయల్ చక్రవరి, కె.కృష్ణచైతన్య, తనూజారావు తదితరులు హాజరవుతారని చెప్పారు. ప్రతీ సంవత్సరం హెచ్ఆర్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని, గతంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అదేవిధంగా ఈఏడాది కూడా జరుగుతోందని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రఖ్యాత బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు పొందాలంటే మెరుగుపర్చుకోవాల్సిన నైపుణ్యాలను యువ ఇంజనీర్లుకు వివరిస్తారన్నారు. బీటెక్ ఆఖరి ఏడాది చదువుతున్న అన్ని బ్రాంచ్‌లకు చెందిన భావి ఇంజనీర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రయోజనం పొందాలని కోరారు. ఈ సమావేశంలో చైతన్య విద్యాసంస్థలు సీఈవో డాక్టర్ డీఎల్ఎన్ రాజు, గైట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ డీవీ రామ్మూర్తి, డాక్టర్ ఎస్ఎస్ఎన్ రాజు, డాక్టర్ వరప్రసాద్, జనరల్ మేనేజర్ డాక్టర్ పి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

65మంది ఉపాధ్యాయులకు స్థానచలనం : ఎంఈవో ఝాన్సీరాణి

రాజానగరం: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో రాజానగరం మండలం నుంచి 61మంది ఎస్‌జీటీ, నలుగురు పీఎస్ హెచ్ఎంలు బదిలీ అయినట్లు మండల విద్యాశాఖాధికారిణి జన్నవరపు ఝాన్సీరాణి గురువారం తెలిపారు. వీరిలో 33మంది ఎస్జీటీలు, ముగ్గురు పీఎస్‌హెచ్ఎంలు రాజానగరం మండలంలోనే ఇతర పాఠశాలలకు బదిలీ కాగా, మిగిలిన ఉపాధ్యాయులు ఇతర మండలాలకు బదిలీపై వెళ్లారన్నారు. అలాగే ఇతర మండలాలు నుంచి 37మంది ఎస్జీటీలు, ముగురు పీఎస్‌హెచ్ఎంలు, ఎస్ఏడబ్ల్యూ, ఎల్‌లు కలిపి 10మంది రాజానగరం మండలంలోని వివిధ పాఠశాలల్లో చేరినట్లు చెప్పారు. బదిలీలకు ముందు 203మంది ఉపాధ్యాయ పోస్టులు ఉండగా ప్రస్తుతం 213పోస్టులకు పెరిగినట్లు ఎంఈవో చెప్పారు. ఒక ఎస్జీటీ పోస్టు మాత్రం ఖాళీగా ఉందని ఆమె చెప్పారు.

చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్



చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న పీహెచ్‌సీ చైర్మన్

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలోని 5 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు గురువారం మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టినట్లు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తోటకూర నాగేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజిల్స్-రెబెల్లా వ్యాక్షిన్‌ను 9నెలలు నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ విధిగా వేయించాలని సూచించారు. ఐదు అంగన్‌వాడీ కేంద్రాలను డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ సఫత్ బుషిబోస్ సందర్శించి ఎమ్మార్ వ్యాక్సిన్ పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు చెప్పారు. పీహెచ్‌సీ వైద్యాధికారి పి.కార్తీక్ మాట్లాడుతూ ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమంలో మన జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, ఇందుకు సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, డ్వాక్రా మహిళా, యువజన సంఘాలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్స్ జేజీ సుధీర్, ఆకుల రామచంద్రరావు, నాయకులు కొణతం నర్సింహారావు, రాపాక మోషే, కల్లపల్లి రామకృష్ణ, గోళ్ల సత్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పురుషోత్తపట్నం పనుల పరిశీలన



వాటర్ డెలివరి పాయింట్ పరిశీలించిన సబ్‌కలెక్టర్

సీతానగరం: పురుషోత్తపట్నం ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానున్న సందర్భంగా గురువారం రాజమండ్రి సబ్‌కలెక్టర్ విజయరామరాజు చీపురుపల్లిలోని నీటి డెలివరీ పాయింట్ పరిశీలించారు. పురుషోత్తపట్నం వద్ద నీరు విడుదలచేసిన తరువాత ముఖ్యమంత్రి చేపురుపల్లి వద్దనున్న నీటి డెలివరీ పాయింట్‌ను సందర్శించే అవకాశం ఉన్నందున ఏర్పాట్లన్నీ చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ కనకం చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం

అమలాపురంటౌన్: కార్మిక చట్టాలను అమలుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తిబాబు అన్నారు. ప్రపంచీకరణ ప్రభావంతో సామాన్యులతోపాటు కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికుల్లో చైతన్యం తీసుకువచ్చే లక్ష్యంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జోన్లగా ఏఐటీయూసీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 11నుంచి మూడు రోజులపాటు అమలాపురంలో దుడ్డివారి అగ్రహారంలోని విశ్వబ్రాహ్మణ సామాజిక భవనంలో తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన ఏఐటీయూసీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. అమలాపురం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో శిక్షణ తరగతుల వివరాలను సత్తిబాబు వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి కార్మికులు ధీటుగా పనిచేసేందుకు శిక్షణలు దోహదపడతాయన్నారు. కార్మిక చట్టాలపై పూర్తి అవగాహన కల్పిస్తారు.

చంద్రన్న రైతు క్షేత్రాలతో సత్ఫలితాలు



రైతులకు సూచనలిస్తున్న ఏవో

రాజానగరం: తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడానికి చంద్రన్న రైతు క్షేత్రాలు దోహదపడతాయని వ్యవసాయాధికారి కె.సూర్యరమేష్ పేర్కొన్నారు. చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమంలో భాగంగా మండలంలో వెలుగుబంద గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. రైతులు జీవ సంబంధిత ఎరువులను భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. జీవ, వేప సంబంధితమైన సూడోమోనాస్, జీవన ఎరువు అజోస్పైక్లిమ్, వేప పిండి రైతులకు పంపిణీ చేశామన్నారు. ప్రతి గురువారం ఈ క్షేత్రానికి వచ్చి రైతులు ఆచరించాల్సిన పద్ధతులు వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సునీల్, రఘుకుమార్, ఎంపీఈవోలు శేఖర్, ధర్మరాజు, రైతులు సుబ్బరాజు, ప్రగడ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కాకినాడ నుంచి ప్రత్యేక రైళ్లు

సామర్లకోట: ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కాకినాడ-కాచిగూడ, కాకినాడ-సికింద్రాబాద్ మధ్య పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్టు రైల్వే ఉన్నతాధికారులు చెప్పారు. ఈ నెల 10,12,14,24 తేదీల్లో నెం.07452 కాచిగూడ-కాకినాడ మధ్య ప్రత్యేక రైలు బయలుదేరుతుందని కాచిగూడలో సాయంత్రం 6.45కు బయలుదేరి నడికుడి మీదుగా గుంటూరు చేరుకుని, మరుసటి రోజు తెల్లవారుజామున 5.40కి కాకినాడ టౌన్‌కి చేరుకుంటుంది. 07453 నెంబరు గల ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు కాకినాడ-కాచిగూడ మధ్య ఈ నెల 11,13,27 తేదీల్లో బయలుదేరుతుంది. కాకినాడ టౌన్ నుంచి సాయంత్రం 6.15 నిమిసాలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున ఐదు గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

గణపతి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి: కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ: నగరపరిధిలో గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఉత్సవాలు చేసే ఆయా కమిటీలు పందిళ్ల వేసేటప్పుడు రహదారులను పాడుచేయకుండా నిర్వహించుకోవాలని, అనుమతి తప్పనిసరి అని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. కొట్లా దిరూపాయలు నిధులు ఖర్చుచేసి ప్రజలకోసం మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వినాయకచవితి ఉత్సవాలు చేసేటప్పుడు సీసీ రోడ్లు, తారురోడ్లపై గోతులు తవ్వడంవల్ల నష్టం జరుగుతుందని, అందువల్ల అనుమతి తీసుకోవాలని సూచించారు. రోడ్లపై పందిళ్ల వేయడంవల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవి వినియోగించాలన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



రికార్డులన్నీ ఆన్‌లైన్ చేస్తున్నాం

బోణం సాయిరాం, లీగల్ మెట్రాలజీ జిల్లా ఇన్‌స్పెక్టర్

ప్రశ్న: రికార్డులు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిందా?

ప్రస్తుతం ఈ పని చురుగ్గా జరుగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన ఈ-ఆఫీస్‌లో భాగంగా తూనికలు, కొలతలశాఖ కార్యాలయంలోని రికార్డులన్నీ ఆన్‌లైన్ చేస్తున్నాం. దీంతోపాటు డే టు డే కార్యకలాపాలన్నీ కంప్యూటరీకరిస్తున్నాం. దీనివల్ల పాలనలో పారదర్శకత చోటుచేసుకుంటుంది. వారం, పదిరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది.

ప్రశ్న: అక్రమాలపై కేసులు నమోదుచేస్తున్నారా?

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఇటీవల దాడులు నిర్వహించాం. కూల్‌డ్రింక్స్ షాపుల్లో డ్రింకులు ఎంఆర్‌పీ కంటే రూ.ఐదు ఎక్కువకు విక్రయించడంతో మూడుషాపులపై కేసులు రాశాం. పెట్రోలు బంకులు, వేబ్రిడ్జిలు, షాపింగ్ మాల్స్, చికెన్, మటన్ షాపులపైనా దాడులు చేశాం. కోటిపల్లి బస్టాండు, రైల్వేస్టేషన్, ఐఎల్‌టీడీ జంక్షన్, దేవీచౌక్ ఏరియాల్లో ద్రాక్ష, ఇతర పండ్ల విక్రయించే పది షాపులపై కేసులు నమోదు చేసి తూకం మెషీన్లను సీజ్ చేశాం. ఎంఆర్‌పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తే కేసులు, జరిమానాలు తప్పవు.

ప్రశ్న: ఎన్ని కేసులు నమోదు చేశారు?

ఈ ఆర్థిక సంవత్సరం జూలై నాటికి 100 కేసులు నమోదు చేశారు. తద్వారా స్టాంపింగ్ ఫీజు రూపంలో రూ.22 లక్షల 28వేలు, కాంపౌండింగ్ ఫీజు కింద రూ.10 లక్షల53వేలు వసూలు చేశాం. తూనికలు, కొలతల్లో జరిగే అక్రమాలపై 9705370899 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.

● రాజమహేంద్రవరం అర్బన్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం రాజమహేంద్రవరం నగరంలో విద్యాసంస్థల బంద్, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బంద్ నేపథ్యంలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. చాలా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు. ఆగస్టు 10న విద్యాసంస్థల రాష్ట్రబంద్‌లో భాగంగా పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిపల్లి బస్టాండులో ధర్నా చేసి, మానవహారంగా ఏర్పడ్డారు. పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మూడేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం ఏ హామీని నెరవేర్చలేదన్నారు. రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రంలో 8 వేల స్కూళ్లను మూసివేశారన్నారు. గురుకులాల పేరుతో 3,656 సాంఘిక సంక్షేమహాస్టల్స్‌ను ఎత్తివేశారన్నారు. ఏపీ సెల్ఫ్‌పైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్-2017ను తీసుకొచ్చి విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారన్నారు. కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్యను అందించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి దాసోహం పలుకుతున్నాయన్నారు. జిల్లాలో గుర్తింపులేని పాఠశాలలు అనేకం నడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలేదన్నారు. జిల్లాలో ఉన్న హాస్టళ్లలో రోజుకు మెస్ ఛార్జీగా రూ.25 ప్రభుత్వం ఇస్తూ ఉందన్నారు. ఈ మొత్తం హాస్టల్ విద్యార్థులకు మూడుపూటలా సరిపోవడం లేదన్నారు. తక్షణమే మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. విద్యార్థుల సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు టౌన్ నాయకులు ఈ ప్రేమ్‌కుమార్, నరేష్, సత్య, కిట్టు, మణికంఠ, భరత్, కార్తీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజులోవ, అశోక్, సందీప్, వంశీ పాల్గొన్నారు.



కోటిపల్లి బస్టాండులో విద్యార్థులు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం



కోటిపల్లి బస్టాండులో విద్యార్థులు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి

రాజీవ్ సద్భావన యాత్రలో కర్ణాటక పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రకాశం

రాజమహేంద్రవరం సిటీ: దేశంలో ఉగ్రవాదాన్ని తరిమికొట్టి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కర్ణాటక పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ ప్రకాశం అన్నారు. శ్రీపెరంబదూర్ నుంచి ఉగ్రవాదం నశించాలనే నినాదంతో ప్రారంభమైన రాజీవ్ సద్భావన యాత్ర గురువారం రాజమహేంద్రవరం చేరుకుంది. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్‌వీ శ్రీనివాస్, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, పీసీసీ కార్యదర్శులు దాసి వెంకట్రావు, అంకం గోపి ఈ సద్భావన యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనం రోటరీ హాల్ వద్ద ఎస్ఎస్ ప్రకాశం మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ మరణించిన శ్రీపెరంబదూర్ నుంచి ఢిల్లీలోని ఆయన సమాధి వరకు ప్రతి ఏడాది రాజీవ్ సద్భావన యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 20న రాజీవ్‌గాంధీ జయంతి నాటికి ఈ యాత్ర ఢిల్లీ చేరుకుంటుందన్నారు. దేశంలో ఉగ్రవాదం నశించాలని శాంతి నెలకొల్పాలని నినదిస్తూ యాత్ర సాగిస్తున్నామని చెప్పారు. ఈ యాత్రలో తమిళనాడుకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు దుర్రై ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్లా షరీఫ్, గోలి రవి, మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై కేసులు

దేవీచౌక్: రాజమహేంద్రవరం, అమలాపురం, రామచంద్రపురం, జగ్గంపేట డివిజన్లలో గురువారం విస్తృతంగా దాడులు జరిపామని ట్రాన్స్‌కో ఎస్ఈ వైఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. ఈదాడుల్లో 1049 సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యం చేస్తున్న 14మంది అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న 44మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

పురుగులమందు తాగి యువతి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: బొమ్మూరు మురళీకొండకు చెందిన ఒక యువతి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. బొమ్మూరు పోలీసుల కథనం ప్రకారం.. ఒక యువతి, అదే ప్రాంతానికి చెందిన రాము అనే యువకుడు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఆ యువకుడికి హార్లిక్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగం రావడంతో ఆ యువతిని పెళ్లి చేసుకునేందుకు నిరాకరించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆమె పురుగులమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే బాధితురాలి తల్లి హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించింది. ఈ మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి సోదరుడు ఈఘటనతో రాజేష్‌పై కోపంతో రాము అక్కపై దాడి చేశాడు. ఆమె కూడా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు కార్మికులకు విద్యుత్‌షాక్

రాజమహేంద్రవరం సిటీ: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు విద్యుత్‌షాక్‌తో తీవ్రంగా గాయపడ్డారు. కోరుకొండ మండలం నిడిగట్లకు చెందిన కె.ప్రభుదాస్ అనే తాపీమేస్త్రి గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామపరిధిలోని మిల్లట్రీకాలనీలో ఒక భవన నిర్మాణం పనిలో ఉండగా విద్యుత్ హైటెన్షన్ వైరు తగిలి షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. 60శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారు. కాకినాడ పండూరుకు చెందిన కర్రి అజయ్ అనే తాపీమేస్త్రి స్థానిక భాస్కర్‌నగర్‌లో ఒక ఇంట్లో నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టింది. దీంతో గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 30శాతం కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

మూలగొయ్యిలో గుర్తు తెలియని యువకుడి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలోని మూలగొయ్యిలో ఒక ప్రైవేటు క్లినిక్ సమీపంలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందినట్లు తెలిసింది. 24నుంచి 28ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గుర్తు తెలియని యువకుడు రోడ్డుపై నడిచి వెళ్తూ మూలగొయ్యి వద్ద నున్న ప్రైవేట్ క్లినిక్ సమీపంలో కుప్పకూలాడు. అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. అతడి మృతదేహం ఇటు ప్రభుత్వాస్పత్రికి చేరలేదు. అటు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఎటువంటి సమాచారం లేదు. బంధువులే తీసుకువెళ్లిపోయి ఉంటారని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మృతుడు ఎవరనేది తెలియలేదు.

13న ఎస్ఆర్ పృథ్వీ పుస్తకం ఆవిష్కరించనున్న యార్లగడ్డ

రాజమహేంద్రవరం అర్బన్: ప్రముఖ రచయిత, స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్‌క్లాస్ రైల్వే మేజిస్ట్రేట్ ఎస్ఆర్ పృథ్వీ వ్యాఖ్యానం రాసిన 'సరస్వతీ నారద విలాపం' అనే పుస్తకాన్ని పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈనెల 13న మధ్యాహ్నం మూడుగంటలకు ఆవిష్కరిస్తారని కన్యాశ్రయ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు గండి శకుంతలాదేవి తెలిపారు. మధురపూడి విమానాశ్రయం ఎదుటనున్న కన్యాశ్రయ్ ఫౌండేషన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ ఆత్మీయ అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కందుకూరి వీరేశలింగం రాసిన సరస్వతీ నారద విలాపము అనే ఈ పుస్తకాన్ని సీపీ బ్రౌను మందిరం నిర్వాహకుడు సన్నిధానం నరసింహశర్మకు ఎస్ ఆర్.పృథ్వీ అంకితమిస్తారని తెలిపారు. సాహిత్యాభిమానులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

జియోన్ అంధుల పాఠశాల నిర్వాహకురాలి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో మూడు దశాబ్దాలుగా చెవిటి, మూగ, మానసిక వికలాంగులను అక్కున చేర్చుకున్న జాయమ్మగా పేరు గాంచిన జియోన్ అంధుల పాఠశాల నిర్వాహకురాలు ఎస్తేరు రాణి(56) ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె తండ్రి స్థాపించిన జియోన్ అనాథ బాలల అంధుల పాఠశాల బాధ్యతలను తన తండ్రి మరణించాక నిర్వర్తిస్తూ 30 ఏళ్లుగా వందలాది మంది దివ్యాంగులను అక్కున చేర్చుకుని చదివించి ఉన్నతులుగా చేశారు. ఇక్కడ చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగిన వారికి వివాహాలు కూడా చేసి మంచి భవిష్యత్‌ను ఇచ్చారు. గురువారం ఊపిరి ఆడక అస్వస్థతకు గురైన ఎస్తేరురాణిని పాఠశాల సిబ్బంది హుటాహుటిన హాస్పటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మృతి చెందారు. ఆ పాఠశాల పెద్దదిక్కు మృతి చెందడంతో అంధ, మూగ విద్యార్థుల రోదనలు పలువురిని కలచివేశాయి. సమాచారం తెలుసుకున్న మేయర్ పంతం రజనీశేషసాయి, వైసీపీ ఫ్లోర్‌లీడర్ షర్మిలారెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుబ్బల రాంబాబు, మాజీ కార్పొరేటర్ బూరా రమేష్‌ప్రసాద్, కేశవబట్ల శ్రీనివాస్, చినబాబు రాణి పార్థివదేహానికి నివాళులర్పించారు.



ఎస్తేరు రాణి

రైతు బజార్లలో కూరగాయల ధరలు

10-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	24-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	24-00
దొమ్మేరు వంకాయలు	30-00
పచ్చిమిర్చి	32-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	17-00
క్యారెట్	28-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	18-00
ఆనపకాయ	10-00
పొట్లకాయ	11-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	70-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	24-00
పెండలం	--
కంద	22-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	26-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	44-00
బీన్స్ గింజలు	40-00
బొబ్బర్లు	28-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	52-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

85శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలను మోసం చేస్తున్నారు

రాజమహేంద్రవరం సిటీ: దేశంలో ప్రజావ్యతిరేక సిద్ధాంతాలు, కుట్రలు చేస్తూ 85శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలను పాలకులు మోసం చేస్తున్నారని మూల్ నివాసీ సంఘ్ కేంద్ర కమిటీ సభ్యులు నయనాల కృష్ణారావు అన్నారు. వై.జంక్షన్ వెంకీడిలైట్‌లో ప్రపంచ మూల్ నివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. మూల్‌నివాసీ ప్రజలను వివిధ దేశాల్లో వివిధ రకాలుగా అణచివేసి ఆధిపత్య జాతులు అధికారాన్ని చెలాయిస్తున్నాయన్నారు. వెనుకబడిన ప్రజల హక్కులను పరిరక్షించడానికి మూల్ నివాసీ పనిచేస్తుందన్నారు. సమావేశంలో కె.తిలక్‌కుమార్, డాక్టర్ గుబ్బల రాంబాబు, గన్నియ్య, వాత్సవ తదితరులు మాట్లాడారు.

మా కుటుంబ సభ్యుడిని కోల్పోయాం

ఆయన డివిజన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
కుటుంబానికి సహాయం అందించాలి
కార్పొరేటర్ పల్లి సంతాప సభలో ప్రజాప్రతినిధులు


సంతాప సభలో మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు, కమిషనర్


హాజరైన కార్పొరేటర్లు, అధికారులు

రాజమహేంద్రవరం సిటీ: సౌమ్యుడు, నలుగురితో మంచిగా ఉండే వ్యక్తి. 26వ డివిజన్ కార్పొరేటర్ పల్లి శ్రీనివాసరావు అకాల మృతి తమ కుటుంబ సభ్యుడిని కోల్పోయినంతగా కలచివేసిందని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పాలక మండలి ఆవేదన వ్యక్తం చేసింది. కార్పొరేటర్ పల్లి శ్రీనివాస్ సంతాపసభ నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో గురువారం జరిగింది. దీనికి మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, గుడా చైర్మన్ గన్నికృష్ణ, కమిషనర్ విజయరామరాజు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, టీడీపీ ఫ్లోర్ లీడర్ వర్రే శ్రీనివాసరావు, వైసీపీ ఫ్లోర్ లీడర్ షర్మిలారెడ్డి, టీడీపీ, వైసీపీ, బీజేపీ, స్వతంత్ర కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పల్లి శ్రీనివాస్ తనకు 2014 నుంచి పరిచయమని, కార్పొరేటర్ కాకముందు నుంచి కూడా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారని, ఆయనను కోల్పోవడం కుటుంబ సభ్యుడిని పోగొట్టుకున్నంత బాధగా ఉందన్నారు. 26వ డివిజన్‌లో మీసేవపైన కమ్యూనిటీ హాల్ నిర్మించాలని పల్లి శ్రీను కోరారని, అందువల్ల కమ్యూనిటీ హాల్‌ని నిర్మించి దానికి ఆయన పేరును పెట్టాలని మేయర్ అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన వ్యక్తి పల్లి శ్రీనివాస్ అని, ఆయన మరణం తీరని లోటన్నారు. గుడా చైర్మన్ గన్నికృష్ణ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పల్లి శ్రీను కష్టపడి పని చేశారని, ఆయన మరణం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని, కార్పొరేషన్ పరంగా సహకరించాలని సూచించారు. కమిషనర్ విజయరామరాజు మాట్లాడుతూ పల్లి శ్రీను మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఆయన కోరిక మేరకు మీసేవా కేంద్రంపై కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, ఆయన కుమారుడికి సహకరిస్తామని చెప్పారు. కార్పొరేటర్లకు, కార్పొరేషన్ సిబ్బంది ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గతేడాది ఒక శానిటరీ ఇన్‌స్పెక్టర్ మరణించారని గుర్తుచేశారు. పాలకమండలి సభ్యులకు, ఉద్యోగులకు హెల్త్ చెకప్‌లు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, ఫ్లోర్ లీడర్‌లు వర్రే శ్రీనివాసరావు, షర్మిలారెడ్డి మాట్లాడారు. అనంతరం ఒక్కొక్క కార్పొరేటర్, ఉద్యోగులు మాట్లాడి పల్లి శ్రీను కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

చిత్రలేఖనం పోటీల్లో 'శ్రీ గౌతమీ' విద్యార్థి ప్రతిభ

రాజమహేంద్రవరం సిటీ: మినిస్ట్రీస్ ఆఫ్ పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ వారు ప్రతి ఏడాది ఆగస్టు 10న ప్రజల్లో బయో ఫ్యూయల్స్‌లో అవగాహన కల్పించేందుకు చేపట్టే కార్యక్రమంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో రాజమహేంద్రవరం శ్రీగౌతమీ స్మార్ట్ స్కూల్ విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచారని స్కూల్ కరస్పాండెంట్ సుంకర రవికుమార్ తెలిపారు. తమ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పి.శివసాహితి చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాల ప్రతిభను ఇనుమడింపచేశారన్నారు. ఈ సందర్భంగా ఎస్‌కేవీటీ వివేకవర్ధని హాల్‌లో నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ సభలో మేయర్ పంతం రజనీ శేషసాయి శివ సాహితి నగదు బహుమతి అందజేశారు. విద్యార్థి శివసాహితీని కరస్పాండెంట్ సుంకర రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

కాలుష్య నివారణకు..

ప్రత్యామ్నాయం జీవ ఇంధనం

మేయర్ రజనీ

దేవీచౌక్: శిలాజ ఇంధనంవల్ల పెరుగుతున్న కాలుష్యానికి ప్రత్యామ్నాయం జీవ ఇంధనమేనని మేయర్ పంతం రజనీ శేషసాయి అన్నారు. గురువారం ప్రపంచ జీవ ఇంధన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎస్‌కేవీటీ కళాశాలలో నేషనల్ యువ కోపరేటివ్ సొసైటీ, హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భవిష్యత్‌లో జీవ ఇంధనంపై ఎన్నో పరిశోధనలు జరగాల్సి ఉందని, ఇప్పటికే బయోగ్యాస్, సోలార్, విండ్ పవర్ వంటివి ప్రత్యామ్నాయంగా ఉన్నాయని అన్నారు. హెచ్‌పీసీఎల్ చీఫ్ మేనేజర్ రమేష్‌బాబు మాట్లాడుతూ దేశంలో 100 జిల్లాలో బయో ఇంధనంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి హెచ్‌పీసీఎల్ సహకారం అందిస్తుందని, బయో ఇంధనం ఉత్పత్తి పెంచడంవల్ల ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. ఎన్‌వైసీఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ మాట్లాడుతూ నగరంలో 20 పాఠశాలల్లో అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటడం, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు. పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ ద్వారా జీవ ఇంధనంపై జారీ చేసిన వీడియోను విద్యార్థులకు ప్రదర్శిస్తావన్నారు. ప్రొఫెసర్ ఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ వ్యర్థాల ద్వారా, మొక్కల ద్వారా జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేసే పద్ధతులపై ఆసక్తి పెంచుకుని దేశానికి ఉపయోగపడేలా తయారు కావాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే పాఠశాల, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న మేయర్

రెండో డివిజన్‌లో వినాయక చవితి రాట ముహూర్తం

దేవీచౌక్: స్థానిక 2వ డివిజన్‌లో శ్రీలక్ష్మీగణపతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వినాయక చవితి రాటముహూర్తం గురువారం ఉదయం 9గంటల22 నిమిషాలకు చేశారు. ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ పితాని లక్ష్మీకుమారి, టీడీపీ నాయకులు పితాని లక్ష్మీకుటుంబరావు, ఆదిరెడ్డి వాసు, రాఖీ ఎవెన్యూస్ అధినేత రామయ్య వేణు హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, బేరి మోహిత్, వాంబే కాలనీ కమిటీ, సత్తెమ్మ తల్లి దేవాలయ కమిటీ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక గోరక్షణపేటలో ఇటీవల మృతి చెందిన మరియదాసుకు చంద్రన్న బీమా సొమ్ము వచ్చింది. ఆ చెక్‌ను టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోరుమిల్లి విజయశేఖర్ బాధిత కుటుంబానికి అందజేశారు.

సెప్టెంబరులో బధిర రజతోత్సవం

దేవీచౌక్: జిల్లా బధిర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించే రజతోత్సవాన్ని అనివార్య కారణాలవల్ల సెప్టెంబరులో నిర్వహించడానికి నిర్ణయించామని సంఘ అధ్యక్షుడు ఎ.త్రిమూర్తులు తెలిపారు. ఈ విషయాన్ని దాతలు, బధిర సంఘం సభ్యులు గమనించాలని ఆయన కోరారు.

తెలుగు ఔన్నత్యాన్ని చాటిన శంకరంబాడి 104వ జయంతి

గోదావరి సిటీ: తెలుగు ఔన్నత్యాన్ని జాతీయస్థాయిలో విస్తరించిన మహనీయులు శ్రీ శంకరబాడి సుందరాచారి అని ప్రముఖ గాయకులు రాకా సంస్థ గోదావరి కల్చరల్ క్లబ్ ధవళేశ్వరం అధ్యక్షుడు జి.వి.రమణ అన్నారు. స్థానిక సి.వి.బ్రౌన్ మందిరంలో గురువారం రాత్రి బ్రౌన్ మందిర నిర్వాహకులు సన్నిధానం శాస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జి.వి.రమణ మాట్లాడుతూ జాతి గర్వించదగ్గ మహనీయులను ప్రభుత్వాలు సముచిత రీతిలో స్మరించలేని దుర్దినాలు నడుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. శంకరంబాడి సుందరాచార్యులు చిత్రపటాన్ని వేసిన చిత్రపట ఆవిష్కరణ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ చేయించడం సదరు పటాన్ని ఆయనకు బహుమానంగా బహుకరించడం లాంటి అరుదైన సన్నివేశాన్ని సభకు గుర్తు చేశారు. ఈ సభలో మా తెలుగుతల్లికి మల్లెపూదండ బృంద గానం చేసి శంకరంబాడికి నివాళులర్పించారు. ప్రముఖ చిత్రకారుడు తాడోజు హరికృష్ణ, బ్రౌన్ మందిర నిర్వాహకులు సన్నిధానంశాస్త్రిలను ఘనంగా సత్కరించారు. కోరుకొండ గోపిచంద్, బి.వి.యస్.ఫణికుమార్, సాదేకృష్ణ, తాడోజి హరికృష్ణ, యన్.జి.కుమార్ పాల్గొనున్నారు.


శంకరం బాడికి నివాళులర్పిస్తున్న దృశ్యం


అభినందన సభలో మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

విద్యతోనే అభివృద్ధి

దేవీచౌక్: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఎస్‌సీఆర్‌పీ సొసైటీ ఏపీ ఎంప్లాయిస్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరి బాబూ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీ నుంచి హిందీభాషలో పీహెచ్‌డీలో గోల్డ్ మెడల్ సాధించిన కొత్తపల్లి సుమిత్రకు అసోషియేషన్ ఆధ్వర్యంలో అభినందన సమావేశం నిర్వహించారు. శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విషయంలో ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సదుపాయాలను అందిపుచ్చుకుని భవిష్యత్‌లో అభివృద్ధి చెందాలన్నారు. ఎలిపే శ్రీనివాస్, కొత్తపల్లి శాంతరావు, నాగమణి, డా.శ్రీదేవి, కోరుకండ చిరంజీవి, మద్దా రాజేష్, హాస్టల్ సంక్షేమ అధికారులు కళ్యాణ్, లోవలక్ష్మీ, కామేశ్వరి పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి: కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ: నగరపరిధిలో గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఉత్సవాలు చేసే ఆయా కమిటీలు పందిళ్ల వేసేటప్పుడు రహదారులను పాడుచేయకుండా నిర్వహించుకోవాలని, అనుమతి తప్పనిసరి అని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. కొత్తా దిరూపాయలు నిధులు ఖర్చుచేసి ప్రజలకోసం మౌలిక స దుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వినాయకచవితి ఉత్సవాలు చేసేటప్పుడు సీసీ రోడ్లు, తారురోడ్లపై గోతులు త వ్వడంవల్ల నష్టం జరుగుతుందని, అందువల్ల అనుమతి తీసుకోవాలని సూచించారు. రోడ్లపై పందిళ్ల వేయడంవల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవే వినియోగించాలన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



రికార్డులన్నీ ఆన్‌లైన్ చేస్తున్నాం

బోణం సాయిరాం, లీగల్ మెట్రాలజీ జిల్లా ఇన్‌స్పెక్టర్

ప్రశ్న: రికార్డులు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయిందా?

ప్రస్తుతం ఈ పని చురుగ్గా జరుగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన ఈ-ఆఫీస్‌లో భాగంగా తూనికలు, కొలతలశాఖ కార్యాలయంలోని రికార్డులన్నీ ఆన్‌లైన్ చేస్తున్నాం. దీంతోపాటు డే టు డే కార్యకలాపాలన్నీ కంప్యూటరీకరిస్తున్నాం. దీనివల్ల పాలనలో పారదర్శకత చోటుచేసుకుంటుంది. వారం, పదిరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది.

ప్రశ్న: అక్రమాలపై కేసులు నమోదుచేస్తున్నారా?

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఇటీవల దాడులు నిర్వహించాం. కూల్‌డ్రింక్స్ షాపుల్లో డ్రింకులు ఎంఆర్‌పీ కంటే రూ.ఐదు ఎక్కువకు విక్రయించడంతో మూడుషాపులపై కేసులు రాశాం. పెట్రోలు బంకులు, వేబ్రిడ్జిలు, షాపింగ్ మాల్స్, చికెన్, మటన్ షాపులపైనా దాడులు చేశాం. కోటిపల్లి బస్టాండు, రైల్వేస్టేషన్, ఐఎల్‌టీడీ జంక్షన్, దేవీచౌక్ ఏరియాల్లో ద్రాక్ష, ఇతర పండ్లు విక్రయించే పది షాపులపై కేసులు నమోదు చేసి తూకం మెషీన్లను సీజ్ చేశాం. ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తే కేసులు, జరిమానాలు తప్పవు.

ప్రశ్న: ఎన్ని కేసులు నమోదు చేశారు?

ఈ ఆర్థిక సంవత్సరం జూలై నాటికి 100 కేసులు నమోదు చేశారు. తద్వారా స్టాంపింగ్ ఫీజు రూపంలో రూ.22 లక్షల 28వేలు, కాంపౌండింగ్ ఫీజు కింద రూ.10 లక్షల53వేలు వసూలు చేశాం. తూనికలు, కొలతల్లో జరిగే అక్రమాలపై 9705370899 నెంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.

● రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం రాజమహేంద్రవరం నగరంలో విద్యాసంస్థల బంద్, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బంద్ నేపథ్యంలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. చాలా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు. ఆగస్టు 10న విద్యాసంస్థల రాష్ట్రబంద్‌లో భాగంగా పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిపల్లి బస్టాండులో ధర్నా చేసి, మానవహారంగా ఏర్పడ్డారు. పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మూడేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం ఏ హామీని నెరవేర్చలేదన్నారు. రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రంలో 8 వేల స్కూళ్లను మూసివేశారన్నారు. గురుకులాల పేరుతో 3,656 సాంఘిక సంక్షేమహాస్టల్స్‌ను ఎత్తివేశారన్నారు. ఏపీ సెల్ఫ్‌పైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్-2017ను తీసుకొచ్చి విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి దాసోహం పలుకుతున్నాయన్నారు. జిల్లాలో గుర్తింపులేని పాఠశాలలు అనేకం నడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పవన్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలేదన్నారు. జిల్లాలో ఉన్న హాస్టళ్లలో రోజుకు మెస్ చార్జీగా రూ.25 ప్రభుత్వం ఇస్తూ ఉందన్నారు. ఈ మొత్తం హాస్టల్ విద్యార్థులకు మూడుపూటలా సరిపోవడం లేదన్నారు. తక్షణమే మెస్ చార్జీలు పెంచాలని కోరారు. విద్యార్థుల సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు టౌన్ నాయకులు ఈ ప్రేమ్‌కుమార్, నరేష్, సత్య, కిట్టు, మణికంఠ, భరత్, కార్తీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజులోవ, అశోక్, సందీప్, వంశీ పాల్గొన్నారు.



కోటిపల్లి బస్టాండులో విద్యార్థులు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలి

రాజీవ్ సద్భావన యాత్రలో కర్ణాటక పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రకాశం



కోటిపల్లి బస్టాండులో విద్యార్థులు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ: దేశంలో ఉగ్రవాదాన్ని తరిమికొట్టి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కర్ణాటక పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ ప్రకాశం అన్నారు. శ్రీపెరంబదూర్ నుంచి ఉగ్రవాదం నశించాలనే నినాదంతో ప్రారంభమైన రాజీవ్ సద్భావన యాత్ర గురువారం రాజమహేంద్రవరం చేరుకుంది. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్వీ శ్రీనివాస్, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, పీసీసీ కార్యదర్శులు దాసి వెంకట్రావు, అంకం గోపి ఈ సద్భావన యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనం రోటరీ హాల్ వద్ద ఎస్ఎస్ ప్రకాశం మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ మరణించిన శ్రీపెరంబదూర్ నుంచి ఢిల్లీలోని ఆయన సమాధి వరకు ప్రతి ఏడాది రాజీవ్ సద్భావన యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 20న రాజీవ్‌గాంధీ జయంతి నాటికి ఈ యాత్ర ఢిల్లీ చేరుకుంటుందన్నారు. దేశంలో ఉగ్రవాదం నశించాలని శాంతి నెలకొల్పాలని నినదిస్తూ యాత్ర సాగిస్తున్నామని చెప్పారు. ఈ యాత్రలో తమిళనాడుకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు దుర్గై ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్లా షరీఫ్, గోలి రవి, మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై కేసులు

దేవీచౌక్: రాజమహేంద్రవరం, అమలాపురం, రామచంద్రపురం, జగ్గంపేట డివిజన్లలో గురువారం విస్తృతంగా దాడులు జరిపామని ట్రాన్స్‌కో ఎస్ఈ వైఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. ఈదాడుల్లో 1049 సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యం చేస్తున్న 14మంది అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న 44మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

పురుగులమందు తాగి యువతి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం సిటీ: బొమ్మూరు మురళీకొండకు చెందిన ఒక యువతి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. బొమ్మూరు పోలీసుల కథనం ప్రకారం.. ఒక యువతి, అదే ప్రాంతానికి చెందిన రాము అనే యువకుడు కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఆ యువకుడికి హార్లిక్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగం రావడంతో ఆ యువతిని పెళ్లి చేసుకునేందుకు నిరాకరించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆమె పురుగులమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే బాధితురాలి తల్లి హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించింది. ఈ మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి సోదరుడు ఈఘటనతో రాజేష్‌పై కోపంతో రాము అక్కపై దాడి చేశాడు. ఆమె కూడా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు కార్మికులకు విద్యుత్‌షాక్

రాజమహేంద్రవరం సిటీ: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు విద్యుత్‌షాక్‌తో తీవ్రంగా గాయపడ్డారు. కోరుకొండ మండలం నిడిగట్లకు చెందిన కె.ప్రభుదాస్ అనే తాపీమేస్త్రి గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామపరిధిలోని మిలట్రీకాలనీలో ఒక భవన నిర్మాణం పనిలో ఉండగా విద్యుత్ హైటెన్షన్ వైరు తగిలి షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. 60శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారు. కాకినాడ పండూరుకు చెందిన కర్రి అజయ్ అనే తాపీమేస్త్రి స్థానిక భాస్కర్‌నగర్‌లో ఒక ఇంట్లో నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టింది. దీంతో గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. 30శాతం కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

మూలగొయ్యిలో గుర్తు తెలియని యువకుడి మృతి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలోని మూలగొయ్యిలో ఒక ప్రైవేటు క్లినిక్ సమీపంలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందినట్లు తెలిసింది. 24నుంచి 28ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గుర్తు తెలియని యువకుడు రోడ్డుపై నడిచి వెళ్తూ మూలగొయ్యి వద్ద నున్న ప్రైవేట్ క్లినిక్ సమీపంలో కుప్పకూలాడు. అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. అతడి మృతదేహం ఇటు ప్రభుత్వాస్పత్రికి చేరలేదు. అటు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఎటువంటి సమాచారం లేదు. బంధువులే తీసుకువెళ్లిపోయి ఉంటారని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మృతుడు ఎవరనేది తెలియలేదు.

13న ఎస్ఆర్ పృథ్వీ పుస్తకం ఆవిష్కరించనున్న యార్లగడ్డ

రాజమహేంద్రవరం అర్బన్: ప్రముఖ రచయిత, స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్‌క్లాస్ రైల్వే మెజిస్ట్రేట్ ఎస్ఆర్ పృథ్వీ వ్యాఖ్యానం రాసిన 'సరస్వతీ నారద విలాపం' అనే పుస్తకాన్ని పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈనెల 13న మధ్యాహ్నం మూడుగంటలకు ఆవిష్కరిస్తారని కన్యాశ్రయ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు గండి శకుంతలాదేవి తెలిపారు. మధురపూడి విమానాశ్రయం ఎదుటనున్న కన్యాశ్రయ్ ఫౌండేషన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గుడా చైర్మన్ గన్నికృష్ణ ఆత్మీయ అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కందుకూరి వీరేశలింగం రాసిన సరస్వతీ నారద విలాపము అనే ఈ పుస్తకాన్ని సీపీ బ్రౌను మందిరం నిర్వాహకుడు సన్నిధానం నరసింహశర్మకు ఎస్ ఆర్.పృథ్వీ అంకితమిస్తారని తెలిపారు. సాహిత్యాభిమానులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

జియోన్ అంధుల పాఠశాల నిర్వాహకురాలి మృతి



ఎస్తేరు రాణి

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో మూడు దశాబ్దాలుగా చెవిటి, మూగ, మానసిక వికలాంగులను అక్కున చేర్చుకున్న జాయమ్మగా పేరుగాంచిన జియోన్ అంధుల పాఠశాల నిర్వాహకురాలు ఎస్తేరు రాణి(56) ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె తండ్రి స్థాపించిన జియోన్ అనాథ బాలల అంధుల పాఠశాల బాధ్యతలను తన తండ్రి మరణించాక నిర్వర్తిస్తూ 30 ఏళ్లుగా వందలాది మంది దివ్యాంగులను అక్కున చేర్చుకుని చదివించి ఉన్నతులుగా చేశారు. ఇక్కడ చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగిన వారికి వివాహాలు కూడా చేసి మంచి భవిష్యత్‌ను ఇచ్చారు. గురువారం ఊపిరి ఆడక అస్వస్థతకు గురైన ఎస్తేరురాణిని పాఠశాల సిబ్బంది హుటాహుటిన హాస్పటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించి ఆమె మృతి చెందారు. ఆ పాఠశాల పెద్దదిక్కు మృతి చెందడంతో అంధ, మూగ విద్యార్థుల రోదనలు పలువురిని కలచివేశాయి. సమాచారం తెలుసుకున్న మేయర్ పంతం రజనీశేషసాయి, వైసీపీ ఫ్లోర్‌లీడర్ షర్మిలారెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుబ్బల రాంబాబు, మాజీ కార్పొరేటర్ బూరా రమేష్‌ప్రసాద్, కేశవబట్ల శ్రీనివాస్, చినబాబు రాణి పార్థివదేహానికి నివాళులర్పించారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

10-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	24-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	24-00
దొమ్మేరు వంకాయలు	30-00
పచ్చిమిర్చి	32-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	17-00
క్యారెట్	28-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	18-00
అనపకాయ	10-00
పొట్లకాయి	11-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	70-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	24-00
పెండలం	--
కంద	22-00
మునక్కాడ	5-00
బీట్‌రూట్	26-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	44-00
బీన్స్ గింజలు	40-00
బొబ్బర్లు	28-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	52-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఆంధ్రజ్యోతి
రాజోలు
5
శుక్రవారం 11/ 8/ 2017
రాజోలు । మలికిపురం । సఖినేటిపల్లి । అంతర్వేది

చంద్రన్న బీమా సొమ్ము పంపిణీ

అంతర్వేది: మోరిపోడు గ్రామానికి చెందిన కుంపట్ల గాంధీ చనిపోవడంతో ఆయన కుమార్తె పావనికి చింతా వెంకటరమణికి చంద్రన్న బీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 వేలు నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీమా మిత్ర తరపున కొండా నాగసత్యవతి, ముత్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీమా మిత్రులు మాట్లాడుతూ పథకం లబ్ధిదారులకు తక్షణమే సొమ్ము అందిస్తున్నామన్నారు.

'చింతలమోరి'కి నవంబర్ 1న ట్రైల్ రన్

ఏపీఎస్ఐడీసీ ఈఈ నరసింహారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఈఈ నరసింహారావు

మలికిపురం: చింతలమోరి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి నవంబరు 1న ట్రైల్‌రన్ నిర్వహించి రైతులకు అందుబాటులోకి తెస్తామని ఏపీఎస్ఐడీసీ ఈఈ టీఎల్ నరసింహారావు చెప్పారు. శంకరగుప్తంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.30 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. లక్కవరం నుంచి ప్రత్యేక లైన్ ద్వారా 16 గంటల విద్యుత్ సరఫరాతో రైతులకు నీరందిస్తామన్నారు. విద్యుత్ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని, రైతుల కమిటీ ఆధ్వర్యంలోనే ఎత్తిపోతల పథకం నిర్వహణ జరుగుతుందన్నారు. ఎస్సీ సొసైటీ భూములకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరందించడం ద్వారా నాలుగు వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. పనుల నిర్వహణకు ఈ ప్రాంత రైతులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. సమావేశంలో సర్పంచ్ వీబీఎస్ గోపాలరావు, ఎంపీటీసీ సభ్యుడు ఆచంట నరసింహమూర్తి, రాపాక ఆనందకుమార్, అడబాల యుగంధర్, దొడ్డా వెంకటపతి, డీఈ కేవీ భాస్కరరెడ్డి, ఏఈ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నిధుల వినియోగంపై రికార్డుల పరిశీలన

చింతలమోరి పంచాయతీలో 13, 14వ ఆర్థిక సంఘం నిధులు వినియోగంపై జిల్లా జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి, డీపీవో సీవీఎస్‌జీ కుమార్ గురువారం రికార్డులు పరిశీలించారు. ఆర్థిక సంఘం నిధులను పైపులైన్ పనులకే వినియోగించారా లేదా అనే అంశంపై విచారణ చేసినట్టు తెలిపారు. 13, 14 ఆర్థిక సంఘం నిధులు విద్యుత్, రోడ్లు, తాగునీరు తదితర అంశాలకు ఏ ప్రాతిపదికన వినియోగించారనే దానిపై తీర్మానాలను, ఇతర రికార్డులను పరిశీలించారు. డీఎల్‌పీవో యజ్ఞనారాయణ, ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్, ఈవోపీఆర్డీ బాబ్జీరాజు, కార్యదర్శి ఏవీ సుబ్బారావు, సర్పంచ్ కె.విజయమోహన్ ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జేసీ, డీపీవో

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం: అభివృద్ధి పనులకు సంబంధించి అందరూ ఏకతాటిపై నడిచిన నాడే అభివృద్ధి సాధ్యమని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మలికిపురం ఎంపీటీసీ సభ్యురాలు వి.గంగాభవాని అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కొన్నిచోట్ల డంపింగ్‌యార్డు సమస్యలు ఉన్నాయని, వాటి నిర్మాణానికి గ్రామస్థులు సహకరించాలన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. వాటివల్ల ఎటువంటి ఇబ్బందులు లేవనే విషయాన్ని గ్రహించి డంపింగ్ యార్డుల నిర్మాణానికి అందరూ ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే పలుచోట్ల డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటుచేశామని చెప్పారు. జిల్లాలో గృహాల నిర్మాణంలో రాజోలు నియోజకవర్గం ముందంజలో ఉందని అదే విధంగా అన్ని రంగాల్లోను ముందుకు రావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కార్యక్రమాల పట్ల సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు సమన్వయంతో ముందుకెళ్లాలని, ఒకరికొకరు తమ గౌరవాలకు భంగం వాటిల్లకుండా ముందుకెళ్లాలన్నారు. సమావేశంలో పలువురు సభ్యులు విద్యుత్ సమస్యలపై ప్రస్తావించగా ఏఈ చంద్రశేఖర్ సమాధానమిస్తూ పనులన్నీ త్వరలో పూర్తిచేస్తామన్నారు. ఎంపీపీ గంగాభవానీ మాట్లాడుతూ మండలాన్ని ప్రగతిపథంలో నడిపించడానికి అధికారులంతా సహకరించాలన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు భూదేవి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రాపాక అరుణకుమారి, ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ వై.రామకుమారి, సీడీపీవో విమల పాల్గొన్నారు.

టీడీపీ మరింత బలోపేతమయ్యేలా బూత్ కమిటీ సభ్యులు పాటుపడాలి

ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం: బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేసి టీడీపీ విజయంలో ప్రధానపాత్ర పోషించాలని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఉయ్యూరివారిమెరకలో ఆకుల భాస్కరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, గతంలో ఎన్నడూజరగని రీతిలో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే అన్నారు. పార్టీ పటిష్టతకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పప్పుల లక్ష్మీసరస్వతి, డీసీ ఓగూరి విజయకుమార్, సర్పంచ్ చొప్పల విజయకుమారి, చొప్పల శశికుమార్, గుబ్బల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు చెల్లుబోయిన నాగబాబు, చెల్లుబోయిన జయసూర్యబాబు, తాడి సత్యనారాయణ, పితాని సత్యనారాయణ, మట్టా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యారావు

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం

రాజోలు: ఒక టీకాతో చిన్నారులను రెండు ప్రాణాంతక వ్యాధుల నుంచి దూరం చేయవచ్చునని రాజోలు ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ అన్నారు. రాజోలు జిల్లా ప్రజాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో తాటిపాక పీహెచ్‌సీ డాక్టర్ కేఎస్‌వీ రవికుమార్ బాలికలకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాంతకమైన రుబెల్లా, తట్టు వ్యాధుల నివారణకు ఎంఆర్ టీకా ఉపయోగపడుతుందన్నారు.

ప్రతిఒక్కరూ తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు బీవీవీ భద్రం, తాటిపాక పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ



వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

అంతర్వేది: టేకిశెట్టిపాలెంలో విజేత కాన్వెంట్ స్కూలులో సర్పంచ్ గెడ్డం పేర్రాజు అధ్యక్షతన విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్లు అందించారు. అదే విధంగా అప్పనరాముని లంకలో సర్పంచ్ బర్రే శ్రీను ఆధ్వర్యంలో రుబెల్లా వ్యాక్సిన్స్ వేశారు. కార్యక్రమంలో డాక్టర్ వసంతభూషణ్, ఎంపీటీసీ సి.విస్సా, దుర్గ, స్కూల్ కరస్పాండెంట్ దివ్వి నాయుడు, ఏఎన్ఎం, కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ పతాకావిష్కరణ



అభివాదం చేస్తున్న ఉపాధ్యాయులు

అంతర్వేది: యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సఖినేటిపల్లి గీతామందిర్ సెంటర్‌లో విశ్రాంత ఉద్యోగులు ఆర్.రామరాజు, సీనియర్ యూటీఎఫ్ నాయకులు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా యూటీఎఫ్ నాయకుడు నల్లి విశ్వనాథ్ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారానే అనేక విజయాలు సాధించామన్నారు. యూటీఎఫ్ నాయకులంతా ఐక్యతతో ఉండి ఉద్యోగుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు కె.గోపాలయ్య, బి.జగదీష్‌కుమార్, బి.సూర్యచంద్రరావు, ఎన్.శామ్యూల్‌రాజు, రామసత్యనారాయణ, జాన్‌డేవిడ్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

రాజోలు: ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రావులపాలెం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు. రాజోలు జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ, సర్పంచ్ మట్టా కృష్ణకుమారి, మట్టా ఏడుకొండలు, విద్యాకమిటీ చైర్మన్ పామర్తి రమణ, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

18న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఆయా బ్యాంకుల్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో గొల్లమందల వరప్రసాద్‌బాబు తెలిపారు. కార్పొరేషన్ రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అంతర్వేదిపాలెం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఆగస్టు 18న జరిగే ఇంటర్వ్యూలో పాల్గొనాలని కోరారు.

ఆధార్‌కార్డు ఆధారంగా ఎంఆర్ వ్యాక్సిన్

అమలాపురంరూరల్: 15 ఏళ్లలోపు వారంతా మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలని బండారులంక పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్‌కే ముంతాజ్ సూచించారు. విద్యార్థుల ఆధార్‌కార్డులు ఆధారంగా ప్రతి విద్యార్థికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. బండారులంక ఊటుకూరి వారివీధిలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పీవీ నారాయణ రావు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జగన్ దిష్టిబొమ్మ దహనం

అంతర్వేది: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వైఎస్ జగన్ దిష్టిబొమ్మను గురువారం సాయంత్రం దహనం చేశారు. సఖినేటిపల్లి సెంటర్‌లో మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పడాల సుంకర్, రామకోటి, ఎంపీటీసీ సభ్యుడు జిల్లెళ్ల ప్రసాద్, పప్పుల రమేష్, కొండా కిశోర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



• సినిమా గైడ్


మలికిపురం:

వెంకటనారాయణ	లై
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయజానకినాయక
సత్యజ్యోతి	గౌతమ్‌నంద

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు



విద్యార్థులకు అందిస్తున్న ఎమ్మార్ వ్యాక్సిన్ ధ్రువపత్రం

తొండంగిరూరల్: భారత ప్రభుత్వం పెద్దఎత్తున అమలు చేస్తున్న ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమంలో టీకాలు వేయిం చుకున్న విద్యార్థులకు ప్రత్యే కంగా ధ్రువపత్రాలను అందిస్తు న్నారు. ఒకవైపు భారత ప్రభుత్వచిహ్నం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాల మధ్య తట్టు రుబెల్లా టీకా కార్యక్రమ ధ్రువపత్రం అంటూ ఆకర్షణీ యంగా ధ్రువపత్రాన్ని ముద్రిం చారు. ఇరువైపుల స్కూల్ యూనిఫారంలో ఉన్న విద్యార్థుల చిత్రాలను రూపొందించారు. టీకా వేయించుకున్న విద్యార్థి పేరు, వయస్సు నమోదు చేసి మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమంలో భాగంగా వ్యాక్సిన్ వేయిం చుకున్నారని తేది, స్థలంతో ధ్రువీకరణ నమూనాను ముద్రించారు. మిజిల్స్‌ను తరిమి కొట్టాలని రుబెల్లాను అరికట్టాలని మన దేశం తీర్మానించిందన్న ట్యాగ్‌లైన్ ఏర్పరిచారు. దిగువున యూనిషఫ్, ప్రపంచ ఆరోగ్యసంస్థ, లైన్స్‌క్లబ్ తదితర సంస్థల పేర్లను లోగోలతో సహ ముద్రించారు. ధృవపత్రానికి అనుబంధంగా విడదీసేందుకు వీలుగా ఆరోగ్యకార్యకర్త రికార్డు పేరున మరో భాగాన్ని ఏర్పరిచారు. దీనిలో విద్యార్థి పేరు వయస్సు టీకా వేసిన తేది మొబైల్ నంబరు, స్థలం తదితర వివరాలను పూర్తిచేసి ఆరోగ్యకార్యకర్తల వద్ద భద్రపర్చవలసి ఉంటుంది. ఆధార్‌కార్డు మాదిరి ఆకర్షణీయంగా కలర్‌లో ముద్రించిన ఈ కార్డులను విద్యార్థులు ఆసక్తిగా స్వీకరిస్తున్నారు.

భూములిచ్చేందుకు రైతులు సానుకూలం



సీతయ్యపేటలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో విశ్వేశ్వరరావు

తునిరూరల్: పారిశ్రామికవాడ భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. వి.కొత్తూరు శివారు సీతయ్యపేట గ్రామాన్ని ఆనుకుని ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక వాడకు కేటాయించిన 34 ఎకారాలు భూములను ఇచ్చేందుకు గ్రామస్థులు సుముఖత చూపించకపోవడంతో గ్రామస్థులకు అధికారులమధ్య వివాదస్పదమైన భూసేకరణ సమస్య ఎట్టకేలకు తెరపడింది. ఆర్డీవో విశ్వేశ్వరరావు సంబంధిత రైతులతో సమావేశమైన ఆయన వారితో చర్చించారు. అదే ఊరును అనుకుని ఉన్న 34 ఎకరాల స్థలాన్ని విడిచి పక్కనే ఉన్న సూమారు 40 ఎకరాలు గల స్థలాన్ని పారిశ్రామిక వాడకు కేటాయించాలని కోరడంతో అధికారులు సానూకులాత వ్యక్తం చేశారు. దీంతో వివాదం సద్దుమనగడంతో తాహసీల్ధార్ సూర్యనారాయణ భూమిసర్వే నిర్వహించి సంబంధిత శాఖకు భుమిని అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.



గిరిజన ఆశ్రమపాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సినేషన్

తునిరూరల్: మండలంలో వి.కొత్తూరు గ్రామంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయరాలు రమాదేవి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా తట్టు రుబెల్లా టీకాలతో ప్రాణాంతక వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. ప్రభుత్వం ఉచితంగా వేస్తున్న ఈ టీకాలను విధ్యార్థులు సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ వ్యాక్సిన్ ఉపయోగాలపై పాఠశాల విధ్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేశామన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు వరలక్ష్మి ,రామలక్ష్మి సూపర్‌వైజర్ కె.పి.ఎస్. ప్రసాద్ తదితరులున్నారు.



కాలం చెల్లిన నీటి ప్యాకెట్లను తుప్పల్లో పారేసిన దృశ్యం



ప్యాకెట్ల దుర్వాసన కారణంగా బయట పడేసిన మరో కంపెనీ ప్యాకెట్లు

ప్యాకెట్లో నీరు.. బతుకు బేజారు..

సురక్షిత పద్ధతులు పాటించని ఉత్పత్తిదారులు

తొండంగి అర్బన్: ప్రస్తుతం దాహం వేసిందంటే వెంటనే పక్కనున్న పాన్‌షాపుకు పరుగెత్తుకెళ్ళే రోజులివి. అక్కడ వారిచ్చే తాగు నీటి ప్యాకెట్‌తో దాహం తీర్చుకుని హమ్మయ్య అని సేదదీరే కాలం. అంతే గానీ వారిచ్చే ప్యాకెటులో నాణ్యత ఎంతనేది పట్టించునే పరిస్థితి దాదాపు లేదు. దీన్ని ఎవరూ పట్టించుకుంటున్న దాఖలాలు కూడా కనబడటంలేదు. అసలు దీనిపై ప్రభుత్వ పర్యవేక్షణే లేదంటేనే అతిశయోక్తికాదు. తదుపరి ఏరోగమో, రొప్పో వచ్చాక తాగునీటి కలుషితం వల్లే వచ్చిందంటే ఎక్కడపడితే అక్కడ ఏనీరు పడితే ఆనీరు తాగి ఎంత తప్పుచేశామని విచారించడం అందరి వంతవుతోంది. మారిన జీవన ప్రమాణాల్లో మనిషి తాగునీటి కోసం ప్యాకేజ్ట్ అంటే శుద్ధి చేసి ప్యాక్ చేసిన నీరు తాగడం ఆనవాయితీగా మారింది. అది బాటిల్ వాటర్ కావచ్చు..లేదంటే ప్లాస్టిక్ సంచుల్లో ప్యాక్‌చేసిన నీరు కావచ్చు. దీంతో కొన్ని సంస్థలు మనిషి అవసరాలను సొమ్ము చేసుకునేందుకు నీటి వ్యాపారాన్ని పెద్ద లాభసాటి వ్యాపారంగా భావించి పనిచేస్తున్నాయి. ఇందులో పేరొందిన సంస్థలతోపాటు కొన్ని చిన్న సంస్థలూ ఉంటున్నాయి. వచ్చిన చిక్కల్లా నీటిని శుద్ధి చేస్తున్నారా? లేదా అసలు ప్యాకింగుకు వినియోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల నాణ్యత ఎంత అనే దానిపై ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడం. ఫలితంగా చాలా సంస్థలు అసలు శుద్ధి చేయకుండానే నీటిని విక్రయిస్తున్నాయి. ఇటువంటి నీటిని తాగితే డబ్బులిచ్చి రోగాలు కొని తెచ్చుకున్నట్లే. మరికొన్ని సంస్థలు కాలం చెల్లిన ప్యాకెట్లనే విక్రయిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఐఎస్‌ఐ మార్కు ఉన్న ప్యాకెట్లనే విక్రయించాలని నిబంధనలున్నా ఎవరూ పాటించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్యాకింగుకు నాణ్యతలేని సంచులు వాడుతున్నందున కొన్ని రోజులకే దుర్వాసన వస్తుండడంతో ఆయా కంపెనీలే స్వయంగా బయట పారేస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఎందో అర్ధం చేసుకోవచ్చు. నిత్యావసర వస్తువుల్లో ప్రధానమైన తాగునీటి ప్యాకెట్లపై ప్రభుత్వం పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవం



యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

తొండంగి అర్బన్: ప్రముఖ ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎక్కడికక్కడ యూటీఎఫ్ పతాకాలను ఆవిష్కరించి వందన సమర్పణ గావించారు. 44ఏళ్ళ యూనియన్ ప్రస్థానంలో ముఖ్య ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యావ్యవస్థ పటిష్టతకోసం పనిచేసేది యూటీఎఫ్ ఒక్కటేనన్నారు. నేడు ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలన్నీ యూటీఎఫ్ ఉద్యమాల ఫలితమేనన్నారు. నేడు ప్రభుత్వ రంగ విద్యాసంసంస్థలు ఇంత పటిష్టంగా పనిచేసేందుకు యూటీఎఫ్ చేసిన పోరాటాలే కారణమన్నారు. అదేవిధంగా బతకలేక బడిపంతులు సామెత నుంచి ఉపాధ్యాయ వృత్తిని అత్యంత గౌరవప్రదమైన వృత్తిగా మార్చి, సమాజంలో జరిగే మార్పు లకు మొదటిబీజం ఉపాధ్యాయల నుంచే మొదలయ్యే స్థితికి తీసుకు వచ్చిన ఘనత యూటీఎఫ్‌దేనన్నారు. సీనియర్ నేతలు ఏ. సత్యనారాయణ తాము పనిచేస్తున్నపాఠశాలల్లో పతాకాలను ఆవిష్కరించారు.

ఏ.కొత్తపల్లిలో వేడుకలు

తొండంగిరూరల్: యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఏ. కొత్తపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారంలో ఆది నుంచి యూటిఎఫ్ ఘన చరిత్ర ఉందన్నారు. ఎందరో నాయకులు సాధించిపెట్టిన హక్కులను కాపాడకోవలసి ఉందన్నారు. ఈసందర్భంగా సంఘ పతాకాన్ని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యూటీఎఫ్ నాయకులు చంటిబాబు, శివ, ఎ. సత్యనారాయణ, పాలచర్ల వెంకట గిరి, నేమాల చంటిబాబు, పి. సత్యారావు, మైలవరపు మూర్తి పాల్గొన్నారు.

దేవస్థానం పెన్షనర్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడికి ఘన సత్కారం



అన్నవరం: అన్నవరం దేవస్థానం పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడిగా ఉన్న ఈర్లు వరహాలను గురువారం ఘనంగా సత్కరించారు. ఆయన 85వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ ఈసత్కారం చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తూ ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని బెనిఫిట్లు సక్రమంగా అందేందుకు చేపడుతున్న ఆయన కృషిని కొనియాడారు.



శిక్షణకు తరలివెళ్లిన దేశం నేతలు

కోటనందూరు: టీడీపీ ప్రతిష్టాత్మకంగా తణుకులో చేపడుతున్న శిక్షణ తరగతులకు మండలం నుంచి 30మంది కార్యకర్తలు తరలివెళ్లారు. తణుకులో మూడు రోజులు పాటు నిర్వహించే శిక్షణకు మండల పార్టీ ఆధ్యక్షుడు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో కార్యకర్తలు బస్సులో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అంకంరెడ్డి రమేష్, చిమ్మనపూడి నరసింహరావు, వాసం బెన్నేశ్వరావు, సామినీడి కృష్ణార్జున్, పెనుముచ్చు నాగేశ్వరావు, కృష్ణ, షేక్ జానీ, రుత్తల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



ఆన్‌లైన్‌లో నీటి తీరువా చెల్లింపులు

బి. సూర్యనారాయణ, తహసీల్దార్
తుని

●ఆన్‌లైన్‌లో సాగునీటి తీరువా చెల్లింపునకు తీసుకుంటున్న చర్యలు ఏమి టి?

సాగునీటి తీరువ చెల్లింపులు ఆన్‌లైన్ ద్వారా చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఇందుకు అవసరమైన కసరత్తును చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం.

●అర్హులకు ఇళ్ల మంజూరుచేయడంలో తీసుకుంటున్న చర్యలేంటి?

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసి త్వరగతిన పూర్తి చేసే దశగా ప్రణాళిక సిద్ధం చేశాం. జిల్లా కలెక్టర్ అదేశాలనుగునంగా హౌసింగ్ సంబంధించి అధికారులతో ప్రత్యేక రివ్యూ నిర్వహిస్తున్నాం.

● రైతులకు కౌలుపట్టాలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలేంటి?

కౌలుపట్టాలు అమలుపై గ్రామాల్లో సభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాం. దరఖాస్తు చేసుకున్న రైతులకు నాలుగురోజుల్లో కౌలు పట్టాలు అందజేస్తున్నాం..

●తుని రూరల్

రోడ్లపై పశువులు

● ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు

తుని: పట్టణంలో పశువులను విచ్చవిలవిడిగా రోడ్లపైకి వదిలేస్తున్నారు. పగలు, రాత్రిళ్లు కూడా ప్రధాన రహదారులపై పశువులు నిత్యం తిరుగుతూనే ఉంటున్నాయి. పశువుల యజమానులు వాటిని కనీసం కట్టకపోవడంతో మార్కెట్‌లో కూడా విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. పగటిపూట వాహనాదారులు వాటిని తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రిళ్లు అయితే ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. యజమానుల ఇంటికి మాత్రం పాలిచ్చే సమయంలో వెళ్లి మేతకోసం పట్టణంపై వదిలిపెడుతున్నారు. ఒక్కోసారి పశువులు ఒకదానిపై మరొకటి పొట్లాటకు దిగి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పట్టించుకోవలసిన మున్సిపల్ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మెయిన్‌రోడ్డులో రాత్రిళ్లు తిరుగుతున్న పశువులు

నేడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు

తుని: స్థానిక పాతబజారు వీధిలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఏర్పాటు చేసినట్లు ఈవో పులి నారాయణమూర్తి తెలిపారు. మహిళలు ఉదయం ఆలయానికి చేరుకుని వ్రతాలకు హారుకావాలని సూచించారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

తుని: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేస్తునట్లు మున్సిపల్ ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ తెలిపారు. సాయంత్రం 4గంటలకు ఈసమావేశం నిర్వహిస్తారన్నారు. కౌన్సిలర్లు, అధికారులు హారుకావాలన్నారు.

ఎస్ఎఫ్ఐ బంద్ విజయవంతం



పట్టణంలో ర్యాలీ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

తుని: భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన బంద్ విజయవంతమయ్యింది. ఎస్ఎఫ్ఐ నిర్వహిం చిన బంద్‌కు మద్దతుగా పలు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈసం దర్భంగా ఎస్ఎఫ్ఐ తుని డివిజన్ కార్యదర్శి జి. రాము మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరలకను గుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ మూసివేసివేతను తక్షణం నిలిపివేయాలన్నారు. మాతృభాషలో విద్యా బోధన కొనసాగించి, జీవో నంబరు 14ను రద్దు చేయాలన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామన్నారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్నారన్నారు. అయితే ఇది అమలు చేయడంలో ప్రభుత్వం విఫల మయ్యిందన్నారు. విద్యా సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత ఉధృక్తం చేస్తారన్నారు. అనంతరం పట్టణంలో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. అలాగే స్థానిక గొల్ల అప్పారావు సెంటర్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నరసన వ్యక్తం చేశారు. ఆనంద్, ఎం. శివ, దుర్గారావు, వి. చక్రధర్, జి. లక్ష్మణ్, డి పృథ్వీరాజ్ ఌ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలంటూ విద్యార్థుల ధర్నా



బస్ స్టాండ్‌లో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

కోటనందూరు: మండల కేంద్రమైన కోటనందూరులో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు విద్యార్థులు గురువారం మండల రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లేని కారణంగా నర్శీపట్నం, తుని వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సివస్తుందని ప్రైవేటు కళాశాలలకు వెళ్లాలంటే పీజుల భారం మోయక తప్పడం లేదని ఈసంధర్భంగా విద్యార్థులు వాపోయారు. ఎన్నారైలు కార్పస్ ఫండ్ కట్టేందుకు భవనాలు నిర్మించేదుకు సిద్దంగా ఉన్నారని ప్రభుత్వం అనుమతి మంజూరి చేస్తే సరిపోతుందని విద్యార్థులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రూజ్‌వెల్డ్‌కు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు అల్లూరి లోకేశ్వర్, బాలరాజు, శేషు తదితరులు పాల్గొన్నారు.

నేడు రత్నగిరిపై ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అన్నవరం: అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో ఈఏడాది ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నేడు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి స్వామివారి నూతన కల్యాణ మండపం, నైరుతి, వాయువ్య మండపాల్లో వ్రత నిర్వాహణ చేపడుతున్న ఈవో జగన్నాధరావు తెలిపారు. సుమారు 4వేల మంది మహిళలు వ్రతాల్లో పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. దీనికి తగ్గట్లు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. వరలక్ష్మి వ్రతానికి హాజరయ్యే భక్తులు రెండు కొబ్బరికాయలు, ఆరు అరటిపళ్లు, నాలుగు గాజులు, విడిపువ్వులు పట్టుకుని వస్తే మిగిలిన పూజా సామాగ్రి దేవస్థానం అందజేస్తుందన్నారు.

'ఎమ్మార్ వ్యాక్సిన్‌తో రెండు రోగాలకు దూరం'



విద్యార్థులకు టీకాల ధ్రువపత్రం అందిస్తున్న దృశ్యం

తొండంగిరూరల్: ఎమ్మార్ వ్యాక్సిన్ ద్వారా రెండు రకాల రోగాలకు పిల్లలు దూరంగా ఉండవచ్చునని వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు. గురువారం వాకదారి పేట కేజీబీవీలో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సర్పంచ్ పేకేటి నాగమణి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ తట్టు, రూబెల్లా కారణంగా ఎంతో మంది చిన్నారులు మృత్యు వాత పడుతున్నారని దీన్ని తగ్గించేందుకు భారత్ ప్రభుత్వం టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. టీకా వేయించుకున్న ప్రతి ఒక్కరికి టీకా వేయించుకున్నట్లుగా ధ్రువపత్రం అందిస్తున్నామన్నారు. ఈసంద ర్భంగా టీకాలు వేయించుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి అమృతవాణి, వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో రూ.15వేలే అవకతవలు



కోటనందూరులో సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్న దృశ్యం

కోటనందూరు: కొద్ది రోజులుగా మండలంలో నిర్వహించిన సోషల్ ఆడిట్ ముగియడంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సభను నిర్వహిచారు. ఉపాధిహామీ అడిషినల్ పీడీ ఎన్ శ్యామల ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ గ్రామవారి నివేదికలను ప్రవేశపెట్టారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి సుమారు రూ.15వేల అవకతవకలు జరిగినట్లు గుర్తించి ఆమొత్తాన్ని సంబంధిత వ్యక్తుల నుంచి రికవరి చేయవలసిందిగా శ్యామల ఆదేశించారు. సుమారు రూ.9 కోట్లు విలువైన పనులు మండలంలో జరిగాయి. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి జే కేశవరావు, ఏపీడీ శ్రీనాధ్ స్వామి, ఎస్సార్పీ కే. మన్మధరావు, ఏపీవో సత్యనారాయణ, ఈసీ వీర్రాజు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తుని:

శ్రీరామ	డీజే
వీర్రాజు	లై
శ్రీనివాస	శ్రీనివాస

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	గౌతమనంద
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా



యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

తుని: యూటీఎఫ్ ఆవిర్భావదినోత్సవాన్ని పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కార్యదర్శి జి. అప్పలనాయుడు నేతృత్వంలో నిర్వహించారు. ముందుగా సీనియర్ ఉపాధ్యాయుడు ఎ. చెల్లారావుతో యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరణ చేయించారు. అనంతరం యూటీఎఫ్ జెండా గేయాన్ని ఆలపించారు. ఈసందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ సంఘ చరిత్రను, కార్యకలాపాలను అందరికీ వివరించారు. అనంతరం స్థానిక ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లలితమ్మ, రేవతి, నగిరేషు, అమ్మతల్లి, ప్రకాష్, కేవీ రమణ, బాపన్న, శ్రీధర్‌చ సత్తిబాబు, శర్మ, గిరి, వెంకటేశ్వరరావు, వీరబాబు, హీరాబాయి పాల్గొన్నారు.


శ్రీవిజయదుర్గా అమ్మవారు

నేడు విజయదుర్గాదేవికి ప్రత్యేక పూజలు

కడియం: దామిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శ్రీవిజయదుర్గా అమ్మవారి ఆలయ పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయకమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. ఉదయం గణపతి పూజ మొదలు అమ్మవారికి పసుపుకుంకుమ పూజలు, ప్రత్యేకపూజలు జరుగుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు. అనంతరం ఆలయకమిటీవద్ద భారీ అన్నసమారాధన జరుగుతుందని సభ్యులు తెలిపారు.

వేమగిరిలో అక్రమ ఇసుక నిల్వలు

● రెండు యూనిట్ల లారీ రూ.3500?

కడియం: వేమగిరి ఇసుకరీచ్‌లో ఇసుక కొనుగోలు చేయాలంటే వేలకు వేలు పోయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేమగిరి ఇసుకర్యాంపు నిర్వహణ తమకు తలనొప్పిగా మారిందని పలువురు ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేమగిరి రీచ్‌లో ఇసుక ధర అంతకంతకు ఆకాశానికి చేరడంతో చెంతనే రీచ్ ఉన్నా కడియం మండల ప్రజలకు ఇసుక కొనుగోలు భారంగా మారిందని చెప్పవచ్చు. వేమగిరిలో కొంతమంది ఇసుక నిల్వలు ఉంచుతున్నారన్న వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు వస్తున్నా అధికారులు మాత్రం ఇసు క నిల్వలు ఎక్కడా లేవంటూ ఒక్కమాటలో చెప్పడం విశేషం.

వేమగిరిలో మాత్రం ఎక్కడబడితే అక్కడ ఇసుకనిల్వలు లేక పోలేదు.అవసరం లేకున్నా ఇసుకరీచ్‌లో నుంచి ఇసుకను తెచ్చుకుని పలుచోట్ల నిల్వలు ఉంచుతున్నారు. రీచ్ పనిచేయని సమయంలో రెండుయూనిట్ల లారీ రూ.2,500 నుంచి రూ.3,500 వరకు విక్రయిస్తున్నారు. ఈ దందాలతో నిజంగా ఇసుక అవసరమైన గృహనిర్మాణదారులకు ఇసుకను రెండు యూనిట్లను రూ.3,500కు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గృహనిర్మాణదారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల వలన ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక ధరలు ఆంటకంగా మారింది. అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు వేలకు వేలు పోసి ఇసుకను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రావడంతో పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.

అభివృద్ధి పనులకు ఇసుక దొరకదు

వేమగిరిలో వందలాది లారీలు ఇసుక సరఫరా అయ్యే సామర్థ్యం కలిగిన రీచ్ ఉన్నా కడియం మండల అభివృద్ధి పనులకు మాత్రం ఇసుక దొరకని పరిస్థితి తలెత్తింది. లారీ యజమానులు వాదన మాత్రం మరోలా ఉంది. తమకు రోజుకు ఒక లారీ ఇసుకమాత్రం లభిస్తుందని లారీ డ్రైవర్ల జీతంతో లెక్కిస్తే రూ.3వేలకు ఇసుకను విక్రయించినా నష్టపోతున్నారని చెబుతున్నారు. వారివాదనలో నిజం కనిపిస్తున్నప్పటికీ అధికారులు స్థానిక అవసరాలను ప్రాధాన్యత ఇస్తూ మరో బాట ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ ఏ మాత్రం పట్టించుకోని పరిస్థితి తలెత్తుతుంది. ఈ వ్యవహారం తమకు తలనొప్పి తెస్తుందని మండల నాయకులు చెబుతున్నారు.

రీచ్‌లో పనిచేసే ఓ వ్యక్తికి అధికారుల అండదండలు ఉన్నాయని దీంతో సొమ్ములు దుర్వినియోగం అవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వేమగిరి ఇసుక ర్యాంపు వ్యవహారాన్ని చక్కదిద్దాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.


వేమగిరిలో దర్శనమిస్తున్న ఇసుక నిల్వలు



● మినీ ఇంటర్వ్యూ



ఉపాధ్యాయుల కొరత ఉంది

వై.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు, బొమ్మూరు

● ఉపాధ్యాయుల కొరత ఉందా?
ప్రస్తుతం హిందీ పండిట్ పోస్టు కొరత ఉంది. వారంరోజుల్లో భర్తీ చేస్తామని డీఈవో తెలిపారు.

●గత సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణత శాతం ఎంత ?
96శాతం ఉత్తీర్ణత సాధించాం. ఈ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత కోసం సెప్టెంబరు నెలనుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నాం.

● ఆటస్థలం ఉందా?
ఆట స్థలం పూర్తిస్థాయిలో ఉంది. స్థలం ఫిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఎన్ఆర్ఈజీఎస్ నిధులద్వారా ఆటస్థలం ఫిల్లింగ్ చేసేందుకు అనుమతులు వచ్చాయి.

●యూనిఫారమ్స్ విద్యార్థులకు అందజేశారా ?
ఇప్పటివరకు విద్యార్థులకు ఏకరూప దుస్తులు రాలేదు.

●రాజమహేంద్రవరం రూరల్

'ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలి'


వీరవరంలో టీకాలు వేస్తున్న దృశ్యం


కడియం: ఆరోగ్యవంతమైన సమాజం కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న రూబెల్లా తట్టుటీకాలు వేయించి చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సర్పంచ్ పడమటి భాగ్యవతి తెలిపారు. వీరవరం బీఎస్ఎన్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్‌లు వేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పడమటి పట్టాభి, ఉపసర్పంచ్ దొంతంశెట్టి చిన వీర్రాజు, వైద్యసిబ్బంది, పాఠశాల హెచ్ ఎం కె.జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగతా కుటుంబానికి గిరజాల పరామర్శ

కడియం: ఇటీవల కడియం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన జగతా రామయ్య కుటుంబాన్ని గురువారం వైసీపీ రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ గిరజాలబాబు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో వైద్యం పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పంచాయతీ కార్మికుడు చంద్రరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మలకల దొరబాబు, బొమ్మిరెడ్డి సత్తిబాబు, కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	లై
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు, హాజరైన బ్యాంకు ఉద్యోగులు



గోదావరిసిటీ: ఈనెల 22న నిర్వహించే సమ్మెకు ముందస్తు ప్రణాళికగా గురువారం యునైటెడ్ ఫోరం ఆఫ్

బ్యాంక్ ఉద్యోగుల ధర్నా

బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం టి.నగర్ కార్పొరేషన్ బ్యాంక్ వద్ద బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ బ్యాం కుల విలీనాలకు వ్యతిరేకంగా బడా కార్పొరేట్ సంస్థలు ఎగవేసిన బకాయిలను వసూలు చేయాలని ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండి స్తూ వేతన సవరణ గ్రాట్యుటీ పెంపుదల, కారుణ్య నియామకాలు, పెన్షనర్స్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో యూఎఫ్‌బీయూ నాయకులు కామ్రేడ్ ఎన్.లక్ష్మీపతిరావు, జి.బి.ప్రసాద్, వి.శ్రీనివాస్ ఇతర నాయకులు ప్రసంగించారు

మలబార్‌లో జెమ్‌స్టోన్స్ జ్యూయలరీ ఫెస్టివల్

రాజమహేంద్రవరంసిటీ: ఆంధ్ర, తెలంగాణల్లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌ల్లో జెమ్‌స్టోన్స్ జ్యూయలరీ ఫెస్టివల్‌ను ఈనెల 27వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఓ అషర్, రిజనల్ ఏపీ హెడ్ సిరాజ్‌పీకెలు తెలిపారు. గతనెల 27న ఈ ఫెస్టివల్‌ను ప్రారంభించామని, ఈనెల 28వరకూ ఈ ఫెస్టివల్ ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం మలబార్ షోరూమ్‌లో ఆభరణాలను తిలకించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యమాలతోనే సమస్యల సాధన


యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కడియం: ఉద్యమాలతోనే సమస్యల సాధన సాధ్యమవుతుందని యూటీఎఫ్ రాష్ట్ర మహిళా కౌన్సిలర్ రత్నకుమారి అన్నారు. గురువారం కడియం బొబ్బిలివంతెన సమీపంలో యూటీఎఫ్ ఆవి ర్భావ దినోత్సవం జరిగింది. ఉపాధ్యాయ సంఘ నేతలు కె.గోవిందు, డీటీవీఎస్ నాగేంద్ర, ఉంగరాల వీరభద్రరావు, చిలుకూరి శ్రీనివాసరావు, ఆనంద్, విజయ్ కుమార్, బాలామణి, రామరాజు, శివరామకృష్ణ, ఈశ్వరరావు, శ్రీదేవి, సత్యనారాయణ, భారతి తదతరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యమగీతాలు ఆలపించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.

'చంద్రన్నబీమాతో కొండంత అండ'

కడియం: చంద్రన్న బీమా పథకంతో పేదప్రజలకు కొండంత రక్షణ కలుగుతుందని ఎంపీపీ మార్గాని లక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చంద్రన్నబీమా పథకంలో లబ్ధిదారులు 21మందికి రూ.14,48,696 బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్గాని లక్ష్మి మాట్లాడుతూ పేదప్రజల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించిందని అందులో చంద్రన్న బీమా పథకం పేదప్రజల కుటుంబాలకు కొండంత రక్షణ అని తెలిపారు. సహజ మరణంఅయితే రూ.30వేలు, అదే ప్రమాదబీమా రూ.5లక్షలు చెల్లిస్తామన్నారు. అనంతరం డీఆర్‌డీఏ ఏపీఎం సూరమ్మ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి చంద్రన్నబీమా పథకంలో ఉన్న అర్హులను రెన్యూవల్ చేస్తామన్నారు. కొత్తగా ఈ పథకంలో చేరే సభ్యులు చేరవచ్చని తెలిపారు. దీనికోసం ప్రత్యేకచర్యలు తీసుకున్నామని ఏపీఎం సూరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలపర్తి రోజా, మండల పార్టీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీవో కె.సూర్యనారాయణమూర్తి, డీఆర్‌డీఏ ఏపీఎం సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

సాదా సీదాగా మండల పరిషత్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మార్గాని లక్ష్మి

కడియం: సోలార్ విద్యుత్, చంద్రన్న బీమా పథకంతోపాటు వివిధ అంశాలపై మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్గాని లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు, ఎంపీపీ లక్ష్మి భర్త సత్యనారాయణ మాట్లాడుతూ సోలార్ ప్లేట్లు నాసిరకంగా ఉన్నాయని దీంతో రైతు లు ఇబ్బందులకు గురవుతున్నారని ఉద్యానవనశాఖ అధికారి మల్లిఖార్జునరావు దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఏపీఎంఐపీ పీడీ, సోలార్ కంపెనీ ప్రతినిధుల దృష్టికి సమస్యను వివరిస్తామని తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు పాలపర్తి రోజా మాట్లాడుతూ మండలంలో ఉన్న జెడ్పీ ఆస్తులపై సర్వే చేయాలని, దీంతో ఈ భూములు పలు అభివృద్ధి పనులకు ఉపయోగపడతాయని తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. తహసీల్దారు రాజ్యలక్ష్మి సమాధానం చెబుతూ త్వరలో సర్వే చేస్తామని తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు వాసంశెట్టి నాగబాబు మాట్లాడుతూ వేమగిరిలో చంద్రన్నబీమాలో సభ్యత్వంగల వ్యక్తికి బీమా వర్తించదు అంటూ చెప్పారని దీంతో ఆ కుటుంబం పరిస్థితి ఏమిటని డీఆర్‌డీఏ ఏపీఎం సూరమ్మ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని పరిశీలిస్తామని అసంఘటిత కార్మికుడు అయితే తప్పనిసరిగా సదరు వ్యక్తికి చంద్రన్నబీమా వర్తిస్తుందన్నారు. వ్యవసాయ, విద్యుత్, ఉద్యానవన, విద్యాశాఖలపై సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీ పీ వెలుగుబంటి నాని, సర్పంచ్‌లు గుర్రపు సత్యనారాయణ, ఈదర పాపారావు, షేక్ తానీషాబేగంసిద్దయ్య, ఎంపీటీసీలు సూరపురెడ్డి మంగతాయారు, బోడపాటి పుణ్యవతి, నేలపూడి జ్ఞానశ్రీ, అల్లంపల్లి సురేష్, టేకి శ్రీను, పంపన అనంతలక్ష్మి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో ఇన్‌చార్జి కె.సూర్యనారాయణమూర్తి, వ్యవసాయ, ఉద్యానవనశాఖ, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

విశిష్ట అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

రాజమహేంద్రవరంసిటీ: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని 2016-17ఏడాదిలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వ్యక్తులు, సంస్థలు, ట్రావె ల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, హోటల్స్, బోట్ ఆపరేటర్లు, పర్యాటకరంగంలో రచయితలకు ఇచ్చే ఏపీ వార్షిక విశిష్ట అవార్డుకు దరఖాస్తులను చేసుకోవాలని ప్రాంతీయ పర్యాటకశాఖ అధికారి తెలిపారు. స్థానిక భాస్కర్‌నగర్‌లోని అఖండ గోదావరి ప్రాజెక్టు కార్యాలయంలో పలు సంస్థలు ఏజెంట్లతో జరిగిన సమావేశంలో దరఖాస్తు వివరాలను వెల్లడించారు. వివరాలకోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఏపీటూరిజం.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్‌ను తిలకించి అదే వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారాలను పొందవచ్చన్నారు. సమచారంకోసం 97031 61115 ను సంప్రదించాలన్నారు.

లబ్ధిదారులకు ఎస్‌బీఐలో ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న మేనేజర్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం అర్బన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల కింద ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారికి గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. లాలాచెరువు ఆంధ్రాబ్యాంకు పరిధిలో దరఖాస్తుదారులకు బ్యాంకు మేనేజర్ పి.శ్రీనివాస్ ఈ ఇంటర్వ్యూలు జరిపారు. ఏ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు, ఎంత రుణం కావాలి, సొంత ఇల్లు ఉందా, ప్రస్తుతం ఏ వ్యాపారం చేస్తున్నారు తదితర అంశాలపై మేనేజర్ శ్రీనివాస్ దరఖాస్తుదారులనుంచి సమాచారం సేకరించారు. ఎస్‌బీఐ పరిధిలో మొత్తం 103మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ బ్యాంకుకు 26యూనిట్లు ఇచ్చారన్నారు. వీరందరికీ రుణాలు సకాలంలో ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నగరపాలక సంస్థ సీవో జేవీవీఎన్ భవాని పాల్గొన్నారు.

కడియం గ్రామాభివృద్ధిపై చర్చకు సిద్ధం

● **వైసీపీ రూరల్ కోఆర్డినేటర్ గిరజాల బాబు**

కడియం:కడియం గ్రామాభృద్ధికి సంబంధించిన చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని టీడీపీ వారు ఆధారాలతో రావాలనే వైసీపీ రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ గిరజాల బాబు అన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటనలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. కడియం చుట్టుపక్కల గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కూడా కడియం అభివృద్ధిగా చెబుతూ రూ.5కోట్లు అభివృద్ధి పనులు జరిగినట్లు పేర్కొనడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కడియం గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించలేదని తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉంటామని బాబు తెలిపారు. వారు ఎక్కడ చర్చపెట్టినా నేను పాల్గొంటానని అన్నారు. అధికార పార్టీ కావడం వలన చర్చకు సంబందించిన ప్రదేశాన్ని పోలీసు అనుమతులను వారే తీసుకోవాలని గిరిజాల బాబు సూచించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

రాజమహేంద్రవరంసిటీ: భవానీ చారిటబుల్ ట్రస్ట్‌ద్వారా పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించారు. భర్త చనిపోయి ఇబ్బందుల్లో ఉన్న జి.భాగ్యలక్ష్మి అనే మహిళ కుమారుడు బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించడం ఇబ్బందికరంగా మారడం తో ఈ విషయాన్ని టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి భవానీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం తన నివాసంలో ఆదిరెడ్డి భవానీ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాలే విజయలక్ష్మి, చుండూరి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పండ్ల తోటల రైతులకు పంట రుణమాఫీ వర్తింపచేయండి

దివాన్‌చెరువు: మండలంలోని దివాన్‌చెరువు, భూపాలపట్నం, తోకాడ గ్రామాలకు చెందిన పండ్ల తోటల రైతులకు పంట రుణమాఫీని వర్తింపజేయాలని దివాన్‌చెరువు గ్రామ సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు కోరారు. గురువారం స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. దివాన్‌చెరువు గ్రామంలోని ఎస్‌బీఐ బ్యాంక్ పరిధిలో గల 1700మంది రైతులుకు గాను కేవలం 17 మందికి, తోకాడలోని ఆంధ్రాబ్యాంకు పరిధిలో 780 మంది రైతులలో 50 మందికి మాత్రమే రుణమాఫీ అందిందన్నారు. భూపాలపట్నంలో 365మంది ఈ సౌకర్యం పొందలేకపోయారని చెప్పారు. ఈ విషయాన్ని గతంలో ప్రభుత్వం దృష్టికి తాను తీసుకువెళ్లానన్నారు. ఇటీవల దివాన్‌చెరువు, తోకాడలలోని బ్యాంకులను సందర్శించిన ప్రత్యేక అధికారులు బృందాన్ని తాను కలిసి ఈ విషయమై మరోసారి విన్నవించానని చెప్పారు. అధికార యంత్రాంగం స్పంధించి ఈ రైతులకు రుణమాఫీ అందించి సహకరించాని కోరారు.

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

● **సూర్యప్రభ వాహనంపై జగన్నాధుడు**

గోదావరిసిటీ: రాజమహేంద్రవరం స్థానిక ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నాలుగోరోజు గురువారం వైభవోపేతంగా జరిగాయి. ఉదయం 7.30కు శృంగాకహారతి, 8.15కు శ్రీమద్‌బాగవత ప్రవచనం, 9.30నుంచి అఖండ హ రినామ సంకీర్తనలు జరిగాయి. సాయంత్రం 4గంటలకు విశ్వశాంతి మహాయజ్ఞంలో భాగంగా సుదర్శన గాయత్రి హోమం నిర్వహించారు. అనంతరం విద్యు త్ కాంతులతో సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో జగన్నాధుడి ఊరేగింపు మరియు ఉంజల్ సేవా కనుల వైకుంఠంగా జరిగింది. మందిర అధ్యక్షుడు సత్యగోపీనాథ్‌దాస్ భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రబోధించారు. రాత్రి 8నుంచి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా అన్నమాచార్య, త్యాగరాజ కీర్తనలు ఆలపించారు.



సుదర్శన గాయత్రి మహాయజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం



సూర్యప్రభ వాహనసేవ నిర్వహిస్తున్న దృశ్యం



ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న సత్యగోపినాథ్‌దాస్

సమాచార నైపుణ్యంతోనే ఉన్నత స్థానం

అక్కు ఉపకులపతి ముత్యాలనాయుడు

దివాన్‌చెరువు: సమాచార నైపుణ్యాలతోనే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఉపయోగపడతారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంగ్లీషు శాఖ ఆధ్వర్యంలో లాంగ్వేజ్ లిటరేటర్ లెర్నింగ్ పేరుతో క్లబ్ ఎల్‌ను గురువారం వీసీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆంగ్ల భాషా ల్యాబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపకులపతి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సమాచార నైపుణ్యాలు ఆధారంగానే సమాజంలో విద్యార్థులకు స్థానం ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రపంచ భాష అయిన ఆంగ్ల భాషపై పట్టు సాధించాలన్నారు. మాతృభాషతోపాటు ఇంగ్లీషుపై పట్టు సాధించడం ద్వారా మంచి అవకాశాలు ఉంటా యని సూచించారు. విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్నంత కాలం విశ్వవిద్యాలయం కల్పిస్తున్న అన్ని వసతులను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. నన్యయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 'క్లబ్ ఎల్' ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు సమన్వయ కృషితో ఈ క్లబ్‌ను విశ్వవిద్యాలయ విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపకులపతి ముత్యాలనాయుడు

విద్యార్థుల ప్రయోజనం కోసం చక్కటి ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చిన ఆంగ్ల శాఖాధిపతి ఎన్.సూర్య రాఘవేంద్రను, అధ్యాపక బృందాన్ని ఉపకులపతి ముత్యాలనాయుడు అభి నందించారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణం లో గల ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సూర్యరమేష్ మాట్లాడుతూ విద్యార్థులలోని మానసిక వికాసాన్ని మెరుగు పరచడంతో పాటు వారి అభివృద్ధికి క్లబ్ ఎల్ దోహదపడుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పెర్సిస్, ఆంగ్ల శాఖాధిపతి ఎన్.సూర్య రాఘవేంద్ర, అధ్యాపకులు డాక్టర్ డి.జ్యోతిర్మయి, ఎన్.సజ్నారాజ్, కె.నమ్రత, డాక్టర్ టి.సత్యనారాయణ, డాక్టర్ పి.వెంకటేశ్వర్లు వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగిపోయిన పుష్కర నీరు

సీతానగరం: పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి విడుదలచేసిన సాగునీరు విద్యుత్ అంతరాయంతో గురువారం నిలిచిపోయింది. 1,50,000 ఎకరాలకు నీరందించవలసిన పుష్కర ఎత్తిపోతల పథకానికి రంపచోడవరం నుంచి రావలసిన విద్యుత్ ఆగిపోవడంతో పంపులు నిలిచిపోయాయి. ఇప్పటికే సుమారు నెలరోజులు ఆలస్యంగా పంపులు వదిలినా వారం రోజులకే అంతరాయం రావడంతో సాగునీరు నిలిచిపోయింది. దీంతో మెట్టభూములకు నీరందక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుష్కర పంపుల వద్ద ప్రైవేటు సిబ్బందిని ఏర్పాటుచేయడంతో రైతులకు సమాధానం చెప్పేనాథుడు కూడా లేక మళ్లీ నీరెప్పుడు వస్తుందో తెలియక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాఘవపురంలో కొండచిలువ హతం

కోరుకొండ: కోరుకొండ మండలం రాఘవపురం గ్రామంలో ప్రజల చేతుల్లో ఒక కొండచిలువ హతమైంది. గ్రామంలోని నారాఎరకన్న చెరువు సమీపంలో కొందరు వ్యవసాయ కూలీలు పనిచేస్తుండగా కొండచిలువ వారి కంటపడింది. దాంతో ప్రజలు బయ పడి కర్రలతో కొట్టి కొండచిలువును చంపేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి బురద కాలువ ద్వారా ఈ కొండచిలువ రాఘవాపురం గ్రామానికి వచ్చి ఉండవచ్చునని భావిస్తున్నారు.

మహిళ అదృశ్యం



కాత్యాయిని

రాజానగరం: బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టేందుకు వెళ్లిన తన భార్య ఇంటికి తిరిగి రాలేందంటూ ఆమె భర్త గురువారం రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోలమూరు గ్రామానికి చెందిన జాగు కాత్యాయిని(52)అనే మహిళ తమ ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో తన మెడలో ఉన్న ఐదు కాసుల బంగారు ఆభరణాన్ని రాజమహేంద్రవరంలోని ఫైనాన్స్ సంస్థలో తాకట్లు పెట్టేందుకు ఈనెల 9న బయలుదేరి వెళ్లింది. రాత్రి పొద్దుపోయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భర్త సత్యనారాయణ గురువారం రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు స్టేషన్ హెచ్‌సీ మల్లేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

అనపర్తి(పెదపూడి): పెదపూడి మండలం ఏపీ త్రయంలో గురువారం జరిగిన ప్రమాదంలో విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందినట్టు పెదపూడి ఎస్‌ఐ కిషోర్ బాబు తెలిపారు. మండలంలోని కరకుదురుకు చెందిన బత్తుల సత్యనారాయణ(45) ఏపీ త్రయంలోని చేపల చెరువుల వద్ద పని చేసుకుని జీవిస్తున్నాడు. గురువారం పనికి వెళ్లిన సత్యనారాయణ స్నేహితుడితో మాట్లాడుతూ పక్కనే ఉన్న విద్యుత్ వైరును కర్రగా భావించి చేతిని ఆన్చాడు. విద్యుత్ షాక్‌కు గురై తీవ్రగాయాల పాలయ్యాడు. వెంటనే సత్యనారాయణను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సత్యనారాయణ కుమారుడు శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.